# మన భారతం

## రెండవభాగం

## డా.వల్లూరుపల్లి శివాజీరావు




శ్రీ
కౌముది
మీ ముంగిట్లో సాహితీ వెన్నెల
www.koumudi.net
ప్రచురణ సంఖ్య: 153

# విషయ సూచిక(2012 05 – 2014 06)

ప్రాపంచీకరణమైన భారత నాగరికత, సంస్కృతి, భాష , మతం ఆధ్యాత్మికత, తత్వజ్ఞానం


| | | | | | |
|---|---|---|---|---|---|
| 2012 | 05 | 29 | ఆగ్నేయా – ఆసియా | కాంబోడియా | 3 |
| 2012 | 06 | 30 | | ఇండోనీసియా, జావా, బాలి, సుమాత్రా | 11 |
| 2012 | 07 | 31 | | బర్మా(మియన్మార్) | 19 |
| 2012 | 08 | 32 | | థాయ్‌లాండ్, సింగపూర్ | 23 |
| 2012 | 09 | 33 | | మలేసియా | 29 |
| 2012 | 10 | 34 | | కొరియా | 35 |
| 2012 | 11 | 35 | | వియత్నాం, ఫిలిప్పీన్స్ | 41 |
| 2012 | 12 | 36 | చైనా | మొదటి భాగం | 48 |
| 2013 | 01 | 37 | చైనా | రెండో భాగం | 53 |
| 2013 | 02 | 38 | జపాన్ | | 57 |
| 2013 | 03 | 39 | సైబీరియా | | 61 |
| 2013 | 04 | 40 | టిబెట్, భూటాన్ | | 64 |
| 2013 | 05 | 41 | శ్రీలంక | | 69 |
| 2013 | 06 | 42 | ఈజిప్ట్ | | 74 |
| 2013 | 07 | 43 | మిసాపొటేమియా, అస్సిరియా, అనటోలియా | మొదటి భాగం | 79 |
| 2013 | 08 | 44 | మిసాపొటేమియా, | రెండో భాగం | 85 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| | | | అస్సిరియా, అనటోలియా | | |
| 2013 | 09 | 45 | మిసాపొటేమియా, అస్సిరియా, అనటోలియా | మూడవ భాగం | 93 |
| 2013 | 10 | 46 | పర్షియా (ఇరాన్) | | 100 |
| 2013 | 11 | 47 | అరేబియా | | 106 |
| 2013 | 12 | 48 | గ్రీస్ | మొదటి భాగం | 112 |
| 2014 | 01 | 49 | గ్రీస్ | రెండో భాగం | 117 |
| 2014 | 02 | 50 | గ్రీస్ | మూడవ భాగం | 124 |
| 2014 | 03 | 51 | అమెరికా ఖండం | మొదటి భాగం | 130 |
| 2014 | 04 | 52 | అమెరికా ఖండం | రెండో భాగం | 138 |
| 2014 | 05 | 53 | అమెరికా ఖండం | మూడవ భాగం | 144 |
| 2014 | 06 | 54 | ముగింపు | | 151 |




## మనభారతం

డా.వల్లూరుపల్లి శివాజీరావు

## 29

ఈ భూమండలంలో అద్వితీయమైన,అసమానమైన సంపద, నాగరికత, సంస్కృతి, జ్ఞాన, విజ్ఞాన ప్రతిభలతో వేలాది సంవత్సరాలు(బ్రిటన్ మనదేశాన్ని కబళించడం మొదలు పెట్టిన 1757 వరకూ) తులతూగిన మన భారతదేశపు ఔన్నత్య చరిత్రగురించి నేను వ్రాసిన "ది గ్లోబల్ ఇండియా" అనే పేరుతో ఉన్న పుస్తకం జూలై 2009లో ఇండియాలో ప్రచురించబడింది. ఈ పుస్తకం అందరికీ అందుబాటులో ఉండదని భావించి అందులో పొందుపరిచిన కొన్ని ముఖ్యాంశాలని తెనుగులోకి అనువాదం చేసి 'కౌముది' మాసపత్రిక ద్వారా మీకు అందిస్తున్నాను.

ధారావాహికంగా వచ్చే ఈ ఉపాఖ్యానాలని మీరు చదివి, మీ పిల్లలకుకూడా తెలియచెప్పమని నా విన్నపం. ఈ విధంగా ఘనమైన మన భారతదేశ చరిత్ర భావితరాలకు కూడా చేరుతుందని నా చిన్న ఆశ..!!




## ప్రాపంచీకరణమైన భారత నాగరికత, సంస్కృతి, భాష,మతం, ఆధ్యాత్మికత, తత్త్వజ్ఞానం

వేదకాలం ముందునుంచీ భారతదేశం తాను స్వీకరించిన దానికంటే బయటి ప్రపంచానికి ఇచ్చిందే చాలా ఎక్కువ. ఈనాడు మనకు తెలిసిన ప్రపంచపు నాగరికత ఉనికికి, మనుగడకు భారతావనిఅతి ముఖ్యపాత్ర వహించిందనే విషయంలో కించిత్ అతిశయోక్తి, అనుమానం లేదు. దీనికి ముఖ్య కారణం శతాబ్దాలు తరబడి భారత నాగరికత, సంస్కృతి ప్రపంచంలోని అనేక రాజ్యాలకు, దేశాలకు వ్యాపించడటమే.

రాజకీయాభిలాష, ఉద్దేశం లేకుండా సంస్కృతిలో పురోగతి సాధించవచ్చు, సామ్రాజ్యవాద పధకానికి అతీతంగా వాణిజ్యం కొన సాగించవచ్చు, వలసాధిపత్య కాంక్ష లేకుండా విదేశాలలో స్థిరనివాసమేర్పరచుకోవచ్చు, నిర్నైతిక స్వదేశాధిపత్యాభిమానం (jingoism), జాత్యహంకారం (racism), విదేశీయతాభయం (xenophobia) లేకుండా మతం, భాష, సాహిత్యాలను రవాణా చేయవచ్చని భారతీయులు

ప్రపంచానికి అనుభవపూర్వకంగా చూపించారు.

1921లో బ్రిటిష్ చరిత్రకారుడు Charles Norton Edgcumbe Eliot (1862-1931) భారతావనిని గురించి తన పుస్తకం '*Hinduism and Buddhism*: *An Historical Sketch*'లో ఇలా వ్రాశాడు: "యూరోపియన్ చరిత్ర గంధాలు ప్రపంచ చరిత్రలో భారతావని స్థానానికి అతి తక్కువ న్యాయం చేశాయి....ఇవి ఈదేశస్తులు కేవలం బలహీనులుగా ఉండి, నిరంతరం కలలలో తేలియాడుతూ, తమ సముద్రాలు-పర్వత ఎల్లల మధ్యలో మునిగిపోయి మిగతా మానవజాతికి దూరంగా ఉండిపోయారని వ్రాస్తూ, భారతదేశం మీద జరిగిన దండయాత్రికుల దోపిడీలగురించి మాత్రంఅతిగా వర్ణించాయి.....ఈవర్ణనలలో హిందువుల మేధాసంపత్తితో కూడిన విజయాలు ఏమాత్రం పరిగణనలోకి తీసుకోబడలేదు."

"పర్షియానుంచిదక్షిణచైనాసముద్రంవరకు,అత్యంతచలిప్రదేశమైనసైబీరియానుంచిజావా,బోర్నియోద్వీపాలవరకు,Oceania నుంచి 'సొకోత్రా'(సుఖద్దరద్వీపం; Socotra)వరకుభారతావనితననాగరికతను,నమ్మకాలను,కథలనువ్యాప్తిచేసింది.....అజ్ఞానంతననుఎంతోకాలంక్రితమేతిరస్కరించిందని,గొప్పదేశాలలోతనప్రథమస్థానాన్నినిలబెట్టుకుంటూ,మానవీయతాస్ఫూర్తికిప్రతీక,చుక్కానిగానిలిచి విశ్వజనీనచరిత్రలోతనకుసంక్రమించినప్రథమస్థానాన్నితిరిగిపొందేహక్కుభారతదేశానికే ఉంది"అని ఫ్రెంచి చరిత్రకారుడు, సంస్కృతాచార్యుడు Sylvain Lévi(1863-1935)ప్రపంచానికి చాటిచెప్పాడు.

"భారతసంస్కృతి,కళలు,ఆలోచనలు,మతపెద్దలు,వర్తకులు,రాజదూతలు విదేశాలలో స్థిరపడినవారిద్వారా ప్రపంచంలో అన్నిఖండాలకు వ్యాపించాయి. తూర్పుఇరాన్‌పీఠభూమిలోనూ,Serindia(Seres: పశ్చిమచైనాలోని Xinjiana + ఇండియా) ఎడారినీటిచెలమల(oases)లోనూ,టిబెట్-మంగోలియా-మంచూరియా మెట్టప్రదేశంలోనూ,ప్రాచీననాగరికతకునిలయమైనచైనా,జపాన్‌లోనూ,పోలినీసియా(Polynesia; పసిఫిక్-మహాసముద్రంలోని అనేక ద్వీపాల సముదాయం)లోనూ,ఇండోనీసియా,మలయాలోనూ,భారతదేశంతనమతంతోపాటు ఉన్నతమైనసంస్కృతి,కళలు,సాహిత్యం,స్ఫూర్తి,తత్త్వశాస్త్రం,ఆధ్యాత్మికత్వం,మొదలగువిషయాలలోకూడా చెఱురానిముద్రనువేసింది"అనితనపుస్తకం'*Civilization of the East*'ద్వారాఫ్రెంచి చరిత్రకారుడు ReneGrousset(1885-1952) ఘంటాపథంగావెల్లడించాడు.

మరొక ఫ్రెంచ్ చరిత్రకారుడు Pierre Sonnerat (1748-1814)"ప్రాచీన భారతదేశం ప్రపంచానికి మతాలు, తత్త్వశాస్త్రం, ఆధ్యాత్మికతను బహూకరించింది...... ఎంతోఉజ్జ్వలస్థితిలోఉన్నప్పుడు భారతదేశం తనమతాలు,న్యాయసూత్రాలను ఇతరప్రజలకు ఇచ్చింది. ఈజిప్షియన్లు,గ్రీకులఅద్భుతకథలకు,వారికున్నజ్ఞానానికి,వైదుష్యానికి వీరుభారతావనికి ఋణపడిఉన్నారు.....పైథాగొరస్(Pythagoras) ఇండియావెళ్ళిఅచ్చటి అత్యంతజ్ఞానమూర్తులైనబ్రాహ్మణులవద్దవిద్య నేర్చుకున్నసంగతి జగద్విదితమే" అని అన్నాడు.

## ఆగ్నేయ-ఆసియా ఉప ఖండం

ప్రస్తుత శకం మొదటి శతాబ్దం నుంచి 1500 సంవత్సరాల పాటు మధ్య ఆసియా, ఆగ్నేయ-ఆసియా వెళ్ళిన భారతీయులకు ఈ ప్రదేశాలు కొన్ని కాలనీల (colonies) లాంటివి. ఆకాలంలో ఆగ్నేయ-ఆసియాతో కలిసిన సువిశాల భారతావని 'Greater India'గా

పేరుగాంచిన విషయం ఇప్పటి ప్రపంచ ప్రజలు మరచిపోయారు. గంగానది, దక్కన్, దక్షిణ ప్రాంతాల నుంచి ఆగ్నేయ-ఆసియా వెళ్ళిన భారతీ యులు తమ స్వదేశంలో ఉన్నట్లుగానే భావించారు. ఈప్రాంతంలో ఇండోనీసియా-మలయాద్వీపాలసముదాయాలుఎన్నోశతాబ్దాలుగాEast Indiesపేరుతోచెలామణిఅయ్యాయి.ఈపేరును 'తెల్లవలసవాదులు'Indiaకు అన్వయించి వాడుకలోకితెచ్చిశుద్ధతప్పుచేశారు. యూరోపియన్లఆ-ధిపత్యానికిముందుసంస్కృతి,వాణిజ్యాలపరంగాభారతావనికిసన్నిహితమైనఅనుబంధంగాఉంది. ఈ కారణంగా దక్షిణ సముద్రం కాలక్రమేణా హిందూ మహాసముద్రం (Indian Ocean)గా మారిన పేరును భారతావని సార్ధకంచేసుకుంది.

Indo-China, Further India, Insulindia, Indonesiaలాంటి పేర్లుకూడా ఆగ్నేయ-ఆసియా, Far East లోని కొన్ని ప్రాంతాలకు అన్వయించబడ్డాయి. ఈజిప్షియన్ భూగోళ శాస్త్రజ్ఞుడు Ptolemy క్రీ.శ.2వ శతాబ్దంలో ఈప్రాంతాన్ని Trans-Gangetic India గా వర్ణించాడు. 15 శతాబ్దాలపాటు అద్భుతంగా ప్రకాశించింది భారత నాగరికత అనే సూర్యకాంతియే. వలస వెళ్ళిన దేశాలలో భారతీయులు అచ్చటి రాజకీయ స్వయం ప్రతిపత్తి, సంస్కృతిని గౌరవిస్తూ, తమ సంస్కృతిని అచ్చటి సంస్కృతితో శాంతియుతంగా మిళితం చేశారు. ప్రతిఆగ్నేయ-ఆసియా దేశంలోనూ చైనా సంస్కృతి కంటే భారత సంస్కృతి వ్యాపనం ఆధిక్యతలో ఉంది. ఈప్రాంతమంతటా సంస్కృతం అధికారభాషగాఆమోదించబడింది. ఈఉపఖండంలో సనాతన, బౌద్ధ ధర్మాలే ముఖ్య మతాలుగా చెలామణి అవ్వటమేగాక, రాజకీయ వ్యవస్థ విషయంలో కూడా భారతావనితో ముడిపడి ఉంది.

-------------

## ఆగ్నేయ ఆసియా లోని వివిధ దేశాలమీద భారత్ ప్రభావం పరిశీలిద్దాం

భౌగోళికంగా చైనాకు దక్షిణాన, భారత్‌కు తూర్పున, ఆస్ట్రేలియాకు ఉత్తరాన ఉన్న మధ్య ప్రదేశమేఆగ్నేయ-ఆసియా ఉపఖండం. 590 మిలియన్ల జనాభాతో ఉన్న ఆగ్నేయ-ఆసియాలో 11స్వతంత్ర దేశాలున్నాయి. ఇవి: కాంబోడియా, ఇండోనీసియా, బర్మా (మియన్మార్), థాయ్‌లాండ్, వియత్నాం, మలేసియా, ఫిలిప్పీన్స్, సింగపూర్, లావోస్, తూర్పు టిమొర్, బ్రునై. వీటిల్లో ప్రతి దేశం 15వ శతాబ్దంవరకు భారతావనితో అవినాభావ సంధాలనేర్పరచుకున్నందువల్ల ఈరోజు ఈఉపఖండంలో 190 మిలియన్ల బౌద్ధమతస్తులున్నారు.




ఆగ్నేయ-ఆసియా ఉప ఖండ పఠం.

# కాంబోడియా

కాంబోడియా దేశానికి అసలు పేరైన 'కంపూచియా' (Campuchea) కు మూలం సంస్కృత పదం 'కాంబోజదేశ'. ఈపేరు పురాతన కాలంలో ఉత్తర భారతావనిలో వర్ధిల్లిన 'కాంబోజ' వంశానికి ఆద్యుడైన 'కంబోజ స్వయంభువ' రాజునుంచి వచ్చింది. ఒకప్పటి కాంబోడియాను పాలించిన 'ఖమర్' (Khmer) సామ్రాజ్యం పేరుతో ఆధునిక కాలంలో 'ఖమర్స్ భూమి' (Land of Khmers) అని కూడా అంటారు.

## ఫ్యునాన్, చెన్లా సామ్రాజ్యాలు

ప్రస్తుత శకం 1వ శతాబ్ధం నుంచి కాంబోడియా భారత సంస్కృతి అనే వర్షంలో తడిసిముద్దయింది. 4వ-6వ శతాబ్దాల మధ్యభారత రాజ్యాలైన '**ఫ్యునాన్**' (Funan), '**చెన్లా**' (Chenla) ఇప్పటి కాంబోడియా, నైఋతి (southwest) వియత్నాంలను పరిపాలించాయి.

ఫ్యునాన్‌సామ్రాజ్య స్థాపకుడు కాంచీపురం బ్రాహ్మణుడు '**కౌండిన్య**'. మొదటి శతాబ్ధంలో ఈయన థాయ్‌లాండ్ నుండి 'మెకాంగ్' (Mekong)నదీ ముఖద్వారానికి వెళ్ళే దారిలో కొంతమంది స్థానికుల ప్రతిఘటనను చవిచూశాడు. అప్పుడు వారి రాణి 'Liŭyè'(Liu-Ye; Willow Leaf, గుల్మవృక్ష పత్రం) కౌండిన్య ప్రయాణిస్తున్న నౌకను స్వాధీనం చేసుకోమని తన సైనికులను ఆదేశించగా, ఈయన వదిలిన ఒక బాణం ఆమె నౌకకు రంధ్రం చేసింది. మునిగిపోతున్న ఓడలో భయపడుచున్న రాణిని కౌండిన్య రక్షించగా, కృతజ్ఞతగా ఆమె ఈ కాంచీపురవాసిని వివాహమాడింది. '**సోమ**'గా పేరొందిన ఈమెను పరిణయమాడిన కౌండిన్య రాజు అయి **ఫ్యునాన్**రాజ్యాన్ని స్థాపించాడు. 6వ శతాబ్దారంభం వరకు వర్ధిల్లిన ఫ్యునాన్‌కాంబోడియా, వియత్నాంలలో హిందూ, బౌద్ధ మతాలు, సంస్కృతి ప్రాచుర్యానికి తెర తీసింది.

కాంబోడియాలో స్థిరపడిన భారతీయులు 'మెకాంగ్' నదీ ప్రాంతంలోని చిత్తడినేలల (swamps)లను వ్యవసాయ యోగ్యమైన, ఉత్పాదక భూములుగా మార్చే పద్ధతులను స్థానికులకు నేర్పిఆదేశపు ఆర్ధిక బలాన్ని పెంచారు. అచ్చట భారతీయత పెరిగినకొద్దీ ఫ్యునాన్ లోని రాజకీయ, మత, ఆధ్యాత్మిక వ్యవస్థలలో అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. నాగరికతకు పునాదివేసి దాని అభివృద్ధికి కారణమైన ఫ్యునాన్ సామ్రాజ్యం చివరి రాజు మహేంద్రవర్మ ('కౌండిన్య-సోమ' వంశస్థుడు) పరిపాలనా కాలంలో చెన్లా రాజులచేత కూలద్రోయబడిన కారణంగా 613లో అంతరించింది. ఫలితంగా సుమారు 4 శతాబ్దాల పైగా వర్ధిల్లిన ఫ్యున్ రాజ్యం అంతరించింది.

అప్పుడు చెన్లా రాజు 'ఇసాన్‌పుర' (Isanpura)ను రాజధానిగా చేసుకుని **చెన్లా** సామ్రాజ్యాన్ని నెలకొల్పాడు. ఇసాన్‌పుర ఈరోజున Kompong Thong రాష్ట్రంలోని Sambor Prei Kukకు సమీపంలో ఉంది. 802లో అంతరించిన చెన్లా స్థానంలో Khmer సామ్రాజ్యం ఏర్పడింది.

## ఖమర్ హిందూ-బౌద్ధసామ్రాజ్యం

**ఖమర్** సామ్రాజ్యాన్ని 790లో స్థాపించిన '**రెండవ జయవర్మన్**' (Jayavarman-II, 770-850) పరమ శివభక్తుడు. ఈసామ్రాజ్యానికి '**కాంబూజ**'అనే పేరు కూడాఉంది. అప్పటికే ఉచ్ఛస్థితిలో ఉన్న హిందూ నాగరికతతో ప్రభావితుడైన ఈయన 'దేవరాజ' (divine-king) అనే ఒరవడిని ప్రారంభించాడు. భారత్‌నుంచి వచ్చిన ప్రధాన పురోహితుడు '**హిరణ్యధామ**' నేతృత్వంలో జయవర్మన్ Angkor ప్రాంతంలో

వివిధ రాజధానులనేర్పరచాడు. వీటిల్లో ముఖ్యమైనవి 'ఇంద్రపుర' (మెకాంగ్ నది దిగువ ప్రాంతంలో), 'మహేంద్ర పర్వత' (Tonle Sap కు ఉత్తరాన). రెండవది ఖమర్ సామ్రాజ్యానికి 80 ఏళ్ళు పైగా రాజధానిగా ఉంది.

నాలుగవ అంగ్కోర్ రాజు '**ఒకటవ యశోవర్మన్**' (పాలన 889-915) ఇప్పటి Tonle Sap సరస్సుకు దగ్గరలో 'యశోధర పుర' పట్టణాన్ని నిర్మించి, రాజధానిగా చేసుకున్నాడు. ఈయన ఒక హిందూ దేవాలయం, ఒక జలాశయం 'యశోధరతటాకం' (East Baray) నిర్మించాడు. ఈజలాశయం 8,000 హెక్టార్ల (20,000 ఎకరాలు) వ్యవసాయ భూమికి సాగునీరు అందించింది. యశోవర్మ తన పాలనాకాలంలో నీటి పారుదల విజ్ఞానం లగాయితూ ఖగోళశాస్త్రం, మత సంబంధిత విషయాలవరకు భారతావనినుండే పొందాడు.

కౌండిన్య-సోమ వంశస్థుడు, 11వ ఖమర్ రాజు '**ఒకటవ సూర్యవర్మన్**' (పాలన 1010-1050), ఈయన పుత్రుడు 'ఉదయాదిత్య వర్మన్' (1050-1066) కూడా అనేక హిందూమత సంబంధిత నిర్మాణాలు, జలాశయాలను ఏర్పరచారు.

16వ రాజైన **రెండవసూర్యవర్మన్** తన 37 ఏళ్ళ పాలనాకాలం (1113-1150)లో ఈనాడు ప్రపంచంలో అత్యద్భుతమైన కట్ట డాలలో ఒకటిగా పేరు గాంచిన **Angkor Wat** (అంగ్కోర్; నగరదేవాలయం)ను నిర్మించాడు. 'అంగ్కోర్'అనే పదం స్థానిక భాషలోని 'నొకోర్' నుంచి వస్తే, దీనికి మూలం సంస్కృత పదం'**నగర్**' (**నగరం**). Khmer భాషలో 'వాట్' (Wat) పదానికి అర్థం'**గుడి**'. ఒక పర్వతంమీద **విష్ణువు ప్రధాన దైవం**గా ఉన్న ఈ '**నగర దేవాలయం**' హిందూ విశ్వోద్భవశాస్త్ర (cosmology) సాంప్రదాయంలో నిర్మించబడింది. **శివుడు, బ్రహ్మ కూడా కొలువున్న ఈగుడి గోపురాలలో అన్నిటికంటే ఎత్తయిన, మధ్యగోపురం మేరు పర్వతానికి, వెలుప లిగోడలు, పర్వతాలు ప్రపంచానికి, చుట్టూ ఉన్న లోతైన విశాలమైన కందకం (అగాధం; moat) సముద్రాలు-వీటి ఆవలఉన్న ప్రదేశానికి, ప్రతీకలుగా వర్ణించబడ్డాయి.**

65 మీ. (213 అడుగులు) ఎత్తున ఉన్న ఈగుడి 1.5 కి.మీ. (0.91మైలు)పొడవు, 1.3 కి.మీ. (0.80 మైలు)వెడల్పుగల దీర్ఘ చతురస్రాకారంలో ఉంది. ఈదేవాలయం వెలుపలి ప్రాకారంచుట్టూ 188 మీ. (617అడుగులు) వెడల్పు కందకం ఉంది. 80 హెక్టార్ల (200 ఎకరాలు) భూమిమీద కట్టబడిన Angkor Vat అంతటా వేలాది చిత్రాలు, మూర్తులు, శిలాప్రతిమలు, ఖమర్-హిందూసాంప్రదాయంలో గీయబడి, చెక్కబడి, మలచబడి ఉన్నాయి. **ఈ అపరూపమైన Angkor Vat ముఖభాగం కలిగియున్న కాంబోడియా జాతీయ పతాకం కాంబోడియన్ల సంస్కృతి, సామూహిక జీవనాన్ని భారతావని ఎంతగా ప్రభావితం చేసిందనే విషయానికి దర్పణం!**

1431లో థాయ్‌లాండ్ ఆక్రమణకు గురిఅయిన తదాది 400 ఏళ్ళు Angkor Wat హిందూ దేవాలయాన్ని Khmer ప్రజలు మరచి పోయారు. ఫలితంగా ఈప్రాంతమంతా అడవితో కప్పబడిన ఈమహత్తర దేవాలయం చరిత్ర మరుగున పడిపోయింది. 1860లో ఫ్రెంచ్ ప్రకృతివాది Alexandre-Henri Mouhot(1826-1861) దీనిని కనుగొని ప్రపంచానికి "**....ఇది మనకు గ్రీస్, రోం వదలిపెట్టిన వాటికంటే ఎంతో ఉన్నత మైనది, వైభవంతో కూడుకున్నది.....**" అని చాటిచెప్పి, బలహీనమవుతున్న ఈకట్టడాన్ని పునరుద్ధరణ చేయటానికి నాంది పలికాడు.

రెండవ సూర్యవర్మన్‌తరువాత 50 ఏళ్ళకుఖమర్ రాజైన'**ఏడవ జయవర్మన్**' (పాలన 1181-1219), వియత్నాం నుంచి

దండెత్తిన Chams జరిపిన విధ్వంసాన్ని తట్టుకుని,క్రమేణా బలపడిన మహాయాన బౌద్ధమతస్థుడు. తనకు హిందూ దేవుళ్ళు ఏమీచేయలేదనే కోపంతో ఈయన Siem Reap (Angkor Vat కు ఉత్తరాన) ప్రాంతంలో Angkor Thom అనే రాజధానిని ఏర్పాటు చేసి, 50 గోపురా లున్న బౌద్ధ Bayon Temple ను కూడా నిర్మించాడు. ప్రతి గోపురం మీద నాలుగు వైపులా 'అవలోకితేశ్వర' (బోధిసత్వుడు, బుద్ధుడు)ముఖరూపం చెక్కబడింది. ఈరాతి ముఖారవిందాలు చిరునవ్వు (మందహాసం)తో ఉంటాయి. కాని ఈ ముఖారవిదం ఏడవజయవర్మన్‌ను పోలి ఉంటుందని చరిత్రకాలు భావిస్తారు.

ఈయన ఇంకా చాలా దేవాలయాలు, జ్ఞాపక చిహ్నాలను నిర్మించాడు. వీటిల్లో కొన్ని:Ta Phrom, Bantey Kdei, Neak Pean, Sras Srang. Ta Phrom సముదాయం 260 దేవుళ్ళ ప్రతిరూపాలు, శిఖరాలతో కూడిన 39 గోపురాలు, 566 నివాసాలతో నిండి ఉంది. ఈయన తరువాత రాజైన '**ఎనిమిదవజయవర్మన్**' (పాలన 1243-1295) ఏడవ జయవర్మన్ Bayon Temple లో మధ్యన ఉన్న బుద్ధుడి విగ్రహాన్ని మూడు ముక్కలుచేసి, పడగొట్టి, దాని స్థానంలో 'శివ'శిల్పాన్ని నిర్మించాడు. 1283లో Khmer రాజ్యం'హూణు' ల దాడివల్ల కొంత బలహీనమయింది. ఈయన అల్లుడు 'శ్రీంద్రవర్మన్' (పాలన 1295-1309) తెరవాద (హీనయాన) బౌద్ధశాఖను ప్రవేశ పెట్టిన కారణంగా ఇది ప్రజలలో కాలక్రమేణా చొచ్చుకుని పోయింది. ఒక శతాబ్ధంతరువాత, అంటే 1431లో, థాయ్‌లాండ్ నుండి దండెత్తిన Ayuthya రాజు ఈKhmer సామ్రాజ్యాన్ని కూలద్రోసి ఆక్రమించాడు.




**కాంబోడియా దేశ పఠం.**



కాంబోడియాలో రెండవ సూర్యవర్మన్ (పాలన 1113-1150) Angkor Watవిష్ణువు ప్రధాన ఆరాధ్య దైవంగాఉన్న హిందూ దేవాలయ ముఖద్వారం. ప్రపంచంలో అత్యద్భుతమైన కట్టడాలలో ఇది ఒకటి.



ఆగ్నేయ దిక్కునుంచి కనిపించే కాంబోడియాలోని అద్భుత Angkor Watహిందూ దేవాలయం.



కాంబోడియాలోని Angkor Watహిందూ దేవాలయం క్రింది అంతస్థులోని (galleries), రెండవఅంతస్థులోని శ్రేణికల మూలలలోని గోపురాలు (towers).



కాంబోడియాలోని హిందూ దేవాలయంలో Angkor Wat శైలిలో చెక్కబడిన అప్సరసలు.



ఏడవ జయవర్మన్ (పాలన 1181-1219)Siem Reap (Angkor Vatకు ఉత్తరాన) ప్రాంతంలోAngkor Thomసమీపంలో నిర్మించిన 50 గోపురాలున్న బౌద్ధ 'అవలోకితేశ్వర'Temple.ప్రతి గోపురంమీద నాలుగువైపులా 'అవలోకితేశ్వర' ముఖరూపం చెక్కబడింది.




Bayon Templeగోపురాల మీద ఏడవ జయవర్మన్ Bayon చిరునవ్వు (మందహాసం)తో పోలిన (బోధిసత్త్వుడు, బుద్ధుడు) ముఖరూపం.

# వ్యాస కౌముది



## మనభారతం

డా.వల్లూరుపల్లి శివాజీరావు

## 30

ఈ భూమండలంలో అద్వితీయమైన,అసమానమైన సంపద, నాగరికత, సంస్కృతి, జ్ఞాన, విజ్ఞాన ప్రతిభలతో వేలాది సంవత్సరాలు(బ్రిటన్ మనదేశాన్ని కబళించడం మొదలు పెట్టిన 1757 వరకూ) తులతూగిన మన భారతదేశపు ఔన్నత్య చరిత్రగురించి నేను వ్రాసిన "ది గ్లోబల్ ఇండియా" అనే పేరుతో ఉన్న పుస్తకం జూలై 2009లో ఇండియాలో ప్రచురించబడింది. ఈ పుస్తకం అందరికీ అందుబాటులో ఉండదని భావించి అందులో పొందుపరిచిన కొన్ని ముఖ్యాంశాలని తెనుగులోకి అనువాదం చేసి 'కౌముది' మాసపత్రిక ద్వారా మీకు అందిస్తున్నాను.

ధారావాహికంగా వచ్చే ఈ ఉపాఖ్యానాలని మీరు చదివి, మీ పిల్లలకుకూడా తెలియచెప్పమని నా విన్నపం. ఈ విధంగా ఘనమైన మన భారతదేశ చరిత్ర భావితరాలకు కూడా చేరుతుందని నా చిన్న ఆశ..!!




## ప్రాపంచీకరణమైన భారత నాగరికత, సంస్కృతి,

## ఆగ్నేయ ఆసియా

## ఇండోనీసియా

ఇండోనీసియాలో సనాతన ధర్మం క్రీ.పూ. 100 ప్రాంతంలో ప్రవేశించింది. అప్పటినుండి భారత పాలకులు, ముఖ్యంగా దక్షిణ రాజులు, అచ్చట మొట్టమొదటి సారిగా రాచరిక ప్రభుత్వ పద్ధతిని ప్రవేశపెట్టి, రక్షణ వ్యవస్థను పటిష్ఠంచేసి, హిందూమత సాహిత్యాన్ని ప్రాచుర్యపరచి, భారత సంగీత, నాట్య, వాస్తుకళ, దైవారాధనలను వ్యాప్తిచేశారు. వీరు వేదాలు, ఇతిహాసాలు, పురాణాలలో ఉన్న మత, ఆధ్యాత్మిక, తత్త్వజ్ఞానాన్ని ఈదేశస్తులకు ప్రసాదించారు. అలాగే ఆనాడు భారతదేశంలో ఉన్న వర్ణవ్యవస్థలో కొన్ని మార్పులు చేసి దానిని ఇండోనీసియాలో ప్రవేశపెట్టి అచ్చట శ్రామిక వర్గ విభజనకు కూడా తెరలేవనెత్తారు.

ఇండోనీసియా తొలి ప్రధాన మంత్రి '**సుకర్నో**' (Sukarno; 1901-1970) 1946లో జనవరి 4వ తేదీ 'హిందూ' దినపత్రికలో

వ్రాసిన వ్యాసంలో ఇలా ఉంది: **"....నాప్రజలు ప్రతి ఒక్కరి రక్తనాళాలలో వారి భారత పూర్వీకుల రక్తమే ప్రవహిస్తూ ఉంది....మమ్మలను తడిపిన సంస్కృతి భారతీయుల ప్రభావం ద్వారానే జరిగింది.....మీదేశస్తులు 2,000 ఏళ్ళ క్రితం 'జావాద్వీపం', 'సువర్ణద్వీపం' సోదర ప్రేమ స్ఫూర్తితో వచ్చారు....వారు చొరవతో 'శ్రీవిజయ', 'మాతరం', 'మజపహిత్' లాంటి శక్తివంతమైన రాజ్యాలను స్థాపించారు.... మాకు మీరు ఆరాధించే దేవుళ్ళను పూజించటం నేర్పారు, ఇప్పటికీ మేము వారిని పూజిస్తూ, మాసంస్కృతిని మీదానిలాగానే ఉండేటట్లుగా మలచుకున్నాం. తరువాత చాలా కాలానికి మేము మహమ్మదీయ మతం వైపుకు తిరిగాం; ఈమతం కూడా భారతావని రెండు వైపులఉన్న ప్రజలు తీసుకువచ్చినవే....."**

రెండు రంగులు (ఎఱుపు, తెలుపు) ఉన్న ఇండోనేసియా జాతీయ పతాకం 13వ శతాబ్దపు హిందూ సామ్రాజ్యం 'మజప హిత్'కు చెందినదే. జాతీయ వైమానిక సంస్థ పేరు '**గరుడ**' విష్ణుమూర్తి వాహనమే. ఈదేశం తన రాజ్యాంగంలో ఉన్న 5 మౌలిక అంశాల సముదాయాన్ని సంస్కృతపదం' **పంచశీల**'గా పేర్కొంది. ఈదేశస్తులు వేద ఆధారిత శకాన్ని ఇప్పటికీ ఆచరిస్తున్నారు; దీనిని '**శక సంవత్**' (Saka Samvat) అని పిలుస్తారు.

ఈ దేశంలోని పట్టణాల పేర్లు భారతావనిలోని పట్టణాల పేర్లే గాని ఉచ్చారణ మారిన కారణంగా అచ్చటి వ్యవహారిక భాష పేర్లుగా వాడుకలో ఉన్నాయి. ఉదాహరణకు 'బాలి' లోని ఒక నగరం 'Jayapora' భారత్‌లోని **జైపూర్** (Jaipur; Jai pura) పేరే; 'బ్రునై' (Brunei; బోర్నియో ద్వీపంలోని ఒక భాగం) రాజధాని పేరు 'Bandar Seri Begawan' రెండు పదాలు '**శ్రీభగవాన్**' (Sri Bhagawan), '**బందర్**' (పట్టణం) కలయిక నుండి వచ్చినదే. జావా, బాలి ద్వీపాలలో ఇప్పటికీ అత్యంత ప్రాచుర్యంలో ఉన్న నాట్యంతో మిళితమైన నాటికలు (dance-dramas) రామాయణం, మహాభారతం గ్రంధాలనుంచి దిగుమతి చేసుకున్నవే. అత్యధిక శాతం ఇండోనేసియన్ల పేర్లు సంస్కృత పదాల రూపాంతరీకరణలే.

## జావా (జావా ద్వీపం)

జావాలో నాలుగు రాష్ట్రాలున్నాయి. అవి: పశ్చిమ జావా, మధ్యజావా, తూర్పు జావా, 'బాంటెన్' (Banten). వీటితో పాటు ప్రత్యేక జిల్లాలు జకార్తా, యోగ్యకార్తా కూడా ఉన్నాయి. ఇండోనేసియా రాజధాని జకార్తా ఉన్న జావా ద్వీపం పేరుకు మూలం సంస్కృత పదం '**యావ**' (అచ్చట సమృద్ధిగా పండే 'బార్లీ' పేరు). రామాయణం కిష్కింద కాండలో సీతాన్వేషణకు సుగ్రీవుడు కొంతమందిని ఏడు రాజ్యాలతో శోభిల్లుచున్న'**యావాద్వీపా**'నికి కూడా పంపినట్లుగా శ్లోకంలో పేర్కొనబడింది. దీనికి సంబంధించిన ఒక శ్లోకం ఇలా ఉంది.

**"యత్నవంతో యావాద్వీపం సప్తరాజ్యోపశోభితం; సువర్ణరూప్యకం చైవ, సువర్ణాకారమందితం**
**యావాద్వీపం అతికర్మ్య పిసిరో నామ పర్వతహ; దివం స్పృష్టి శృంగేన దేవదానవసేవితహ"**

ఈరోజున ప్రపంచంలో అత్యంత జనాభా, జన సాంద్రతగల జావా ద్వీపానికి భారతీయుల వలస క్రీ.శ. 2వ శతాబ్దం నుంచి మొదలయింది. అప్పటి నుండి 15వ శతాబ్దం వరకు, అంటే 1400 ఏళ్ళ పాటు, భారత నాగరికత, సంస్కృతి, మతాలు వర్ధిల్లాయి. జావాలోని కట్టడాలు, దేవాలయాల నిర్మాణం **వేంగి, గుప్త, పల్లవ, పాండ్య, మొదటి చాళుక్య, చోళుల** కాలంనాటి వాస్తు పద్ధతులలో

ఉన్నాయి. అచ్చటి శిలలమీద **వేంగి, పల్లవ** పదాలు చెక్కబడినాయి. 4వ శతాబ్దం నుండి పురాతన జావా భాష '**బ్రాహ్మీ**' లిపిని స్వీకరించి, క్రమేణా సంస్కృతం నుంచి 25 శాతం పదజాలాన్ని కలుపుకుంది. సంజయ రాజుల కాలంలో రామాయణ, మహాభారత గ్రంధాలు పురాతన జావా భాషలోకి అనువదించబడింది.

జావానీయులు శివ, బ్రహ్మ, దుర్గ, శక్తిలను ఆరాధించారు. హిందూమతం అచ్చటి ప్రజలను ఎంతగా ప్రభావితం చేశాయో అనే దానికి మచ్చు తునకలు, జ్ఞాపక చిహ్నాలు అచ్చటి దేవాలయాలే. జావాలోని అన్ని ప్రదేశాల కంటే '**ప్రంబనన్**' (Prambanan; మూలం '**పరబ్రహ్మ**') లోని హిందూ దేవాలయం అత్యంత అద్భుతమైనది, ప్రశస్తమైనది.

ఈ **పరబ్రహ్మ** దేవాలయాన్ని 840-910 మధ్య ముగ్గురు సంజయ వంశానికి చెందిన '**మాతరం**' (Mataram; దీన్ని '**మెదాంగ్**' సామ్రాజ్యం అని కూడా అంటారు) రాజుల (Pikatan 838-850; Lokapala 850-898; Maha Sambu 898-910) పాలనలో మధ్య-జావాలోని 'యోగ్యకార్తా'(Yogyakarta) పట్టణం సమీపంలో నిర్మించబడింది. ఇండొనేసియాలో అతి పెద్దది, సుందర మైన ఈ దేవాలయంలోని ముఖ్య దైవం **శివుడు**. ఆతరువాత **విష్ణు, బ్రహ్మ**. మూడు అంతస్థులతో కట్టిన ఈ ఆలయంలో మొదటి మండలం (zone) భూలోకానికి, రెండవది భువర్లోకానికి, మూడవది స్వర్గలోకానికి ప్రతినిధులన్నట్లుగా ఉన్నాయి. మాతరం సామ్రాజ్యం ఉచ్ఛ స్థితిలో ఉన్నప్పుడు వందలాది బ్రాహ్మణులు, పురోహితులు, వారి శిష్యులు ఈఆలయంలో నివసించారు.

**<u>పశ్చిమ జావా</u>:** ఇప్పటికి లభించిన ఆధారాల ప్రకారం క్రీ.శ. 200 ముందు ఒక భారత వర్తకుడు 'దేవవర్మ I'అప్పుడు **పశ్చిమ జావా**ను పరిపాలిస్తున్న స్తానిక 'సుండ' (Sunda) రాజపుత్రికను వివాహమాడి '**శాలకానగర**' సామ్రాజ్యాన్ని స్థాపించాడు. ఈయన సంతతివారు ఈరాజ్యాన్ని 358 వరకు నిలబెట్టుకున్నారు.

ఆతరువాత ఆంధ్రలోని '**వేంగి**'ని రాజధానిగా చేసుకుని క్రీ.శ. 300-440 మధ్య పరిపాలించిన 'శాలంకాయన' వంశం రాజకుమారుడు '**జయసింహవర్మ**' పశ్చిమ జావా వెళ్ళి 350 ప్రాంతంలో 'శాలకానగర'ను ఏలుచున్న '**దేవవర్మ VIII**' పుత్రికను పెళ్ళాడి 358లో '**తారుమనగర**' (Tarumanagara) సామ్రాజ్యాన్ని స్థాపించాడు. ఈయన పుత్రుడు '**ధర్మవర్మ**' 382 నుంచి 395 వరకు, మనుమడు '**పూర్ణవర్మ**' 395 నుంచి 434 వరకు పాలించారు. రాజ్యాన్ని విస్తృతపరచి, అనేక కాలువలను నిర్మించి, మహావిష్ణువుతో పోల్చబడి శక్తివంతుడుగా పేరుగాంచిన పూర్ణవర్మ తరువాత '**విష్ణువర్మ**' (434-455), '**ఇంద్రవర్మ**'(455-515), '**చంద్రవర్మ**' (515-535), '**సూర్యవర్మ**' (535-561), '**కీర్తివర్మ**' (561-628), '**లింగవర్మ**' (628-650) పాలించారు.

650లో సుమాత్రా లోని 'శ్రీవిజయ' రాజులతో ఓడిన కారణంగా తారుమనగర సామ్రాజ్యం క్రమేణా అంతరించింది. 414లో చైనా యాత్రికుడు 'ఫాహియాన్' పశ్చిమ జావాలో పర్యటించినప్పుడు జావా అనేకమంది బ్రాహ్మణులు, సన్యాసులతో నిండి ఉన్నట్లు, జావానీయులకు బుద్ధుడి గురించి ఏమీ తెలియదని పేర్కొన్నాడు.

**<u>మధ్య జావా</u>**: ఇంతవరకు లభించిన ఆధారాల ప్రకారం 7వశతాబ్దంలో మధ్యజావాలో హిందూ, బౌద్ధమతాలు చాలా ప్రాచుర్యంలో ఉన్నాయి. 664లో చైనా యాత్రికుడు 'హుయినెంగ్' (Hui-neng) '**కళింగ**' పట్టణం వెళ్ళినప్పుడు కొంతమంది బౌద్ధ సన్యాసులను చూశాడు. అచ్చట '**కుంజరకుంజ**'అనే పర్వతం మీద ఒక శివలింగం ఉంది. 'కుంజర ఆశమ దేశం'అనబడే ఈ ప్రదేశాన్ని '**అగస్త్య**' మహర్షి సందర్శించినట్లుగా రామాయణంలో శ్రీరాముడు, సీత, లక్ష్మణుడు ప్రస్తావించినట్లుగా పేర్కొనబడింది.

8వ శతాబ్దం ప్రారంభంలో మధ్య జావా వినాశకర పరిస్థితులలో ఉన్నప్పుడు అప్పటి పాలకుడు 'సన్నహ' పుత్రుడు '**సంజయ**' 732లో రాజు అయి '**మాతరం**' సామ్రాజ్యాన్ని స్థాపించాడు. పరమ శివభక్తుడైన సంజయ తన పాలనలో బౌద్ధమతాన్ని అనుసరించే 'శైలేంద్ర' రాజును మధ్య జావా నుండి తూర్పు జావాకు తరిమివేశాడు. 850 వచ్చేట ప్పటికి సంజయ వంశపు రాజులు మాతరంను జావాలో ఒక బలమైన రాజ్యంగా నిలబెట్టారు.

సంజయ పుత్రుడు Panangkaran (సంస్కృత నామం తెలియదు; పాలన 760-780) అప్పటి శైలేంద్ర రాజు '**సమరాంగ ధనంజయ**' కోరికమీద 'బోరోబదూర్' (Borodadur)లో '**కలశం**' గ్రామాన్ని 765లో దానం చేసి ఒక అద్భుతమైన బౌద్ధస్తూపాన్ని నెలకొల్పటానికి అంగీకరించాడు. ఈ బృహత్తర స్థూప నిర్మాణం శైలేంద్ర రాజు '**సమరతుంగ**' పాలనలో 825లో, అంటే ప్రారంభించిన తరువాత 60 ఏళ్ల తరువాత, పూర్తయింది (దీని వివరాలు మరో పేరాలో చదవండి). సంజయ వంశం రాజు '**ధర్మసేతు**' పుత్రిక '**తారాదేవి**'ని సమరతుంగ వివాహమాడిన కారణంగా మాతరం, శైలేంద్ర రాజుల మధ్య ఉన్న శతృత్వం చాలావరకు సమసిపోయింది.

చివరి మాతరం రాజు 'ధర్మవంశ' మేనల్లుడు 'Airlangga' (**ఆర్యలింగ**) 1019లో 'Kahuripan' సామ్రాజ్యాన్ని స్థాపించాడు. ఈయన 'సుమాత్రా'లో వర్ధిల్లుచున్న '**శ్రీవిజయ**' రాజుతో సంధి కుదుర్చుకుని, తద్వారా తన సామ్రాజ్యాన్ని నిలబెట్టి హిందువులు, బౌద్ధులను రక్షించి, శాంతియుతంగా పాలించిన ఈరాజు 1049లో రాజ్యాన్ని త్యజించి సన్యాసిగా మారాడు.

**తూర్పు జావా:** చాలాకాలం మాతరం సామ్రాజ్యంలోని భాగమైన తూర్పు జావా 1042లో స్థాపించబడిన '**కదిరి**' (కెదిరి; Kadiri/ Kediri) వంశపు రాజుల ఆధీనంలోకి వచ్చింది. అప్పటి నుండి 1221 వరకు వర్ధిల్లిన వంశపు రాజులు తూర్పు జావాను పరిపాలించారు. ఈకాలంలో కేదిరి రాజులు 'బోర్నియో' లోని దక్షిణ Kalimantan, Maluku ద్వీపాలలోని సామంత రాజులనుండి కప్పంగా మసాలా దినుసుల (spices)ను స్వీకరించారు. ఈద్వీపాలనే పశ్చిమదేశీయులు తరువాతి కాలంలో Spice Islands or Moluccas అని పిలిచేవారు. **యదార్థానికి మలబార్ తీరం నుండి వెళ్ళిన వర్తకులే మసాలా దినుసుల పంట మొక్కలను తీసుకువెళ్ళి ఈద్వీపాలలో నాటారు.**

1222లో కదిరి స్థానంలో మరో హిందూ సామ్రాజ్యం వెలిసింది. కేవలం 62 ఏళ్ళు మనుగడ సాగించిన ఈ '**సింఘసారి**' (Singhasari) సామ్రాజ్యం స్థానే 'విజయ' (Wijaya) అధ్వర్యంలో 1293లో '**మజపహిత్**' (Majapahit) రాజ్యస్థాపన జరిగింది. అప్పటి నుండి 1500 వరకు విలసిల్లిన ఈసామ్రాజ్యం 'మలయా ద్వీపకల్పం' (Malay Peninsu la), బోర్నియో, సుమాత్రా, బాలి, ఫిలిప్పీన్స్‌లను పాలించింది. ఈవంశానికి చెందిన రాణి '**త్రిభువన**'(పాలన 1328-1350) కాలంలో మజపహిత్ సామ్రాజ్యం ఉచ్ఛస్థితిలో ఉండి దాదాపు ఈనాటి ఇండోనేసియా అంతటిని పరిపాలించింది. 1478-1520 మధ్యలో తలెత్తిన మహమ్మదీయుల పాలనలో మజప హిత్ క్షీణించసాగింది. ఈకారణంగా అచ్చట నివసించే పురోహితులు, రాచ కుటుంబీకులు, రాజభృత్యులు, చేతివృత్తులవారు, కార్మికులు, మున్నగువారు తూర్పు వైపున ఉన్న '**బాలీ**' ద్వీపంలో స్థిరపడ్డారు.

బౌద్ధులు ఇండోనేసియాలో మొట్టమొదట క్రీ.శ. 2వ శతాబ్దంలో వెళ్ళి హీనయాన, మహాయాన శాఖలను ప్రవేశపెట్టారు. కాని ఈ మతం వ్యాప్తి 423లో బౌద్ధమతంవల్ల ప్రభావితుడై, కాశ్మీర్ రాజ్యాన్ని త్యజించి, సింహళద్వీపం (సిలోన్) ద్వారా జావా చేరిన '**గుణవర్మ**' ఒక బౌద్ధారామాన్ని నెలకొల్పడంతో మొదలయింది. 8వ శతాబ్దం వచ్చేసరికి బౌద్ధమతం ఒక గొప్ప శక్తిగా అవతరించింది. ఆ కాలంలో మధ్య జావాలోని Borobudur లో భూమండలంలోనే అతి పెద్ద బౌద్ధ స్థూపం 765-825 మధ్య నిర్మించబడింది. 55,000 చ.మీ. లావా

రాయితో 1,000 శిలా ప్రతిమలు మలచబడిన ఈ నిర్మాణాన్ని ఒక ఎత్తయిన కొండమీద 6 అంతస్థుల మెట్లున్న 'పిరమిడ్' ఆకారంలో నిలబెట్టారు. దీనికి మధ్య ఒక స్థూపాన్ని నిలబెట్టటం జరిగింది. ఈకట్టడం మొత్తం బుద్ధుడికి పవిత్రమైన పద్మం నమూనాలో ఉంది. ఈ మహత్తరమైన కట్టడం బౌద్ధులు నమ్మే విశ్వోద్భవశాస్త్రానికి (cosmology)నికి అద్దం పడుతుంది. దీని ప్రకారం విశ్వం మూడు అంతస్థులుగా విభజించబడింది. ఇవి: '**కామధాతు**' (వాంచల ప్రపంచం; హిందువుల భూలోకం), '**రూపధాతు**' (రూప ప్రపంచం; భువర్లోకం), '**అరూపధాతు**' (రూపం లేని ప్రపంచం; స్వర్గలోకం).

## బాలి (బాలిద్వీపం)

జావాకు తూర్పుదిశలో '**వేయిగుళ్ళ ద్వీపం**', '**దేవుళ్ళ ద్వీపం**'గా పేరొందిన **బాలీద్వీపం** 20,000 చిన్నా, పెద్ద హిందూ దేవాలయాలకు నిలయంగా ప్రసిద్ధి గాంచింది. ఈరోజున జనాభాలో 93.2 శాతం హిందువులతో తూర్పు ఆసియాలోని ఏకైక హిందూ కాలని ఉన్న ఈ ద్వీపంలో సనాతనధర్మం ప్రస్తుత శకం మొదటి శతాబ్దంలో భారతవర్తకుల వెంట వెళ్ళిన బ్రాహ్మణ పూజారుల ద్వారా ప్రవేశించింది. వెను వెంటనే ఈమతానికి బాలీ రాజుల మద్దతు లభించింది.

**బాలీ హిందువులలో 9 శాఖలున్నాయి.**అవి: **పశుపతి, భైరవ, శివ సిద్ధాంత, వైష్ణవ, బుద్ధ, బ్రహ్మ, రెశి, సూర్య, గణపతి.** దీనిని బట్టి బుద్ధుడు కూడా హిందూ దేవుడిగానే భావించబడ్డాడు. అందువల్ల బాలినీయులలో నరనరాలు హిందూత్వంతో నిండిఉన్నాయి. ఇంత ఘనత వహించిన బాలీ ఈరోజుకూ హిందూ నాగరికత, సంస్కృతి, సాంప్రదాయాలను నిలబెట్టుకుంటూ ఉంది. వేదగ్రంధాలు, రామాయణ, మహాభారత ఇతిహాసాలు ఇచ్చటి భాష Kiwi లో లభిస్తున్నాయి. ఆధునిక కాలంలో కూడా బాలీవాసులు హిందూత్వం గురించి గర్వపడుతూ, విష్ణువు, శివుడు, గణేశుడు, నంది, ఇంద్రుడు, శ్రీరాముడు, శ్రీకృష్ణుడు, తదితర దేవుళ్ళను అత్యంత భక్తితో పూజిస్తున్నారు.

8వ శతాబ్దంలో బౌద్ధమతం కూడా ప్రవేశించి క్రమేణా వ్రేళ్ళూనుకుంది. రెండుమతాలు బాలీలోని జీవత్వారోపణ (animistic) ధర్మం (faith)తో ఐక్యమయ్యి బాలీలోని సంస్కృతి, కళల విషయంలో ప్రబలమైన స్థానాన్ని స్వంతం చేసుకున్నాయి. పురాతన బాలీ భాషతో పాటు సంస్కృతం కూడా ప్రాచుర్యంలో ఉన్నందువల్ల దేవనాగరిలిపిలో చెక్కబడిన అనేక శిలాలేఖనాలు ఇప్పటికీ మనకు దర్శనమిస్తాయి.

బాలీలోని ప్రధాన మతం బాలీ-హిందూమతమైనా, హిందూ, బౌద్ధ పూజారులు వారివారి దేవుళ్ళ అనుగ్రహం భక్తులకు అందజేస్తారు. హిందూ దేవాలయాలన్నిటిలో అతిముఖ్యమైన Basakih (బాసకి: 'బాసుకి'; మూల సంస్కృత 'వాసుకి'; నాగరాజు) గుడి 10,000 అడుగుల ఎత్తులో మేరు పర్వతానికి ప్రతిరూపం అన్నట్లుగా ఉండే Agung పర్వత పాదపీఠం వద్ద సముద్రమట్టానికి 3,300 అడుగుల ఎత్తున ఉన్న ఈ హిందూ దేవాలయంలో త్రిమూర్తులు (Trinity) నిలయమై ఉంటారు. ఆగమ హిందూధర్మ సాంప్రదాయంలో 18 గుళ్ళ సముదాయంతో నిర్మించబడి కుల, వర్గాల కతీతంగా ఈనాటికీ వర్ధిల్లుచున్న ఈఅత్యంత పవిత్రమైన దేవాలయాన్ని తూర్పు-బాలీలోని '**బాసకి**' గ్రామంలో '**వర్మదేవ కేశరి**' (Varmadeava Kesari, పాలన 882-913) నిర్మించాడు.

## సుమాత్రా (సువర్ణద్వీపం, సువర్ణభూమి, సముద్రద్వీపం)

అచ్చటి పర్వత ప్రాంతాల్లో బంగారం నిక్షేపాలున్న కారణంగా ప్రాచీనకాలంలో సువర్ణద్వీపంగా పేరు గాంచిన సుమాత్రా ఇండోనీసియాలోని భారత సంస్కృతికి అద్దం పడుతుంది. హిందువులు, ముఖ్యంగా దక్షిణాపథం నుంచి, మొదటి శతాబ్దంలోనే ప్రవేశించిన కారణంగా సుమాత్రా వాసులు అప్పటినుండి భారత సంస్కృతితో అనుబంధం ఏర్పరచుకున్నారు.

పసిఫిక్ మహా సముద్రంలో అతి పెద్దదయిన ఈద్వీపంలో 650 సంవత్సరం ప్రాంతంలో కళింగ '**శ్రీశైలం**' అనే భారతరాజు '**శ్రీవిజయ**' సామ్రాజ్యాన్ని స్థాపించాడు. కాని శ్రీవిజయకు ముందు భారత సంతతికి సంబంధినదిగా భావించబడిన '**కంతోలీ**' రాజ్యం దక్షిణ 5వ శతాబ్దంలో దక్షిణ-సుమాత్రాలో ఉండేది. కాని దీనిని గురించిన చారిత్రక వివరాలు ఇంతవరకు లభించలేదు.

శ్రీవిజయ పూర్వీకులు 500 ప్రాంతంలో ఆగ్నేయ సుమాత్రా తీరాన ఉన్న 'పాలెంబాంగ్' (Palembang) లో స్థిరపడ్డారు. వీరు క్రమేణా బలపడి స్వతంత్ర రాజ్యాన్ని ఏర్పరచుకున్నారు. పల్లవ రాజులచే ప్రభావితమైన శ్రీవిజయ రాజులు ఉచ్ఛస్థితిలో ఉన్న కాలంలో సుమాత్రాతో పాటు, దక్షిణ-సయాం (థాయ్‌లాండ్) మలేసియా ద్వీపకల్పం, పశ్చిమ-జావా, పశ్చిమ-బోర్నియోలోని కొంత భాగం కూడా ఈరాజ్యం అధీనంలో ఉంది. వీరు మధ్య-జావాను పాలించే 'శైలేంద్ర' రాజులతో వివాహ సంబంధాల నేర్పరచుకున్నారు. 1017, 1025 లలో రాజేంద్రచోళ-1, 1078లో కులోత్తుంగచోళ-1 మలయాలోని సామంత రాజులకు సహాయం చేసిన కారణంగా శ్రీవిజయ రాజుల ప్రాబల్యం 11వ శతాబ్దంలో కొంత తగ్గినా, వీరి పాలన 1290 వరకు కొనసాగింది.

నాలందా విద్యాలయంలో 11 ఏళ్ళు గడిపిన చైనీయుడు '**ఇజింగ్**' (I-Tsing) 687లో సుమాత్రా వెళ్ళి శ్రీవిజయ రాజ్యంలో 8 ఏళ్ళు ఉండి 'మహాయాన' శాఖను ప్రవేశపెట్టి దాని ప్రాచుర్యానికి కృషి చేశాడు. 1012లో భారత్ నుంచి వచ్చిన బౌద్ధాచార్యుడు '**అతిష**' 'వజ్రయాన' శాఖను ప్రవేశపెట్టిన తదాది ఈశాఖ ప్రధానమతంగా చెలామణి అయ్యింది. అంతవరకు హిందూమతమే ముఖ్య మతంగా వెలిగినందువల్ల సుమాత్రా వాసులు ఆగమ హిందూ ధర్మాన్ని ఆచరించారు. ఆకాలంలో భారత సంస్కృతి, తత్త్వజానం, ఆధ్యాత్మికత అభ్యసించగోరే చైనీయులు ముందు సుమాత్రా వెళ్ళి అచ్చట సంస్కృతం క్షుణ్ణంగా నేర్చుకొన్న తరువాతనే భారతావని వచ్చేవారు. 15వ శతాబ్దారంభం నుంచి శ్రీవిజయ రాజుల ప్రాబల్యం తగ్గిన కారణంగా మహమ్మదీయులు బలపడి క్రమేణా సుమాత్రాను తమ ఆధిపత్యంలోకి తీసుకున్నారు.

భారత సంతతి రాజుల ఆధీనంలో ఉన్నకాలంలో సుమాత్రా రాజధాని Palembang భారత, చైనా, పర్షియా దేశాలలోని వాణిజ్యానికి అత్యంత కీలకమైనది. ఆకాలంలో ప్రతిరోజూ కనీసం 35 ఓడలు Palembang లో లంగరు వేస్తూ ఉండేవి.




ఆగ్నేయ-ఆసియా దేశాలతో ఉన్న వివిధ దీవుల సముదాయపు ఇండోనీసియా దేశ పఠం.




వివిధ దీవుల సముదాయంతోఉన్న ఇండోనీసియా దేశ పఠం.



మధ్య-జావా లోని ప్రంభనన్ (‘పరమబ్రహ్మ‘ కు రూపాంతరం చెందిన పదం) హిందూ దేవాలయం.

దీనిని 840-910 మధ్య ముగ్గురు సంజయ వంశానికి చెందిన ‘మాతరం‘ రాజులు నిర్మించారు.



మధ్య-జావాలోని బోరోబుదూర్‌లో 765-825 మధ్య శైలేంద్ర రాజులచే 504 బుద్ధుడి శిల్పాల సముదాయంతో నిర్మితమైన భూమండలో ఉన్న అత్యంత పెద్ద బౌద్ధ స్థూపం



బోరోబుదూర్‌లో శైలేంద్ర రాజులచే నిర్మితమైన బౌద్ధస్తూపంలోని బుద్ధుడి ప్రధాన శిలా ప్రతిమ



తూర్పు బాలీలో వర్మదేవ కేశరి 882-913 మధ్య నిర్మించిన త్రిమూర్తులకు నిలయమైన బాసకి (Basakih) దేవాలయం

# వ్యాస కౌముది



## మనభారతం డా.వల్లూరుపల్లి శివాజీరావు

## 31

ఈ భూమండలంలో అద్వితీయమైన,అసమానమైన సంపద, నాగరికత, సంస్కృతి, జ్ఞాన, విజ్ఞాన ప్రతిభలతో వేలాది సంవత్సరాలు(బ్రిటన్ మనదేశాన్ని కబళించడం మొదలు పెట్టిన 1757 వరకూ) తులతూగిన మన భారతదేశపు ఔన్నత్య చరిత్రగురించి నేను వ్రాసిన "ది గ్లోబల్ ఇండియా" అనే పేరుతో ఉన్న పుస్తకం జూలై 2009లో ఇండియాలో ప్రచురించబడింది. ఈ పుస్తకం అందరికీ అందుబాటులో ఉండదని భావించి అందులో పొందుపరిచిన కొన్ని ముఖ్యాంశాలని తెనుగులోకి అనువాదం చేసి 'కౌముది' మాసపత్రిక ద్వారా మీకు అందిస్తున్నాను.

ధారావాహికంగా వచ్చే ఈ ఉపాఖ్యానాలని మీరు చదివి, మీ పిల్లలకుకూడా తెలియచెప్పమని నా విన్నపం. ఈ విధంగా ఘనమైన మన భారతదేశ చరిత్ర భావితరాలకు కూడా చేరుతుందని నా చిన్న ఆశ..!!



డా.శివాజీరావు

### ప్రాపంచీకరణమైన భారత నాగరికత, సంస్కృతి, ఆగ్నేయ ఆసియా

### బర్మా(మియన్మార్)

ఈనాడు 'మియన్మార్' గాపిలువబడుచున్న 'బర్మా' దేశాన్ని ప్రాచీనభారతీయులు '**ఇంద్రద్వీపం**' అనేవారు.ఇది వేదకాలంముందునుండీభారతావనిలోనిభాగమే.భారత-చైనాలమధ్యకీలకస్థానంలోఉన్న బర్మాలోఈరెండుదేశాలనాగరికతలసంగమంజరుగుతుంది. హిందూదేవుళ్ళు,దేవతలనుఆరాధించేబర్మీయులుభారత్‌ను 'పితృదేశం' గా వర్ణించేవారు.బర్మీయులనాగరికత, సంస్కృతి, కళలనుహెచ్చుగాప్రభావితంచేసిందిభారతదేశమేగాని,చైనాకాదు.

గౌతమ బుద్ధుడి కాలం ముందే Arakan(పశ్చిమ బర్మా తీరాన ఉన్న ఇప్పటి Rakhine రాష్ట్రం), Tag aung(బర్మా మొదటి రాజధాని, ఇప్పటి మాండలే విభాగంలోని పట్టణం),Srikshetra(దిగువబర్మాలోనిIrrawaddy నదీ తూర్పుతీర ప్రాంతంలోని ఇప్పటి Pyay), Thaton(ఒకప్పటి 'సుధామపుర', దిగువ దక్షిణ బర్మాలోని '**మోన్**' - 'Mon' ప్రజల రాష్ట్రం), Pegu(దిగువ బర్మాలోని దేశ

రాజధాని 'యాంగన్/రంగూన్ ' - 'Yangon/Rangoon'కు 50మైళ్ళు/80కి.మీ. దూరంలో ఉన్న ఇప్పటి Bago) ప్రదేశాలలోహిందూనివాసాలుఏర్పడ్డాయి.

వేలాదిఏళ్ళుగాబర్మాలోప్రవహించేIrrawaddy (Ayayarwady)నదికి 'ఐరావతి' అనేసంస్కృతపదం వాడుకలోఉంది. ఇటీవలవరకు బర్మాదేశపుఅత్యున్నతనాయకుడిబిరుదు 'Adhipati'సంస్కృతపదం 'అధిపతి'నుంచివచ్చిందే వీరి భాష Mon-Khmerకుటుంబానికి చెందినా బర్మాలో అనేక పట్టణాలు, ప్రదేశాల పేర్లకు మూలం సంస్కృత, పాలీ భాషలే.

## మోన్ (Mon) ప్రజలు, వారిరాజ్యాలు

బర్మాలోఅందరికంటేముందుహిందుత్వాన్నిఆచరించినవారు'మోన్'(Mon)ప్రజలు.బర్మా చరిత్రకారుల ప్రకారం వీరు క్రీ.పూ.అనేకశతాబ్దాలకు ముందే మధ్యఆసియానుంచి ఇచ్చటకు వలసవచ్చిస్థిరపడినప్రజలు.కాని క్రీ.పూ.3000-1500 మధ్య తూర్పు భారత్ నుంచి తూర్పుకు ప్రయాణించితూర్పు థాయ్‌లాండ్‌లోని Chao Phraya నదీ పరివాహిక ప్రాంతంలో స్థిరపడిన వారిలో కొందరు క్రమేణా పడమర దిక్కులో ప్రయాణించి దక్షిణ బర్మాలోని Irrawaddy నది డెల్టా ప్రాంతానికి చేరినట్లుగా చరిత్రకారులు భావిస్తారు. అశోకమౌర్యుని ఒక శిలా శాసనంలో మోన్స్ నివాసమున్న ప్రదేశం 'సువర్ణభూమి'గా వర్ణించబడింది. ప్రస్తుత శకారంభం నాటికి మోన్స్‌భారత నాగరికతతో కలసిన మిశ్రమ నాగరికతను పెంపొందించుకున్నారు.

3వ శతాబ్దానికి ముందు 'రమణ్యదేశం' (Ramannyadesa; రమణీయదేశం) గా కూడా పిలువబడిన ఈహిందూ-మోన్స్ రాజ్యాన్ని దక్షిణ భారతావనిలోని చోళ వంశానికి చెందిన 'ఒకటవ భావవర్మన్' స్థాపించాడు.

6వ శతాబ్దం నుంచి 1024 వరకు వర్ధిల్లిన 'Mons' రాజ్యం అసలు పేరు 'ద్వారవతి' (అర్థం: ఓడ రేవుకు ద్వారం). Nkhom Pathorn రాజధానిగా ఉన్న ద్వారవతీ సామ్రాజ్యం Chao Phr aya నదీ తీరాన స్థాపించబడింది. కాని ప్రజలు తమ వంశారంభం ద్వారవతీలోగాకSittaung(Sittang) నదీ ముఖద్వారంలో ఉన్న 'సుధామవతీ'(ఇప్పటి Thaton)లో జరిగిందని నమ్ముతారు. వీరు క్రమేణా దిగువ Salween,Sittaungనదుల మధ్య సువర్ణభూమి రాజ్యాన్ని స్థాపించారు.825వ సంవత్సరం వచ్చేటప్పటికి వీరు దక్షిణ-ఆగ్నేయ బర్మాలో బలపడి 'Bago' (Pegu), Thaton పట్టణాలను స్థాపించి, మరో రెండు దశకాలు తిరిగేసరికి దక్షిణ బర్మాలో ఒక ప్రబలమైన శక్తిగా తయారయ్యారు.1024లో కాంబోడియానుంచి'ఖమర్'(Khmer) రాజు'ఒకటవసూర్యవర్మన్' ద్వారవతిమీదదండెత్తి,కొల్లగొట్టినకారణంగాఅత్యధికమోన్‌ప్రజలు పడమరదిక్కుగా పారిపోయి ఇప్పటి బర్మాలోస్థిరపడి క్రొత్తరాజ్యాలనుస్థాపించుకున్నారు. కాలక్రమేణా వీరుఉత్తరప్రాంతంనుంచి వచ్చిన స్వజాతీయులదాడులను ఎదుర్కోవలసివచ్చింది.

ఇప్పటి బర్మా భాష లిపికి ఆధారం మోన్ లిపి అయితే దీనికి మూలం 8వ శతాబ్దంలో దిగుమతి చేసుకున్న దక్షిణ భారతా వనిలోని ఒక భాషకు చెందిన లిపియే. ఈరోజున బర్మా, థాయ్‌లాండ్ లలో భారత సంస్కృతితో పెనవేసుకున్న మిశ్రమ సంస్కృతితో బర్మా-థాయ్‌లాండ్ ప్రాంతంలో నివసిస్తున్న మోన్‌ప్రజలు8లక్షల మంది ఉన్నారు.గత 40 ఏళ్ళుగా జరుగుచున్న జాతి వివక్ష దాడులవల్ల వీరి సంఖ్యచాలా తరిగి పోయింది. ఈఅమానుషాన్ని అరికట్టడానికి ఈరెండుదేశాలు తగినప్రయత్నాలు చేయకపోగా ఉదాసీనత, నిర్లక్ష్యం వహిస్తున్నాయి.మోన్స్ నివసిస్తున్నప్రదేశాలనుప్రస్తుతమియన్మార్‌ప్రభుత్వంసైనికావసరాలకుఆక్రమించుకునివీరినినిరాశ్రయులుగామార్చింది. వలసవెళ్ళిన వీరు అమెరికాలాంటిదేశాలలోన్యాయంకోసంపోరాటంజరుపుచున్నారు.

## Pyu('పైయొ') రాజ్యం

క్రీ.పూ. 100- క్రీ.శ. 840 మధ్యలో ఇప్పటి మధ్య, ఉత్తర బర్మాలో Pyu(పైయొ; P'aio) ప్రజలు నగర-రాజ్యాల నేర్పరచుకున్నారు. వీటిల్లో ముఖ్యమైనవి ఇప్పటి Promeకు దగ్గరలో 'శ్రీక్షేత' మరియు 'Beikthano'(విష్ణు సిటీ/నగరం). వీరిలో స్వల్ప శాతం ప్రజలు స్థానికంగా ఉన్నవారైతే, అధికులు భారత్ నుంచి వలస వచ్చిన హిందూ, బౌద్ధమతాల నాచరించేవారే. మరి కొంతమంది ఉత్తర వైపున నుంచి వచ్చిన టెబెటో-బర్మన్ వర్గానికి సంబంధించినవారు.

మోన్ రాజ్యానికి ఉత్తరాన మధ్య బర్మాలో 94లో స్థాపించబడిన శ్రీక్షేత నగర రాజ్యాలన్నిటిలో పెద్దది. ప్రతికూల శక్తుల కారణంగా శ్రీక్షేత రాజు 656లో ఈనగరాన్ని విసర్జించి ఉత్తర దిక్కులోని Tagaung(మాండలే సమీపంలో)నగరంలో రాజ్యమేర్పరచుకున్నాడు. 832లో తూర్పు దిక్కులోఉన్న థాయ్Nan-Chao రాజు (వీరి పూర్వీకులు అశోక మౌర్యుని వంశీకులుగా చెప్పుకుంటారు) దండెత్తిశ్రీక్షేతనుకొల్లగొట్టి నామరూపాలు లేకుండా చేశాడు.

తమిళ లిపిని స్వీకరించిన పైయొ ప్రజల భాషను భాషా శస్త్రజ్ఞులు Tibeto-Burman భాషగా వర్గీకరించారు.ఈపైయొప్రజలు తమ రాజ్యంలో అనేక హిందూ, బౌద్ధ కట్టడాలను నిర్మించారు.

## Paganరాజ్యం

చైనాలోని ఇప్పటి 'యున్నన్' (Yunnan) రాష్ట్రం నుంచి బర్మాలోని Irrawaddy నదీ పరివాహిక-మధ్య ప్రాంతానికి వలసవెళ్ళిన ప్రజలు క్రమేణా స్థిరపడి 849లో 'బెగాన్' (Began, Pagan) అనే చిన్న, రాజ్యాన్ని స్థాపించారు. అప్పటి నుంచి 200ఏళ్ళు ఇది క్రమం గా బలపడి చివరకు Anawrahta Min saw(1014-1077) పాలనలో ఒక పెద్ద సామ్రాజ్యంగా అవతరించింది. క్రమశిక్షణకు మారుపేరైన ఈయన ప్రవేశపెట్టిన సామాజిక, మత, ఆర్థిక సంస్కరణలు బర్మా దేశం మీద చిరకాల ప్రభావం చూపాయి. ఈసంస్కరణలే తరువాతి కాలంలో ఆధునిక బర్మా సంస్కృతికి పునాదులు వేశాయి. అంతేగాకఈయనఆగ్నేయ-ఆసియాలోతగ్గుముఖంలోఉన్న 'తెరవాద'బౌద్ధశాఖనుస్వీకరించిదానిని ప్రోత్సహించి అధికారికమతంగా చేయటంతోపాటు కాంబోడియా-ఖమర్ దండయాత్రలను నిలువరించాడు.

బర్మీయ భాషఏర్పడటానికి, బర్మా ప్రజలలో స్వజాతీయతను పెంచటానికి చాలా కృషిచేసినవర్ధిల్లిన ఈ'పాగాన్' సామ్రాజ్యం 1287లో మంగోలీయుల దురాక్రమణకు గురిఅయి అంతరించింది. ఆతరువాత 250ఏళ్ళకు బర్మాలోని అన్నిప్రాంతాలు ఏకీకరణ జరిగి ఒక విశాల దేశంగా అవతరించింది.

## బర్మాలో బౌద్ధమతం ఎలా వర్ధిల్లింది?

బౌద్ధమతం బర్మాలో క్రీ.పూ.5వ శతాబ్దంలో గౌతమ బుద్ధుడి కాలంలోనే ప్రవేశించినా, ఈదేశస్థుల మీద దీని అత్యధిక్ర పభావంక్రీ.పూ. 3వ శతాబ్దంలో అశోకునికాలంలో ఆయన దక్షిణాపథంనుంచి పంపిన '**సోన**', '**ఉత్తర**'(Sona, Uttara) అని పిలువబడిన ఇద్దరు బౌద్ధ సన్యాసులద్వారానేజరిగింది. రమణ్యదేశంలోనిఇద్దరు'Ukkalapa'గ్రామహిందూసోదరులు'Taphussa','Bhallika'బుద్ధుడిని దర్శించుకుని ఆయన శిష్యులైనారు. వారి అభ్యర్థనమేరకు బుద్ధుడు తాను ప్రచారంచేసే ధర్మాన్ని బోధించి, తనను ఆరాధించటానికి తన తలలోనుంచి 8 వెంట్రుకలను అవశేషాలుగా ఇచ్చాడు. ఈ సోదరులు ఈ పవిత్రమైన వెంట్రుకలను తమదేశానికి తీసుకువెళ్ళి Tampagutta

అనేపర్వతంమీద ఒక బౌద్ధదేవాలయాన్ని(pagoda పగోడా)నిర్మించి అందులో ప్రతిష్ఠించారు. ఈదేవాలయమే ఈనాటి Shwedagon Pagoda (Mountain of Gold;బంగారుకొండ).

ఈదేవాలయనిర్మాణంతరువాత8ఏళ్ళకుబుద్ధుడు '**సుధామపుర**' (సుధామవతీ;Thaton)వెళ్ళి తన ధర్మాన్ని బోధించాడు. మరో 11ఏళ్ళ తరువాత బుద్ధుడు 500మంది శిష్యులతోSunaparanta V aniccagama వెళ్ళి మధ్య బర్మాలోని Minbu పర్వతానికి దిగువ ప్రదేశంలో అచ్చటి శిష్యుల అభ్యర్థన మేరకు తన రెండు పాదముద్రలను విడిచిపెట్టాడు. వీటిని Shwe Set Taw (బంగారు పాదముద్రలు) అనబడే పగోడాలో ఈనాటికీ దాచి ఉంచారు. ప్రతి సంవత్సరం జనవరి నెలలో ఈపగోడాలో బర్మీయులు పండుగ చేసుకుంటారు.

కళాత్మక శైలివిషయంలో 'తెరవాద' బౌద్ధశాఖనుఅనుసరించేబర్మీయులకుథాయ్‌లాండ్‌లోని 'ద్వారవతీ' కాంబోడియాలోని 'అంగ్‌కోర్ (Angkor)రాజ్యాలప్రజలనుపోలియున్నారు.బర్మీయులలో అత్యధికులు బుద్ధుడి రూపాలకు ఒకదైవసంబంధిత శక్తి అంతర్లీనంగా ఉందని నమ్ముతారు. వీటిని సక్రమంగా ఆరాధిస్తే తమకు అదృష్టం, శుభం కలుగజేస్తాయని, అగౌరవపరచినవారికి దురదృష్టం, అశుభం తప్పనిసరి అని విశ్వసిస్తారు. ఈరోజున బర్మాలో 89శాతం ప్రజలు తెరవాద బౌద్ధమతాన్ని ఆచరిస్తున్నారు.

ఆధునిక మియన్మార్‌లోని అనేక బౌద్ధదేవాలయాలు, సన్యాసుల నివాసస్థలాల్లోని అద్భుతమైన వాస్తు, శిల్పకళానైపుణ్యం బౌద్ధసంస్కృతికిఅద్దంపడతాయి. వీటిల్లో 'బగాన్',మాండలె(Mandalay), 'యాంగన్/రంగూన్'(Yangon/Rangoon)లలోఉన్నవి అతిముఖ్యమైనవి. అన్నిటికంటే అత్యద్భుతమైన 'ఆనందదేవాలయం'(బుద్ధుడిసేవకుడు, ప్రియశిష్యుడిపేరున ఉన్న)Kyanzittha రాజుపాలనాకాలం(1090-1105)లో నిర్మించబడింది. ఈ గుడిగోపురశిఖరం నుండి నేలమాళిగ వరకు ఉన్న ప్రతిగుడిభాగంలోనూ, వివిధరాతిశిల్పాలలోనూ భారతీయుల మేధాప్రతిభ, నైపుణ్యం, పనితనం ఉట్టిపడుతుంది. బగాన్‌లో ఇప్పటికీ ఉన్న 'Sarabha Gate' ను9వ శతాబ్దంలో 'పాగన్' రాజు Pyinbyaహిందూమతసాంప్రదాయం, రూపరచన, నిర్మాణపద్ధతి ప్రకారమేనిర్మించాడు.




ఈనాడు మియన్మార్ గా పిలివబడుతున్న బర్మా దేశ పటం.



గౌతమ బుద్ధుడి తలవెంట్రుకలు భద్రపరచిన రంగూన్ (Yangon)లోని322అడుగుల ఎత్తున్న Shwedagonపగోడా.

# వ్యాస కౌముది



## మనభారతం డా.వల్లూరుపల్లి శివాజీరావు

**32**

ఈ భూమండలంలో అద్వితీయమైన,అసమానమైన సంపద, నాగరికత, సంస్కృతి, జ్ఞాన, విజ్ఞానప్రతిభలతోవేలాదిసంవత్సరాలు(బ్రిటన్ మనదేశాన్ని కబళించడం మొదలుపెట్టిన 1757 వరకూ) తులతూగినమనభారతదేశపుఔన్నత్యచరిత్రగురించి నేనువ్రాసిన "ది గ్లోబల్ ఇండియా" అనేపేరుతో ఉన్నపుస్తకం జూలై 2009లో ఇండియాలోప్రచురించబడింది. ఈ పుస్తకం అందరికీ అందుబాటులో ఉండదని భావించి అందులో పొందుపరిచిన కొన్నిముఖ్యాంశాలనితెనుగులోకి అనువాదం చేసి 'కౌముది' మాసపత్రికద్వారా మీకు అందిస్తున్నాను.

ధారావాహికంగా వచ్చే ఈ ఉపాఖ్యానాలనిమీరు చదివి, మీపిల్లలకుకూడా తెలియచెప్పమని నా విన్నపం. ఈ విధంగా ఘనమైనమనభారతదేశచరిత్రభావితరాలకు కూడా చేరుతుందని నా చిన్న ఆశ..!!



డా.శివాజీరావు

## ప్రాపంచీకరణమైనభారతనాగరికత, సంస్కృతి,

## <u>ఆగ్నేయ ఆసియా</u>

# థాయ్‌లాండ్

కాంబోడియాకు 1954-70 మధ్య అధ్యక్షుడుగా ఉన్న **'నోరోడం సిహనౌక్'** (Norodom Sihanouk)1955 మే 10న ఇలా అన్నాడు:

**"వేలాది ఏళ్ళు భారతదేశంతోమమ్ములనుమేముముడి వేసుకున్నామంటే అది ఏమీ అతిశయోక్తి కాదు. యదార్థానికి 2,000 ఏళ్ళ క్రితం భారతవర్తకులు, బ్రాహ్మణులుమాపూర్వీకులకువారి దేవుళ్ళు, విజ్ఞానం, వ్యవస్థను తీసుకువచ్చి ఇచ్చారు. ....సంక్షిప్తంగా లాటిన్ ప్రపంచానికి గ్రీస్ ఎటువంటిదోమాకుభారత్ అటువంటిది."**

1939 వరకు 'సయాం' గా పిలువబడిన థాయ్‌లాండ్ యూరోపియన్ల ఆధిపత్యంలోలేని ఏకైక ఆగ్నేయ-ఆసియాదేశం.క్రీ.శ. 2వ శతాబ్దం నుంచి భారత్ నుండి వెళ్ళినహిందూవర్తకులు, బోధకులు, ఇతరులునేరుగా గాని, బర్మాద్వారా గానిదక్షిణ సయాం వెళ్ళి అనేక వలసరాజ్యాలనేర్పరచుకున్నారు. వీటిల్లో ప్రముఖమైనది 6వ శతాబ్దం నుంచి 13వ శతాబ్దంవరకుమధ్యథాయ్‌లాండ్‌లోవర్ధిల్లిన '**ద్వారవతీ**' రాజ్యం.

సయామీలుభారతసంస్కృతి, కళలనుతమవాటితో విలీనీకరణ చేసుకున్నారు. సయాంలోసుప్రసిద్ధమైనతావులలోముఖ్యమైనదిSrideb (శ్రీదేవ్; ఇప్పటి Crip-teb) దేవాలయం. ఇందులో ఉన్నహిందూదేవుళ్ళ శిలాప్రతిమలు 5-6 శతాబ్దాలలోనిసంస్కృత అభిలేఖనాలతో నిండిఉన్నాయి. ఇదేఆగ్నేయ-ఆసియాలోని అతి ప్రాచీనహిందూదేవాలయమనిచరిత్రకారుల అభిప్రాయం.

· థాయ్‌లాండ్ ఇతిహాసాన్ని '**Ramakien**' (రామకియన్: రామాయణ కథ) అంటారు. 1వ శతాబ్దం చివరలో దక్షిణ చైనా నుంచి ఆగ్నేయ-ఆసియావెళ్ళిన థాయ్‌ప్రజలు రామాయణాన్ని స్వీకరించి తమదిగా చేసుకున్నారు. కాలక్రమేణా యూరోపియన్లకుHomer ఎలాంటి మహాగ్రంథమోథాయ్ ప్రజలకు '**రామకియన్**' అలాంటిదిగా అయింది.

రామాయణంలోని ప్రముఖవ్యక్తులను 13వ శతాబ్దంలోనిSukhothaiరాజులు తమతోపోల్చుకునివారిగా మలచుకున్నారు. కానిఆధునిక కాలంలోచెలామణిలో ఉన్నరామాయణ వృత్తాంత కథ 18వ శతాబ్దంలోని, '**అయుత్తయ**' (Ayutthaya; అయుధ్య

Ayudhya; అయోధ్యకురూపాంతరం) సామ్రాజ్యం రాజు చక్రి (Chakri) వంశాకరుడు 'ఒకటవ**రామ**' (Rama-I: 1739-1809) పర్యవేక్షణలోవ్రాయబడింది. ఈ 'ఒకటవ రామ' రాజు పాలనలోనేWatPhra Sri RattanaSatsadaram(వత్ ఫ్రశ్రీరత్నసత్సాదరం; పాలీభాష పదం 'వత్' = 'ఆరామం') దేవాలయం నిర్మించబడింది. ఇది WatPhraKaew(Emerald Bu ddha T emple;మరకత బుద్ధదేవాలయం)గా కూడా పేరుగాంచింది. ఈబౌద్ధారామంలోని గోడలుథాయ్‌రామాయణగాధలతో అభిలేఖనం చేయబడిఉంటే, విగ్రహాలురామాయణంలోనివ్యక్తులమూర్తులతో ఉంటాయి.

## మరకత బుద్ధవిగ్రహం కథ ఏమిటి?

ఆధ్యాత్మికంగా, రాజకీయంగా థాయ్‌ప్రజలకు అత్యంతపవిత్రమైన, ముఖ్యమైన ఈబౌద్ధారామంలోని '**మరకత బుద్ధ**'(PhraKaew)విగ్రహం భారతావనిలో బుద్ధుడు నిర్యాణం పొందినతరువాత 500 ఏళ్ళకు పాటలీపుత్రలోతయారుచేయబడింది. 300 వందల ఏళ్ళ తరువాత దీనిని శ్రీలంకలో జరుగుచున్న అంతర్యుద్ధాన్ని నివారించటానికి ఈబుద్ధప్రతిమను తీసుకువెళ్ళటం జరిగింది. క్రీ.శ. 457లో

బర్మా రాజు '**అనురుథ**' (Anuruth) తన దేశంలో బౌద్ధమతవ్యాప్తిచేయటానికి బౌద్ధగ్రంథాలతోపాటు ఈబుద్ధప్రతిమను కూడా పంపించమని శ్రీలంక రాజు వద్దకు దూతను పంపించగా ఈయన వెంటనే వీటినిపంపించాడు. కాని దీనిని తీసుకువెళ్తున్న నౌక దారితప్పి కాంబోడియాచేరింది. అనేక శతాబ్దాలు కాంబోడియాలో ఉన్న ఈ విగ్రహాన్ని 1432లో '**అంగ్‌కోర్ వాట్**'ను జయించిన థాయ్ రాజు మొదట అయుత్యకు, చివరకు ఉత్తరథాయ్‌లాండ్ లోని '**చియాంగ్ రై**'(Chiang Ra i)కు తీసుకువెళ్ళాడు. 1434లో ఒకసారి వచ్చిన పిడుగుకు బుద్ధప్రతిమ '**మరకత**' రంగులోకి మారిన కారణంగా '**మరకత బుద్ధ**' అనేపేరు వాడుకలోకి వచ్చింది.

అప్పటినుంచి 125 ఏళ్ళు మరికొన్ని ప్రదేశాలు, నెలవులుమారినతరువాత 1560 దశకంలో ఇది '**లావోస్**' (Laos) రాజధాని '**వియంతియేన్**'(Vientianne; మంచిగంధపు పట్టణం) తీసుకొనివెళ్ళబడింది. 1767లో బర్మానుండి దండెత్తినMons 'అయుత్య' నగరాన్నిధ్వంసం చేసి, అగ్నికిఆహుతిచేసినప్పుడు సయాం రాజు 'తక్సిన్' (Taksin) రాజధానిని 'తోన్‌బురి' (Thon Buri , ఇప్పటి బ్యాంకాక్ సమీపంలో ఉన్నప్రదేశం)పట్టణానికిమార్చాడు. 1778లో తక్సిన్ వియంతియేన్ రాజ్యాన్ని ఓడించినప్పుడు బుద్ధవిగ్రహం తోన్‌బురికి తరలించబడింది.1782లో ప్రధానమంత్రి-సైన్యాధ్యక్షుడు Thong Duangబలహీనుడైనతక్సిన్‌ను కూలద్రోసి రాజు అయినతరువాత 'బ్యాంకాక్ ' పట్టణాన్ని స్థాపించి మరకత బుద్ధవిగ్రహాన్ని ఇప్పుడు ఉన్నచోట నెలకొల్పాడు. ఈయనే '**రామ**' బిరుదునుస్వీకరించి పైనపేర్కొన్న '**రామ- I**' గా పేరొందిన చక్రివంశపు మొదటి రాజు. **ఈ వంశపు రాజే ఈరోజుకూ థాయ్‌లాండ్ సింహాసనాన్ని అధిష్టిస్తున్నాడు**.

ఈరోజున 95శాతం బౌద్ధులున్నథాయ్‌లాండ్‌లోబౌద్ధమతం 10వ శతాబ్దంలో బర్మాబౌద్ధసన్యాసులద్వారా ప్రవేశించింది. వీరుమధ్యథాయ్‌లాండ్ లోనిNkhonPathonమరియుChiang Mai మధ్యబౌద్ధ రాజ్యాలనుస్థాపించారు.హిందుత్వంలో మేళవించిన బౌద్ధమతమేథాయ్‌లాండ్‌లోవర్ధిల్లింది. ఆధునిక కాలంలోథాయ్‌లాండ్ ప్రధానంగా బౌద్ధమతాన్నిఆచరించినా, అచ్చటి ప్రజలలో అణువణువునాహైందవసంస్కృతి, కళలే ప్రత్యక్షంగా కనపడుతూనే ఉన్నాయి. సయామీలనృత్యం, సంగీతం, నాటకాలలోభారతప్రభావం అంతటా ఉన్నాయి. ఈమధ్య కాలం వరకు హిందూబ్రాహ్మణులే వారికి జాతకచక్రాలువేస్తూ, శకునాల విషయంలో సలహాలు ఇస్తూ హిందూ, బౌద్ధదేవుళ్ళ (దేవతల)నుఆరాధిస్తూ ఉన్నారు. పట్టాభిషేకం, శిరోముండనం, శవ దహనసంస్కారాలు, వ్యవసాయ సంబంధితఆచారవిధులు, మొదలగువాటినిహిందూబ్రాహ్మణులేసయామీలకునేర్పి, నిర్వహించారు.

· థాయ్‌ప్రజలు పట్టాభిషేకాన్ని '**రాజాభిసేక**' (Rajabiseka)అంటారు. ఈ పదానికి మాతృక సంస్కృత '**రాజ్యాభిషేక**'. ఈదేశంలో పట్టాభిషేకమహోత్సవానికి హిందూసాంప్రదాయాలను పోలిన హోమం, శుద్ధీకరణ క్రియలు, శుచి/తీర్థస్నానం, అభిషేకం (anointment) మొదలగువాటిని జరిపిస్తారు. ఇవన్నీ '**బ్రహ్మమహారాజగురు**' (Brahma Maha Raja Guru ) అని పిలువబడే బ్రాహ్మణ పూజారి అధ్వర్యంలో జరుగుతాయి. థాయ్‌లాండ్ రాజులు తమపేరుకు 'రామ' బిరుదునుతగిలించుకుంటారు ఈరోజుకూ. థాయ్‌ప్రజలు ఇప్పటికీవిష్ణువు, శివ, ఇతరదేవుళ్ళనునమ్ముతూ, హిందూ పండుగలను జరుపుకుంటారు. అలాగేథాయ్‌లాండ్ చట్టవ్యవస్థ 'మనుస్మృతి'నిఆధారంగా చేసుకుంటే, న్యాయవ్యవస్థధర్మశాస్త్రాలనుఆదర్శంగా తీసుకుంది.




థాయ్‌లాండ్ దేశ పఠం.




క్రీ.శ. 1వ శతాబ్దంలోపాటలీపుత్రలోతయారుచేయబడి, 17 శతాబ్దాలపాటుథాయ్‌లాండ్‌లోని 'అయుత్తయ' లోనిహిందూదేవాలయశిధిలాలు.

అనేకదేశాలు, నెలవులుచేరి, చివరకు1782లో బాంకాక్ లో గౌతమ బుద్ధుడి

విగ్రహం కొలువుకాబడిన'**మరకత బుద్ధదేవాలయం**' (WatPhraKaew).

1434లోవచ్చినపిడుగుకు బుద్ధప్రతిమ 'మరకత' రంగులోకిమారిన కారణంగా

'మరకత బుద్ధ' అనేపేరువాడుకలోకి వచ్చింది.

# సింగపూర్ (సింగపుర)

ఈనాడు **'సింగపూర్'** అనబడే ఈచిన్న ద్వీపం మధ్యయుగంలోహిందూ-సుమాత్రాప్రజలుస్థిరపడినప్రదేశం.సుమాత్రా రాజధాని **'పాలెంబాంగ్'**(Palembang)కు చెందిన శ్రీవిజయసామ్రాజ్యంలోని అంతర్భాగమైనమలయా రాజకుమారుడు **'పరమేశ్వరత్రిభువన'** (వ్యావహారికభాషలో 'త్రి బువన', Tri B uana;) 1324లో ఒక క్రొత్తనగరాన్నిస్థాపించే అన్వేషణలోదక్షిణ సుమాత్రాతీరసమీపంలో ఉన్నTemasek (Sea To wn) ద్వీపంలోనిసింగపూర్ నదీ ముఖద్వారంచేరాడు. Sang Nil aUtamain [Sri Maha raja Sang UtamaParameswaraBatara Sri Tri Bua na; మూడు లోకాలకుప్రభువైన**'బట(త)ర'** రాజు]అని కూడా పిలుబడే ఈ రాకుమారుడు ఒకరోజు అచ్చట ఒక అందమైనసింహం అతివేగంతోపరుగెత్తిత్రుటిలో అడవిలోకివెళ్ళి మాయమవటం గమనించాడు. చారిత్రికులపరిశోధనప్రకారం ఈద్వీపంలో ఏనాడూ సింహాలులేవుగాని, పులులుమాత్రం సంచరిస్తూ ఉండేవనినిర్ధారించారు.పులినిసింహం అనుకున్నపరమేశ్వరత్రిభువన ఈపరిణామాన్ని శుభసూచికంగా భావించి ఈప్రదేశానికివ్యవహారిక భాషలో **'సింగపుర'** అని పేరుపెట్టాడు. ఇది **'సింగపుర'** (సంస్కృతమాతృక **'సింహపురం'**)అయింది. ఈనాడు 63 చిన్న చిన్నద్వీపాలసముదాయంతోఉన్నసింగపురనుఈయన 1372వరకు, అంటే 48 ఏళ్ళు,పాలించాడు.

భారతరాకుమారి **'నీల పంజడి'** (NilaPanjadi)ని పరిణయమాడినపరమేశ్వరత్రిభువనపుత్రుడు **'విక్రమవీరధీరజ'**(మలయాభాషలో: PekermaWiraDiraja)1372 నుండి 1386 వరకుసింగపురనుపరిపాలించాడు. ఈయనకుమారుడు **'రానావీర కర్మ'** (RanaWiraKerma)1386 నుండి 1399 వరకు రాజుగా ఉన్నాడు. 14వ శతాబ్దం అంతమయ్యే సరికి ఆగ్నేయ-ఆసియాలోసింగపుర ఒక ముఖ్య నౌకావాణిజ్య కేంద్రంగా పేరొందింది.

పరమేశ్వరత్రిభువనమునిమనుమడు **'రెండవ పరమేశ్వర'**(1344-1414) సింగపురను 1401 వరకు పాలించిన తరువాతజావాలోనిమజుహిత్ రాణి**'కుసుమవర్ధని'**ఈద్వీపాన్నిఆక్రమించిన దరిమిలా, ఈయనమలయాద్వీపకల్పానికినైఋతీ దిక్కున ఉన్నBertamనదీ ముఖద్వారానికిపారిపోయితలదాచుకున్నాడు.ఈప్రదేశం కొన్నాళ్ళకు ఒక ప్రముఖ నౌకారేవుపట్టణంగాపెరుగగాఇక్కడ ఈయన స్థాపించిన రాజ్యానికి **'మలక్కా'**(Malacca) అని పేరుపెట్టాడు. ఆరబిక్‌తోప్రభావితమైనస్థానికభాషలోవర్తకవాణిజ్యరీత్యావర్తకులు కలిసేప్రదేశాన్నిమలాక్కాఅంటారు.

రెండవ పరమేశ్వర 1409లో ఒక మహమ్మదీయరాకుమారిని పరిణయమాడాడు. ఈమె 1267లో 'రాజ రాజ పసై' (Raja RajaPasai) స్థాపించిన హిందూ రాజవంశానికిచెందినది.కాని ఈ రాజ రాజ ఆతరువాతమహమ్మదీయమతాన్నిస్వీకరించి తన పేరును'Iskandar Shah 'గానూ, తనరాజ్యాన్నిSulatanate of Malacca గానూమార్చి 1414 వరకుపాలించాడు. ఈయన కాలంలోసింగపురమలాక్కాసుల్తానానికి ఒక ఆశ్రిత (vassal) ద్వీపంగా ఉంది.

Malacca సుల్తాన్ సంస్థానానికి 1511వరకు, Johor సుల్తాన్ సంస్థానానికి 1511 నుంచి 1613 వరకు అతిముఖ్యమైనవాణిజ్య కేంద్రంగా వర్ధిల్లినసింగపురఆతరువాత 200 ఏళ్ళపాటు ప్రపంచచరిత్రకు కనుమరుగయిపోయింది. 19వ శతాబ్దారంభంలోపోర్చుగీస్, డచ్, ఆంగ్లేయులఆధిపత్యపోరాటంలోనెగ్గినబ్రిటన్ 1819 ఫిబ్రవరిలో ఈసింగపురద్వీపాన్నిస్వాధీనం చేసుకుంది.అప్పటినుండి

బ్రిటన్‌కుప్రముఖ వాణిజ్య, నౌకాసైనిక కేంద్రమయినసింగపురలో అనేకమందిచైనీయులు, మలయనులు ఇచ్చట వలసవచ్చి స్థిరపడ్డారు. ఈరోజున 47.4 లక్షలున్న జనాభాలోచైనీయులు 76.8 శాతం, మలయనులు 13.9 శాతం ఉండటానికి ఇదే కారణం. భారతీయసంతతివారు కేవలం 7.9 శాతం మాత్రమే ఉన్నారు.

రెండవ ప్రపంచయుద్ధ కాలంలోమూడేళ్ళు జపాన్‌కు బందీ అయి, 1945 ఆగస్టులో విముక్తి పొందిన సింగపుర బ్రిటన్ బలహీనతవల్ల 10ఏళ్ళు అరాచకంలో మునిగిపోయింది. మలయాలోని అంతర్భాగంగా ఉన్న ఈ అతి చిన్నద్వీపం 1965 ఆగస్టులో మాతృదేశం నుంచి విడిపోయి స్వతంత్రదేశంగా అవతరించింది. అప్పటినుంచి 42.5 శాతం బౌద్ధమతస్థులు, 14.9 శాతం మహమ్మదీయులు, 4 శాతం హిందువులు ఉన్న సింగపూర్ ఆర్థికంగా బలమైన దేశంగా తయారైంది.




చుట్టుపక్కల ఉన్నద్వీపాలు నీటి రహదారుల సముదాయంతో కలిసిన సింగపూర్ దేశపటం

# వ్యాస కౌముది



## మనభారతం డా.వల్లూరుపల్లి శివాజీరావు

33

ఈ భూమండలంలో అద్వితీయమైన,అసమానమైన సంపద, నాగరికత, సంస్కృతి, జ్ఞాన, విజ్ఞానప్రతిభలతోవేలాదిసంవత్సరాలు(బ్రిటన్ మనదేశాన్ని కబళించడం మొదలుపెట్టిన 1757 వరకూ) తులతూగినమనభారతదేశపుఔన్నత్యచరిత్రగురించి నేనువ్రాసిన "ది గ్లోబల్ ఇండియా" అనేపేరుతో ఉన్నపుస్తకం జూలై 2009లో ఇండియాలోప్రచురించబడింది. ఈ పుస్తకం అందరికీ అందుబాటులో ఉండదని భావించి అందులో పొందుపరిచిన కొన్నిముఖ్యాంశాలనితెనుగులోకి అనువాదం చేసి 'కౌముది' మాసపత్రికద్వారా మీకు అందిస్తున్నాను.

ధారావాహికంగా వచ్చే ఈ ఉపాఖ్యానాలనిమీరు చదివి, మీపిల్లలకుకూడా తెలియచెప్పమని నా విన్నపం. ఈ విధంగా ఘనమైనమనభారతదేశచరిత్రభావితరాలకు కూడా చేరుతుందని నా చిన్న ఆశ..!!

### ప్రాపంచీకరణమైనభారతనాగరికత, సంస్కృతి, భాష, మతం, ఆధ్యాత్మికత, తత్త్వజ్ఞానం

### ఆగ్నేయ ఆసియా




# మలేసియా

1963 నుంచి మలేసియాదేశం 'మలయాద్వీపకల్పం' (పశ్చిమమలేసియా; ఒకప్పటి పేరు 'మలయా'), తూర్పుమలేసియా (పశ్చిమబోర్నియోలోనిSabah, Sarawak, Labuan) అనే రెండు భాగాలసముదాయం. మలయాద్వీపకల్పం (peninsula)పేరులోని '**మలయా**' (Malaya, Malay)కుమూలం సంస్కృత పదం '**మలయ**': అంటే '**పర్వతం**', లేక '**కొండ**'. అందువల్ల దీనిని భారతవర్తకులు

'**మలయద్వీపం**'(పర్వతప్రదేశం/భూమి) అని పిలిచేవారు.

ప్రాచీనమలయనులభాషసంస్కృతమయితే, వారు అనుసరించింది హిందూమతమే. ప్రాచీనభారతగ్రంధాలుమలయాద్వీప కల్పంలోని '**కలాశపుర**' (Kalāsapura), '**కమలంక**' (Kamalanka; Karmaranga) రాజ్యాల గురించి ఉటంకించాయి.మలేసియామీదభారతీయులప్రభావం క్రీ.పూ. 3వ శతాబ్దానికిముందే అల్లుకుపోయింది. అప్పటి నుంచేవర్తకవాణిజ్య సంబంధాలు కూడా ఏర్పడి నాయి. క్రీ.శ. 2వ శతాబ్దానికిచెందినతమిళ '**శిలప్పాధికారం**' (Silappādhikāram)గ్రంథంలోవివిధరకాలవస్తువులు, మసాలాదినుసులతో నిండిన నౌకలుదక్షిణ భారత రేవులనుంచి మలయాద్వీపకల్పంలోనిTondiరేవుకుప్రయాణిస్తుండేవనిపేర్కొనబడింది.

మలేసియాలోనిభారత సంబంధితనాగరికతలలో అతిప్రాచీనమైనది '**కెదా**' నాగరికత.

## 'కెదా' నాగరికత

మాలేసియాలోని అతిపురాతనమయిన 'నౌకా గిడ్డంగి'(entrepôt) ఉన్నLembahBujang(భుజంగ్ వాలీ)లో లభించిన ఆధారాలను బట్టిఆగ్నేయ-ఆసియాలోనిప్రాచీననాగరికతలలో '**కెదా**' నాగరికత ఒకటి అని ధృవపడింది. మలేసియాద్వీపకల్పంలోవాయువ్య (northwestern)దిక్కున 9,500 చ.కి.మీ. విస్తీర్ణం ఉన్న 'కెదా' (Kedah)ప్రాంతం ఉంది. కెదాచరిత్రప్రకారం 1వ శతాబ్దంలోMerongMahawangsa (మెరాంగ్ మహావంశ?) 'Langasuka' (లంక=ప్రకాశించే; సుఖ=భూమి) సామ్రాజ్యాన్నిస్థాపించాడు.దీనిని చారిత్రకులు '**పట్టణి**' (Pattani) రాజ్యమనికూడా భావిస్తారు.

భారతసాహిత్యంలో 'కెదా' పదానికిమూలపదాలుచాలా ఉన్నాయి. ఇవి: సంస్కృతంలో'కథానగర', 'కథాద్వీపం'; తమిళంలో 'కదరం'. కెదాద్వీపానికిబెంగాల్‌లోని '**తామ్రలిప్తి**' రేవు నుంచి సముద్రయానాలువిరివిగా జరిగినట్లుగా ఈసాహిత్యగ్రంధాలుపేర్కొన్నాయి. Kedahలోని ఇప్పటి రాచకుటుంబ వంశం ఈకాలానికిచెందినదే

బౌద్ధమతంతో కూడా ప్రభావితమైన ఈ '**లంకసుఖ**' హిందూ-బౌద్ధ రాజ్యం 12వ శతాబ్దం వరకువర్ధిల్లిభారతనాగరికతకు, సంస్కృతికి, వాణిజ్యానికినిలయమైంది. పల్లవరాజుల ఆధ్వర్యంలోదక్షిణ భారతీయులుKedahలోనిBujang (భుజంగ్) నదీ ప్రాంతం లోస్థిరనివాసాలను ఏర్పరచుకున్నారు. అచటి దేవాలయశిధిలాలలో బయల్పడిన 'శివ', 'గణేశ' విగ్రహాలనుబట్టిభారతీయులసంస్కృతి, మతం Kedahలో ప్రతిబింబించినట్లుగా తేటతెల్లమయింది.

లంకసుఖ రాజ్యస్థాపకుడు MerongMahawangsa అధిక కాలం'రోం' (Rome)లోనే ఉండేవాడని, అలెగ్జాండర్ వంశస్థుడని, జన్మతహాహిందువనిచరిత్రకారుల అభిప్రాయం. 7వ -8వ శతాబ్దంలో కెదాసుమాత్రాలోని శ్రీవిజయసామ్రాజ్యానికి, ఆతరువాతసయాం (థాయ్‌లాండ్)లోని రాజ్యానికి**లంకసుఖ**సామంత రాజ్యంగా ఉంది. 1136లోMerong వంశీకుడు PhraOngMahawangsaమహమ్మదీయమతం స్వీకరించి MuazafarShahగాపేరుమార్చుకుని తన రాజ్యాన్నిSultanate of Kedah గా మార్చాడు. మలేసియా రాజ్యాంగం ప్రకారం ఈరోజుకూ మహమ్మదీయపెద్ద ఈ సుల్తానేట్‌కు సుల్తాన్‌గా వ్యవహరిస్తున్నాడు.

# మలేసియాలో ఇతరభారత సంతతి రాజ్యాలు

**గంగానగర రాజ్యం:**ప్రాచీన కాలంలోమలేసియాలో కొన్ని రాజ్యాలువెలసినాయి. 2,000 ఏళ్ళ క్రితం వాయువ్యభారతావని (ముఖ్యంగా గుజరాత్ ప్రాంతం) లోని కాంభోజ ప్రజలుఆగ్నేయ-ఆసియా వలస వెళ్ళి Mekong వాలీ, మలయాద్వీపసముదాయం (Archipelago) లోస్థిరపడి అనేకచోట్ల చిన్న చిన్న రాజ్యాలనుస్థాపించారు. వీటిల్లో ఒకటి 'Gangga Negara' (గంగా నగర). క్రీ.శ. 2వ శతాబ్దంలో కెదా రాజ్య స్థాపకుడి (MerongMahawangsa) పుత్రుడు GanjilSarjuna ఈ రాజ్యాన్నిస్థాపించాడు.

ఇప్పటి Perak రాష్ట్రంలోనిIpoh, Kinta Valley,TanjungRambulan,Bidor, Sungai Siput,Beruas,Dindingప్రాంతాలను**గంగానగర** రాజ్యం పాలించింది. Beruasను రాజధానిగాచేసుకున్న గంగానగరరాజ్యంమీద 1025లో దక్షిణ భారతావనిలోనిచోళ రాజు **'ఒకటవ రాజేంద్రచోళుడు'** దండెత్తి ఓడించిన తరువాత అది బలహీనమయింది. తరువాత 242 ఏళ్ళకు అప్పటి (1267)ఉత్తర ఇండోనీసియాలోని హిందూరాజు MerahSiluమహమ్మదీయమతాన్నిస్వీకరించి SamuderaPasai (సముద్రేవు) అనేమహమ్మదీయ రాజ్యాన్నిస్థాపించాడు. వెనువెంటనే క్షీణదశలో ఉన్న గంగానగర ఈ మహమ్మదీయసుల్తానేట్‌లో కలసిపోయింది.

**తెరెంగ్గను రాజ్యం:** ఇప్పటి Perakకుపశ్చిమాన, కెలంతన్ రాజ్యానికిఆగ్నేయదిక్కులోఉన్నTerengganuరాష్ట్రంలో 3వ శతాబ్దంలోస్థాపించబడింది. Terengganuపట్టణం Terengganu నదీ ముఖద్వారం వద్ద ఉంది. సుమారు 100 ఏళ్ళు దక్షిణ, ఉత్తరసామ్రాజ్యాలకు కప్పాలుచెల్లించిన ఈ చిన్ని రాజ్యాన్ని 770 దశకంలో శ్రీవిజయ రాజు **'ధర్మసేతు'** తనరాజ్యంలో కలిపివేసుకున్నాడు.అప్పటినుండి 500 ఏళ్ళకు పైగా కాంబోడియాలోని ఖమర్, జావాలోనిమజపహిత్ రాజ్యాలతోనూ, చైనాతోనూచురుకైనవాణిజ్యాన్నినడిపిన ఈ హిందూ-బౌద్ధ రాజ్యంతెరెంగ్గను 14వ శతాబ్దం ప్రారంభంలోమహమ్మదీయ రాజ్యంగా మారిపోయింది.

{**మరొక్క ఆసక్తికరవిషయమేమిటంటే కొంతమందిమలయాచరిత్రకారులవాదనప్రకారం ఈ Terengganu ప్రజలు వేలువిడిచినతెలుగువారే.**ప్రస్తుతశకారంభంలోగాని, అంతకు ముందుగాని ఇప్పటి ఆంధ్రదేశం నుంచిఅనేకమంది 'త్రిలింగ' (తెలుగు) ప్రజలు బర్మాలోనిమోన్ ప్రజల రాజ్యంలోని 'సుధర్మవతీ' (సుధామవతీ;ఇప్పటి Thaton), 'హంసవతీ' (ఇప్పటిBago/Pegu), 'ద్వారవతీ'వలసవెళ్ళి అచ్చట స్థిరపడ్డారు. వీరిని, కాల్రక్రమేణామోన్స్‌తో కలసిన 'తెలుగు-మోన్' మిశ్రమవంశస్థులను అచ్చటివారు 'Telaing' అనేపేరుతోపిలిచేవారు.ఈ మిశ్రమసంతతివారుతమపెద్దవారిద్వారా ఈక్రొత్తప్రదేశంలోనివాతావరణం తమమాతృ భూమిలో ఉన్నట్లుగా(అత్యధిక వేడి, వర్షాలు, గాలిలోతేమ, ఉక్కపోత, వగైరా) ఉందని తామున్నప్రదేశాన్ని అక్కడి స్థానికమాండలిక భాషలో 'Tilanggana' (Talaing/Teluguదేశం) అని పిలిచేవారు. వీరిలో కొందరుమలయాలోస్థిరపడినతరువాతపట్టణి రాజ్యం లోని ఈప్రదేశానికిTerengganu అనేపేరు వచ్చింది. సయాం (థాయ్‌లాండ్) లోదీనిని Trangkanu అనేవారు.}

**కెలంతన్‌రాజ్యం:** ఈశాన్యమలయాద్వీపకల్పంలోPerak రాష్ట్రానికిపశ్చిమదిక్కులోఉన్న ఈ వ్యవసాయాధారితKelantanరాజ్యం

వియత్నాంలోని 'ఫ్యునాన్', కాంబోడియాలోని 'ఖమర్', సుమాత్రాలోని '**శ్రీవిజయ**', జావాలోని '**మజపహిత్**' రాజ్యాలతోనూథాయ్‌లాండ్ తోనూదగ్గరి సంబంధాలనుపెంచుకునిచాలాకాలమే నిలబడింది. కాని 1411లో '**రాజకుమార్**' పాలనలోథాయ్‌లాండ్‌తో సంబంధాలను త్రెంచుకుని స్వతంత్రం రాజ్యంగా నిల్దొక్కుకుని వాణిజ్యానికి కేంద్రబిందువయింది. 1499లో ఇది మలాక్కాసుల్తానేట్ కు అనుకూలరాష్ట్రంగా మారినా 1511లో ఈ మహమ్మదీయ రాజ్యం పడిపోయినదరిమిలా '**పట్టణి**' రాజ్యానికిదగ్గర అయ్యి,ఆతరువాతముక్కలుగాచీలిపోయింది.

ఈ 'కెలంతన్' పదానికిమూలం సంస్కృత పదం '**కోలాం-స్థాన**' అని భాషాశాస్త్రజ్ఞుల విశ్లేషణ. '**కోలాం**' పదానికి అర్థం హిందూదేవాలయాలయాల్లోని చిత్తరువు/అభిలేఖనం అయితే, '**స్థాన**' అంటే ప్రదేశం/లేకభూమి. ఈ రెండు పదాలూ కాల్రక్రమేణా '**కోలంతాన**'గా మారి, చివరకు అచ్చటి మాండలికంలో 'కెలంతన్' అయింది.

**<u>మలయా రాజ్యం:</u>**ప్రస్తుతశకం 6వ శతాబ్ధంనుంచి 13వ శతాబ్ధం వరకువర్ధిల్లినమలయా రాజ్యం మొదట ఇండోనీసియాలోనితూర్పుతీరంలోఉన్న '**జాంబి**' (Jambi) రాష్ట్రంలోస్థాపించబడింది. అయితేదీనిపాలనలోమలయాద్వీపకల్పం కూడా ఒక భాగం. ఈరాజ్యం కాలంలోమలయనులుసుమాత్రాలోనిలోతట్టుప్రదేశం (hinterland) లోని గనులనుండి బంగారాన్నివెలికితీసి బంగారపువస్తువులతో వర్తకవాణిజ్యాలను నెరపారు.680 దశకంలో ఈ స్వతంత్రమలయారాజ్యం సుమాత్రాలోని శ్రీవిజయసామ్రాజ్యానికి సామంత రాజ్యంగా మారింది. తద్వారా మలయాద్వీపకల్పంలోని అధికభాగం 13వ శతాబ్ధాంతం వరకు శ్రీవిజయఆధీనంలో ఉంది.

**హిందూరాకుమారుడి మలాక్కాసుల్తానేట్:**1402లో శ్రీవిజయరాకుమారుడు '**పరమేశ్వర**' బహిష్కరింపబడి, సుమిత్రాలోని తన రాజ్యంనుంచి పారిపోయి మహమ్మదీయుడుగామారి థాయ్‌లాండ్ సరిహద్దులోని 'Melaka'(ఇప్పటి Malacca; మలాక్కా) లో ఒక 'సుల్తానేట్'నుస్థాపించాడు. ఈ MalaccaSultanateద్వారానే అప్పటినుంచి అచ్చటి హిందువులు, బౌద్దులు మహమ్మదీయమతంలోకి మారడం జరిగింది. అందువల్లనేమలేసియాలో ఈరోజున అత్యధికులు (60.4 శాతం) మహమ్మదీయులే. అప్పటికీదేశ జనాభాలోనాలుగవవంతుపైగానే (25.6 శాతం) బౌద్ధమతస్తులు (19.2శాతం), హిందువులు (6.3శాతం) ఉన్నారు.

## మలేసియాసంస్కృతిమీదభారతావనిప్రభావం

ప్రస్తుతశకారంభం నుంచి కొన్నిశతాబ్ధాలపాటు అనేకమందిభారతవర్తకులు, హిందూపండితులు, బౌద్ధమతాచార్యులు మలయాద్వీప కల్పంలోని వివిధప్రాంతాలలో స్థిరపడి స్థానికులతో మమేకమై సరిక్రొత్త మలయాసంస్కృతిని నెలకొల్పటానికి కారణభూతులయ్యారు. ఆ కాలంలో మలయనులు భారతీయులతో వివాహబాంధవ్యాలను నెరపటానికి ఎంతో ఉత్సాహం చూపారు. అంతేగాక వారు స్థానికమతాచారాల స్థానంలో భారతమతాలయందు ఆసక్తి కలిగినవారై వీటిని ఆచరంచటం ప్రారంభించారు. అలాగే సంస్కతంతోపాటు, ఇతరభారతీయ, ముఖ్యంగా దక్షిణాది, భాషలతో మేళవించిన వినూత్నమైన స్థానికభాషలను పెంపొందుంచుకున్నారు. ఈమిశ్రమభాషలే ఇప్పటికీవాడుకలో ఉన్నాయి. అనేక సంస్కృత పదాలు రూపాంతరం చెందివాటి అర్థాలు, స్వరూపాలుమారిపోయాయి. అలాగే మలయనుల జానపదం, సాహిత్యం కూడా రామాయణం, మహాభారతం గ్రంధాలమీద ఆధారపడినవే.

మలేసియాలో భారతసంస్కృతి, మతంతో ప్రభావితమైన మొదటివారు రాజులు, రాచకుంటుంబీకులు, సంపన్నులు. అందువల్లనే 15వ శతాబ్దం వరకు ఈదేశవ్యవస్థ, రాజరికం, రాచ బిరుదులు, పట్టాభిషేకమహోత్సవ సాంప్రదాయం, రాజ్యాధికారం, మొదలగునవి సంస్కృతపదజాలంతో ముడిపడి ఉన్నవే. ఉదాహరణకు ‘శ్రీ పాదుక’ రాచబిరుదు ‘Seri Paduka’ (His Majesty)గా మారింది. మలేసియాలోని మహమ్మదీయసుల్తానేట్ పాలకులలో చాలామంది తమపేర్లకు ముందు ‘రాజా’అనే బిరుదును పెట్టుకునేవారు. దేశ రాజధాని ‘కువాలా-లం-పూర్’ (Kuala-lum-pur) పేరులోని చివరి పదం ‘**పూర్**’ కు మూలం సంస్కృత ‘**పుర**’ (పట్టణ).అలాగే ఇతర ‘SungeiPattani’, ‘Seramben’ పట్టణాలపేర్లు సంస్కృత ‘**శృంగపట్టణ**’, ‘**శ్రీరామవన**’ లకు వ్యావహారిక పదాలే.మచ్చుకుమరి కొన్నిపదాలను పరిశీలించండి: ‘**పుతెర**’ (పుత్ర); ‘**పుతెరి**’ (పుత్రి); ‘**అస్మర**’ (ప్రేమ); ‘**సముద్ర**’ (సముద్రం); ‘**బెలంత**’ (అరణ్య); ‘**కెంచన**’ (కాంచన, బంగారం); ‘**సుక్మ**’ (ఆత్మ).

కాని కొన్నిపదాలకు అర్థాలుమారాయి కూడా. దీనికి మచ్చుతునక ‘**మహార్ధిక**’ (Maharddhika) పదానికిడచ్చి భాషతో కలుషితమైన మలయాభాషలో ‘విముక్తుడైనబానిస’ అనే అర్థం ఏర్పడటం.ఈ సంస్కృతపదమే మలేసియాలోని Merdeka నగరానికిమూలం.

మలయనులు మాట్లాడే ప్రతి పంక్తి (sentence)లో 5 పదాలు సంస్కృతంతో మిళితమై ఉంటే 3ఆరబిక్, 2 ఇంగ్లీష్, చైనీస్, పర్షియన్, లేక ఇతర భాషలనుంచి దిగుమతిచేసుకున్నవే! 14వ శతాబ్దం వచ్చేసరికి వీరు ఆరాధించే ప్రధానదైవాలు పేర్లు మార్చబడిన హిందూదేవుళ్ళే. ఒకప్పటి హిందువులు మహమ్మదీయులుగా మారినా వారి సంస్కృతిలో పెద్దమార్పులు చోటుచేసుకోలేదు. ఉదాహరణకు మతపెద్దలు ‘**స్వర్గం**’ను ‘**షుర్గ**’ (Shurga),‘**నరకం**’ను ‘**నెరక**’ (Neraka) ‘**ఉపవాసం**’ను ‘**పౌస**’ (Pausa) అంటారు.



**మలేసియాదేశ పఠం**






**మనభారతం** **డా.వల్లూరుపల్లి శివాజీరావు**

## 34

ఈ భూమండలంలో అద్వితీయమైన,అసమానమైన సంపద, నాగరికత, సంస్కృతి, జ్ఞాన, విజ్ఞాన ప్రతిభలతో వేలాది సంవత్సరాలు(బ్రిటన్ మనదేశాన్ని కబళించడం మొదలు పెట్టిన 1757 వరకూ) తులతూగిన మన భారతదేశపు ఔన్నత్య చరిత్రగురించి నేను వ్రాసిన "ది గ్లోబల్ ఇండియా" అనే పేరుతో ఉన్న పుస్తకం జూలై 2009లో ఇండియాలో ప్రచురించబడింది. ఈ పుస్తకం అందరికీ అందుబాటులో ఉండదని భావించి అందులో పొందుపరిచిన కొన్ని ముఖ్యాంశాలని తెనుగులోకి అనువాదం చేసి 'కౌముది' మాసపత్రిక ద్వారా మీకు అందిస్తున్నాను.

ధారావాహికంగా వచ్చే ఈ ఉపాఖ్యానాలని మీరు చదివి, మీ పిల్లలకుకూడా తెలియచెప్పమని నా విన్నపం. ఈ విధంగా ఘనమైన మన భారతదేశ చరిత్ర భావితరాలకు కూడా చేరుతుందని నా చిన్న ఆశ..!!




## ప్రాపంచీకరణమైన భారత నాగరికత, సంస్కృతి, భాష, మతం, ఆధ్యాత్మికత, తత్త్వజ్ఞానం

### ఆగ్నేయ ఆసియా

## కొరియా

**ప్రాచీన కాలంలో వందలాది సంవత్సరాలు కొరియా ద్వీపకల్పం, మంచూరియాలోని కొంత భాగం మూడు రాజ్యాల అధీనంలో ఉన్నాయి.** అవి: Goguryeo (Koguryo), Baekje (Paekje; Paikje; Paekche), Silla (Shilla). వీటిల్లో క్రీ.పూ. 37లో Jumong చేత స్థాపించబడి ఇప్పటి ఉత్తర, మధ్య కొరియా ద్వీపకల్పం, దక్షిణ మంచూరియా, దక్షిణ రష్యాను పరిపాలిస్తూ పెద్ద, బలమైన రాజ్యంగా ఎదిగిన **Goguryeo** ఈశకం 668లో అంతరించింది. దీని రాజధాని Wiryeseong. ఇది ఈనాటి కొరియా రాజధాని Seoul.

క్రీ.పూ. 18లో Jumong మూడవ కుమారుడు Onjo స్థాపించిన **Baekje** రాజ్యం చైనాలోని కొన్ని ప్రాంతాలతో పాటు పశ్చిమ కొరియాలోని చాలా భాగాన్ని (ఇప్పటి ఉత్తర కొరియా రాజధాని Pyongyang తో సహా) పరిపాలించి 660లో క్షీణించింది.

Park Hyeokgeose (కొరియాలోని Park ఇంటి పేరుకు మూలపురుషుడు) క్రీ.పూ. 57లో స్థాపించిన **Silla** 992 ఏళ్ళు వర్ధిల్లింది. దక్షిణ కొరియాలోని కొంత భాగాన్ని ఏలిన ఈరాజ్యం 660లో Baekje ను, 668లో Goguryeo ను జయించి ఇప్పటి కొరియాలోని అధిక భాగాన్ని స్వాధీన పరచుకుంది. 918లో Taejo స్థాపించిన Goryeo (Koryŏ) వంశం 935లో Silla ను కూలద్రోసి ఆధునిక కొరియాలోని అధిక భాగాన్ని 1392 వరకు పరిపాలించింది. ఈ Koryŏ వంశమే 'కొరియా' పేరుకు మూలం. దీని తరువాత వచ్చిన Joseon స్రామాజ్యం కాలం (1392-1897) లో కొరియా ఒక బలమైన సార్వభౌమిక దేశంగా మారి Seoul రాజధానిగా చేసుకుంది.

దక్షిణ కొరియా తీరాన **Suro రాజు** స్థాపించిన **Karak రాజ్యం** పైన పేర్కొన్న మూడు రాజ్యాలతో పోల్చితే చిన్నదే. ఇది బలమైన Baekje, Silla రాజ్యాల మధ్య స్వతంత్రంగా వర్ధిల్లిన Karak 562లో Silla స్రామాజ్యంలో అంతర్భాగమై పోయింది.

### కొరియన్లలో భారత రక్తం ప్రవహింస్తూందటే నమ్మగలరా? నమ్మకపోతే, ఇది చదవండి.

కొరియన్ ప్రాచీనగాధలు, చరిత్రకారులు, రాజకీయ నాయకులు, ప్రజలు తమ పురాతన కాలపు రాణి '**Huh**' భారతావనికి చెందిన 'అయోధ్య' రాకుమారిగా వర్ణిస్తారు. ప్రస్తుత శకం 48వ సంవత్సరం మే నెలలో **మిశ్రా** వంశపు అయోధ్య రాజుకు దేవుడు కలలో దర్శన మిచ్చి తన 16 ఏళ్ళ కుమార్తెను దైవాంశ సంభూతుడై, దక్షిణ కొరియాలో 42లో Karak రాజ్యాన్ని స్థాపించిన 'Kim Suro' రాజుకు ఇచ్చి వివాహం జరుపమని ఆదేశించాడు.

వెంటనే ఈభారత రాజు ఆమెను, తోడుగా ఒక కుమారుడిని (Po-ok; సంస్కృత నామం?), అనేక కానుకలు, బహుమతులతో నౌకలో కొరియాకు పంపించాడు. ఈమె అప్పుడు 'Kaya'(Gaya; కా/గాయ;) రాజ్యంలోని Kimhae (ఇప్పటి Changwon) పట్టణానికి చేరిన తరువాత Suro తన సందేహాన్ని నివృత్తి చేసుకుని, ఈ అయోధ్య రాకుమారిని వివాహమాడాడు. అచ్చట ఆమెపేరు '**Huh Hwang-ok**' (Heo Hwang-ok; పసుపచ్చని వజ్రం)గా మారింది. '**సురొ**' (Suro) నామం 'సుర', 'శురవీర','సూర్య' నామాలకు అతిదగ్గరలో ఉన్నందువల్ల ఈరాజు పేరుకు మూలం సంస్కృత భాష అయిఉండవచ్చని చరిత్రకారుల అభిప్రాయం.

ఈ భారతావని ఆడపడుచుకు 10 మంది పుత్రులు, ఇద్దరు పుత్రికలు జన్మించారు. వీరిలో ఇద్దరు కుమారులు తమ తల్లి పేరు 'Huh' (సంస్కృత నామం తెలియదు) ఇంటి పేరుగా పెట్టుకుంటే, మిగతావారు తమ తండ్రి పేరు Kim Suro లోని 'Kim'ను ఉపయోగించుకున్నారు. **అప్పటి నుంచి ఈరెండు Kimhae Huh, Kimhae Kim వంశాలు సుమారు 73 తరాలు వర్ధిల్లి శాఖోపశాఖలుగా విస్తరించి ఈరోజుకు కొరియా దేశానికి 60 లక్షల మందిని ప్రసాదించాయి.** వీరిలో ప్రముఖులు మాజీ దక్షిణ కొరియా అధ్యక్షుడు Kim Dae Jung (1998-2003), ఆయన భార్య Kim-Yoon-ok, మాజీ ప్రధాన మంత్రి Jong Pil Kim (1971-75; 1998-2000). వీరితో పాటు వందలాది దక్షిణ-ఉత్తర కొరియా దేశాల చరిత్రకారులు, ప్రభుత్వాధికారులు, రాజకీయ నాయకులు, విద్యావేత్తలు, శాస్త్రవేత్తలు, క్రీడాకారులు, కళాకారులు, తదితర పెద్దలుకూడా ఉన్నారు. 2004లో ఇద్దరు కొరియన్ శాస్త్రవేత్తలు Suro-Huh దంపతులు ఇప్పటి కొరియన్ల మధ్య జన్యు సంబంధం ఉందని ధృవపరచారు. ఈవంశీకులు థాయ్‌లాండ్, మలేసియాలలో కూడా ఉన్నారు.

మార్చి 2001లో దక్షిణ కొరియా Gyeongsang రాష్ట్రంలోని నగర మేయర్ Song Eun-Bok 18 మంది అధికార బృందంతో ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య పట్టణానికి వచ్చి భారతావని-కొరియాల మధ్య ఉన్న 2,000 ఏళ్ళ బంధుత్వానికి గుర్తుగా తమ రెండు నగరాల మధ్య '**సోదరీ నగరాల**'(sister cities) బాంధవ్యం ఏర్పాటుచేసి సంతకాలు చేశారు. ఆసమయంలో తమ వంశీకురాలు Huh (Heo) జ్ఞాపకార్థం సరయూ నదీతీరాన 200 కోట్ల ఖర్చుతో అయోధ్యలో చెక్కబడిన 3 మీ. (10 అడుగులు) ఎత్తు ఉండి, 7,500 కిలోల బరువుగల ఆమె శిలా విగ్రహాన్నికూడా ఆవిష్కరించటం జరిగింది. ఆమె స్మృతి చిహ్నంగా ఒక ఉద్యానవనాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఫిబ్రవరి 2010లో కొరియా నుంచి 100 మంది ప్రభుత్వ ప్రతినిధులు, చరిత్రకారులున్న ఒక అధికారిక బృందం అయోధ్య వచ్చి తొమ్మిదవ విగ్రహావిష్కరణ మహోత్సవాన్ని జరిపించారు.

మరొక్క విషయం ఏమిటంటే మన అయోధ్య రాజకుమారి కొరియా వెళ్తూ వెంట తేయాకు విత్తనాలను తీసుకువెళ్లి వాటిని Kimhae నగరం సమీపంలోని Baikwol పర్వతం దగ్గర నాటింది. తరువాత వీటిమొక్కలను Chiri పర్వతశ్రేణులలో నాటితే కాలక్రమేణా అక్కడ లభించే తేయాకు నాణ్యమైనదిగా ప్రసిద్ధిగాంచింది.

## కొరియాలో భారత మతాల ప్రాచుర్యం

కొరియాలో హిందూమత ప్రాచుర్యం తక్కువగా ఉన్నా బౌద్ధమతం మీద దీని ప్రభావం చాలానే ఉంది. ఉదాహరణకు పురాణాలు, ఇతిహాసాలలో పేర్కొనబడిన నలుగురు వ్యక్తులు 'వైశ్రావణ' (కుబేరుడు), 'విరూధక', 'ధృతరాష్ట్ర', 'విరూపాక్ష'లను కొరియన్ బౌద్ధులు నాలుగు దిక్కుల పాలకులు (నలుగురు లోకపాలకులు; స్వర్గలోక పాలకులు; కొరియన్లకు Sacheonwang) గా పరిగణించి ఆరాధిస్తారు. అలాగే హిందూ గ్రంథాలలో నిబిడీకృతమైన ఇతర విషయాలనుకూడా కొరియన్లు తమ బౌద్ధమతంలో జొప్పించారు.

తొలుత భారత రాకుమారి Huh ఒక చిన్న బౌద్ధదేవాలయాన్ని (pagoda) వెంట తెచ్చినప్పుడే బౌద్ధమతం కొరియాలో ప్రవేశించినా దీనికి అంతగా ఆదరణ లభించలేదు. ఆతరువాత 372లో చైనా సరిహద్దులోఉన్న Goguryeo రాజ్యం ద్వారా వెళ్ళిన బౌద్ధసన్యాసులు, వారు తీసుకువచ్చిన మహాయాన శాఖ గ్రంథాల ద్వారానే అధిక ప్రోత్సాహం లభించింది. కొరియన్లకు అసలైన భారత బౌద్ధ గ్రంథాలు లభించనందువల్ల వారికి చైనీయుల అనువాద పుస్తకాలే మిగిలాయి. అందువల్ల కొరియన్ బౌద్ధమతాన్ని చైనీయుల అద్దంలో నుంచే చూశారు.

374లో భారత బౌద్ధ సన్యాసి 'Ahdo' (కొరియన్ పేరు) Baekje రాజ్యానికి వెళ్ళి అచ్చట తన మత వ్యాప్తికి కృషిచేశాడు. 384లో బౌద్ధ సన్యాసి 'మీరనాథ' (Miranata) మొదట చైనాలో Dongjin వెళ్ళి అక్కడ నుంచి కొరియాలోని Beopseongpo of Yeonggwang ప్రవేశించాడు. ఈయన Baejke రాజు Chimryu కాలంలో Bulgapsa దేవాలయాన్ని Moak పర్వతం దగ్గర నిర్మించాడు.

అప్పటినుండి అనేక మంది కొరియన్ పండితులు భారతావని వెళ్ళి బౌద్ధమతం గురించి క్షుణ్ణంగా తెలుసుకోవాలనే ఉత్సుకతను చూపించారు. వీరిలో మొదటివాడు Baekje రాజ్యంలోని 'Kyumik' అనే సన్యాసి. ఈయన భారత్ నుంచి సంస్కృతంలో ఉన్న

'వినయ' శాఖ గ్రంథాలను తీసుకువెళ్ళి, తరువాత కొరియా చేరిన దేవదత్త సహాయంతో 72 గ్రంథాలను అచటి భాషలోకి అనువదించాడు. అదే కాలంలో మరో భారత బౌద్ధ సన్యాసి 'Mukhoju' Silla రాజ్యానికి వెళ్ళాడు. 452లో ఎనిమిదవ Karak రాజు Chilji (Jilji) పరిపాలనాకాలం (451-492)లో తన పూర్వీకులు Suro-Huh వివాహమాడిన ప్రదేశంలో Huh పేరిట **Wanghusa** (రాణి గారి గుడి) దేవాలయాన్ని నిర్మించాడు.

540లో 'లియాంగ్' వంశపు రాజు '**ఉ డై**' (Wu Di, 464-549) చైనా నుండి బౌద్ధ బోధకులను, గ్రంథాలను Baekje రాజ్యానికి పంపించాడు. వీరు కొరియన్లకు దక్షిణ భారతదేశం నుండి చైనాలో 'బోధిధర్మ' (బుద్ధుడి 28వ వారసుడు, అంతకు ముందు పల్లవ వంశపు రాజకుమారుడు) ప్రవేశపెట్టిన 'Chán'(ధ్యాన) బౌద్ధ పద్ధతిని నేర్పారు. ఈ 'Chán' కొరియాలో 'Seon' పేరును సంతరించుకుంది. ఇదే జపాన్‌లో 'Zen'గా మారింది.

673లో కొరియన్ పండితుడు I-Chang నాలందా విద్యాలయంలో 12 ఏళ్ళుండి బౌద్ధగ్రంథాలను అధ్యయనం చేసి తదుపరి దేశమంతా పర్యటించి, 695లో తిరిగివెళ్తూ 400 సంస్కృత గ్రంథాలను వెంట తీసుకువెళ్ళాడు. 1086లో Uichum అనే బౌద్ధసన్యాసి చైనా నుండి బౌద్ధ గ్రంథాల మీద లిఖించబడిన 3,000 వ్యాఖ్యానాలను తీసుకువెళ్ళాడు. ఇవి Hungchunsa దేవాలయంలో నిక్షిప్తం చేయబడ్డాయి. 1096లో 4,730 సంపుటిలను 1,100 ప్రతులు తయారుచేయబడగా వీటిల్లో చాలా 1232లో దండెత్తిన మంగోలియన్ సైనిక సమూహాల చేతుల్లో నాశనమై పోయాయి.

8వ శతాబ్దం ప్రారంభంనుంచి అనేకమంది కొరియన్ బౌద్ధ సన్యాసులు భారతదేశం వెళ్ళి దేశాన్ని, అచ్చటి సంస్కృతిని అధ్యయనం చేయటానికి వెళ్ళి రెండు దేశాల మధ్య సాంస్కృతిక వారధిని నెలకొల్పారు. చైనా గ్రంథాలు ఉటకించిన వాటిని బట్టి ఈకాలంలో 56 మంది కొరియన్ బౌద్ధ సన్యాసులు భారత్ వెళ్ళారు. వీరిలో కొందరు నాలందా విద్యాలయం, గౌతమ బుద్ధుడు జ్ఞానోదయం పొందిన చోటు, బీహార్‌లోని 'మహాబోధి', అమరావతి (ఆంధ్ర) బౌద్ధ విహారాలు, తదితర ప్రదేశాలకు వెళ్ళి అనేక ఏళ్ళు అచ్చట ఉండి బౌద్ధమత జ్ఞానాన్ని పొంది స్వదేశం తిరిగి వెళ్ళారు.

కొరియాలో బౌద్ధమత ప్రవేశం జరిగిన తరువాత సంస్కృతం, పాలీ భాషలలో ఉన్న వివిధ గ్రంథాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసుకోటానికి కొరియన్ భాషలోకి అనువదించటం తప్పనిసరి అయింది. దీనికి అనుగణంగా 1446లో Yi వంశపు (1392-1910) రాజు Sejong అధ్వర్యంలో అప్పటి కొరియన్ బాషలోకి 28 సంస్కృత పదాలను దిగుమతి చేసుకున్నారు. ఈమిశ్రమ భాష పేరు Hangul. అప్పటి నుంచి బౌద్ధ గ్రంథాలు మార్పులతో కూడిన ఈనూతన భాషలోకి అనువదించబడ్డాయి. అంతేగాక, సంస్కృత అక్షరాలతో మిళితమై జపాన్‌లో ప్రాచుర్యం పొందిన 'Siddham'లిపిని కూడా కొరియన్లు దత్తత తీసుకున్నారు.

కొరియన్ బౌద్ధులు బౌద్ధ తత్త్వజ్ఞానం, అధిభౌతికజ్ఞానం (metaphysics), బుద్ధుడి గాథల గురించి అనేక పద్యాలను రచించారు. అలాగే వీరు అనేక భారత కథలు, అద్భుత గాథల గురించి కూడా కొరియన్ భాషలో లిఖించారు. ఈకారణంగా కొరియన్ పల్లె పాటలలో భారత సంగీత శృతులు, రాగాలు మిళితమై ఉన్నాయి. అంతేగాక భారత కళలు, వాస్తు శాస్త్రంలోని సూత్రాలు, శైలి కొరియన్ సంస్కృతి మీద చెఱురాని ముద్ర వేశాయి. అలాగే బోధిధర్మ చైనీయులకు నేర్పిన భారత **కలారిపయట్టు** యుద్ధ కళలు కొరియాలో ప్రవేశిస్తే అచ్చటివారు వాటిని మలుచుకుని Taekwondo గా మార్చుకున్నారు. (వివరాలకు జనవరి 2012 'కౌముది'లో " **క్రీడలు,**

**యుద్ధకళలు** " మీద ప్రచురించబడిన నా వ్యాసం చదవండి).




ఈనాడు ఉత్తర, దక్షిణ దేశాలుగా విడిపోయిన ఒకప్పటి సమైక్య కొరియా పఠం.



కొరియాలోని Gimhae (Kimhae) నగరంలో ఉన్న అయోధ్య రాకుమారి,

Suro స్థాపించిన Karak సామ్రాజ్యపు పట్టమహిషి Hue (Heo) సమాధి.



కొరియాలోని Baejke రాజు Chimryu పాలనా కాలంలో భారత బౌద్ధ సన్యాసి 'మీరనాధ' 384లో Moak పర్వతం దగ్గర నిర్మించిన Bulgapsa బౌద్ధ దేవాలయం (pagoda). ఇదే కొరియాలో అత్యంత ప్రాచీన బౌద్ధ దేవాలయం.

# వ్యాస కౌముది



**మనభారతం** **డా.వల్లూరుపల్లి శివాజీరావు**

35

ఈ భూమండలంలో అద్వితీయమైన,అసమానమైన సంపద, నాగరికత, సంస్కృతి, జ్ఞాన, విజ్ఞాన ప్రతిభలతో వేలాది సంవత్సరాలు(బ్రిటన్ మనదేశాన్ని కబళించడం మొదలు పెట్టిన 1757 వరకూ) తులతూగిన మన భారతదేశపు ఔన్నత్య చరిత్రగురించి నేను వ్రాసిన "ది గ్లోబల్ ఇండియా" అనే పేరుతో ఉన్న పుస్తకం జూలై 2009లో ఇండియాలో ప్రచురించబడింది. ఈ పుస్తకం అందరికీ అందుబాటులో ఉండదని భావించి అందులో పొందుపరిచిన కొన్ని ముఖ్యాంశాలని తెనుగులోకి అనువాదం చేసి 'కౌముది' మాసపత్రిక ద్వారా మీకు అందిస్తున్నాను.

ధారావాహికంగా వచ్చే ఈ ఉపాఖ్యానాలని మీరు చదివి, మీ పిల్లలకుకూడా తెలియచెప్పమని నా విన్నపం. ఈ విధంగా ఘనమైన మన భారతదేశ చరిత్ర భావితరాలకు కూడా చేరుతుందని నా చిన్న ఆశ..!!




## ప్రాపంచీకరణమైన భారత నాగరికత, సంస్కృతి, భాష, మతం, ఆధ్యాత్మికత, తత్త్వజ్ఞానం

### ఆగ్నేయ ఆసియా

## వియత్నాం

### ఛాం ప్రజలు, చంపా-హిందూసామ్రాజ్యం

చైనీయుల చరిత్రకారుల ప్రకారం ప్రాచీనకాలంలో భారతీయులు '**అంగద్వీపం**' అని పిలిచే వియత్నాంలో క్రీ.శ. 137లో 'శ్రీమార' (Sri Mara) ఇప్పటి రేవు పట్టణం 'దానాంగ్' (Da Nang)లో హిందూ సామ్రాజ్యాన్ని స్థాపించాడు. ఇదే '**చంపా**' (Champa Desa/Champa,చంపాదేశం) సామ్రాజ్యం. ఇప్పటి మధ్య- మరియు దక్షిణ-వియత్నాంలో ఉన్న దానాంగ్ ప్రదేశం '**ఛాం**' (Cham)

ప్రజల మాతృభూమి చంపా. దీనికి దక్షిణాన నివసించేKhmers,ఉత్తర వియత్నాంలోనిYueh (Viet; వియత్)ప్రజలు ఛాం ప్రజలకు దగ్గరలో ఉండేవారు. వీరుMalayo-Polynesian (Austronesian)భాషలకు సంబంధించిన '**ఛాం**' **భాష** మాట్లాడుతారు.

**దక్షిణ వియత్నాం లోని అధిక ప్రజలకు మూలం దక్షిణ భారతావనే!** చంపా సామ్రాజ్యానికి భారత్, చైనా, జావా, బోర్నియోలతో విస్తృతమైన వాణిజ్య సంబంధాలుండేవి. ఆకాలంలో ఆగ్నేయ-ఆసియాలో ఉన్న 5 హిందూ సామ్రాజ్యాలలో చంపా ఒకటి. మిగతా నాలుగు కాంబోడియాలోని '**ఫ్యునాన్**' (Funan) మరియు అంగ్‌కోర్ (Angkor), థాయ్‌లాండ్ లోని '**అయుత్య**' (Ayuthya), బర్మా లోని '**బగాన్**' (Bagan), మరియు ఇండోనేసియాలోని 'జావా సామ్రాజ్యాలు. ఈచంపా హిందూ సామ్రాజ్యం అవశేషాలు ఇప్పటి దక్షిణ వియత్నాంలోని Hội Anసమీపంలో ఉన్నMỹ Sơnపురాతన శిధిలాలలో కనపడతాయి.

ఉత్తర వియత్ ప్రజలు 1వ శతాబ్దంనుండి 10వ శతాబ్దంవరకు చైనీయుల పాలనలో ఉంటే దక్షిణాన ఉన్న చంపా 2వ శతాబ్దం నుండి 15వ శతాబ్దం వరకు భారత సామ్రాజ్యాలకు నెలవయింది. చంపా సామ్రాజ్యం ఉత్తర వియత్నాంలో ఇప్పటిDanangనుంచి దక్షిణ వియత్నాంలోని Nha Trangవరకు విస్తరించింది. వివిధ కాలాలో ఈసామ్రాజ్యం దక్షిణ తీరాన 5 చిన్న రాజ్యాలుండేవి (కింద ఇచ్చిన వియత్నాం పఠం చూడండి). ఇవి:

1. **ఇంద్రపుర**: 875-1000 మధ్య చంపా రాజధాని. ఇది దానాంగ్‌కు దగ్గరలోఉన్న ఇప్పటిDong Duongగ్రామం.
2. **అమరావతి**: ఈనాటి Quảng Namరాష్ట్రంలో ఉంది. ఆకాలంలో ఛాం ప్రజల ముఖ్య రేవుపట్టణంHội Anఇక్కడే ఉంది.
3. **విజయ**: వియత్ రాజుల ఒత్తిడి కారణంగా 1000 నుండి 1471వరకు చంపా సామ్రాజ్యానికి రాజకీయ, సాంస్కృతిక రాజధాని.ఈప్రదేశం కాంబోడియాలోని అంగ్‌కోర్ సామ్రాజ్యంచే ప్రభావితమయింది. ఇది ఆధునికBinh Dinhరాష్ట్రంలో ఉంది.
4. **కౌతర**: ఇప్పటిKhánh Hòaరాష్ట్రంలోని Nha Trangనగరం చంపాకు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కేంద్రంగా ఉంది.గోపుర సముదాయంతో ఇప్పటికీ ఉన్నదుర్గాదేవి 'Po Nagar'దేవాలయం దీనికిప్రతీక.
5. **పాండురంగ**: ఈనాటిNinh Thuậnరాష్ట్రంలో ఉన్నPhan Rang.1471నుంచి ఇది ఛాం ప్రజల రాజకీయ కేంద్రమయింది.

1471లో వియత్ ప్రజలు చంపాను ఆక్రమించి, ఉత్తర, దక్షిణ ప్రాంతాలను ఏకీకరణ చేశారు. ఈరెండు ప్రజలకు సరిహద్దు Red Riverపరివాహిక ప్రాంతంIndoChams-SinoVietsప్రజలకు సరిహద్దుగా ఉంది. దీనికి కుడివైపు తీరాన ఇప్పటి వియత్నాం 'హనోయ్' (Hanoi) ఉంది. ఈనదేIndo-Chinaలో రెండు ప్రాచీన నాగరికతలకు కూడా సరిహద్దు.

380-413 మధ్య చంపా రాజుగా ఉన్న '**భద్రవర్మ**' ఉత్తర, మధ్య, దక్షిణ భాగాలను పరిపాలించాడు. 7వ శతాబ్దం వరకు విష్ణువు ముఖ్య దేవుడయితే, 8వ శతాబ్దం మధ్యలో శైవభక్తి ప్రాచుర్యం పొందింది. భద్రవర్మకాలంలోMỹ Sơn(హిందూ గుళ్ళ సముదాయం)లో '**భద్రేశ్వరస్వామి**' (శివ) దేవాలయాన్ని నిర్మించాడు (క్రింద ఇచ్చిన చిత్రం చూడండి). ఛాం ప్రజలకు జాతీయ పుణ్య క్షేత్రంగా వర్ధిల్లిన ఈగుడి 7వ శతాబ్దం మొదట్లో అగ్నికి ఆహుతి అయితే '**శంభువర్మ**' (పాలన577-629)లో దీనిని పునర్నిర్మించాడు. దీని చుట్టుప్రక్కల 70 ఇతర గుళ్ళు, స్థూణికలు ఉన్నాయి. **ఈగుడి సముదాయంలోని చాలా భాగం 1969 ఆగస్ట్‌లో ఒక వారంలో జరిపిన అమెరికా జరిపిన విమాన దాడులకు బలి అయ్యింది!**

భద్రవర్మ తన జీవిత చరమాంకంలో సింహాసనాన్ని త్యజించి, భారతావని వెళ్ళి గంగానదీ తీరాన గడిపి తనువు చాలించాడు.ఈయన తరువాత ఛాం ప్రజలున్న పాంతాంలో రెండు రాజ్యాలేర్పడ్డాయి. ఇవి '**పాండురంగ**' (ఇప్పటి Phanrang, 754-860), '**భృగు**' (860-985).

ఆకాలంలో ఛాం ప్రజలు సంస్కృతం నేర్చుకుని దానిని తమ అధికార భాషగా ఉపయోగించారు. ఈకారణంగా చాలామంది చంపా రాజులు సంస్కృతంలో పండితులయ్యారు. కాని అభిలేఖనాల (inscriptions)లో 'బ్రహ్మీ' లిపిని మాత్రం వాడారు. ఛాం ప్రజలు ఎంతో ఉత్సాహంతో వేదాలు, ధర్మశాస్త్రాలు, ఇతిహాసాలు, పురాణాలను చదివి అవి ఉద్భోదించిన ప్రకారం తమ జీవితాలను మలచుకున్నారు. వీరు శైవ, వైష్ణవ గ్రంథాలు, '**పాణిని**' రచించిన సంస్కృత వ్యాకరణం (అష్టాధ్యాయ), 'మనుస్మృతి', తదితర ప్రామాణిక (classical) గ్రంథాలు, బౌద్ధమత తత్త్వజ్ఞానం క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. శివ, విష్ణువు, బ్రహ్మలను వేర్వేరు పేరులతో - ఆరాధించారు. ఉదాహరణకు లక్ష్మీదేవిని 'పద్మ', 'శ్రీ' అని సంబోధించేవారు. కాని ఛాం ప్రజలకు శివుడు సర్వోన్నతమైన ఆరాధ్యదైవం. ఈరోజున Mỹ Sơnఉన్న చోట చంపా కాలానికి చెందిన ఒక శివలింగం గర్వంగా నిలబడిఉంది. ఇతర దేవుళ్ళను ఛాం ప్రజలు పూజించినా, అది చిన్న గుళ్ళల్లో మాత్రమే.

ఛాం ప్రజలు హిందూ దేవుళ్ళ రూపాలు తమ సంస్కృతిని మేళవించి విశిష్టమైన భిన్న రూపాలతో మలచుకున్నారు. ఉదాహరణకు ఒకచోట శివలింగం ఒక 'యోని'తో కలిపి చెక్కబడితే, వేరొకచోట అనేక లింగాలు ఒక యోని తిన్నె (platform) మీద చెక్కబడినాయి. ఈప్రజలు 'దేవతామాత' (Mother Goddess)ను 'ఉరోజ' (వక్షస్థలం) రూపంలో ఉన్న ప్రతిమను రాధిస్తారు. వీరు భారతీయ సంస్కృతి, తత్త్వజ్ఞానాన్ని స్వీకరిస్తూ, ఒక విభిన్నమైన సంస్కృతి, కళలను రూపొందించుకున్నారు. 1471లో చంపా సామ్రాజ్యం అంతరించిన తరువాత కొంతమంది ప్రజలు మహమ్మదీయులుగా మారినా, మిగిలినవారు ఈనాటికీ హిందూ సాంప్రదాయాలు, ఆచారాలను పాటిస్తున్నారు.

ప్రస్తుతం ఛాం ప్రజలు వియత్నాం తీరాన Nha Trangమరియు Phan Thietమధ్య ప్రదేశంలో నివసిస్తున్నారు. ఈదేశంలోని అతి పెద్దదయిన అల్ప సంఖ్యాకవర్గ ఈస్వజాతి ప్రజలు సమానత్వం కోసం పోరాడుచున్నారు. Balmonsఅని పిలువబడే ఈ ఛాం హిందువులు ఈరోజుకూ తమ భాష, సంస్కృతి, తమ నమ్మకాలను నిలుపుకుంటున్నారు. వీరిలో చాలా మంది అమెరికా, ఇతర దేశాలకు వెళ్తే, మిగిలిన ఒక లక్ష మంది ఈనాడు దక్షిణ వియత్నాంలో Ho Chi Minh City (ఒకప్పటి Saigon)లో ఉన్న '**మారియమ్మన్**' దేవాలయం (క్రింద ఇచ్చిన చిత్రం)లో పూజలు చేస్తారు. వియత్నాం యుద్ధంలో కొన్ని హిందూ దేవాలయాలు ధ్వంసమయినా 1975 నుంచి ఉత్తర, దక్షిణ ప్రదేశాలు ఏకీకరణ తదుపరి మరికొన్ని మూసివేయబడ్డాయి.

### వియత్నాంలో బౌద్ధమత వ్యాప్తి

బౌద్ధమతం ఉత్తర వియత్నాంలో చైనా, మధ్య-ఆసియానుంచి 1వ శతాబ్దంలోనూ, దక్షిణ వియత్నాంలో భారత వర్తకుల ద్వారా మరుసటి శతాబ్దంలోనూ ప్రవేశించింది. ఈ 2వ శతాబ్దంలో దక్షిణ భారత్.నుంచి '**కాలాచార్య**', '**మహాజీవక**'అనే ఇద్దరు బౌద్ధసన్యాసులు మొదట కాంబోడియా లోని 'ఫునాన్' సామ్రాజ్యం చేరి అక్కడనుంచి Giao Chỉ(ఆకాలంలో వియత్నాం పేరు) చేరారు. మహాజీవక తదుపరి చైనా వెళ్తే, కాలాచార్య తన జీవితాంతం వియత్నాంలోనే ఉన్నాడు. ఈయన 179లో రాజధానిLuy Lâu లో వియత్నాంలోనిమొట్టమొదటి బౌద్ధకేంద్రాన్ని నెలకొల్పాడు. అప్పటినుండి 18 శతాబ్దాలు మహాయాన బౌద్ధమతం ప్రాచుర్యంలోఉన్నా ఉత్తర వియత్నాం భౌగోళికంగా చైనాకు దగ్గరగా ఉన్నందున ఉత్తర వియత్నమీయులు చైనీయుల బౌద్ధమతాన్ని ఆచరించారు.

971లో Đinh సామ్రాజ్యపు రాజు Đinh Bộ Lĩnh బౌద్ధమతాన్ని అధికారిక మతంగా గుర్తించింది. అప్పటినుండి 4 శతాబ్దాలు నిరాటంగా వర్ధిల్లిన బౌద్ధమతం Later Lêసామ్రాజ్య కాలం (1428-1527; 1533-1788) లో నిరాదరణకు గురైనా Nguyễnరాజుల కాలం (1802-1945) లో దీని ప్రభావం కొంతవరకు పుంజుకుంది. ఈమతం పూర్తి పునరుజ్జీవం 1920లో ప్రారంభించబడినా ఉత్తర

వియత్నాంలోని కమ్యూనిస్ట్ ప్రభుత్వ మూలకంగా కొంతకాలం అణగద్రొక్కబడింది. 1975 తరువాత ఉత్తర, దక్షిణ వియత్నాం ప్రాంతాలు ఏకీకరణ అయిన తరువాత బౌద్ధమత ప్రాబల్యం పెరిగి చివరకు 2007లో ప్రభుత్వంచే అధికారిక మతంగా గుర్తించబడింది.

బౌద్ధమతం చంపా సామ్రాజ్యంలో ఏనాడో ప్రవేశించినా దీని ప్రాముఖ్యత 9వ శతాబ్దం నుంచే మొదలయింది. కాని హిందూమత ప్రభావం అత్యధికంగా ఉన్న దక్షిణ వియత్నాంను 15వ శతాబ్దంలో బలమైన ఉత్తర వియత్నమీయులు ఆక్రమించిన తదాది మహాయాన బౌద్ధశాఖ దక్షిణాన వ్రేళ్ళూనుకోవటం ప్రారంభమయింది. 18వ శతాబ్దం వచ్చేసరికి ఖ్మేర్ ప్రజ లున్న దక్షిణ వియత్నాంలో మహాయాన సాంప్రదాయం బలపడింది. కాని 1920వ దశకంలో తెరవాద (హీనయాన) ధ్యాన పద్ధతిలో నిమగ్నమవటం, బుద్ధుడు ప్రవచించిన సూత్ర నియమావళి (వినయపితాక, సూత్రపితాక, అభిధర్మపితాక)ని అధ్యయనంచేసి వాటిని ఆచరించటం ప్రారంభించారు. 1947-50లో అప్పటి సైగాన్ నగరంలో నిర్మించబడిన **'జేతవన విహార'**(Kỳ Viên Tự) తెరవాద కార్యక్రమాలకు కేంద్రమయింది.

అప్పటి నుంచి 1997 వరకు ఒక్క 'హోచిమిన్ సిటీ' (సైగాన్)లోనే 19 తెరవాద బౌద్ధ దేవాలయాలు నిర్మించబడితే, మిగతా దక్షిణ, మధ్య వియత్నాం ప్రాంతంలో 45 దేవాలయాలు ఏర్పాటు చేయబడ్డాయి. వీటిల్లో ముఖ్యమైనది దక్షిణ తీరాన Vung Tauపట్టణంలో 10.2 మీ. (35 అ.) ఎత్తున పద్మం మీద ఆసీనుడైన గౌతమ బుద్ధుడు (శాక్యముని) ఉన్న Thích Ca Phật Đài దేవాలయం. రెండు సహస్రాబ్దాలు నిరాటకంగా వర్ధిల్లిన హిందూ, బౌద్ధమతాలచేత ప్రభావితులైన వియత్నమీయులు ఈరోజున తమ దైనందిన జీవితాలలో భారత సాంస్కృతిక, ఆధ్యాత్మిక, ఆచార, సాంప్రదాయాలను హెచ్చుగానే పాటిస్తున్నారు. ఈనాడు 90 మిలియన్ల జనాభాఉన్న వియత్నాంలో 55శాతం (50 మిలియనులు) బౌద్ధమతాన్ని ఆచరించేవారే.




దక్షిణ వియత్నాంలోని (చిలకపచ్చరంగు) చంపా హిందూసామ్రాజ్యంలోని 5 రాష్ట్రాలు (ఇంద్రపుర, అమరావతి, విజయ, కౌతర, పాండురంగ). పసుపుపచ్చరంగులో ఉన్నది ఉత్తర వియత్నాం.



మధ్య వియత్నాంనిఇప్పటిQuảng Namరాష్ట్రంలో భద్రవర్మ (పాలన: 380-413) నిర్మించిన 'భద్రేశ్వరస్వామి' (శివ) దేవాలయం.

ఈ శివాలయంతో కలిసి ఉన్న గుళ్ళ సముదాయం (Mỹ Sơn)1969ఆగస్టు నెలలో అమెరికా వైమానిక దాడులకు బలిఅయ్యింది.




దక్షిణ వియత్నాంలో Ho Chi Minh City (ఒకప్పటి Saigon)లో ఉన్న 'మారియమ్మన్' హిందూదేవాలయం



వియత్నాంలోని Bắc Ninhరాష్ట్రంలో 1656లో నిర్మించబడిన 'అవలోకితేశ్వర' (బోధిసత్త్వుడు; బుద్ధుడు) విగ్రహం.



వియత్నాంలోని Vung Tauపట్టణంలో 35 అడుగుల ఎత్తున పద్మం మీదఆసీనుడైన గౌతమ బుద్ధుడు

## ఫిలిప్పీన్స్

పసిఫిక్ మహాసముద్రంలో 7,100 పైచిలుకు ద్వీప సముదాయంతో కలిసిఉన్న ఫిలిప్పీన్స్ జూన్ 1570లో స్పానిష్-వలసదారులు మనిలా Bay ప్రాంతంలో స్థిరపడేవరకు భారత, చైనా సంస్కృతిలతో పెనవేసుకుపోయింది. ప్రాచీన భారతీయులకు '**కళింగద్వీపం**'గా పరిచయమైన ఫిలిప్పీన్స్‌లో లభ్యమైన పురావస్తు ఆధారాలనుబట్టి ప్రస్తుత శకారంభానికి ముందునుంచే ఈరెండు దేశాల మధ్య సంబంధాలున్నాయని ధృవపడింది.

భారత-ఫిలిప్పీన్స్ వాణిజ్య సంబంధాలు మాత్రం ప్రస్తుత శకారంభంనుంచే మొదలయ్యాయి. ఇటీవల బయల్పడిన 1800 ఏళ్ళ నాటి భారత నాణాలను బట్టి మలయా ద్వీపకల్పం(Malay Archipelago)లోని భారత వర్తకులు అనేక శతాబ్దాలపాటు ఫిలిప్పీన్స్‌తో వాణిజ్య సంబంధాలను నెరపారు. 10వ శతాబ్దంలో ఫిలిప్పీన్స్‌లోని ఈశాన్య (northeast) మూల ఉన్న Mindanaoద్వీపంలో స్థాపించబడిన Butuan రాజ్యం దక్షిణ వియత్నాంలోని 'చంపా', మరియు సుమాత్రాలోని శ్రీవిజయ సామ్రాజ్యాలతో వాణిజ్య సంబంధాలను ఏర్పరచుకున్నారు. ఆకాలంలో ఈరాజ్యం బంగారపు గనులు, బంగారపు నగలకు ప్రసిద్ధమైంది. Butuan ప్రజలు హిందూ, బౌద్ధమతా లను స్వీకరించి వివిధ దేవుళ్ళనుఆరాధించారు. పిలిప్పీన్స్‌లో వర్ధిల్లిన మరో భారత వంశస్థుల రాజ్యం 'Cebu' (Sebu). సుమాత్రాను ఆక్రమించిన చోళ వంశానికి చెందిన రాకుమారుడు 'శ్రీ లుమయ్' (లుమయ;Lumaya) దీనిని 1450 ప్రాంతంలో స్థాపించాడు.

## ఫిలిప్పీన్స్‌లో భారత భాష, సంస్కృతి ప్రభావం ఎంతవరకు ఉంది?

వర్తకులతోపాటు హిందూ, బౌద్ధ పండితులు నెఱపిన సంబంధ బాంధవ్యాలవల్ల ఈదేశస్తులు అనేక సంస్కృత,ద్రావిడ భాషా (తమిళం, తెలుగు) పదాలను స్వీకరించి తమ భాషలో మేళవించుకున్నారు. వివిధ ప్రాచీన ఫిలిప్పినో ఉన్నతాధికారులు, ముఖ్య కార్యనిర్వాహకులు, ఉన్నత కుటుంబ స్త్రీలు సంస్కృతంలో మాట్లాడేవారు. వీరందరికీ సంస్కృత నామధేయాలే ఉన్నాయి.

తమ దేశం మీద ఈభారత భాషా ప్రభావం గురించి ఫిలిప్పీన్స్ సుప్రీం కోర్టు జడ్జి (1875-1941) ఇలా వ్యాఖ్యానించాడు: "మా దేశంలోని మాండలికాలు (dialects) ద్రవిడ కుటుంబానికి చెందినవే. మనిలా Bay తటి, మరియు Luzon తీరంలోని వివిధ ప్రదేశాల పేర్లకు మూలం సంస్కృత భాషయే."

ఉదాహరణకు ఈనాడు ఫిలిప్పిన్స్ లో మూడవ వంతు ప్రజలకు మాతృభాష , ఇతరులకు రెండవ భాష అయిన Tagalog భాషలో కలిసి రూపాంతరమైన కొన్ని సంస్కృత పదాలను పరిశీలించండి: **బుధి: బోధి; దలిత: ధరిత్రి; దుఖ: దుఃఖ; గురో: గురు; సంపలతయ: సాంప్రదాయ; లాహో: రాహు; మహార్లిక: మహార్ధిక; అశవ: స్వామి; బాగే: వగై** (తమిళం); **తల: తార.**

ఫిలిప్పిన్స్ మాట్లాడే మరో ముఖ్యభాష Kapampanganలో మిళితమైన కొన్ని సంస్కృత పదాలు: **కల్మ: కర్మ; దమ్మ: ధర్మ; మంతల: మంత్ర; లూప: రూప; సబ్ల: సర్వ; లావు: రాహు; గలుర: గరుడ; లక్సిన: దక్షిణ.**

ఆకాలంలో ఫిలిప్పీన్స్‌లో వర్ధిల్లిన మతం, సాహిత్యం, పరిశ్రమ, వ్యవసాయం, యుద్ధకళలు, మొదలగునవి ఆదేశస్థులను ఎంత గానో ప్రభావితంచేసిన హిందువుల చెప్పుచేతల్లోనూ, ఆధిపత్యంలోనూ ఉన్నాయి. అలాగే జానపద విజ్ఞానంలో అత్యధిక భాగానికి మూలం భారతావనే!ఆదేశంలోనిఆదిమవాసులతో సహా ప్రతి మానవ జాతి సంస్కృతికి మూలం భారతదేశమే. అదీ దక్షిణ భారత్ ఇచ్చిన బహు మతియే. ఆకాలంలో భారత సంస్కృతితో తడిసి ముద్దయిన భూవైశాల్యం ఇప్పటి ఫిలిప్పీన్స్ భూభాగంలో సుమారు 18,515 చ.కి.మీ. (7,150 చ.మై.) ఉందని అచ్చటి చరిత్రకారులే పేర్కొన్నారు.

ఇప్పటికీ ఈదేశంలో 'రామాయణం' చాలా ప్రజాదరణగల నాటకం. ఈ దేశపు తూర్పు మొనలో ఉన్న Mindano ద్వీపంలోని Maranao (Maranaw) ప్రజలు రామాయణ గ్రంధాన్ని రూపాంతరీకరించి ఒక ప్రత్యేక ఇతిహాసాన్ని తయారుచేసుకున్నారు. ఈనాటికీ Luzon, Mandanao అనబడే కొండజాతుల వారి మనస్సులు హిందూ 'త్రిమూర్తులు',వేదకాలపు దేవుళ్ళ (దేవతల)తో నిండి, వారియందే

ఈప్రజలు భక్తిభావంతో ఉంటారు. మధ్య Cebu ప్రాంతంలో 'అవలోకితేశ్వర' ప్రతిమతో పాటు 'గరుడ' బంగారు ప్రతిమ కూడా బయల్పడింది. అలాగే దక్షిణ Luzon లో అవలోకితేశ్వర విగ్రహం కనుగొనబడింది. వీటిని బట్టి పొరుగుదేశాలలో వర్ధిల్లిన 'ఫ్యునాన్', 'శైలేంద్ర', 'మజపహిత' సామ్రాజ్యాలతో దక్షిణ ఫిలిప్పీన్స్ దగ్గరి సంబంధాలు కలిగియున్నట్లుగా ధృవపడింది.

ఈనాడు హిందువులు, బౌద్ధులు అతి తక్కువ సంఖ్యలోఉన్న ఫిలిప్పీన్స్ మీద స్పానిష్ ప్రభావం పడక ముందువరకు అచ్చటి రాజకీయ వ్యవస్థ భారతమూసలో ఉంటే, న్యాయ నియమావళి 'మనుస్మృతి' నమూనాలో ఉంది. 1935లో ఈదేశపు రాజ్యాంగాన్ని (Constitution) రచించినప్పుడు రాజకీయనాయకులు 'మను మహర్షి' విగ్రహాన్ని శాసన సభలో ప్రతిష్ఠించారు. ఈవిగ్రహం క్రింది భాగాన మను గురించిన వ్యాఖ్య ఇలా ఉంది: "మానవాళికి న్యాయ నియమావళిని ఇచ్చిన మొట్ట మొదటి, అత్యంత మహనీయుడు, మేధస్సుగల వ్యక్తి" (The First, the Greatest, and the Wisest Law-giver of Mankind). మను ఛాయాచిత్రం ఫిలిప్పీన్స్ అధ్యక్షుడి పీఠానికి వెనుక అమర్చబడి ఉంది. మరొక్క ఆసక్తిగల విషయ మేమిటంటే ఫిలిప్పీన్స్ దేశపు జాతీయ పుష్పం భారతావని నుంచి దిగుమతి కాబడ్డ, సువాసన వెదజల్లే 'చంపక' (*Micheliachampaka*). దీనిని మనం సంపెంగ అంటే, ఫిలిప్పీనీయులు 'Sampaguita' అంటారు.



ఫిలిప్పీన్స్ దేశ పటం




Butuanలోబయల్పడిన హిందూ-బౌద్ధదేవతButuanలో బయల్పడిన హిందూ బ్రాహ్మణులు

'కినారి'బంగారు విగ్రహం.ధరించిన బంగారు పైపంచె (vestment).




**మనభారతం** **డా.వల్లూరుపల్లి శివాజీరావు**

## 36

ఈ భూమండలంలో అద్వితీయమైన,అసమానమైన సంపద, నాగరికత, సంస్కృతి, జ్ఞాన, విజ్ఞాన ప్రతిభలతో వేలాది సంవత్సరాలు(బ్రిటన్ మనదేశాన్ని కబళించడం మొదలు పెట్టిన 1757 వరకూ) తులతూగిన మన భారతదేశపు ఔన్నత్య చరిత్రగురించి నేను వ్రాసిన "ది గ్లోబల్ ఇండియా" అనే పేరుతో ఉన్న పుస్తకం జూలై 2009లో ఇండియాలో ప్రచురించబడింది. ఈ పుస్తకం అందరికీ అందుబాటులో ఉండదని భావించి అందులో పొందుపరిచిన కొన్ని ముఖ్యాంశాలని తెనుగులోకి అనువాదం చేసి 'కౌముది' మాసపత్రిక ద్వారా మీకు అందిస్తున్నాను.

ధారావాహికంగా వచ్చే ఈ ఉపాఖ్యానాలని మీరు చదివి, మీ పిల్లలకుకూడా తెలియచెప్పమని నా విన్నపం. ఈ విధంగా ఘనమైన మన భారతదేశ చరిత్ర భావితరాలకు కూడా చేరుతుందని నా చిన్న ఆశ..!!


డా.శివాజీరావు

## ప్రాపంచీకరణమైన భారత నాగరికత, సంస్కృతి, భాష, మతం, ఆధ్యాత్మికత, తత్త్వజ్ఞానం

## చైనా

"ఒక్క సైనికుడుకూడా సరిహద్దు దాటనవసరం లేకుండా ఇండియా చైనాను జయించి రెండువేల సంవత్సరాల పాటు ఆధిపత్యం వహించింది.....ఈసాంస్కృతిక విజయాన్ని ఇండియా ఏనాడూ తమ పొరుగు దేశాలమీద బలవంతంగా రుద్దలేదు. ఇది చైనా విషయంలో కేవలం స్వచ్ఛందంగా శోధించినదీ, స్వచ్ఛందంగా నేర్చుకున్నదీ, స్వచ్ఛంద తీర్థయాత్రల ద్వారా స్వచ్ఛందంగా సమ్మతించి, స్వీకరించిందే..... మాకు లెక్కించటం నేర్పిన ఇండియాకు మేము ఎంతో ఋణపడి ఉన్నాం....." అని 1938-41మధ్య అమెరికాలోని చైనా రాయభారి 'హ్యుషి (Hu Shih 1891-1962)అని ఒక ఉపన్యాసంలో పేర్కొన్నాడు.

చైనీయుల పూర్వీకులు క్రీ.పూ. 2900 ప్రాంతంలో కాశ్మీర్, లధక్, టిబెట్, పంజాబు పర్వత భూముల నుంచి చైనా మైదాన

(Plains) ప్రాంతం వెళ్ళారు. వంశపరిణామక్రమా (genealogy)న్ని బట్టి చైనీయులు, తార్తారీలు (Tartarys - జిన్‌జియాంగ్/ Xinjiang, మంగోలి యా, మంచూరియా, సైబీరియా ప్రజలు) భరత వంశపు రాజు 'పురూరవ' వారసులని ధృవపడుతుంది. క్రీ.పూ. 4వ సహస్రాబ్దానికి చెందిన మహాభారత గ్రంథం (3వ పర్వం అధ్యాయం 176; 6వ పర్వం, అధ్యాయం 6, 9వ శ్లోకం)లో పలు సార్లు చైనా 'చీనా' (Cina) లేక 'చీనరథ (Cinaratha) గాను, అచ్చట నివసించే పసుపు వర్ణ 'చీనీయులు' (Cinas) హిమాలయాలకు ఆవలి వైపున నివసించే ప్రజలు గానూ పేర్కొనబడింది. 'మనుస్మృతి', కౌటిల్యుని 'అర్ధశాస్త్ర' తదితర గ్రంధాలు ఆగ్నేయ-ఆసియావలే చైనా కూడా ప్రాచీన భారతీయుల వలసాధిపత్యంలో ఉన్నట్లుగా ఉంటంకించింది. ఆకాలంలో చైనీయుల మతం, సంస్కృతికి మూలం భారతావనే అని నిస్సందేహంగా చెప్పవచ్చు.

క్రీ.పూ. 4వ శతాబ్ధంలో Yunnan (నైఋతీ-Southwest-చైనా), అగ్నేయ-చైనాలో స్థిరపడిన భారత క్షత్రియ వారసులు హిందూ రాజ్యాల నేర్పర చుకుని పాలించేవారు. చైనాలోని న్యాయాధిపతులు, సంపన్నుల భాష 'మాండరిన్' (Mandarin) అనే పదానికి మూలం సంస్కృత 'మంత్రి' (Mantrin). ఈపదం మొదట మలయాలో 'మెంతిరిన్' (Menterin)గా మారి అచ్చటనుంచి చైనా వెళ్ళిన తరువాత 'మాండరిన్'గా మారింది. అలాగే సంస్కృత పదం 'ప్రాచీన' (ancient) నుంచే 'చైనా' పదం అంకురించిం దని కొందరి భాషా శాస్త్రజ్ఞుల అభిప్రాయం. కాని చైనీయులు చైనా అంతటిని క్రీ.పూ. 221-207 మధ్య ఏకీకరణ చేసిన 'Ch'in' రాజ్యం నుంచే Chi-na అనే పేరు వచ్చింది. దీనిని చైనీయులు వ్రాసినప్పుడు 'Shin' గా మారితే జపనీయులు ఆవిధంగానే 'Shin' అని పలికారు. ఈపదం యూరోప్‌లో ప్రవేశించిన తరువాత ఫ్రెంచ్ ప్రజలకు 'Chine'గానూ, చివరకు ఇంగ్లీషు వారికి 'China' గానూ మారింది. ఉత్తర-, నైఋతీ చైనా ప్రాంతాలలో మాట్లాడే మండలికాలన్నిటినీ భాషా శాస్త్రజులు 'మాండరిన్' మాండలికాలంటారు.

## భారత్ దాత అయితే, చైనా గ్రహీతా?

చైనీయుల తత్త్వజ్ఞానం, ఖగోళ శాస్త్రంలో ప్రావీణ్యత, రాజనీతి, మొదలగువాటికి వేదాలే మూలం. ఈవిషయం గురించి చైనీస్-అమెరికన్ సాహితీవేత్త 'Lin Yutang' (1895-1976) ఇలా వ్రాశాడు: "అనేకమంది కవులు, ఋషులు, ఇతర భారత సిద్ధహస్తుల ద్వారా ఏనాడో మేల్కొని ప్రవీణులైన భారతీయుల సాంగత్యం ద్వారానే చైనీయుల బుద్ధి వికసించింది.... భారత్ చైనాకు ఊహాత్మకమైన సాహిత్యం లోనూ, ప్రపంచానికి త్రికోణమితి (trigonometry) వర్గ సమీకరణలు (quadratic equations), వ్యాకరణం, భాషాధ్వని (phonetics) అరేబియన్ నైట్స్ (Arabian Nights) జంతువుల కథలు, చదరంగం, తత్తత్త్వశాస్త్రం మొదలగు వాటిల్లో గురువుగా చెలా మణి అయింది. భారత గని నుండి వచ్చిన మత విజ్ఞానం అత్యధికమయితే, చైనా నుంచి వచ్చింది అతి స్వల్పం. భారత్ నుండి చైనా వైపుకు చిన్న దారగా పార్లిన మత, ఆత్మస్ఫూర్తి తూర్పు ఆసియాకు వరదలాగా ప్రవహించి సంపూర్తిగా ముంచివేసింది."

Lin Yutang ఇంకా ఇలా అన్నాడు: "ఎవరైనా మతస్ఫూర్తి లేనివారు ప్రపంచంలోని అన్నిదేశాలకంటే భారత్ వైపుకు తిరిగితేనే ధర్మం, న్యాయం, సముచితం..... ఇండియా మతాచార్యులు, పండితులను పంపితే, చైనా యాత్రీకులను పంపించింది. ఒక స్పష్టమైన, గమనించదగ్గ విషయమేమిటంటే ఈరెండు నాగరికతల బాంధవ్యాలలో భారత్ ఎల్లప్పుడూ దాత అయితే, చైనా గ్రహీతయే. ఈకారణంగా అనేక శతాబ్దాలపాటు చైనా 'Greater India'లో ఒక భాగం అయింది; అదీ ముఖ్యంగా బల సంపన్నులైన (Tang: 618-906),

(Sung/Song: 960-1279) వంశపు రాజుల కాలంలో."

చైనీయుల మతాధారిత జీవితాన్ని భారతీయ మతసిద్ధాంతాలు, ఆచరణలు, సర్వదేవతాగణం, ఆచారాలు, మొదలగు విషయాలలో విస్తారంగా ప్రభావితం చేశాయి. అశోకమౌర్యుని కాలం నుండి 1,000 ఏళ్ళ పాటు అంతులేని మంది బౌద్ధమత ప్రచారకులు, దూతలు, పండితులు, యాత్రీకులు భారత చైనాల మధ్య ప్రయాణించారు. కాని Eastern Jin పాలనాకాలం (265-420) నుంచే బౌద్ధమతం చైనాలో వడివడిగా వృద్ధిచెందింది. అప్పటినుంచి ప్రవేశించిన బౌద్ధమత సూత్రాల ద్వారా అప్పటికి చైనాలో విలసిల్లుతున్న Confucianism మతం కూడా ఉత్తేజింపబడి, ప్రభావితమయ్యి తద్వారా 'నవ్య-Confucianism' ప్రారంభమవటానికి నాంది అయింది. అంతేగాక Taoism లోని సాధికారిక సాహిత్యం, దైవం మొదలగు విషయాలలోకూడా బౌద్ధమతం వల్ల ప్రభావితమైనాయి.

Wei వంశం (386-534) పాలనలో ఉత్తర చైనాలో బౌద్ధమతం అధికారిక మతంగా వర్ధిల్లింది. 581-618 మధ్య రెండు తరాల పాటు చైనాను ఏలిన Sui వంశంరాజులు (581-618) ఒక ప్రముఖ హిందూ భారతసంతతి రాజకుంటుంబమే! ఆతరువాత వచ్చిన Tang రాజులు హిందూ, బౌద్ధమతాలు రెండిటిని ఆదరించారు. వీరి పాలనలో భారత-చైనాల మధ్య సాంస్కృతిక సంబంధాలు ఉచ్ఛస్థితిలోకి వచ్చాయి. అపుడే చైనీయులమీద బౌద్ధమతం చెరగని ముద్ర వేసింది. ఈ కాలంలోనే అనేక బౌద్ధ-సంస్కృత గ్రంధాలు -ముఖ్యంగా '*బుద్ధసూత్ర*' (*బుద్ధవచన*), '*అభిధర్మ*', '*వినయక*' మొదలగునవి - చైనా భాషలోకి అనువదించబడ్డాయి. ఈ అనువాద గ్రంధాలు చైనాలో ఈనాటికీ సంరక్షించబడుతూ ఉంటే భారత్‌లో ఉన్న వాటి మూల గ్రంధాలు నిరంతర మహమ్మదీయ దాడులకు బలైపోయాయి.

## భారతావని చైనాకు ఏమిచ్చింది?

స్వలాపేక్ష లేకుండా భారత్ నిస్వార్ధంగా చైనాకు చాలా చాలా ఇచ్చింది. ప్రస్తుత శకంలో చైనాను సందర్శించిన ముఖ్య భారత పండితులలో ఒకరైన 'కశ్యప మాతంగ' Eastern Han వంశపు (25-220) రాజు Ming Ti (28-75) ఆహ్వానం మేర 65వ సంవత్సరంలో తన శిష్యుడు 'ధర్మరక్ష' సమేతుడై చైనా వెళ్ళాడు. వీరు అనేక భారత బౌద్ధ గ్రంధాలను చైనీస్ భాషలోకి అనువదించారు.

అప్పటినుంచి 8వ శతాబ్దాంతం వరకు సుమారు 40 మంది భారత బౌద్ధ పండితులు--ముఖ్యంగా మహాయాన, తంత్రయాన, వజ్రయాన శాఖలకు సంబంధించినవారు--చైనా వెళ్ళి అనేక భారతగ్రంధాలను చైనీస్ భాషలోకి అనుదించారు.. వీరిలో 'బుద్ధభద్ర', 'జీనభద్ర', 'కుమారజీవ', 'బోధిధర్మ', 'పరమార్ధ', 'జీనగుప్త', 'వజ్రబోధి', 'అమోఘవజ్ర' అతి ముఖ్యులు. వీరిలో ప్రతి ఒక్కరు తన వెంట మరి కొందరు బౌద్ధ సన్యాసులు, శిష్యులను వెంటపెట్టుకువెళ్ళారు. అలాగే కనీసం 200 మంది చైనీయ పండితులు కూడా భారత్‌లో అనేక సంవత్సరాల పాటు పర్యటించి, వివిధ విద్యాలయాలలోనూ, బౌద్ధాచార్యులవద్ద మత, ఆధ్యాత్మిక, భాషా పరిజ్ఞానం, మొదలగు అంశాలలో విద్యనభ్యసించి, ప్రవీణులయ్యి తిరిగి వెళ్తూ వేలాది సంస్కృత గ్రంధాలను తీసుకువెళ్ళి వాటిని వారి భాషలో అనువదించుకున్నారు. ఇది చారిత్రక సత్యం.

401లో కుమారజీవ చైనాలో బౌద్ధ తత్త్వశాస్త్రం మీద 47 పుస్తకాలు వ్రాశాడు. అంతేగాక ఆచార్య నాగార్జుడి జీవిత గ్రంధంతో పాటు, 37 ఇతర సంస్కృత గ్రంధాలనుకూడా అనువదించాడు. బుద్ధభద్ర (చైనీయులకు Batuo) 464లో చైనా వెళ్ళి అచ్చట 'నికయ' బౌద్ధశాఖను 30 ఏళ్ళు బోధించి 495లో ఉత్తర-మధ్య చైనాలోని హెనాన్ రాష్ట్రంలో 'షావొలిన్' (Shaolin) బౌద్ధమతాన్ని స్థాపించి

'ధ్యాన' మార్గానికి అంకురార్పణం చేశాడు.

28వ (చివరి) బౌద్ధ మతపీఠాధిపతి బోధిధర్మ 526లో Liang వంశపు రాజు Wu Di (అసలు పేరు Xiao Yan, పాలన 502-549) కాలంలో చైనాలో బుద్ధభద్ర స్థాపించిన షావొలిన్ బౌద్ధమఠంనుంచి వెళ్ళి చైనీయులను చాలా ప్రభావితం చేశాడు. బౌద్ధమతాన్ని స్వీకరించిన ఈరాజును 'బోధిసత్వ మహారాజు' అని ప్రజలు సంబోధించేవారు. మాళవ రాజ్యంలోని ఉజ్జయిని వాసి యోగాచారశాఖలో నిష్ణాతుడైన 'పరమార్ధ' (499-569) లియాంగ్ రాజు Wu Di ఆహ్వానం మేర 546లో దక్షిణ చైనావెళ్ళి 20 మంది చైనీయుల సహకారంతో అనేక బౌద్ధసూత్ర, శాస్త్ర గ్రంధాలను అనువదించాడు. వీటిల్లో ముఖ్యమైనది 'సువర్ణ ప్రభాస సూత్ర'. జీవితాంతం ఈయన మహాయాన సంగ్రహ శాఖను తన బోధనలతో దక్షిణచైనా అంతటా వ్యాప్తి చేశాడు. 6వ శతాబ్ధంలో ఒక దశలో దక్షిణ చైనాలోని ఒక్క రాష్ట్రంలోనే 3,000 భారత బౌద్ధ సన్యాసులతో పాటు 10,000 కుటుంబాలు కూడా నివసిస్తున్నాయి. వీరు అనేక భారత గ్రంధాలను తీసుకువెళ్ళి చైనీస్ భాషలోకి అనువదించారు.

8వ శతాబ్ధంలో దక్షిణ భారత బ్రాహ్మణుడు, అనేక ఏళ్ళు నాలందాలో వజ్రయాన, మార్మిక (esoteric) శాఖలలో ప్రవీణుడయి, యోగిగా గుర్తిపు పొంది, 'షింగన్' బౌద్ధ శాఖ 8 మూలపురుషులలో ఒకడైన 'వజ్రబోధి' (671-741) అనేక బౌద్ధ సంస్కృత గ్రంధాలను చైనా భాషలోకి తర్జుమా చేశాడు. వీటిల్లో ముఖ్యమైనది '*సర్వ తథాగత తత్త్వ సంగ్రహ*'. ఈఅనువాద గ్రంధం చైనాలో 'జెనియన్' (Zhenyan) శాఖ, జపాన్‌లోని షింగన్ శాఖల స్థాపనకు ఉపయోగపడింది. వజ్రబోధి శిష్యుడు 'అమోఘవజ్ర' (705-774) భారత్ నుంచి సుమారు సంస్కృత 500 గ్రంధాలను చైనాకు తీసుకువెళ్ళాడు. తంత్ర, మార్మిక శాఖలలో ప్రవీణుడయి Tang రాజ్యాన్ని ఏకీకరణ చేయటానికి సహాయపడిన ఈయన 77 గ్రంధాలను చైనాలో అనువదించాడు.

'ఫాహియాన్' (Fa Hsien, Fa Hien, Faxian 337-422), 'సంగ్ యన్' (Sung Yung), 'హుయ త్సాంగ్' (Hsuan Tsang, Xuanzang 602-664), 'ఇ-జింగ్' (Yijing, I Ching I-Tsing, 635-713), తదితర చైనీయులు భారత్ వెళ్ళి అనేకచోట్ల మతాధ్యయనం (ముఖ్యంగా మహాయాన బౌద్ధమతం) చేశారు. కుమారజీవ శిష్యుడు ఫాహియాన్ 401 నుంచి 410 వరకు భారత్‌లో చంద్రగుప్త విక్రమాదిత్యుని కాలం (పాలన 375-415)లో సిద్ధార్ధ గౌతమ (బుద్ధుడు) జన్మస్థలం 'లుంభిని' దర్శించి, నాలందా విద్యాలయం లో ఉన్నత విద్యనభ్యసించాడు. '*మహాసంఘిక వినయ*' గ్రంధాన్ని చైనా భాషలోకి అనువదించిన ప్రధమ వ్యక్తి ఈయనే. ఫాహియాన్ చైనా తిరిగివెళ్తూ అనేక బౌద్ధగ్రంధాలను తీసుకువెళ్ళాడు.

ఉత్తర భారతావనిని హర్షవర్ధన (పాలన 606-647) పాలించిన కాలంలో హుయత్సాంగ్ 16 ఏళ్ళు (630-645) భారత్‌లో గడిపాడు. ఈయన లుంభిని, సారనాధ్, వారణాశి, పాటలీపుత్ర, నాలందా, అమరావతి, నాగార్జునకొండ, కాంచీపురం, ప్రాగ్జ్యోతిషపుర (గౌహతి), తదితర ప్రదేశాలు వెళ్ళి లెక్కలేనన్ని బౌద్ధ ఆరామాలు, విహారాలు, నెలవులను సందర్శించాడు. కొన్నేళ్ళు నాలందా విద్యాలయంలో తర్కం, వ్యాకరణం, సంస్కృతం, 'యోగాచార' సూత్రాలు మొదలగు విభాగాలలో శిక్షణ పొంది తిరిగివెళ్తూ 657 సంస్కృత గ్రంధాలను తీసుకువెళ్ళాడు. హుయత్సాంగ్ యాత్రవల్ల ఆకాలంలో భారత్-చైనాల పాలకుల మధ్య సన్నిహిత సంబంధాలేర్పడ్డాయి.

భారత్‌కు వచ్చేముందు ఇ-జింగ్ సుమాత్రాలోని 'పాలెంబాగ్' (అప్పటి 'శ్రీవిజయ' సామ్రాజ్యం రాజధాని)లో 6 నెలలుండి

సంస్కృతం, వ్యాకరణం అభ్యసించి 673లో తామ్రలిప్తి (బెంగాల్ లోని ఇప్పటి Tamluk )చేరి, ఒక పండితుడి దగ్గర ఒక సంవత్సరం శిష్యరికం చేసి సంస్కృతం నేర్చుకుని నాలాందా విద్యాలయంలో 11 ఏళ్ళు బౌద్ధ, హిందూ గ్రంథాలను అధ్యయనం చేశాడు. తిరిగి వెళ్తూ తీసుకువెళ్ళిన 400 బౌద్ధగ్రంథాలలో కొన్నిటిని, 60 బౌద్ధ సూత్రాలను చైనా భాషలోకి అనువదించాడు.

# వ్యాస కౌముది



## మనభారతం డా.వల్లూరుపల్లి శివాజీరావు

## 37

ఈ భూమండలంలో అద్వితీయమైన,అసమానమైన సంపద, నాగరికత, సంస్కృతి, జ్ఞాన, విజ్ఞాన ప్రతిభలతో వేలాది సంవత్సరాలు(బ్రిటన్ మనదేశాన్ని కబళించడం మొదలు పెట్టిన 1757 వరకూ) తులతూగిన మన భారతదేశపు ఔన్నత్య చరిత్రగురించి నేను వ్రాసిన "ది గ్లోబల్ ఇండియా" అనే పేరుతో ఉన్న పుస్తకం జూలై 2009లో ఇండియాలో ప్రచురించబడింది. ఈ పుస్తకం అందరికీ అందుబాటులో ఉండదని భావించి అందులో పొందుపరిచిన కొన్ని ముఖ్యాంశాలని తెనుగులోకి అనువాదం చేసి 'కౌముది' మాసపత్రిక ద్వారా మీకు అందిస్తున్నాను.

ధారావాహికంగా వచ్చే ఈ ఉపాఖ్యానాలని మీరు చదివి, మీ పిల్లలకుకూడా తెలియచెప్పమని నా విన్నపం. ఈ విధంగా ఘనమైన మన భారతదేశ చరిత్ర భావితరాలకు కూడా చేరుతుందని నా చిన్న ఆశ..!!


డా.శివాజీరావు

### ప్రాపంచీకరణమైన భారత నాగరికత, సంస్కృతి, భాష, మతం, ఆధ్యాత్మికత, తత్త్వజ్ఞానం

### చైనా (రెండవ భాగం)

### చైనీయులకు శాస్త్ర విజ్ఞానంలో భారత్ స్ఫూర్తా?

ఇప్పటి చైనీయులు అంగీకరించకపోయినా అవుననే చెప్పాలి. చైనాలో బౌద్ధమత ప్రవేశంవల్ల చైనీయులకు భారత సంస్కృతి, సంగీతం, గణితశాస్త్రం, ఖగోళశాస్త్రం, జ్యోతిషశాస్త్రం, వాస్తుశాస్త్రం, మొదలగు వాటిగురించి సరిక్రొత్త విజ్ఞానాన్ని పొందారు. 636లో క్రోడీకరించిన 'Sui' రాజుల చరిత్రకు సంబంధించిన గ్రంథంలో అప్పడు ప్రాముఖ్యతలో ఉన్న హిందూ ఖగోళశాస్త్ర వివరణపత్రం (manual), ఖగోళ సిద్ధాంతాలు, హిందూ పంచాంగ పద్ధతులు గురించిన ప్రస్తావనలు విపులంగా వ్రాయబడి ఉన్నాయి. ఇవి Sui, Tang రాజుల కాలంలో చైనా భాషలోకి అనువదించబడ్డాయి.

భారత ఖగోళశాస్త్రజ్ఞుడు '**సిద్ధార్థ**' (చైనీయులకు His-ta) భారత్‌లో 4వ శతాబ్దం నుంచి ఖగోళ, జ్యోతిష శాస్త్రాలలో జరిగిన అభివృద్ధిని 718-719లో క్రోడీకరించి 'K'ai-yuan-chang-ching' అనే చైనీయ గ్రంథాన్ని రచించాడు. దీనిలో '***నవగ్రహ-సిద్ధాంత***' ఒక అధ్యాయంగా చేర్చబడింది. భారత్‌లో ఉన్న 'కుమార విద్యాలయా' (Kumara School)నికి చెందిన చైనా ఖగోళ-గణిత శాస్త్రజ్ఞుడు, బౌద్ధ సన్యాసి '**ఇ-జింగ్**' భారత్‌లో తాను నేర్చుకున్న విజ్ఞానంతో తయారుచేసిన 'Ta-Yen' పంచాంగంలో సూర్యగ్రహణ సంబంధిత పరికలనా (computation) పద్ధతిని జొప్పించాడు. అలాగే చైనీయులు ఎంతగానో మెచ్చుకున్న త్రికోణమితి (trigonometry) విజ్ఞానం కూడా చైనా గ్రంథాలలోకి ప్రవేశించింది. భారత గణితశాస్త్ర విజ్ఞానం పశ్చిమ దిశగా ఆరబ్బులద్వారా యూరోప్ చేరితే, భారత బౌద్ధ సన్యాసులు గణితశాస్త్రజ్ఞుల ద్వారా తూర్పుదిశలో ఉన్న చైనాకు తీసుకువెళ్ళబడింది.

Tang రాజుల కాలంలో భారత ఖగోళ శాస్త్రజ్ఞులు తాము రూపొందించిన ఖగోళ లెఖల నాధారంగా చేసుకుని చైనా పంచాగాలను తయారుచేశారు. 759లో భారత బౌద్ధ-తంత్ర శాఖ సన్యాసి, చైనాలోని Imperial Bureau of Astronomy అధిపతి అయిన '**అమోఘవర్ష**' (చైనాలో Pu-K'ung) భారత ఖగోళ రచనలను అనువదించి 'Hsiu-yao-ching' అనే గ్రంధాన్ని వ్రాశాడు. భారత ఖగోళశాస్త్రంతో ప్రభావితమైన చైనాలో ఆకాలపు రాజధాని Chan-an (Xi'an)లో 3 ఖగోళ విద్యాలయాలున్నాయి. అవి: **కశ్యప** (Chiayeh), **గౌతమ** (Chuthan), **కుమార** (Chumolo). 684-718 మధ్య ఈమూడు విద్యాలయాలు భారత పంచాంగం, '**వరాహమిహిర**' **విరచిత** '**నవగ్రహ సిద్ధాంత**' గ్రంధాన్ని చైనా భాషలో అనువదించాయి. ఈవరాహ మిహిరుని గ్రంధం ఇప్పటికీ చైనా పరిరక్షణలో ఉంది.

పైన పేర్కొన్న సిద్ధార్థ భారత విజ్ఞానాన్ని ఆధారంగా తయారుచేసిన చైనా పంచాంగంలో 'సున్న' గుర్తును ప్రవేశపెట్టాడు. ఇదే చైనీయ గ్రంధాలలో మొదటిసారిగా 'సున్న'ను ప్రవేశపెట్టడం. ఈపంచాంగంలో sines (of angles) పట్టికకూడా ఉంది. ఈపంచాంగం ఆధారంగా చైనీయులు క్రీ.పూ. 2637 నుంచి కాలాన్ని 60-ఏళ్ళ వర్తుల క్రమపద్ధతిలో లెఖగట్టారు.

## భారత సాహిత్యం

శాస్త్ర విజ్ఞానంతో పాటు భారత సాహిత్యం కూడా చైనా భాషలోకి అనువదించబడింది. వీటిల్లో రామాయణం, మహాభారత ఇతిహాసాలు ముఖ్యమైనవి. అప్పటివరకు చైనాలో పురాణ గాధలు అతితక్కువగా ఉండేవి. అలాగే జానపద కథలు కూడా. ప్రస్తుత శకారంభంలో భారత సన్యాసులు, సాహితీవేత్తలద్వారా భారత సాహిత్యం చైనా భాషలోకి ప్రవేశించి, దేశమంతటా వ్యాప్తి చెందాయి.

'A Play of Thunder Peak', 'A Dream of Butterfly', 'A Record of Southern Trees' అనే నాటకాలకు మాతృక భారత సాహిత్యమే. భారత సాహిత్యంలోని విశిష్టమైన లక్షణాలను చైనా నాటక రూపకం మూడు దశలలో జీర్ణించుకుంది. మొదటి దశలో కథలు, పాత్రలు, సాంకేతిక పద్ధతులు భారత్ నుంచి తెచ్చుకున్నవి. రెండవ దశలో భారత పద్ధతులను చైనీయ పద్ధతులలోకి మార్చటం. చివరకు కథలు, పాత్రలు చైనీయుల అభిరుచులకు మలచుకోవటం.

సాహిత్యంద్వారా చైనీయులలో మరొక మార్పు చోటుచేసుకుంది. అది బౌద్ధ పండితులద్వారా ప్రవేశించిన 35,000 పదాలు, పద బంధాల (phrases)వల్ల చైనా భాష పదావళి (vocabulary) మరింత మెరుగుపడటం. తద్వారా చైనీయులు ఈపదజాలం ఎక్కడినుంచి వచ్చిందనేదీ కూడా తెలియకుండా కాల్రకమేణా చైనా భాషలో కలిసిపోయింది. ఈరోజుకూ చైనీయ రైతుల జ్ఞానపద విజ్ఞానంలో అనేక సంస్కృత పదాలు గోచరమవుతాయి. మచ్చుకు కొన్ని:

**క్షణ:** చన (Cha-na); **స్తూప** (పగోడా): t'a; **మల్లిక:** mo-li; **ధర్మ:** దావొ (dao);

అర్హత్ (arhat): జెన్‌రెన్ (zhenren); నిర్వాణ: 'నీపన్' (niepan); కర్మ: మింగ్ (ming); అభిధర్మ: అపిదమో (apidamo)

బౌద్ధ సన్యాసులు, వర్తకులు హిందూ, బౌద్ధ దేవాలయ నమూనాలను, ఇతర కళాప్రతిమలను చైనా తీసుకువెళ్ళారు. **ఫాహియాన్** భారత్ నుంచి తిరిగివెళ్తూ '**తామ్రలిప్తి**' (Tamluk) నౌకా కేంద్రం పటాలను తీసుకువెళ్ళాడు. **హుయత్సాంగ్** అనేక బుద్ధుడి బంగారు, గంధపు బొమ్మలు, విగ్రహాలతో తిరిగివెళ్ళాడు. 'Hui-lun' అనే చైనీయుడు '**నలాందా మహావీర**' ప్రతిమను తీసుకువెళ్ళాడు. ఈ భారతకళా ప్రవాహాన్ని చైనీయులు తమ స్థానిక కళలో మేళవించుకున్నారు. 4వ శతాబ్దం మధ్యనుంచి 13వ శతాబ్దాంతం వరకు చైనాలో నిర్మించబడిన 'Ch'ien-fo-tung' (The Caves of a Thousand Buddhas)లో అనేక బౌద్ధ చిత్రలేఖనాలు, ప్రతిమలు భారత సాంప్రదాయానికి చెందినవే. చైనాలోని కొన్ని గుహలలో ఈరోజుకూ శివ, నంది, విష్ణువు, గరుడ ప్రతిమలు ఉన్నాయి.

సాహిత్యంతో పాటు భారతీయ సంగీతం, స్వరాలు (lyrics) Sui రాజుల కాలానికి ముందు సిల్కురోడ్ (ఇప్పటి Xinjiang) రహదారిలో ఉన్న 'Kucha' భారత రాజ్యం ద్వారా చైనాలో ప్రవేశించింది. 6వ శతాబ్దాంతంలో భారత సంగీతం చైనాలో అధికారిక గుర్తింపు పొందింది. ఆతరువాత రాజులు దీనికి అత్యధిక ప్రోత్సాహమిచ్చి ప్రాచుర్యానికి తోడ్పడ్డారు. ఇందులో ముఖ్యమైనది 'Rainbow Garment Dance' స్వరం. చివరి Tang రాజుల కాలపు (782-907) కవి 'Po Chu-yi' భారత సంగీతాన్ని ఇలా శ్లాఘించాడు: **"ఈ రోజున చైనా శ్రోతలు భారత సంగీతాన్ని విన్నప్పుడు ఆహ్లాదపరచే సువాసనలు వెదజల్లే ఈసంగీతానికి చైనా సంగీతంతో దగ్గరి బాంధవ్యముందనే అనుభూతి పొందుతారు"**.

## వైద్యశాస్త్రం

చైనా వైద్యశాస్త్రం కూడా ఆయుర్వేదంతో చాలా ప్రభావితమైంది. భారత వైద్య, శస్త్ర శాస్త్రాలలో ప్రవీణులైన అనేక మంది బౌద్ధులు తమ విజ్ఞానాన్ని చైనాలో వ్యాప్తిచేశారు. ప్రఖ్యాతి గాంచిన బౌద్ధాచార్యుడు నాగార్జునుడు రెండవ శతాబ్దంలో రెండు వైద్యశాస్త్ర గ్రంథాలను చైనా భాషలోకి అనువదించాడు. వీటిల్లో అతి ముఖ్యమైనది '**మహాప్రజ్ఞామిత్ర సంహిత**'. చైనీయులు సేకరించిన భారత గ్రంథాలలో '**రావణ కుమార తంత్ర**', '**కశ్యప సంహిత**'లు కూడా ఉన్నాయి. పునర్యౌవనీకరణలో ప్రాజ్ఞులైన Tang రాజులు '**తంత్రయోగు**' లను ఆదరించారు. ఆకాలంలో భారత వైద్యుల నైపుణ్యం, మందులను చూసి ముగ్ధులై పోయారు.

ఆధునిక కాలంలో పేరుగాంచిన '**అక్యుపంక్చర్**' (సూదిపొడుపు వైద్యం; acupunture) భారత క్షత్రియ యోధులనుంచే వచ్చిందంటే నమ్మగలరా? ప్రాచీనకాలంలో ముష్టియుద్ధ సమయంలో శరీరంలో అతిసున్నితమైన ప్రాణాధారిత స్థలాలను నిర్ణయించే ప్రక్రియలో భారత యోధులు ఖైదీల శరీరాలలోకి ఇనుప, రాళ్ళ సూదిమొనలాంటి బాకుల (Suci daggers)తో గుచ్చేవారు. ఈ ప్రక్రియ నుండి అంకురించిన 'సూదిపొడుపు వైద్యా'న్ని చైనాలో ప్రవేశపెడితే అది అక్యుపంక్చర్ వేషంలో వ్యాపించింది. ఈప్రాచీన భారత వైద్య పద్ధతి గురించిన వివరణాత్మక విషయాలుగల సంస్కృత గ్రంథాలు ఈనాడు Columbo లోని 'Ceylonese National Museum' లో భద్రపరచబడ్డాయి.

యదార్ధానికి భారత యుద్ధకళలు (martial arts) చైనాలో 6వ శతాబ్దంలో **బోధిధర్మ** ద్వారా ప్రవేశపెట్టబడ్డాయి. జనవరి 2012 'కౌముది'లో ప్రచురితమైన నా వ్యాసంలో ఈయన 526లో చైనా వెళ్ళి అచ్చట తన చైనీయ శిష్యులు, బౌద్ధ సన్యాసులకు ప్రపంచంలో

అతిపురాతనమైన '**కలారి పయట్టు**' అనే యుద్ధకళను నేర్పినట్లుగా వివరింబడింది. వీటితో పాటు ప్రాణాధారిత, శక్తి బల సూత్రాన్ని (vital energy force)కూడా నేర్పాడు. చైనా భాషలో 'chi' అనబడే ఈ వైద్యసూత్రం అకుపంక్చర్ అయింది. బోధిధర్మ తరువాత వెళ్ళిన బౌద్ధచార్యులు కూడా చైనాలో ఇతర క్షత్రియ యుద్ధపద్ధతులను చైనీయులకు నేర్పారు. వీటిల్లో ఒకటైన 'వజ్రముష్ఠి' ని వారు 'Chuan Fa' అనే పేరుతో పిలుస్తారు.

చైనా బౌద్ధ సన్యాసులకు బోధిధర్మ శరీరబలాన్ని పెంచుకోటానికి, దానిని అధికకాలం నిలబెట్టుకోటానికి క్రమేణా తద్వారా 'ఆత్మ సిద్ధులు' అవటానికి వివిధ ధ్యాన, వ్యాయామ పద్ధతులనుకూడా నేర్పాడు. ఈయన చైనీయులకు పెట్టిన యుద్ధకళా విద్య భిక్ష స్థానిక పద్ధతులతో కలిసి ఈనాడు ఒక వినూత్నమైన శరీర రక్షణ కళల రూపాలను సంతరించుకోటానికి దారి చూపింది.

# వ్యాస కౌముది



## మనభారతం

డా.వల్లూరుపల్లి శివాజీరావు

38

ఈ భూమండలంలో అద్వితీయమైన,అసమానమైన సంపద, నాగరికత, సంస్కృతి, జ్ఞాన, విజ్ఞాన ప్రతిభలతో వేలాది సంవత్సరాలు(బ్రిటన్ మనదేశాన్ని కబళించడం మొదలు పెట్టిన 1757 వరకూ) తులతూగిన మన భారతదేశపు ఔన్నత్య చరిత్రగురించి నేను వ్రాసిన "ది గ్లోబల్ ఇండియా" అనే పేరుతో ఉన్న పుస్తకం జూలై 2009లో ఇండియాలో ప్రచురించబడింది. ఈ పుస్తకం అందరికీ అందుబాటులో ఉండదని భావించి అందులో పొందుపరిచిన కొన్ని ముఖ్యాంశాలని తెనుగులోకి అనువాదం చేసి 'కౌముది' మాసపత్రిక ద్వారా మీకు అందిస్తున్నాను.

ధారావాహికంగా వచ్చే ఈ ఉపాఖ్యానాలని మీరు చదివి, మీ పిల్లలకుకూడా తెలియచెప్పమని నా విన్నపం. ఈ విధంగా ఘనమైన మన భారతదేశ చరిత్ర భావితరాలకు కూడా చేరుతుందని నా చిన్న ఆశ..!!




### ప్రాపంచీకరణమైన భారత నాగరికత, సంస్కృతి, భాష, మతం, ఆధ్యాత్మికత, తత్త్వజ్ఞానం

### జపాన్

"సాంస్కృతికంగా భారతావని జపాన్‌కు మాతృమూర్తి.....శతాబ్దాల తరబడి భారతదేశం తన విశేష, విశిష్టమైన పద్ధతిలో జపాన్ సంస్కృతి, ఆలోచనల మీద తన ప్రాబల్యం చూపుతూ ఉండింది..... నిజానికి జపాన్ ఆలోచనాధ్యయనం భారత్ ఆలోచనాధ్యయనమే....." అని 1938లో జపాన్ జెన్-బౌద్ధ పండితుడు D.T. Suzuki (1870-1966) తన అభిప్రాయం వెలిబుచ్చాడు.

హిందూ, బౌద్ధ మతాలు చైనా, కొరియా ద్వారా జపాన్‌కు ప్రాకాయి. భారత సంస్కృతి పరోక్షంగా చైనా, మధ్య-ఆసియా నుంచి వెళ్ళినా, సముద్రమార్గం ద్వారా భారతీయులు, జపనీయుల మధ్య ప్రత్యక్ష సంబంధాలుండేవి కూడా. జపాన్ విశ్వోద్భవ (cosmological), పురాణ గాథల సాహిత్యంలో భారత్ పాదచాయలు అడుగడుగునా కనిపిస్తాయి.

## బౌద్ధమత ప్రభావం

జపాన్‌లో ఇప్పుడు ప్రధానమైన బౌద్ధమతం 552లో కొరియాద్వారా ప్రవేశించింది. 552లో కొరియాలో బౌద్ధమతాన్ని దేశమంతా ప్రవేశపెట్టిన Baekje వంశపు 26వ రాజు Seong (పాలన 523-554) జపాన్‌కు కొంతమంది బౌద్ధసన్యాసులతో బుద్ధుడి ప్రతిమ, కొన్ని బౌద్ధసూత్ర గ్రంథాలను పంపించాడు. అప్పటినుంచి క్రమేణా ప్రాచుర్యమవుతున్న బౌద్ధమతం 592-622 మధ్య జపాన్‌ను పాలించిన మహారాణి Suiko (పాలన 593-628) ఇచ్చిన ప్రోత్సాహం, మద్దతువల్ల జపనీయులు బౌద్ధ గ్రంథాలను అధ్యయనంచేసి భారతీయతో కూడిన బౌద్ధధర్మాన్ని ఆచరించటం ప్రారంభించారు. ఈమె 607 లో ఒక రాజుదూతను చైనా పంపించి మరికొన్ని బౌద్ధసూత్ర గ్రంధాలను తెప్పించింది. కాల్రక్రమేణా జపాన్-లో బౌద్ధ మతాధికరుల వ్యవస్థ ఏర్పడింది. అప్పటినుంచి ఈగ్రంధాలు జపాన్ సంస్కృతిని చాలా ఈశాఖ ప్రభావితంచేశాయి. 627 వచ్చేటప్పటికి జపాన్‌లో 46 బౌద్ధ దేవాలయాలతో పాటు 816 మంది పురోహితులు, 569 సన్యాసినులు ఉండటం సంభవించింది.

బౌద్ధమత సంస్కృతితో తడిసి ముద్దవుతున్న ఈప్రారంభదశలో చైనీయుల ప్రభావంవల్ల జపాన్‌లో 6 బౌద్ధ శాఖలు ఏర్పడసాగాయి. ఇవి: 'వినయ' (రిత్సు: Ritsu), 'సత్యసిద్ధి' (జోజిత్సు: Jōjitsu), 'అభిధర్మ'(కుశ: Kusha), 'మాద్యమిక'(శన్‌రాన్: Sanron), 'యోగాచార' (హోస్సో: Hossō),'హువయెన్'-చైనా భాష పదం (కెగోన్: Kegon).

<u>రిత్సు శాఖ:</u> 753లో పారంభమైన ఈశాఖవారు 'త్రిపితాక' (వినయ, సూత్ర, అభిధర్మ అనే మూడు పితాకలు/బుట్టలు) లో పొందు పరచిన వినయ సూత్రాలను గురించి 'ధర్మగుప్త' రచించిన గ్రంధంలోని విషయాలను ఆచరిస్తారు. '

<u>జోజిత్సు శాఖ:</u> ఈశాఖవారు 'నికయ' ('స్థిరవాద', పాలీలో 'తెరవాద'; హీనయాన/) సాంప్రదాయంలో 'సౌత్రాంతిక' శాఖ నుంచి చీలిన 'సత్యసిద్ధి' ఉపశాఖ. ఈశాఖవారు 'అభిధర్మ'ను కాదని బుద్ధుడు బోధించిన 'సుత్రాల'ను ప్రమాణంగా తీసుకుంటారు. వీరు 'హరివర్మ' రచించిన 'సత్యసిద్ధి శాస్త్ర' గ్రంధాన్ని ఆధారంగా చేసుకున్నారు. దీనిని 4వ శతాబ్దంలో 'కుమారజీవ' చైనీయ భాషలోకి అనువదిస్తే అది చివరకు జపాన్ చేరింది.

<u>కుశ శాఖ:</u> 'నార' వంశ రాజుల కాలం (Nāra; 710-784)లో చైనా నుండి జపాన్‌లో ప్రవేశించిన ఈశాఖ బౌద్ధ పండితుడు 'వసుబంధు' రచించిన 'అభిధర్మకోశ'లో పొందుపరచిన విషయాలను ప్రమాణంగా భావిస్తుంది. ఇది 'సర్వస్థిశాఖ' నుంచి ఉద్భవించింది.

<u>శన్‌రాన్ శాఖ:</u> మహాయాన సాంప్రదాయంలో నాగార్జున, ఆయన శిష్యుడు ఆర్యదేవ స్థాపించిన 'మాధ్యమిక' శాఖనాధారంగా చేసుకుని వీరు ఉపదేశించిన సిద్ధాంతాలను క్రోడీకరించి వ్రాసిన గ్రంధాలను చైనా భాషలో అనువదిస్తే ఇవి 7వ శతాబ్దంలో జపాన్ చేరాయి.

<u>హోస్సో శాఖ:</u> యోగశాస్త్రాన్ని ఆధారంగా చేసుకుని 4వ శతాబ్దంలో సవతి సోదరులు 'వసుబంధు', 'అసంగ'లు 'యోగాచార'ను స్థాపించారు. మహాయాన శాఖ నుంచి వేరుపడిన ఈ ఉపశాఖ 630లో చైనాలో ప్రవేశిస్తే, అది 654లో జపాన్‌లో ప్రవేశపెట్టబడింది.

<u>హువయెన్ శాఖ:</u> గౌతమ బుద్ధుడి నిర్వాణం తరువాత 500 ఏళ్ళకు వివిధ బౌద్ధసూత్రాలు దశలవారీగా క్రోడీకరించబడిన

'అవతాంశక సూత్ర' (మారుపేరు: బోధిసత్వ పితాక) ను 'బోధిధర్మ'చైనా భాషలో 420 దశకంలో అనువదిస్తే, దానిని 736లో 'బోధిసేన' జపాన్‌లో ప్రవేశపెట్టాడు.

28వ (చివరి) బౌద్ధమత పీఠాధిపతి 'బోధిధర్మ' చైనాలో ప్రవేశపెట్టిన 'ధ్యాన' పద్ధతి చైనాలో 'చాన్' (Ch'an, Chan)గా వ్యాప్తి చెందితే, దానిని కొరియన్ల (వారికి Seon) నుంచి పొందిన జపనీయులకు 'జెన్' (Zen) అయింది. జ్ఞానోదయం (enlightenment) పొందటానికి ఉపయోగపడే ఈ 'ఆసీన-ధ్యాన' పద్ధతి జపాన్‌లో అత్యంత ఆదరణ పొందింది. ఆధునికకాలంలో అక్కడనుంచి పశ్చిమ దేశాలకు ప్రాకింది.

'నార ' వంశపు రాజుల కాలం (710-784)లో 'వసుబంధు', 'హరివర్మ','నాగార్జున', 'ఆర్యదేవ', 'ధర్మపాల', తదితర బౌద్ధ పండితులు రచించిన గ్రంధాలు జపాన్ చేరినప్పుడు బౌద్ధ గ్రంధాధ్యయనం తీవ్రమైంది.

## జపాన్‌లో సంస్కృత భాష, దేవతాగణం

736లో Shomu రాజు పాలనలో బౌద్ధసన్యాసి 'బోధిసేన' (704-760) జపాన్ వెళ్ళి అచ్చట నెలకొల్పబడిన బౌద్ధమతాలలో సంస్కృతం, '*గంధవ్యూహ సూత్ర*' (జపాన్‌లో Hua-yen) జనీయులకు బోధించాడు. అప్పటినుంచి సంస్కృతం ప్రాచుర్యంలోకి వచ్చింది. 859-876 మధ్య రాజు 'Jogan' అప్పటివరకు దేశంలో జరిగిన సంస్కృతాధ్యయనం 'Sanmitsu' అనే గ్రంధాన్ని రచించాడు.

బౌద్ధమతం జపాన్‌లో ప్రవేశించినప్పటినుంచి క్రమేణా ఆకాలంలో జపనీయులు అనుసరించే బహుదేవతామతం (polytheism) 'షింటోఇజం' (Shintoism) స్థానాన్ని ఈభారతమతం ఆక్రమించింది. జపనీయులు తమ క్రొత్తమతం ద్వారా భారతీయ దేవగణాలలో ముఖ్యులైన 'వరుణ' (జపనీయులకు Sui-ten), 'సరస్వతి' (Benten), 'శివ' (Daikoku), 'ఇంద్ర' (Taishaku), 'కుబేర' లేక 'వైశ్రావణ' (Bishamon), 'యమ' (Emma-O)లను ఆరాధించటం ప్రారంభించారు. దేవశిల్పి 'విశ్వకర్మ' జపనీయులకు 'Bishukatsuma'గా పరిచయమయ్యాడు. అలాగే మన 'గణేశ' (Sho-ten, Shoden)ను వీరు బౌద్ధదేవాలయాలలో ఆరాధిస్తారు. దీనినిబట్టి భారత్, జపాన్‌లో మతాలను ఎంతగా ప్రభావితం చేసిందీ స్పష్టంగా విశదమవుతుంది.

జపాన్‌లోని Gagaku నాట్యం భారత నాట్యభంగిమలనుంచి ఉత్పన్నమైనదే. ఈభంగిమలే చైనాలోని 'Chuan Fa'నాట్యంలో కూడా గోచరమవుతాయి. భారత పురాణవ్యక్తుల గాధలు కూడా జపనీయుల సాహిత్యంలో నిక్షిప్తమైనాయి. ఉదాహరణకు 'ఋష్యశృంగ' జపాన్ సాహిత్యంలో ముని 'Ikkaku Senin' అయ్యాడు. కొన్ని భారత పురాణ గాధలు జపనీయుల సాహిత్యంలో రూపాంతరీకరించబడ్డాయి.

జపాన్ సాహిత్యమంతా 'కర్మ' సిద్ధాంతం 'ఆత్మ transmigration'తో నిండి ఉంది. జపాన్ లో ఈరోజున కల్పిత కథలలో ఉన్న కొన్ని విషయాలు నిస్సందేహంగా భారత్‌నుంచి తెచ్చుకున్నవే. 722లో జపాన్‌లో ప్రారంభమైన 'లక్ష్మి' 'సరస్వతి' దేవారాధన ఈరోజుకూ కొనసాగుతూఉంది.

ఇప్పటి జపనీయుల భాష పదరూప బేధంతో ఉన్న సంస్కృతమే అంటే ఆశ్చర్యపడనవసరంలేదు. కానిఈభాషను నియంత్రించే వాక్యనిర్మాణం (syntax), ఉచ్చారణ, అక్షర సంయోగం, ధ్వన్యుచ్ఛరణ (phonetics), శబ్దార్థ నిర్మాణం మాత్రం స్వంత బాణీలో

ఉంటాయి. జపాన్‌లో ఈ భాషలోని 47 అక్షర సముదాయాన్ని 9వ శతాబ్ధంలో జపనీస్ బౌద్ధ సన్యాసి 'కాబో ధైషి' (Kabo Daishi, 774-885) సంస్కృతం అక్షరమాలను అనుసరించి ప్రవేశపెట్టాడు. ఉత్తర భారతావనిలో 600-1200 మధ్య సంస్కృత భాషకు దేవనాగరి లిపికి ముందు 'సిద్ధ మాతృక' (సిద్ధం) లిపి వాడుకలో ఉండేది. తెలుగు-కన్నడ లిపులకు ఈలిపి మాతృక.

ఈ సంస్కృతాధారిత జపనీస్ భాష అక్షరావళి ప్రవేశ పెట్టడంలో కాబో ధైషి మీద 'బోధిసేన' ప్రభావం ఎంతైనా ఉంది. దీనిని గురించి జపనీస్ భాషా విద్వాంసుడు 'రిరి నకయామా'(Riri Nakayama) ".....జపనీస్ భాషా అక్షరక్రమం ఈభాష జీవించి ఉన్నంత కాలం ఉంటుంది" అని శ్లాఘించాడు. ఈ అక్షరమాలకు ప్రవేశపెట్టబడిన 'సిద్ధం' లిపిని 'Shittan' అంటారు. ఈలిపిని 'Shingon' బౌద్ధ శాఖస్థులు ఇప్పటికీ ఉపయోగిస్తారు.

జపాన్‌లోని నార పట్టణంలో ఉన్న 'తోడై-జి'(Todai-Ji) దేవాలయంలో సిద్ధం లిపిలో ఉన్న ఒక 12వ శతాబ్ధపు సంస్కృత శ్లోకం 'Bessam Zakki'లో సరస్వతీదేవిని స్తుతిస్తూ ఇలా ఉంది: Sarasvatai svāha namo sarasvatyai mahādevyai svāha, namo bhagavati mahādevi sarasvati sidhyātu mantrapadami svāha'.

# వ్యాస కౌముది



**మనభారతం** **డా.వల్లూరుపల్లి శివాజీరావు**

39

ఈ భూమండలంలో అద్వితీయమైన,అసమానమైన సంపద, నాగరికత, సంస్కృతి, జ్ఞాన, విజ్ఞాన ప్రతిభలతో వేలాది సంవత్సరాలు(బ్రిటన్ మనదేశాన్ని కబళించడం మొదలు పెట్టిన 1757 వరకూ) తులతూగిన మన భారతదేశపు ఔన్నత్య చరిత్రగురించి నేను వ్రాసిన "ది గ్లోబల్ ఇండియా" అనే పేరుతో ఉన్న పుస్తకం జూలై 2009లో ఇండియాలో ప్రచురించబడింది. ఈ పుస్తకం అందరికీ అందుబాటులో ఉండదని భావించి అందులో పొందుపరిచిన కొన్ని ముఖ్యాంశాలని తెనుగులోకి అనువాదం చేసి 'కౌముది' మాసపత్రిక ద్వారా మీకు అందిస్తున్నాను.

ధారావాహికంగా వచ్చే ఈ ఉపాఖ్యానాలని మీరు చదివి, మీ పిల్లలకుకూడా తెలియచెప్పమని నా విన్నపం. ఈ విధంగా ఘనమైన మన భారతదేశ చరిత్ర భావితరాలకు కూడా చేరుతుందని నా చిన్న ఆశ..!!




## ప్రాపంచీకరణమైన భారత నాగరికత, సంస్కృతి, భాష, మతం, ఆధ్యాత్మికత, తత్త్వజ్ఞానం

### సైబీరియా

పరశురాముని ధాటికి తాళలేక కొంతమంది క్షత్రియులు ఉత్తర యూరోప్ పారిపోయి ఇప్పటి రష్యా, సైబీరియా, జర్మనీ లాంటి దేశాలలో తలదాచుకున్నారు. వీరికి, తరువాతి ప్రాచీన భారతీయులకు రష్యా '**ఋషివర్ష**'గానే తెలుసు.

1980 దశకంలో కంచి కామకోటి పీఠాధిపతి పరమాచార్య 'చంద్రశేఖరేంద్రసరస్వతి'ని 'రిబకోవ్' అనే రష్యన్ శాస్త్రవేత్త ప్రముఖ నృత్యకారిణి పద్మ సుబ్రమణ్యంతో కలిసి పరమాచార్యను దర్శించినప్పుడు ఒక విచిత్రమైన సంభాషణ జరిగింది. ఈయన రష్యన్ శాస్త్ర విద్వత్ సంస్థ (Russian Academy of Sciences)కు రష్యన్ పురాతన సాంస్కృతిక సంస్థ (Russian Ancient Cultural Institute) లకు అధిపతి. ఈయనను చూసిన తరువాత కొంతసేపటికి పరమాచార్య: "మీ రష్యాలో ఉత్తరాన ఉన్న ప్రదేశంలో వాడుకలో ఉన్నఒక

భాషలో అత్యధిక భాగం సంస్కృత పదాలున్నాయనే సంగతి మీకుతెలుసా" అని ప్రశ్నించారు.ఈరష్యన్ భాషశాస్త్రజ్ఞుడు అమితాశ్చర్యంతో "నిజమే" అని అంగీకరించాడు. తరువాత "మీదేశాన్ని మాపురాణాలు, భూగోళ శాస్త్ర గ్రంధాలు ఋషివర్ష" గా వర్ణించారనే సంగతి మీకు తెలుసా" అని అడుగగా రష్యన్ "తెలియదు" అని జవాబిచ్చాడు. "ఒకప్పుడు 'యాజ్ఞవల్క్య',ఇతర మహర్షులు ఒక వేదాధ్యయన, పరిశోధనాకేంద్రాన్ని నడిపారు. అందువల్లనే ప్రదేశానికి ఋషివర్ష అనే పేరు వచ్చింది" అని పరమాచార్య విపులీకరించారు.

నిరుత్తరుడయి, ఆశ్చర్యాంబుధిలో మునిగిపోయిన రిబొకోవ్ తాను హిందువుగా మారాలని ఉంది, తగిన నామధేయం అనుగ్రహించవలసిందని కోరగా "నీవు ఇప్పటికే హిందువు అయినావు" అని పరమాచార్య బదులిచ్చారు. పట్టువిడువని రష్యన్ పేరుని ప్రసాదించండనివేడుకోగా కంచి మహపీఠాధిపతిఆతనికి ఋషులకు ఉండే గడ్డంచూసి 'నీపేరు'ఋషి'అని నామకరణంచేశారు. ఈరష్యన్-హిందువయిన ఋషి మాస్కోలో రామక్రిష్ణమఠం శాఖను నడిపాడు!

దక్షిణసైబీరియాలో ప్రపంచంలో అతిపురాతనమైన (**2.5**కోట్ల సంవత్సరాలు), అత్యంతవిశాలమైన (**31,722**చ.కి.మీవైశాల్యం), లోతైన (5,387 అడుగులు), పరిశుద్ధమైన మంచినీటి సరస్సు 'బైకాల్ సరస్సు'(Lake Ba ikal) వేదకాలపు సనాతనధర్మస్థులకు, మునులకు సుపరిచినమైనదే ఈసరస్సుఒడ్డున'వైఖానస' మహర్షితపస్సు చేశాడని, పురాణాలు,వేదాలు వర్ణించాయి. ఈ విష్ణుభక్తుడు, వైఖానసఒరవడి, సూత్రాలు ప్రవేశపెట్టిన మహామనీషి. అలాగే కంచి పరమాచార్య వెల్లడించినట్లు రామాయణకాలపు(క్రీ.పూ. 4000-3500)'యాజ్ఞవల్క్య'ఈ సరస్సుతీరాన వేదగోష్ఠి నిర్వహించాడు.

అచ్చటిస్థానికులు'బురియాట్'(Buryat)తెగకు చెందినవారు. ఒకప్పుడు అత్యధిక జనాభాగల ఈప్రదేశం సుసంపన్నంతో తులతూగుతూ ఉండేది. కాని 13వ శతాబ్దంలో'జెంఘిజ్-ఖాన్',ఇతర మంగోలియా రాజులు వారిని దునుమాడి, చాలామందిని బానిసలుగా మార్చారు. బైకాల్ సరస్సుకు తూర్పు తీరాన నివసించే ఈ బురియాట్ప్రజలు 'అగ్ని','వాయు','శివ','విఘ్నేశ్వర', 'ఇంద్ర' మొదలగు దేవుళ్ళ నామాలను తమపాటలలో జొప్పించి పాడేవారు. ప్రాచీనకాలంలో సైబీరియన్ ఆధ్యాత్మికవిద్యాలయాలు అనేక సంస్కృతగ్రంధాలు స్థానికభాషలలో అనువదించి విద్యార్ధులకు తంత్ర,జ్యోతిష,ఆయుర్వేద,ఇతర సనాతనధర్మశాఖలలో బోధించాయి. ఈ గ్రంధాలు ఇప్పటికీ Russian Academy of Sciences కుచెందిన సైబీరియాశాఖకు చెందిన భవనసముదాయంలో నిక్షిప్తమై ఉన్నాయి.

బురియట్ సాహిత్యంలో మొదటి పద్యకావ్యం కాళిదాసు (343-420) రచించిన 'మేఘధూత'ఆధారితమే. రష్యాలో సుమారు 5 లక్షలున్న బురియాట్ ప్రజలు ఈరోజుకూ శైవ, బౌద్ధ, తంత్ర సిద్ధాంతాలతో మిళితమైన మిశ్రమ సాంస్కృతిక, ఆచార వ్యవహాలను ఇప్పటికీ పాటిస్తునే ఉన్నారు. వీరికి భారతదేశం ఒక పవిత్ర భూమి అయితే, సంస్కృతం దేవ భాష. వీరు వేద మంత్రాలను తమ శైలిలో జపిస్తూ, భారతావనివైపే దృష్టి సారిస్తూ, ఈపవిత్ర భూమితో విద్య, సాంస్కృతిక బంధాలను మెరుగుపరచుకోవాలనే ఆశతో ఎదురు చూస్తున్నారు.

వీరు అనుసరించే'ఆయుర్వేదం'వీరికి'జాతీయవైద్యశాస్త్రంగా ప్రాచుర్యం పొంది సైబీరియానుంచి యూరోపియన్-రష్యా అంతటా విస్తరించింది. వీరికి గంగాజలం పవిత్రజలమైతే, సనాతనధర్మం దైనిందినజీవితంలో ప్రముఖమయింది. ఉత్తర రష్యాలోని స్త్రీలలో చాలామందికి 'లోపాముద్రోవా'అనేపేరు ప్రముఖంగా ఉంటుంది. ఇది అగస్త్యమహర్షి సతీమణిపేరే(లోపాముద్ర). సైబీరియన్ జానపదగీతాలు, పల్లెపాటలు రామాయణం నుంచి రూపొందించుకున్నవే.

బౌద్ధమతం సైబీరియాకు మధ్యయుగం(Middle Ages)లమధ్య ఆసియానుంచి ప్రవేశించింది. 17వ శతాబ్దాంతానికి దక్షిణ-మధ్యసైబీరియాలోని ఒకభాగంలో వ్యాప్తిచెంది స్థిరపడింది. డిశంబర్2006లో మధ్య-ఓల్గాప్రాంతంలో ‘స్తరాయమైనా‘ (Staraya Maina) పట్టణంలో7వ-10వశతాబ్దం మధ్యకాలానికి చెందిన విష్ణువు విగ్రహం ఒకటి బయటపడింది. ఈ ప్రాంతమేఅసలు ప్రాచీన‘ఋషివర్ష‘,ఇప్పటి రష్యా. ఇప్పటి‘యుక్రైన్‘ (Ukrain) రాజధానిKiev కంటేపురాతనమైనది, రష్యా పీఠభూమిలో 1700ఏళ్ళక్రితం అత్యంతజన సంద్రమున్నపట్టణం.




రష్యా దేశ పఠంలో సైబీరియా




రష్యాలోని సైబీరియాలో ‘బురియాటియా రిపబ్లిక్‘






బురియాటియా రిపబ్లిక్‌లో బైకాల్-సరస్సు పఠంబైకాల్‌సరస్సు

# వ్యాస కౌముది



## మనభారతం

డా. వల్లూరుపల్లి శివాజీరావు

## 40

ఈ భూమండలంలో అద్వితీయమైన,అసమానమైన సంపద, నాగరికత, సంస్కృతి, జ్ఞాన, విజ్ఞాన ప్రతిభలతో వేలాది సంవత్సరాలు(బ్రిటన్ మనదేశాన్ని కబళించడం మొదలు పెట్టిన 1757 వరకూ) తులతూగిన మన భారతదేశపు ఔన్నత్య చరిత్రగురించి నేను వ్రాసిన "ది గ్లోబల్ ఇండియా" అనే పేరుతో ఉన్న పుస్తకం జూలై 2009లో ఇండియాలో ప్రచురించబడింది. ఈ పుస్తకం అందరికీ అందుబాటులో ఉండదని భావించి అందులో పొందుపరిచిన కొన్ని ముఖ్యాంశాలని తెనుగులోకి అనువాదం చేసి 'కౌముది' మాసపత్రిక ద్వారా మీకు అందిస్తున్నాను.

ధారావాహికంగా వచ్చే ఈ ఉపాఖ్యానాలని మీరు చదివి, మీ పిల్లలకుకూడా తెలియచెప్పమని నా విన్నపం. ఈ విధంగా ఘనమైన మన భారతదేశ చరిత్ర భావితరాలకు కూడా చేరుతుందని నా చిన్న ఆశ..!!




### ప్రాపంచీకరణమైనభారతనాగరికత, సంస్కృతి, భాష, మతం, ఆధ్యాత్మికత, తత్త్వజ్ఞానం

## టిబెట్

పరిమిత టిబెట్-బౌద్ధమత సిద్ధాంతాలు హిమాలయప్రాంతం ఆవలి వైపున ఉన్నప్రదేశమంతటా వ్యాపించి ఉన్నాయి. ఇందులో భూటాన్, నేపాల్, లధక్, సిక్కిం, ఉత్తరపాకిస్థాన్, మంగోలియా, రష్యా, మంఛూరియా, బురియాట్, దక్షిణ సైబీరియాలోని 'తువ' (Tuva/ Tyva) మొదలగు ప్రాంతాలున్నాయి.

బౌద్ధమతం టిబెట్‌లో చైనానుండి 433లో ప్రవేశించింది. అంటే ఇది 'కుమారజీవ' 401లో చైనా వెళ్ళిన తరువాత 32 ఏళ్ళకు. కాని అప్పటికే టర్కీ, మంగోలియా, మధ్య ఆసియాలో కొన్ని ప్రాంతాలతో పాటు టిబెట్‌లో కూడా వేలాది ఏళ్ళుగా ప్రాచుర్యంలో ఉన్నస్థానిక 'Bön' మతప్రభావంవల్ల 360 ఏళ్ళు బౌద్ధమతం నిరాదరణకు గురయింది. భారతబౌద్ధ పండితుడు 'శాంతరక్షిత'(725-788) ఆయన గురువు 'పద్మసంభవ' 760లో టిబెట్ వెళ్ళి 'నియింగ్మ' (Nyingma) బౌధమత్తశాఖను 760లో ప్రారంభించినప్పటినుంచి ఈ

భారతబౌద్ధమతం వ్రేళ్ళూనుకోవడం ప్రారంభమయింది. ఈశాఖ 'వజ్రయాన' సిద్ధాంతాన్ని అనుసరించింది. అప్పటినుండి 80సంవత్సరాలు ప్రాచుర్యం, ఆదరణ పొందిన ఈ బౌద్ధశాఖ 801నుండి200 ఏళ్ళు నిరాదరణకు గురయింది. Bönమతాన్ని ఆచరించే 'Langdarma' రాజు పాలన(838-841)నుండే ఈ క్షీణదశ ప్రారంభమయింది. కాని 1042లో 'అతిషదీపాంకరశ్రీజ్ఞాన' పశ్చిమటిబెట్‌వెళ్ళి 12 ఏళ్ళుపాలకులకు, ప్రజలకు బౌద్ధమతసిద్ధాంతాలను, ఔన్నత్యాన్ని విశ్లేషించి,బోధించిన తదాది బౌద్ధమతానికి పునర్జీవం జరిగింది. ఈయన ఆంధ్రుడు 'నాగార్జునుడు' స్థాపించిన 'మాధ్యమిక'(మహాయాన)సిద్ధాంతసూత్రాలను అనుసరించి 'కదంప' (Kadampa) శాఖను నెలకొల్పాడు.

కాలక్రమేణా 'అతిష' బోధనలను ఆధారంగా చేసుకుని మూడు బౌద్ధశాఖలు ఏర్పడ్డాయి. ఇవి: 'కగియు'(Kagyu; Kagyupa), 'శాక్య'(Sakya), 'గెలుగ్'(Gelug; Gelug-pa).GampopaSonamRinchen(1079-1153) స్థాపిచిన ఈ కగియు (మౌఖికపరంపర; oral lineage)యే ఈనాటి టిబెటిన్ బౌద్ధమతానికి పునాది.

1409లో(నీతిమార్గం,ధర్మమార్గం)సాంప్రదాయాన్నిTsongkhapa(1357-1419)లో ప్రవేశపెట్టాడు. 'కగియు' శాఖనుండి చీలిన ఈ 'గెలుగ్' ఉపశాఖకు ఈయన టిబెట్ రాజధాని 'లాసా'(Lhasa) కు 36 కి..మీ.దూరంలో 'Ganden' బౌద్ధశ్రమాన్ని నెలకొల్పి గెలుగ్‌పరంపరకు నాంది పలికాడు.ఈ ఉపశాఖ 'అతిష' బోధనలనాధారంగా చేసుకొంది. దీని మార్గం 'Lamarim' అంటే జ్ఞానోదయానికి దశలవారీ మార్గం.

Tsongkhapaనిర్యాణంతరువాత 'Gyaltsab Je'( Dharma Rinchen;1364-1432)తొలి 'గాండెన్' సింహాసనాన్ని అధిష్ఠించిన వ్యక్తి. ఈయనే టిబెట్‌లో తొలిబౌద్ధGandenTripa(సింహాసనాధీశుడు). ఈయన తరువాత Tsongkhapa మరొక శిష్యుడు 'గెందున్ ద్రుప్' (GendünDrup;1391-1474)ఈ సింహాసనాన్ని అధిష్ఠించి 'దలైలామా' పరంపరకు తెరలేవదీశాడు. 'గెందున్' పదానికి అర్థం: 'సంఘ'. ఈయనే మొదటి దలైలామా.ఈ 'దలైలమా'లు తాము భారతబౌద్ధజ్ఞాని, బౌద్ధులకు దయాళుడైన9వ శతాబ్దపు మహాయాన బోధిసత్వుడు 'పద్మపాణిఅవలోకితేశ్వర' (టిబెటీయులకు 'Chenrezig')కు అవతారమూర్తులని భావిస్తారు.

గెందున్ ద్రుప్ తరువాతవచ్చిన GyatsoPalzango(Gendün**Gyatso**1476-1541) రెండవ 'దలైలామా' అయ్యాడు. ఈయనతరువాత**SonamGyatso**(1543-1588) మూడవ దలైలామా (1578-1588) అయితే, **YontenGyatso**(1589-1617) నాలుగవదలైలామా (1603-1617) అయ్యాడు. రెండవ దలైలామా మొదలుకొని అందరి పేరుకు**Gyatso** (**Ocean**)అనేబిరుదు ఉంటుంది. దీని అర్థం 'మహాసముద్రం'. అంటే ఈవ్యక్తి మహాసముద్రమంత జ్ఞాని. యదార్థానికి దలైలామా అనేబిరుదు 1578లో మూడవ దలైలామా **SonamGyatso**కు మంగోలియారాజు 'అల్టాన్ ఖాన్‌ప్రధానంచేసి, తానుకూడాబౌద్ధమతస్తుడయ్యాడు. ఈ బిరుదు మొదటి ఇద్దరికి (Gyaltsab Je, GyatsoPalzango) కూడా అన్వయించడం జరిగింది.

అయిదవ దలైలామాNgawangLobsangGyatso (1617-1682; దలైలామా 1622-1682).నాలుగవ దలైలామాచే అయిద ఏటనే దలైలామాగా నియమించబడిన Lobsang, Nyingma తంత్రసూత్రాలలో ప్రవీణుడై గెలుగ్ శాఖకు పోటీగా ఉన్న కగియు శాఖను బలహీనపరచి, గెలుగ్ నువిస్తరించి టిబెట్‌లోమంగోల్‌రాజు 'గుషిఖాన్' సహాయంతో దేశ రాజకీయాలలో ముఖ్యపాత్ర వహించినప్పటి నుండి

దలైలామాలకు రాజకీయాధిపత్యం కూడా సంక్రమించింది. గుషిఖాన్ ఈ అయిదవ దొలైలామాను టిబెట్‌కు పాలకుడిగా నియమించాడు. వెనువెంటనే ఈయన 'లాసా'ను రాజధానిగాచేసి, వివిధరాష్ట్రాలకు ముఖ్యమంత్రులను నియమించి దేశానికి న్యాయచట్టాలను ప్రకటించి తన అనుయాయుడిని 'ప్రధానమంత్రి'గా నియమించాడు. ఈ ఉన్నతిస్థితిని గుర్తించి 'Qing' వంశానికి చెందిన రెండవ 'మంచు' (Manchu) రాజు ఈ దలైలామాను"*Dalai Lama, Overseer of the Buddhist Faith on Earth Under the Great Benevolent Self-subsisting Buddha of the Western Paradise*" అనే బిరుదును ప్రదానం చేశాడు. 1655 లో 'గుషి ఖాన్' మరణించిన తరువాత ఆయన పుత్రులు కలహాలతో గడిపినందువల్ల, మంగోల్‌రాజ్యం క్రమేణా బలహీనమయి, తద్వారా మంగోలియన్ ప్రజలు దొలైలామా ప్రభావంతో గెలుగ్ బౌద్ధమతాన్ని స్వీకరించారు. తద్వారా ఈ దొలైలామా మంగోలియామీద కూడా ఆధిపత్యం సంపాదించాడు. ఈ కారణాలవల్లనే అప్పటి నుండి టిబెట్‌లో దలైలామాలు రాజకీయాధిపత్యం వహించే ఒరవడికి శ్రీకారం చుట్టడంజరిగింది.
అప్పటి అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో జన్మించిన TsangyangGyatso(1683-1706), 1697లో ఆరవదలైలామాగా నియమించబడ్డాడు.ఈయన తరువాత ఎనిమిది మంది(Kelzang, Jamphel, Lungtok, Tsultrim, Khendrup, Trinley, Thubten-Gyatsoలు) 1720నుండి 1933 వరకు దలైలామాలుగా ఉన్నారు.

ఇప్పటి దలైలామాTenzin Gyatso(జననం: 1935)లామా పరంపరలో 14వ వ్యక్తి. ఈయన తన 15వ ఏట నవంబర్ 17, 1950న టిబెట్-బౌద్ధమతానికి తలమానికం, ప్రభుత్వానికి అధిపతిగా నియమించబడటం జరిగింది. ఈ 14వ దలైలామా రెండవ ఏటనే దలైలామా అయి 1933లో నిర్యాణం చెందిన 13వ దలైలామా(ThubtenGyatso1876-1933)అవతారమూర్తి అని టిబెట్ బౌద్ధులు నమ్ముతారు.

కాని అక్టోబర్ 1950నుండి చైనా Peoples Liberation Armyను పంపించి టిబెట్‌లో మొదట విద్రోహచర్యలను ప్రోత్సహించి, తరువాత హింస, అరాచకం జరిపించి, ఎదురు తిరిగిన బౌద్ధులను ఊచకోత కోయసాగింది. వీటిని తట్టుకోలేక, ప్రాణభయంతో దొలైలామా ప్రాణభయంతో మార్చి31, 1959న 1,00,000 మంది అనుయాయులతో శరణార్థులుగా భారతావని చేరారు. అప్పటినుండి వీరందరు హిమాచల్ ప్రదేశంలోని 'ధర్మశాల'లో స్థిరపడి, ఆధ్యాత్మిక చింతనతో నివసిస్తున్నారు. వీరున్న ప్రదేశాన్ని 'Little Lhasa'అంటారు. ఈయనకు ఆశ్రయం కల్పించిందనే సాకుతోనూ, భారత్ మీద వ్యతిరేకతతోనూ 1962 నవంబర్‌లో భారతావని మీద దండెత్తింది. దీని ఫలితం అందరికీ తెలుసు!
పోప్‌కు ప్రపంచరోమన్ కాథలిక్‌ల మీద ఉన్న ఆధ్యాత్మికాధిపత్యం, అధికారం, దొలైలామాకు ప్రపంచ బౌద్ధవులమీద లేదు. ఆయనకు బౌద్ధులమీద ఉన్న అధికారం కేవలం టిబెట్‌కు మాత్రమే పరిమితం, అదికూడా 'గెలుగ్' ఉపశాఖకు మాత్రమే. అయిదుదశకాలకుపైగా మహాత్మా గాంధిస్ఫూర్తి, ప్రేరణతో, ఆయనచూపిన అహింసామార్గంలో(డిశంబర్ 10, 1989న నోబెల్ బహుమానం స్వీకరిస్తూ ఇచ్చిన ఉపన్యాసంలో పేర్కొన్నట్లుగా) అవిరామంగా టిబెట్‌స్వాతంత్రం కోసం కృషిచేస్తున్న బౌద్ధనాయకుడు దొలైలామా విజయంచేకూరాలని-ఆశిద్దాం.

## పంచెన్ లామా

1447లో మొదటి దలైలామాGendünDrup టిబెట్‌లో రెండవ పెద్దపట్టణం, లాసాకునైఋుతి (southwest) దిక్కున 250 కి.మీ. దూరంలో ఉన్నShigatseలోTashilhunpoఅనే ఒక పెద్దబౌద్ధమతాన్ని నెలకొల్పాడు. ఇది కాల్రక్రమేణా 'పంచెన్ లామా' పీఠమయింది. 16వ శతాబ్దాంతానికి గెలుగ్ సాంప్రదాయం టిబెటనుల బౌద్ధమతంలో అత్యధిక ప్రాముఖ్యత సంపాదించుకుంది.

అయిదవదలైలామా NgawangLobsangGyatso తన గురువుLobsangChökyiGyaltsen(1570-1662)Tashilhunpo బౌద్ధమతానికి అధిపతిని, నాలుగవ 'పంచెన్ లామా' (గొప్ప పండితుడు)గాను చేశాడు.ఈ ChökyiGyaltsen తన మూడు అవతారాలోని వ్యక్తులను పంచెన్ లామా గుర్తించి వారిని వరుసగా ఒకటవ (Khedrup Je; 1385-1438), రెండవ (SönamChoklang; 1438-1505), మూడవ (EnsapaLobsang Döndrup;1505-1568) పంచెన్ లామాలుగా చేశాడు.

టిబెట్ బౌద్ధమతానికి, దేశరాజకీయంలోనూ రెండవ ప్రధానవ్యక్తి అయినపంచెన్ లామాముఖ్యమైనభాద్యత 'దలైలామావారసుడైన అవతారమూర్తిని కనుగొని నియమించడం. ఇదే బాధ్యత దొలైలామాకు పంచెన్ లామా విషయంలోనూ ఉంది.

జూన్ 11, 1949లో ChoekyiGyaltsen (ఫిబ్రవరి19, 1938-జనవరి 28, 1989)పదవ పంచెన్ లామాTashilhunpo పీఠాధిపతి అవటం జరిగింది. ఇప్పటి దలైలామా మార్చి 31, 1959న భారత్‌కు శరణార్థిగా వెళ్ళిన తరువాత ఏప్రిల్ 1959లో పదవ పంచెన్ లామా చైనాటిబెట్ ప్రజలమీద చైనీయులు జరిపే అత్యాచారం, హింస, అణచివేతను సమర్థిస్తూ ప్రకటనచేయటం జరిగింది. అలాగే టిబెటీయులను చైనాను సమర్థిచమని కూడా ఉద్భోదించాడు. కాని చైనాప్రభుత్వం ఈయనను 1964 నుంచి అక్టోబర్ 1977 వరకు చెరసాలలో బంధించి, అప్పటినుంచి 1982 వరకు గృహనిర్బంధం చేసింది.

ఈయన 1979 ఒకచైనా స్త్రీని వివాహమాడగా, వీరికి 1983లో ఒక కుమార్తె కూడా కలిగింది. చివరకు జనవరి28, 1989న, ఈ చివరి పంచెన్‌లామా చైనాలో మృతిచెందాడు. అంతకు 5 రోజుల క్రితమే ఈయన టిబెట్ మీద, టిబెట్‌ప్రజలపై అనుసరిస్తున్న విధానాలను నిరసిస్తూ ఒక విమర్శనాత్మక ఉపన్యాసంచేశాడు. కాని ఈయన మృతి చైనీయులుచేసిన విష ప్రయోగం వల్లనేనని టిబెటీయుల నమ్మకం.

## భూటాన్

హిమాలయా పర్వతాల మడతల మధ్య ఉన్న భూటాన్‌కు భాషాపరంగానూ,సంస్కృతి పరంగానూ టిబెట్‌తో అవినాభావ సంబంధాలున్నాయి. టిబెటీయులవలే, భూటాన్‌ప్రజలు కూడా 8వ శతాబ్ధంలో హిమాలయా బౌద్ధమతాన్ని స్థాపించిన 'శాంతరక్షిత'-,'పద్మసంభవ'ల ద్వారానే ప్రభావితమైంది. వీరి బౌద్ధధ్యాత్మికత'తంత్రశాఖ'(Tantra Buddhism)తో పెనవేసుకున్నది.


Tibet Tour Map
Qinghai
Ngari Prefecture
Nakchu Prefecture
Chamdo Prefecture
Lhasa
Nepal
Sagar
Shigatse
Nyingtri Prefecture
Zhangmu
Lhdka Prefecture
Kathmandu
(8844m)
India
Mt. Everest
Bhutan
India


CHINA
Kula Kangri
HIMALAYAS
Chomo Lhari
Thunkar
Punākha
Tongsa
THIMPHU
Wangdü Phodrang
Paro
Paro
BHUTAN
Tashi Gang
Mongar
Raidak
Chirang
Sankosh
Manas
DUARS PLAIN
INDIA
BANGLADESH

# వ్యాస కౌముది



## మనభారతం

**డా.వల్లూరుపల్లి శివాజీరావు**

**41**

ఈ భూమండలంలో అద్వితీయమైన,అసమానమైన సంపద, నాగరికత, సంస్కృతి, జ్ఞాన, విజ్ఞాన ప్రతిభలతో వేలాది సంవత్సరాలు(బ్రిటన్ మనదేశాన్ని కబళించడం మొదలు పెట్టిన 1757 వరకూ) తులతూగిన మన భారతదేశపు ఔన్నత్య చరిత్రగురించి నేను వ్రాసిన "ది గ్లోబల్ ఇండియా" అనే పేరుతో ఉన్న పుస్తకం జూలై 2009లో ఇండియాలో ప్రచురించబడింది. ఈ పుస్తకం అందరికీ అందుబాటులో ఉండదని భావించి అందులో పొందుపరిచిన కొన్ని ముఖ్యాంశాలని తెనుగులోకి అనువాదం చేసి 'కౌముది' మాసపత్రిక ద్వారా మీకు అందిస్తున్నాను.

ధారావాహికంగా వచ్చే ఈ ఉపాఖ్యానాలని మీరు చదివి, మీ పిల్లలకుకూడా తెలియచెప్పమని నా విన్నపం. ఈ విధంగా ఘనమైన మన భారతదేశ చరిత్ర భావితరాలకు కూడా చేరుతుందని నా చిన్న ఆశ..!!




### ప్రాపంచీకరణమైన భారత నాగరికత, సంస్కృతి, భాష, మతం, ఆధ్యాత్మికత, తత్త్వజ్ఞానం

### శ్రీలంక

శ్రీలంక నాగరికత, సంసస్కృతి, భారతావని నాగరికతతో పూర్తిగా పెనవేసుకు పోయింది. వేలాది సంవత్సరాలు పురాతన లంక భారతావనిలో ఒకభాగంగానే ఉంది. రామాయణ మహాగ్రంథంలో సీతను అపహరించిన రావణాసురుడిని సంహరించటానికి వానర సైన్యంతో మన్నార్ జలసంధి మీద 'రామసేతు'ని నిర్మించి, తలపెట్టిన కార్యం నెరవేర్చిన సంగతి భారతీయులకందరికి విదితమే.

వేదకాలంలో సనాతన ధర్మం దక్షిణ దిక్కుగా విస్తరిస్తున్న దశలో వెంటనే తన దృష్టి లంక వైపుకు సారించింది. పురాతన మానవ పరిణామ శాస్త్రజ్ఞులు (paleoanthropologists) ప్రాచీన దక్షిణ భారతీయులకు శ్రీలంకలోని నివాసితులకు చాలా దగ్గరిపోలికలునాయుని ధృవీకరించారు. యదార్థానికి లంకలోకి భారతీయుల వలస ప్రవాహం ఆదిలో ఉత్తర భారతావనినుంచే మొదలయింది. తరువాతనే దక్షిణ భారతీయులు వెళ్ళారు.

శ్రీలంకలోని నాగరికత, సంస్కృతి సనాతన ధర్మం, బౌద్ధధర్మం పదఛాయలు నిర్ద్వందంగా కనిపిస్తాయి. మొదట్లో సనాతన ధర్మమే అత్యధిక ప్రాధాన్యత సంతరించుకున్నా, క్రీ.పూ. 3వ శతాబ్దానికి చెందిన అశోకమౌర్యుని కాలంనుంచి బౌద్ధధర్మం వ్రేళ్ళూను కోవటం ప్రారంభమయింది. బౌద్ధధర్మం ప్రవేశించిన తదాది దేశంలో ఒక వినూత్న సంస్కృతి, కళ, ఆధ్యాత్మికత మొదలగు రంగాలలో చాలా మార్పులు చోటుచేసుకున్నాయి. ఇది అచ్చటి బౌద్ధ శిల్ప శాస్త్రం, వాస్తు శాస్త్రం, చిత్ర లేఖనం, మొదలగు వాటిల్లో ఒకనూతన ఒరవడికి నాంది పలికింది. ఇది ప్రాచీన, రాజధానులయిన 'అనూరాధపుర' (క్రీ.పూ. 4వ శతాబ్దం నుంచి ఇప్పటి శకం 1070 వరకు) 'పోలన్నరువ' (Polonnaruwa: 1070 నుంచి 1214 వరకు) లలో అనేక హిందూ, బౌద్ధ దేవలయాలను చూస్తే అవగతమవుతుంది. కొలంబోకు 115 కి.మీ. దూరంలో ఉన్న 'కాండీ' (Kandy; ) పట్టణంలోని 'శ్రీ దలద మాలిగవ' (Sri Dalada Maligawa) గుడిలో ఉన్న గౌతమ బుద్ధుడి 'పన్ను' ఉన్న దేవాలయం దేశానికి ఒక పవిత్ర స్మారకంగా నిలుస్తుంది.

రామాయణంకాలంలో 'కుశవటి'గా పేరుగాంచి, గౌతమ బుద్ధుడికాలంలో 'కుశినార'గా పిలువబడి, ఇప్పటి ఉత్తరప్రదేశ్ లోని 'కుశీనగరం'లో బుద్ధుడి దహన సంస్కారం క్రీ.పూ. 483లో జరిగినప్పుడు ఆయన ఎడమ దంతపు పన్ను (molar tooth)ను మగధ రాజు బింబిసార (బింబిసార-అమృతఘుట; పాలన క్రీ.పూ. 542-492) మూడవ భార్య (పంజాబ్‌లోని 'మ్రాద'రాజు పుత్రిక), బుద్ధుడి ప్రధమ శిష్యురాలు 'క్షేమ' (పాలీభాషలో 'ఖేమ; Khema) చితి నుంచి ఏరింది. ఆమె ఈపవిత్రమైన పంటిని కళింగరాజు, బుద్ధుడి సమకాలికుడు, 'చైత్ర' వంశీకుడు 'బ్రహ్మదత్త'కు పూజించటానికి సమర్పించింది. దీనిని స్వీకరించిన బ్రహ్మదత్త తన రాజధాని 'కళింగపట్న' పేరును బుద్ధుడి జ్ఞాపకార్ధం 'దంతపుర' గా మార్చి, అచట పదిలపరచాడు. ఇది జరిగిన తరువాత 9 ఏళ్ళకు బ్రహ్మదత్త 'చైత్ర రేవు' (Chaitra Port) వద్ద గౌతముడి విగ్రహంతో ఉన్న స్తూపాన్ని నెలకొల్పాడు. ఇది 'కోణ బుద్ధ' అనే పేరుతో పిలువబడేది. అదేఇప్పటి 'కోణారక (Konarak).

క్రీ.పూ. 459లో బ్రహ్మదత్త నిర్యాణం తదుపరి ఆయన పుత్రుడు 'కాశీరాజు', మనుమడు 'సునంద'లు 87 ఏళ్ళు బుద్ధుడి దంతం శత్రువుల బారిన పడకుండా రక్షించారు. క్రీ.పూ. 356లో సునంద మృతి తరువాత ఆయన పుత్రుడు 'గుహశివ' శత్రువులనుంచి రక్షించటానికి క్రీ.పూ. 343లో ఈపంటిని తన కుమార్తె 'మేఘమాల', అల్లుడు 'దంతకుమార' లతో శ్రీలంక పంపించాడు. దీనిని ఆమె తన కొప్పులో దాచి తీసుకువెళ్ళింది!

ఈపంటిని స్వీకరించిన శ్రీలంక రాజు 'కీర్తిశ్రీ మేఘవన' రాజధాని 'అనూరాధపుర' లో ఒక సుందరమైన రాజ భవన సముదాయాన్ని నిర్మించి అందులో ఈపవిత్రమైన అవశేషాన్ని ప్రతిష్ఠించాడు. శ్రీలంకలో రాజధాని మారినప్పుడు దేవునితో సమానంగా కొలవబడే ఈ 'పన్ను' అచటకి మారుతూ ఉండేది. ఈపవిత్రమైన బుద్ధుడి అవశేషాన్ని ఎల్లవేళలా సురక్షితంగా కాపాడటం సింహళ రాజుల ప్రధమ కర్తవ్యమైంది. 1560 నుండి కొన్ని దశకాల పాటు పాటు పోర్చుగీస్ వారు దీనిని సంగ్రహించి నాశనం చేయాలనే వేటను తప్పించుకున్న ఈ బుద్ధుడి స్మారకం చివరకు 1603లో రాజు ఒకటవ 'విమలధర్మ సూర్య' (పాలన 1592-1604) 'కాండి' (Kandy) పట్టణంలో Sri Dalada Maligawa (పవిత్రమైన పన్ను దేవాలయం)లో ప్రతిష్ఠించిన తదాది ఇది సురక్షితంగా ఉంది.

క్రీ.పూ. 543లో రాజైన 'విజయ' మొట్టమొదటి సింహళ దేశపు పరిపాలకుడు (క్రీ.పూ. 543-505). ఈయన కళింగ రాజైన 'సింహబాహు', ఆయన భార్య 'సింహ శివాలి'ల జ్యేష్ఠ పుత్రుడు. కొంతమంది చారిత్రిక శాస్త్రజ్ఞులు 'సింహబాహు'ఇప్పటి పశ్చిమ

బెంగాల్‌లోని 'సింగూర్' (ఆకాలంలో 'సింహపుర') అని భావిస్తారు. కళింగులమీద భరింపరాని దుశ్చర్యలు, ఘోరాలు, హింసలు జరిపే ఈ కుమారుడిని భరించలేని తండ్రి విజయను దేశ బహిష్కరణ చేశాడు. ఈ రాకుమారుడు తనభార్యలు, పిల్లలు, అనుచరులు, మొత్తం 700 మందితో కలిసి నావలలో బయలుదేరి దక్షిణ ముఖంగా ప్రయాణించి సింహళలోని ఇప్పటి మన్నారు దగ్గర రేవు చేరాడు. ఈరేవుకు తాను బయలుదేరిన 'తామ్రలిప్తి'(పశ్చిమ సముద్రం, ఇప్పటి బంగాళాఖాతం, ముఖద్వారం వద్ద ఉన్న ప్రాచీన రేవు పట్టణం; ఇప్పటి పశ్చిమ బెంగాల్‌లో ఉంది) తో కలిసే పేరు పెట్టాడు. ఇది 'తామ్రపర్ణి'. దీనిని లంకేయులు 'తంబపన్ని'అంటారు.

అచ్చట వెంటనే విజయ స్థానిక 'యక్ష' (Yaksha; Yakka; Yakkha 'యక్క') రాజకుమార్తె 'కువేణి'ని వివాహమాడాడు. 'కువేణి' పదానికి అర్థం: 'వికృత రోమాంచిత స్త్రీ' పాలీభాషలో రచించబడిన సింహళ గ్రంథం, ప్రస్తుత శకం 400 ప్రాంతంలో 'నాగసేన' రచించిన 'మహావంశ'లో ఈమె అసలు పేరు 'సీసపటిక' (Sisapatika)గా పేర్కొనబడింది. ఈమె రామాయణకాలం నాటి రావణుడికి చెందిన రాక్షస వంశీకురాలని కొందరు చారిత్ర శాస్త్రజ్ఞుల అభిప్రాయం. ఈమె జాతివారికి మారు రూపు ధరించే విద్య ఉందంటారు. కువేణి సహాయంతో సింహళలో నివసించే ఆదిమ జాతులవారు, కువేణి వంశీకులు, పరివారంలో చాలా మందిని చంపివేశాడు. సింహళలోని ఈ ఆదిమ వాసులను 'వెద్ద' లేక' వెద్ధ'(Vedda; Veddha)లని అంటారు. ఆతరువాత విజయ లంకా పురానికి రాజయి, చివరకు 'యక్షిణి' కువేణిని దేశ బహిష్కరణచేశాడు. కక్షతో రగిలిపోతున్న ఆమె బంధువులు, స్థానికుల చేతుల్లో కువేణి మృతి చెందింది.

అప్పటికే విజయ-కువేణిలకు కలిగిన పుత్రుడు, పుత్రిక కువేణి బంధువు సలహాతో 'మలయా'కు పారిపోయి అచ్చట తల దాచుకున్నారు. వీరి వంశీకులు కాలక్రమేణా సింహళ చేరి అచ్చట స్థిరనివాసమేర్పరచుకున్నారు. వీరిని'పులిందలు' (Pulindas) అంటారు. కాలక్రమేణా సింహళలో జంతువులను వేటాడే, 'పులిందలు, స్థానికులు తమ జానపద గీతాలలో కువేణి పిల్లలను, వారి గాథలను జొప్పించి పాడుతూ ఉండేవారు. వీరిలో కొన్ని తెగలవారు మధ్య భారతావనిలోని వింధ్య పర్వత పరిసరాలలో ఉన్నారు.

విజయ ఆతరువాత మధురై పాండ్య రాజకుమారిని వివాహమాడాడు. సంతతిలేని విజయ తన తమ్ముడు, కళింగరాజు అయిన 'సుమిత' కుమారుడు 'పాండు వాసుదేవ' (పాలీలో 'పాండువాస'; పాలన: క్రీ.పూ. 504-474) సింహళుల రాజైనాడు. ఈయన 'విజితపుర'ను రాజధానిగా చేసుకున్నాడు. ఈతని భార్య 'బుద్ధకాంచన' (పాలీలో బుద్ధకచ్చన; Buddhakachchana) శాక్యరాజు 'పాండు' కుమార్తె. పాండు గౌతమ బుద్ధుడి దగ్గరి బంధువే. వివాహమైన తరువాత బుద్ధకాంచన తన సోదరులతో సింహళ వెళ్ళింది. ఈమె సోదరులే 'అనూరాధపుర', 'ఉరువెల విజితపుర' (కొలంబోకు 20 కి.మీ. దూరం), 'దిఘవపి'(Dighavapi; Digavapi; ఇప్పటి'అంపర' జిల్లాలోఉంది), 'రోహన' (Rohana; ఇప్పటి Hambatola జిల్లాలోని Magama) పట్టణాలను నిర్మించారు.

పాండువాస తరువాత రాజైన ఆయన పుత్రుడు 'అభయ' (పాలన: కీ.పూ. 474-454) 'అనూరాధపుర'ను రాజధానిగా చేసుకున్నాడు. అప్పటినుండి అనూరాధపుర 1400 ఏళ్ళు సింహళ రాజధానిగా ఉంది. 17 సంవత్సరాల అరాచకం తరువాత అభయ మేనల్లుడు, పాండు వాసుదేవ సోదరి'చిత్ర'(పాలీ: చిత్త) పుత్రుడు 'పండుకభయ' (Pandukabhaya; క్రీ.పూ. 437-367) సింహళ దేశాని పరిపాలించాడు. పండుకభయ 'యక్ష' జాతికి సంబంధించిన ఇద్దరితో స్నేహం నెరపాడు. వీరిలో ఒకరు రాజుతోపాటు సరి

సమాన హోదాతో సింహాసనం అధిష్ఠించాడు. విజయ అనుయాయులలో కొందరు పాండ్య వంశపు స్త్రీలను వివాహమాడితే, పండుక భయ వంశస్తులు కాలక్రమేణా స్థానిక స్త్రీలనే భార్యలుగా చేసుకున్నారు.

సింహళ బౌద్ధులు, ప్రజలు భారతావనినుండి పొందిన, ఏమార్పులేని, స్వచ్ఛమైన 'స్థిరవాద' (పాలీ: తెరవాద; కాలక్రమేణా హీనయాన) సూత్రాలను యధాతధంగా అనుసరిస్తున్నారు. గౌతమ బుద్ధుడు మూడుసార్లు సింహళ వెళ్ళి తన సూత్రాలను బోధించాడు. రెండు శతాబ్దాలలపాటు సింహళలో అంతగా వ్యాప్తి చెందకపోయినా, అశోక మౌర్యుని కాలం (పాలన క్రీ.పూ. 269-232)నుండి వేళ్ళూనుకోవటం ప్రారంబించి, త్వరత్వరగా దేశమంతా విస్తరించింది. క్రీ.పూ. 243లో అశోకుడి పట్టపు రాణి 'దేవి' (ఈమె విధిషకు చెందిన సామాన్య స్త్రీ) కలిగిన పుత్రుడు 'మహేంద్ర', పుత్రిక 'సంఘమిత్ర' (వీరిద్దరు బౌద్ధ సన్యాసులే) తన తండ్రి మిత్రుడు, సింహళరాజు 'దేవనామప్రియ టిస్స' పాలన క్రీ.పూ. 247-207)కు ఒక బోధి (మర్రి) మొక్కను బహూకరించారు. (బోధి వృక్షం క్రిందనే గౌతమ బౌద్ధుడు జ్ఞానోదయం పొందాడు.) వీరిద్దరు జీవితాతం అచ్చటే ఉండి స్థిరవాద బౌద్ధ శాఖ వ్యాప్తికి అవిరరామ కృషి చేశారు. వీరి వెంట వచ్చిన నలుగు బౌద్ధ సన్యాసులు బుద్ధుడు ప్రవచించిన, పాలీలో వ్రాయబడిన అనేక గ్రంధాలను వెంట తీసుకువెళ్ళారు. ఈ సూత్రాలను అశోకుని ఆధ్వర్యంలో మూడవ బౌద్ధ ప్రతినిధులలో నిర్వచించి, క్రోడీకరించడం జరిగింది.

దక్షిణ భారత్‌లోని శాతవాహన, పాండ్య, చోళ, పల్లవ, చేర రాజులు అనేకసార్లు సింహళం మీద దండెత్తి అనేక ఏళ్ళు తమ పాలన క్రింద ఉంచుకున్నారు. క్రీ.పూ. 243లో నాటబడిన బోధి మొక్క 2,255 ఏళ్ళుగా పెరుగుతూ ఒక మహా వట వృక్షంగా మారి ఈరోజున ప్రపంచంలో అతి పురాతనమైన, చారిత్రక వృక్షంగా వెలుగుతూ ఉంది. అనూరాధపుర లోని 'మహామేఘవన' ఉద్యానవనంలో ఉన్న ఈబుద్ధ వృక్షం ఏటా లక్షలాది పర్యాటకులను ఆకర్షించి ఆశ్చర్యాంబుదిలో ముంచెత్తుతూ ఉంది. సంస్కృతి, మతం, సంగీతం, నాట్యం, కళలు, దక్షిణ, తూర్పు భారతాని నుంచి పొందిన సింహళీయులు తమిళ-ఒరియా-బెంగాలీ భాషలు మిళితమైన భాషనే ఉపయోగిస్తున్నారు ఈరోజు.







© Getty Images | Image is subject to copyright




**మనభారతం** **డా.వల్లూరుపల్లి శివాజీరావు**

**42**

ఈ భూమండలంలో అద్వితీయమైన,అసమానమైన సంపద, నాగరికత, సంస్కృతి, జ్ఞాన, విజ్ఞాన ప్రతిభలతో వేలాది సంవత్సరాలు(బ్రిటన్ మనదేశాన్ని కబళించడం మొదలు పెట్టిన 1757 వరకూ) తులతూగిన మన భారతదేశపు ఔన్నత్య చరిత్రగురించి నేను వ్రాసిన "ది గ్లోబల్ ఇండియా" అనే పేరుతో ఉన్న పుస్తకం జూలై 2009లో ఇండియాలో ప్రచురించబడింది. ఈ పుస్తకం అందరికీ అందుబాటులో ఉండదని భావించి అందులో పొందుపరిచిన కొన్ని ముఖ్యాంశాలని తెనుగులోకి అనువాదం చేసి 'కౌముది' మాసపత్రిక ద్వారా మీకు అందిస్తున్నాను.

ధారావాహికంగా వచ్చే ఈ ఉపాఖ్యానాలని మీరు చదివి, మీ పిల్లలకుకూడా తెలియచెప్పమని నా విన్నపం. ఈ విధంగా ఘనమైన మన భారతదేశ చరిత్ర భావితరాలకు కూడా చేరుతుందని నా చిన్న ఆశ..!!




## ప్రాపంచీకరణమైన భారత నాగరికత, సంస్కృతి, భాష, మతం, ఆధ్యాత్మికత, తత్త్వజ్ఞానం

### ఈజిప్ట్

అతి పురాతన కాలంలో ఈజిప్ట్ తన నాగరికతను భారత్ నుంచే పొందింది. '**స్కంద పురాణం**'ఆఫ్రికాఖండాన్ని '**సాంచద్వీపం**' గా పేర్కొంది. ఈజిప్ట్‌లోని పురాణ గాధలకు ప్రాతి పదిక 'వేద' సాంప్రదాయమే! భారతదేశం నుండి 8,000 ఏళ్ళ క్రితమే ఈజిప్ట్‌కు వలస వెళ్ళిన భారతీయులు తమ వెంట కళలు, భాష, తమ ఉన్నత నాగరికతను తీసుకువెళ్ళారు. ఈ భారతీయులు '**సూయజ్ భూసంధి**'(Isthumus of Suez)ను దాటి 'నైలు'నది' తీరాన ఉన్న ఈజిప్ట్‌ను తమ పితృదేశమని భావించి అచ్చట స్థిరపడ్డారు. ఈజిప్షియన్-చరిత్ర పుటలలో "ఈ దేశస్తులలో చాలామంది.......ఒక అద్భుతమైన భూమినుండి వచ్చినట్లుగానూ, అది హిందూమహాసముద్రం ఆవలి వైపున ఉన్న, వారి దేముళ్ళకు మూల నిలయమైన పవిత్ర '**పుంత్/ట్**' (Sacred Punt) భూమిగానూ" వర్ణించబడింది.

ఈజిప్ట్‌లోని 'Deir el-Bahri '(అర్థం: 'ఉత్తర సన్యాసుల మఠం') అనే 'శవ-గృహ దేవాలయాలు' (mortuary temples)లో మహారాణి 'Haslitop' కు సంబంధించిన శవ-దేవాలయం గోడమీద ఉన్న బొమ్మలతో గూడిన లిపి (Hieroglyphic)శాసనాల ప్రకారం 'Punt' అంటే భారత్ తప్ప వేరే భూప్రదేశం కాదు. ఈ Deir el-Bahri నైలు నది పడమటి తీరాన, దక్షిణ ఈజిప్ట్‌లోని ఇప్పటి Luxor పట్టణానికి ఎదురుముఖంగా ఉంటుంది. ఈజిప్ట్ ప్రజలు తమ మాతృభూమి భారత్‌తో వేలాది సంవత్సరాలు అనేక జంతు, జీవ, వృక్ష జాతులతో పాటు వివిధ వస్తువుల కొరకు వాణిజ్యం నెరపేవారు. యదార్థానికి ఈజిప్ట్ నాగరికత అతిపురాతనమైన భారతదేశం నుంచే కల్తీ లేకుండా వచ్చిందనే విషయంలో ఇసుమంత అనుమానం కూడా లేదు.

ఈజిప్ట్ మానవజాతి (ethnological)సాంప్రదాయాలు మలబారు తీరప్రాంతాన్ని 'ఫుంత్/ట్' (Punt)భూమిగా వర్ణిస్తాయి. అప్పటి ఈజిప్షియన్ భాషలో 'Poenis' పదానికి అర్థం 'వర్తకులు'. ఈపదమే కాలక్రమేణా 'Panis' గా మారింది. ఈ పదం నుండి వచ్చిందే 'Puanit'. అంటే 'Panis' ప్రజల మాతృదేశం. ఈ 'Puanit' పదానికి వికృత పర్యాయపదం 'Punt'. అప్పటి ఈజిప్షియనులు 'నైఋతి (Southwest)దిక్కుగా ప్రయాణించి 'ఎఱ్ఱ సముద్రం' (Red Sea; పశ్చిమ సముద్రం/అరేబియన్ సముద్రంనుంచి చొచ్చుకువెళ్ళే పాయ)దాటి తూర్పు 'Puanit'(భారత్) చేరేవారు. వారికి పశ్చిమ భారతీయులతోనే అధిక సాంస్కృతిక సంబంధ బాంధవ్యాలున్నాయి.

'భవిష్య పురాణం' నైలు నదిని 'నీల' మరియు' నల్ల'నదిగా వర్ణించింది. ఈ రెండు పదాలు ఈ నది మూలంలో కలిగియున్న **'నీలం', 'నలుపు'** రంగులకు తగిన వర్ణనలే. ఇథియోపియాలో 1,450 కి.మీ. (900 మైళ్ళు) మేర ప్రహించే నైలునది నీలం రంగులో ఉంటుంది. నైఋతీ ఇథియోపియా-దక్షిణ సూడాన్ సరిహద్దులో 360 కి.మీ. (190మైళ్ళు) ప్రహించి నైలులో కలిసే 'బారో' (Baro) ఉప నది నలుపురంగులో ఉంటుంది. ఈ రెండు నదుల రంగులనే మన పురాణం వేలాది ఏళ్ళక్రితమే పేర్కొంది.

పదకొండు దేశాలద్వారా ప్రవహించి, అచ్చటి ప్రజలకు ముఖ్య జీవనాధారమైన, 6,650 కి.మీ. నిడివి (4,130 మైళు ప్రవహించి, మూల స్థానం వద్ద తెల్ల రంగులోఉండే నైలు నది జన్మస్థానం తూర్పు ఆఫ్రికాలోని 'ఉగాండా'లోని పర్వతశ్రేణిలో అర్ధవర్తులాకారంలో ఉండి మిన్నంటే అతి పెద్ద రెండు తెల్లటి శిఖరాల మధ్య ఉన్న భూమి. ఈ ప్రదేశాన్ని 'భవిష్య పురాణం' **'సోమ', 'గిరి'** పదాలతో వర్ణించింది. 'సోమ' అంటే 'చంద్రుడు' గనుక ఇది **'చంద్ర శేఖరం'**గా అనువదించుకోవచ్చు. ఈ ***'చంద్ర-శిఖరాల'***మధ్య ఆఫ్రికాలో ఈ రోజుకూ పిలువబడే పేరొందిన 'Mountains of the Moon'(ఫ్రెంచిభాషలో 'Montes Lunae').

ప్రాచీన భారతీయులు నైలు నదికి మూలమైన అతిపెద్దసరస్సును **'అమర సరస్సు'**అని పిలిచేవారు. 'Lake Amara', 'Lake of Immortality', 'Lake of Gods' అని పిలువబడే ఈ సరస్సును స్థానికులు తమ భాషలో 'Unyamwezi'అంటారు. దీని అర్థం **'అమర సరస్సు'**అనే! ఈ సుందరమైన సరస్సు 'తాంగన్యీకా'(ఇప్పటి టాంజానీయాలో అంతర్భాగం)లో Lake Tanganyika, Albert N'Yanza, Victoria N'Yanza గా నామాంతరం చెందింది. ఈ ప్రపంచంలో రెండవ అతిపెద్ద మంచినీటి సరస్సు, రెండవ లోతైన అమర జలాశయం తూర్పు ఆఫ్రికా మధ్యఉన్న ప్రదేశాన్ని పురాణ గ్రంథాలు **'చంద్రస్థానం'**గా పేర్కొన్నాయి.

శ్రీమహావిష్ణువు అవతారమూర్తి అయిన పరశురాముడి కాలంలో అనేకమంది అధర్మ క్షత్రియ రాజులను పరిమార్చి ధర్మాన్ని పునఃప్రతిష్ఠించే కార్యక్రమంలో ఆయన ధాటికి తాళలేని కొందరు రాజులు ప్రపంచపు నలుమూలలకు పారిపోయినట్లుగా పురాణ

గ్రంధాలు వర్ణిస్తాయి. వీరిలో కొందరు క్షత్రియులు ఈజిప్ట్‌లో తలదాచుకున్నారు. వీరు తమ కుటుంబ సభ్యులు, పరివారంతోపాటు, పురోహితులను కూడా వెంట తీసుకువెళ్ళారు. మిగతావారు ఉత్తర యూరోప్, 'మిసొపొటేమియా' (ఇప్పటి ఇరాక్, ఈశాన్య-సిరియా, ఆగ్నేయ-టర్కీ), మధ్యధరా ప్రాంతం (Middle East), అమెరికా ఖండంలో స్థిరపడ్డారు. ఈజిప్ట్ చేరిన క్షత్రియులు స్థానిక ప్రజలతో మమేకమై, అచ్చటి సంస్కృతితో భారత సంస్కృతిని మేళవించి ఒక వినూత్నమైన సంస్కృతికి పునాదివేశారు.

సరస్వతీ-సింధూ (ఇండస్‌వాలీ; పురాతన ఉత్తర-వాయువ్య భారతదేశం: ఇప్పటి భారత్-పాకిస్తాన్) భూప్రదేశంలో బయల్పడ్డ క్రీ.పూ. 3వ సహస్రాబ్దం కాలానికి చెందిన రాగి ముద్రలు, అదే కాలానికి చెందిన ఈజిప్ట్‌లో బయటపడ్డ రాగిముద్రలు ఒకే పోలికలతో ఉన్నాయి. వాటిమీద ఉన్న బొమ్మలు, గీతలు, ఇతర చిహ్నాలలో ఏమాత్రం తేడాలేదు. మొహెంజొదారో, లోథాల్ త్రవ్వకాలలో బయటపడిన జేగురుపట్టి (terracotta)తో పదిల పరచబడిన మానవ కళేబరాలు (mummies) ఈజిప్షియన్ 'మమ్మీ'లతో పోలిఉన్నాయి. అసలు ఈజిప్షియన్ 'మమ్మీ' లను భారత్‌లో తయారుకాబడిన 'సూక్ష్మ వస్త్రాలతో (muslin) కప్పబడియున్నాయనే సంగతి జగద్విదితమే. మూడవ సహస్రాబ్దానికి చెందిన ఈవస్త్రాలు, ఇతర ప్రత్తి వస్త్రాలు, సుగంధ ద్రవ్యాలనుబట్టి కాలంలోనే భారత-ఈజిప్ట్ దేశాల మధ్య సన్నిహిత వాణిజ్య సంబంధాలు న్నాయని తెలుస్తుంది.

ఈజిప్ట్‌లో బయల్పడ్డ, వజ్ర, మణి, రత్నాలు వగైరా మిసొపొటేమియాకు చెందిన 'Jemdet Nasr' కాలానికి (అంటే క్రీ.పూ. 3100-2900) చెందినవయితే, అవి భారత్‌లోని నీలగిరినుండి దిగుమతి కాబడినవే అని ధృవపడింది. పురాతన కలంలో భారత-ఈజిప్ట్ దేశాలమధ్య నౌకా యానం, వాణిజ్యం విరివిగా జరిగిందనే విషయం క్రీ.పూ. 1961-1674 'Larsa'కాలానికి చెందిన భారతనాణాలు, ముద్రలనుబట్టి విదితమైంది.

గ్రీకు-రోమన్-తత్వవేత్త Philostratus (Lucius Flavius Philostratus; క్రీ.శ.170-250), రోమన్ చారిత్రిక శాస్త్రవేత్త Eusebius (Eusebius of Caesarea and Eusebius Pamphili; క్రీ.శ.263-339), సేకరించిన కథనాలను బట్టి భారతీయులు మొదట 'అబిస్సీనియా' (Abyssinia; ఇప్పటి ఇథియోపియా) వలసాధిపత్యం కాలక్రమేణా అక్కడినుంచి ఈజిప్ట్‌వెళ్ళి తమ నాగరికరత, సంస్కృతులను ప్రవేశపెట్టారు. ప్రాచ్యదేశ చారిత్రిక శాస్త్రజ్ఞుడు Edward Pococke (క్రీ.శ. 1604-1691) Egyptology గ్రంథంలో ఇలా వ్రాశాడు :"సింధూ నది ముఖద్వారాలలో నివసించిన,చురుకైన, సూక్ష్మబుద్ధిగల, సాహసవంతులైన సముద్ర సంచారులు ప్రాచీన కాలంలో విరివిగా తిరిగేవారు. .......వీరు 'Mekran' (దక్షిణ సింధూ ప్రాంతంలోని) సముద్ర తీరానికి చేరుకుని, అచ్చటనుండి పర్షియన్ గల్ఫ్ (Persian Gulf) ముఖద్వారాన్ని దాటి 'ఒమాన్' (Oman), Hadhramaut (Hadramawt; దక్షిణ-అరేబియా ద్వీపకల్పం), Yemen తీరాల వెంబడి ప్రయాణించి, ఎర్ర సముద్రాన్ని దాటేవారు. అచ్చటనుండి నైలు నదిని దాటి ఈజిప్ట్, నుబియా (ఉత్తర-సూడాన్ దక్షిణ-ఈజిప్ట్ మధ్య ఉంది), అబిస్సీనియా (Ethiopia)లలో రాజ్యాలను స్థాపించారు. ఈ మూలవంశస్తులకు చెందిన భారతీయులు కాలక్రమేణా అనేక శతాబ్దాలపాటు గ్రీస్ లోనూ, గ్రీకులు నివసించే ఇతర ద్వీపాలలో నివసించే స్థానికులను, తమ నాగరికతతో తడిపివేశారు".

భారతీయుల 'గరుడపురాణం'కు ఈజిప్షియనుల 'Book of the Dead' కు చాలా సారూప్యం ఉంది. దేముళ్ళు, దేవతల

విషయం లోకూడా పోలికలున్నాయి. భారతీయులవలె, ఈజిప్ట్ ప్రజలు కూడా సూర్యుడు, గోవు, సర్పాలు, నదులను ఆరాధిస్తారు. గ్రీకు రాజకీయ దురంధరుడు Solon (క్రీ.పూ. 638-558), గ్రీకు గణిత శాస్త్రజ్ఞుడు, తత్త్వవేత్త Pythagoras (క్రీ.పూ. 570-495) గ్రీకు చరిత్రకారుడు Herodotus (క్రీ.పూ. 484-425), గ్రీకుతత్త్వవేత్త Plato (క్రీ.పూ. 428-348), లాంటివారు ఈజిప్ట్ మతం భారత్ నుంచి దిగిమతి చేసుకున్నచే అని ప్రామాణికంగా నిరూపించారు.

శివుడు ఈజిప్ట్ ప్రజలకు ‘Osiris‘ అయితే,‘నంది‘వారికి Apis (Hapis). అదితి‘ఈజిప్షియనులకు ‘Isis‘. ఇరు దేశాల లోనూ ‘పద్మం‘ పవిత్రమైనదే అంతర్జాతీయవాదం (internationalism), విశ్వజనీకరణ (cosmopolitanism) మొదలగు విషయాలలో సరస్వతీ-సింధు భారతీయులు ఏనాడూ, ఒక గిరి గీసుకుని ‘ఏకాకి‘గా ఉండలేదు. భారత వాణిజ్య నిపుణులు, పారిశ్రామిక వేత్తలు, వ్యాపారవేత్తలు ఆకాలపు ఈజిప్ట్‌లోని ‘Pharaohs‘తో సంబంధాలను నెలకొల్పి నైలుభూమికి బంగారపు నగలు, దంత వస్తువులు, సుగంధ ద్రవ్యాలు, చింత-కొయ్య (tamarind-wood), గంధపుచెక్క వస్తువులు, వృక్ష, పశు సంపదను ఎగుమతి చేశారు.



ఈజిప్ట్ దేశ పటం.



ఉగాండా, ఇథియోపియాలలో పుట్టిన తెల్ల-నైలు, నీలం-నైలు నదులు సూడాన్ Khartoumలో ఏకమై ప్రవహించే పెద్ద నైలునది.




భారతీయులు దక్షిణ సింధూ ప్రాంతం నుంచి పశ్చిమ (అరేబియన్) సముద్రం దాటి అచ్చటనుండి పర్షియన్ గల్ఫ్ ముఖద్వారాన్ని దాటి 'ఒమాన్', 'యెమెన్' తీరాల వెంబడి దక్షిణంగా ప్రయాణించి, ఎర్ర సముద్రం దాటి ఈజిప్ట్ చేరే వారు.



నంది 'పోలికతోఉన్నఈజిప్షియనుల Apis (Hapis)






**మనభారతం** **డా.వల్లూరుపల్లి శివాజీరావు**

# 43

ఈ భూమండలంలో అద్వితీయమైన,అసమానమైన సంపద, నాగరికత, సంస్కృతి, జ్ఞాన, విజ్ఞాన ప్రతిభలతో వేలాది సంవత్సరాలు(బ్రిటన్ మనదేశాన్ని కబళించడం మొదలు పెట్టిన 1757 వరకూ) తులతూగిన మన భారతదేశపు ఔన్నత్య చరిత్రగురించి నేను వ్రాసిన "ది గ్లోబల్ ఇండియా" అనే పేరుతో ఉన్న పుస్తకం జూలై 2009లో ఇండియాలో ప్రచురించబడింది. ఈ పుస్తకం అందరికీ అందుబాటులో ఉండదని భావించి అందులో పొందుపరిచిన కొన్ని ముఖ్యాంశాలని తెనుగులోకి అనువాదం చేసి 'కౌముది' మాసపత్రిక ద్వారా మీకు అందిస్తున్నాను.

ధారావాహికంగా వచ్చే ఈ ఉపాఖ్యానాలని మీరు చదివి, మీ పిల్లలకుకూడా తెలియచెప్పమని నా విన్నపం. ఈ విధంగా ఘనమైన మన భారతదేశ చరిత్ర భావితరాలకు కూడా చేరుతుందని నా చిన్న ఆశ..!!

## ప్రాపంచీకరణమైన భారత నాగరికత, సంస్కృతి, భాష, మతం, ఆధ్యాత్మికత, తత్త్వజ్ఞానం




# మిసొపొటేమియా, అస్సిరియా

క్రీ.పూ.1900 వరకు అనేక సహస్రాబ్దాలపాటు సరస్వతీ-సింధూ నదుల పరివాహిక ప్రాంతంలో భారతీయ నాగరికత, సంస్కృతి, ఆర్థిక పరిస్థితి ఉచ్ఛస్థితిలో విలసిల్లుతూ ఉన్నాయి. ఈ తరువాత అచ్చటి వాతావరణంలో పెనుమార్పులు చోటు చేసుకోవటం జరిగింది. ఈ మార్పులలో అతిముఖ్యమైనవి తరచుగా వచ్చిన భూకంపాలు. వీటి కారణంగా ముఖ్యనదులు, వీటి ఉపనదులలో మేటవేసినందువల్ల వీటి ప్రవాహమార్గ దిశలు మారి తరచుగా వరదలు సంభవించేవి. భూకంపాలతోపాటు అనావృష్టి పరిస్థితులుకూడా నెలకొన్నాయి. వీటి ఫలితంగా అనేక దశాబ్దాలపాటే దుర్భిక్షం, ఆకలి బాధలు, చావులు అతితీవ్రంగా తాండవమాడాయి. ఫలితంగా ఆప్రాంత ప్రజల దైనందిన జీవితాలు సర్వనాశనమైనాయి. ఈ పరిస్థితి 500 ఏళ్ళపాటే కొనసాగింది. వీటిని తట్టుకోలేక సరస్వతీ-సింధూ ప్రాంతవాసులు బృందాలుగా ఏర్పడి పడమటి దిశలో ఉన్న పశ్చిమ-ఆసియాలో ప్రవేశించి అచ్చటి రాజ్యాలలో స్థిరపడ్డారు.

వీటిల్లో ముఖ్యమైనవి 'మిసొపొటేమియా' (Mesopotamia), 'అస్సిరియా' (Assyria). గ్రీకుభాషలో 'మిసొపొటేమియా' పదానికి అర్థం 'నదులమధ్య ఉన్న భూమి'. దీనినిబట్టి 'టైగ్రిస్-యుఫ్రేట్స్' (Tigris-Euphrates) నదుల మధ్య ఉన్న ప్రదేశమంతా మిసొపొటేమియా రాజ్యమే. ఇప్పటి ఇరాక్, ఈశాన్య (northeastern) సిరియా, కొంతమేర ఆగ్నేయ (southeastern) టర్కీ, నైఋతి (southwestern) ఇరాన్ లోని కొతభాగం ఈప్రాచీన మిసొపొటేమియా రాజ్యంలో ఉండేవి.

ఆకాలంలో పశ్చిమ హరప్పా-మొహెంజొదారో భారతీయులు, పశ్చిమ-ఆసియా ప్రజలమధ్య అతి సన్నిహిత వాణిజ్య సంబంధాలుండేవి. పురావస్తు పరిశోధనలలో పర్షియన్ గల్ఫ్ (Persian Gulf) లోని 'బహ్రైన్' (Bahrain) సమీపంలో ఉన్న 'Dilmun' అనే నావికా పట్టణం ఒక భారీ గిడ్డంగి కేంద్రంగా ప్రసిద్ధి చెందినట్లుగా ధృవపడింది. ఈపట్టణం సరస్వతీ-సింధూ ప్రజలు, మిసొపొటేమియా ప్రజలమధ్య జరిగిన వాణిజ్యానికి అనుసంధానంగా ఉండేది.

మిసొపొటేమియా-అస్సిరియాలో స్థిరపడిన వలస భారతీయులు **'అస్సిరియన్లు'**, **'కాస్సైట్స్'** (Kassites), **'మిటన్ని'** (Mitanni) లుగా పేరొందారు. ఈ స్థానిక 'పూర్వ-యూదు' (Pre-Jewish) ప్రజలను వీరు తమ భారతీయ నాగరికత, సంస్కృతిలతో ప్రభావితం చేశారు. వీరేగాక, పరశురాముని ధాటిని తట్టుకోలేక వేల ఏళ్ళకు ముందే పారిపోయి అచ్చత స్థిరపడిన తమ భారతీయ పూర్వీకులను కూడా మరింతగా ప్రభావితం చేశారు. ఈప్రభావం కాలక్రమేణా ఈజిప్షియన్ 18వ 'Pharaoh' రాజ వంశం (క్రీ.పూ. 1550-1290) రాజులమీద, 'అనటోలియా' (Anatolia; ఇప్పటి వాయువ్య సిరియా)ను పరిపాలించే 'Hittites' రాజుల (క్రీ.పూ. 1800-11178) మీదా అమితంగానే పడింది.

## అస్సిరియనులు

పశ్చిమ-ఆసియాలో మిసొపొటేమియాకు ఉత్తరాన (ఇప్పటి ఉత్తర ఇరాక్ ప్రాంతం), ఎగువ 'టైగ్రిస్' నదీ తీరాన ఉన్న ఈ పట్టణ-రాజ్యం (City-State) క్రీ.పూ. 25వ శతాబ్దం నుంచి 605 వరకు వర్ధిల్లిన అస్సిరియా, మిసొపొటేమియా సంస్కృతితో పెనవేసుకు పోయింది. అస్సిరియా మిసొపొటేమియా నాగరికతలో ఒక భాగం. ఈరాజ్యం క్రీపూ. 24వ శతాబ్దంనుంచి క్రీపూ. 605 వరకు వర్ధిల్లింది. దీని రాజధాని 'అస్సుర్' (Aššur). అస్సిరియనులు అనాదికాలంలో వలస వెళ్ళిన భారత-'అసుర' (రాక్షస?) జాతి సంబంధీకులని, లేక ఋగ్వేద కాలంలో సనాతనధర్మం నుంచి వేరుపడి పర్షియా వలస వెళ్ళి, స్థిరపడిన 'జరాతుష్ట'(Zarathustra; Zoroaster), ఆయన అనుయాయులని కొందరి అభిప్రాయం. కాని దీనికి సంబంధించి సరిఅయిన ఆధారాలు లేవు. **ఇది నాపరిశోధనా పరిధికి, పరిజ్ఞానానికి మించిన విషయం!**

## కాస్సైట్స్

భారత-హిందూ దేముళ్ళు, నాయకుల పేర్లతో చెలామణి అయిన కాస్సైట్స్ (క్రీ.పూ. 1800 ప్రాంతంలో పశ్చిమ పర్షియా (ఇరాన్) లోని 'Hamaden-Kermanshah' ప్రదేశంలో స్థిరపడి, కాలక్రమేణా బలపడి ఒక చిన్న రాజ్యాన్ని స్థాపించారు. దీని మొదటి రాజు పేరు 'Gandesh' (ఇది 'గణేశ్'కు ప్రతినామమనికొందరి పరిశీలకుల అభిప్రాయం). ఈకాస్సైట్ ప్రజలు కమ క్రమంగా బాబిలోనియా, మిసొపొటేమియా లోని ఇతర ప్రాంతాలలో స్థిరపడి 'Old Babylonian' సామ్రాజ్యాన్ని క్రీ.పూ. 1595లో అంతమొందించి క్రీ.పూ. 1155 వరకు, అంటే 440 ఏళ్ళు, నిరాటంకంగా పరిపాలించారు.

ఈ కాలంలో కాస్సైట్ రాజులు బాబిలాన్ పేరును 'Okaranduniash' గా మార్చారు. (కరణ్‌దునియష్ అంటే-కర్ణుడి ప్రపంచం అవుతుంది కదా!). బాబిలోనియా రాజవంశాలలో ఈకాస్సైట్ వంశపు రాజులే ఇంత దీర్ఘకాలం పరిపాలించారు. వీరు తమ పాలనా కాలంలో 'Near-East' లో ఒక బలీయమైన, సైనిక శక్తిగా పేరొందింది. వీరిలో ఒక రాజు 'Kurigalzu' (పాలన క్రీ.పూ. 1400-1375) బాగ్దాద్‌కు పశ్చిమ దిశలో బాబిలాన్‌కు పోటీగా 'Dur Kurigalzu' అనే రాజధాని నగరాన్ని నిర్మించాడు. ఈ కాస్సైట్ భారతీయులు 30మంది హిందూ దేముళ్ళను పూజించేవారు. వీరిలో 'సూర్యుడు', 'మారుతి' ముఖ్యులు. వీరు జరిపిన యుద్ధాలలో రామాయణ, మహాభారత కాలంలో ఉపయోగించిన రథాలను పోలిన వాటిని నిర్మించి, ప్రత్యేక శిక్షణ పొందిన గుర్రాలను ఉపయోగించేవారు. వీరికాలంలో బాబిలోనియన్ సంస్కృతి, ఆచార వ్యవహాలలో భారతీయ సాంప్రదాయాలకు అనుగుణంగా పెనుమార్పులు చోటు చేసుకున్నాయి.

## మిటన్నీస్

కాస్సైట్స్ కంటే మరింత ప్రసిద్ధిచెందినవారు 'మిటన్నీ'లు. ప్రస్తుతశకపు మొదటి శతాబ్ధపు రోమన్-యూదుమత చరిత్రకారుడు 'Titus Flavius Josephus' (క్రీ.శ. 37-100) మోజెస్ ఆజ్ఞ ప్రకారం ఈజిప్ట్‌నుండి ఇజ్రాయిల్ (Israel)కు యూదుల నిర్గమన ప్రవాహం (exodus) క్రీ.పూ. 1552 లో జరిగిందని నిర్ణయించాడు. దీనికి కొన్ని శతాబ్ధాలకు ముందే వలస భారతీయులు ఈజిప్ట్, పశ్చిమ-ఆసియా రాజ్యాలకు తమ సనాతన ధర్మపు ఆచారాలను, సంస్కృతిని వెంట తీసుకువెళ్ళి అచ్చట ప్రవేశపెట్టారు. క్రీ.పూ. 1791 ప్రాంతం లో 'Old Assyrian' రాజు 'Shamshiadad' పతనం చెందిన తదుపరి కాలాన్ని'Middle Assyrian' కాలంగా చారిత్రిక శాస్త్రజ్ఞులు పరిగణిస్తారు. ఈకాలంలోనే ఉత్తర మిసొపొటేమియాలో స్థిరపడిన భారతీయులు క్రమేణా 'ఖబుర్' (Khabur),'యుఫ్రేట్స్' (Euphrates) నదుల మధ్య ప్రదేశంలో భూస్వాములయి, తదుపరి చిన్న, చిన్న రాజ్యాలను స్థాపించారు.

ఆ తరువాత వీరు ఒక ప్రబలమైన శక్తిగా ఎదిగి క్రీ.పూ. 17వ శతాబ్ధంలో ఇప్పటి సిరియా-లెబనాన్‌ల మధ్య ఉన్న 'Levant' ప్రాంతాన్ని దండెత్తి స్వాధీన పరచుకున్నారు. క్రీ.పూ. 1591లో అప్పటి బాబిలోనియన్ రాజ్యం పూర్తిగా నిర్వీర్యమయినప్పుడు ఈ మిటన్ని రాజులు తమ సామ్రాజ్య హద్దులను మరింత విస్తరించారు. వీరు 325 ఏళ్ళు (క్రీ.పూ. 1595-1260) ఉత్తర మిసొపొటే మియాను నిరాటంకంగా పరిపాలించారు. వీరి రాజధాని పేరు 'Wassukhani'. ఇది 'వాసుఖని'కి ప్రతినామం (అంటే 'సంపదగని'). ఈ మిట్టన్ని రాజ్యం ఉచ్చస్థితిలో ఉన్న కాలంలో ఇప్పటి ఇరాక్‌లోని 'Kirkuk', 'Nuzi' (Nuzu) 'టైగ్రిస్'నదికి తూర్పున ఉన్న 'Khalpe' (Halab, Halep) పట్టణాలతో పాటు, ఉత్తర సిరియాలోని 'Aleppo', పశ్చిమ సిరియాలో 'Nahasheshe'వరకు విస్తరించి ఉంది. అంతేగాక, 'ఖబుర్'నదీ పరివాహిక ప్రామతమంతా ఈ సామ్రాజ్యంలోనే ఉంది.

## మిటన్ని రాజ్యం

మిటన్ని రాజ్యం వేరే పేర్లతో పిలువ బడుతూ ఉండేది. అవి: 'Hurri', 'Hanigalbat', మరియు 'Naharina' (Naharin; N'h'ryn). 'Naharina' పేరుకు మూలం సంస్కృత పదం'నహర్' (Nahar) పదమే. ఈపేరు 'యుఫ్రేట్స్' నదిని దృష్టిలో నుంచుకుని వాడుకలోకి వచ్చినపదమే!

ఈజిప్ట్ 18వ రాజవంశానికి చెందిన రెండవ 'Pharaoh' 'Amenhotop I' (క్రీ.పూ. 1526-1506) పాలనా కాలంలో 'Mitanni' పేరు 'Mi-ta-ni' గా వాడుకలో ఉంది. ఈభారతీయ 'మిటన్ని' రాజ వంశం, ఈజిప్ట్ 18వ రాజవంశాల మధ్య కొన్ని తరాలపాటే బంధుత్వ, బాంధవ్యాలుండేవి. ఈకారణంగా ' Pharaohsలో భారతరక్తం అధికంగానే ప్రవహిస్తూ ఉండేది.

## మిటన్ని రాజులు

మిటన్నీలకు సనాతన ధర్మం దేముళ్ళు, దేవతలపేర్లు ఉండేవి. ఆదిలో వీరి పూర్వీకులకు శుద్ధ సంస్కృత నామాలున్నా కాలక్రమేణా తరాలు మారిన తరువాత ఇవి వికృత పదాలుగా మారిపోయాయి. పరాయి దేశాలలో స్థిరపడితే కొన్ని తరాల తరువాత వారి వంశీకుల పేర్లలో ఇలాంటి పెనుమార్పులు చోటు చేసుకోవటం సహజమేకదా! మధ్య-ఆసియా కాలంలో పేరొందిన మిటన్నీ రాజ్యాన్ని 240ఏళ్ళ పాటు (క్రీ.పూ. 1500-1260) 15మంది రాజులు పరిపాలించారు. వీరిలో మొదటి 11 మంది స్వతంత్ర రాజులుగా పేరొందారు. చివరి ముగ్గురు మాత్రం 'అస్సిరియన్' రాజులకు సామంత రాజులుగా వ్యవహరించారు. వారే ఈక్రింద పేర్కొన్నవారు!

౧. '**కీర్త**' (పాలన: క్రీ.పూ. 1500-1490). **మిటన్ని రాజ్యస్థాపకుడు.**

౨. '**శుతర్ణ-1**' (కీర్త పుత్రుడు; Shuttarna-1: Su-Tarna: Good Sun; పాలన: క్రీ.పూ 1470-1450)

౩. '**పరత్తర్ణ**'(కీర్త మరో పుత్రుడు; Parattarna: Para(ma)-Tarna: Great Sun; పాలన క్రీ.పూ. 1470-1455): ఈయన ఈజిప్ట్ 18వ రాజవంశపు 6వ Pharaoh Thutmose III (పాలన: క్రీ.పూ. 1479-1425)తో క్రీ.పూ. 1447లో 'యుఫ్రేటీస్'నది దగ్గర జరిపిన యుద్ధంలో మొదట్లో అధిక నష్టం చవిచూసినా చివరకు విజయం సాధించాడు.

౪. '**పర్షతాతర్**' (Parshatatar: Parashu-Kshatra: Ruler with Axe; పాలన క్రీ.పూ. 1455-1445). ఈయన క్రీ.పూ. 1447 లో 'హర్రియన్' (Hurrian) రాజ్యాన్ని జయించి దానిని కొన్ని భాగాలుగా చేసి తనవారిని అధికారులు, మంత్రులుగా నియమించాడు.

౫. '**శౌష్టతర్**' (Shaushtatar: Sau-Kshatra: Good Ruler; పాలన: క్రీ.పూ. 1445-1410). ఈ 'పర్షతాతర్' పుత్రుడు తన రాజ్యాన్ని విస్తరించి చాలా బలోపేతం చేశాడు. ఈయన అస్సిరియా రాజు Nur-ili పాలనలో అస్సిరియా మీద దండెత్తి, రాజధాని 'అస్సుర్' (Assur)ను విధ్వంసంచేసి తన ఆధీనంలోకి తెచ్చుకున్నాడు.

౬. '**ఆర్తతామ-1**' (Ārtatāma: పాలన: క్రీ.పూ 1410-1400). ఈయన ఈజిప్షియన్ 18వ రాజవంశపు 7వ Pharaoh Amenhotep II (క్రీ.పూ. 1425-1401), 8వ Pharaoh Thutmose IV: (క్రీ.పూ. 1401-1391)లకు సమకాలికుడు.

౭. '**శుత్తర్ణ-2**' (**ఆర్తతామ-1** పుత్రుడు; Su-Tarna: Good Sun; పాలన: క్రీ.పూ. 1400-1380). ఈయన ఈజిప్షియన్ 18వ రాజ వంశపు 9వ Pharaoh Amenhotep III (క్రీ.పూ. 1391-1353)కు సమకాలికుడు.

౮. '**ఆర్తషుమార**' (Artashumara; పాలన: క్రీ.పూ 1380-1375). ఈయన తమ్ముడు '**తుషత్త** ' చేతిలో హత్య గావించబడ్డాడు.

౯. '**తుషత్త**' (Tushratta; Dasaradha; Tvesaratha: having 'Splendid Chariots'; పాలన క్రీ.పూ 1375-1345). ఈయన పాలనలో Hittite రాజు 'Suppiluliuma I'తో కొన్ని యుద్ధాలుచేసి కొంత రాజ్యాన్ని పోగొట్టుకున్నాడు.

౧౦. '**ఆర్తదామ-2** (పాలన: క్రీ.పూ 1345-1340). తుషత్తను పదవీచ్యుతుడిని చేసి సింహాసనం అధిష్ఠించిన ఈయన Hittite రాజుతో

సంధి కుదుర్చుకొని తనరాజ్యాన్ని కాపాడుకున్నాడు.

౧౧. '**శుత్తర్ణ-3**' (పాలన: క్రీ.పూ 1340-1335). ఈయన 'ఆర్తదామ-2' పుత్రుడు అయి ఉండవచ్చు, లేదా ఆయనను పదవీచ్యుతు డిని చేసి గద్దె ఎక్కియుండవచ్చు. బలహీనుడయిన ఈయన Hittites చేతిలో ఓడిపోయిన తదుపరి, వారికి నుకూలుడైన 'షత్తివాజ'(Shattiwaja)ను 'మిటన్ని' సింహాసనమెక్కించి తమకు సామంత రాజుగా చేసుకున్నారు.

౧౨. '**షత్తివాజ**'( పాలన: క్రీ.పూ 1335-1320). 'తుష్రత్త' తమ్ముడైన ఈయనను '**మత్తివాజ**' (Mattwaja) అనికూడా అంటారు. ఇతనిని 'శుత్తర్ణ-3' హత్య చేయబోతే తప్పించుకుని Hittite రాజు 'Suppiluliuma I' శరణు కోరితే, ఆయన తనకు సామంతరాజుగా చేసుకున్నాడు.

౧౩. '**శత్తుర**' (Shattuara; Śattuara: పాలన: క్రీ.పూ 1320s-1290s). ఈసామంత రాజు 'అస్సిరియన్' రాజు 'Adad-nirani-I' (1296-1263) చేతిలో ఓడిపోయి బంధింపబడ్డాడు. బహుశా బందీగా ఉన్నప్పుడే మరణించియుండవచ్చు.

౧౪. '**వాసషత్త**' (Wasashatta; పాలన: క్రీ.పూ 1290s-1270s). 'శత్తుర' పుత్రుడు; ఈయనను 'అస్సిరియన్-రాజు' Adad-nirani-I (1296-1263) తనకు సామంతుడుగా నియమించుకున్నాడు.

౧౫. '**షత్తుర-2**' (Shattuara; పాలన: క్రీ.పూ 1270s-1260s). 'వాసషత్త' మేనల్లుడు; ఈయన కూడా 'అస్సిరియన్-రాజు' Adad-nirani-I కు సామంతరాజు. ఈయనే మిటన్ని వంశపు చివరిరాజు.




పశ్చిమ-ఆసియాలోని మెసొపొటేమియా రాజ్య సరిహద్దులు: దీనిలో కొంత భాగాన్ని 240 ఏళ్ళు భారత సంతతి 'మిటన్ని' రాజులు పరిపాలించారు.




భారత సంతతి రాజులు పరిపాలించిన 'మిటన్ని' రాజ్యం (పసుపుపచ్చ రంగు)




మనభారతం డా.వల్లూరుపల్లి శివాజీరావు

44

ఈ భూమండలంలో అద్వితీయమైన,అసమానమైన సంపద, నాగరికత, సంస్కృతి, జ్ఞాన, విజ్ఞాన ప్రతిభలతో వేలాది సంవత్సరాలు(బ్రిటన్ మనదేశాన్ని కబళించడం మొదలు పెట్టిన 1757 వరకూ) తులతూగిన మన భారతదేశపు ఔన్నత్య చరిత్రగురించి నేను వ్రాసిన "ది గ్లోబల్ ఇండియా" అనే పేరుతో ఉన్న పుస్తకం జూలై 2009లో ఇండియాలో ప్రచురించబడింది. ఈ పుస్తకం అందరికీ అందుబాటులో ఉండదని భావించి అందులో పొందుపరిచిన కొన్ని ముఖ్యాంశాలని తెనుగులోకి అనువాదం చేసి 'కౌముది' మాసపత్రిక ద్వారా మీకు అందిస్తున్నాను.

ధారావాహికంగా వచ్చే ఈ ఉపాఖ్యానాలని మీరు చదివి, మీ పిల్లలకుకూడా తెలియచెప్పమని నా విన్నపం. ఈ విధంగా ఘనమైన మన భారతదేశ చరిత్ర భావితరాలకు కూడా చేరుతుందని నా చిన్న ఆశ..!!




## ప్రాపంచీకరణమైన భారత నాగరికత, సంస్కృతి, భాష, మతం, ఆధ్యాత్మికత, తత్త్వజ్ఞానం

## మిసొపొటేమియా, అస్సిరియా, అనటోలియా - 2

### ఈజిప్ట్ పాలకులు, వారితో వలస భారత-మిటన్నీ రాజుల సంబంధాలు.

### 'అమార్న' లేఖలు

నైలునదీ తూర్పు తీరాన ఎగువ ఈజిప్ట్‌లో ('మిన్యా' రాష్ట్రం) ఒకప్పటి రాజధాని 'అఖిటాటెన్' (Akhitaten) లో '**అమార్న**' (Arabic: *'amārnah*; el-Amārna or Tell el-Amārna) అనబడే పురావస్తు పరిశోధనా ప్రదేశంలో 1887 నుండి ఇప్పటివరకు, క్రీ.పూ. 14వ శతాబ్దానికి చెందిన 382 బంకమట్టి ఫలకాలు (clay tablets) బయటపడ్డాయి. వీటిల్లో సుమారు 300 ఫలకాలు యూరోప్ దేశాలలోనూ, అమెరికాలోనే ఉన్నాయి! '**అమార్న** ' (Amārna Letters) లేఖలనబడే ఈ ఫలకాలమీద మిసొపొటేమియా, బాబిలోనియా, అస్సిరియా, మిటన్నీలు, హిట్టైట్లు (Hittites), అనటోలియా, సిరియాలతో ఈజిప్ట్ పాలకులకున్న సంబంధాల గురించిన

విషయాలు అప్పటి 'కీల' లిపి (Western Peripheral Akkadian భాష)లో లిఖించబడిఉన్నాయి. ఈలేఖల ద్వారా ఈజిప్ట్‌పాలకులు, వారికి భారత సంతతికి చెందిన మిటన్నీ, హిట్టైట్ రాజులతో ఉన్న సంబంధ బాంధవ్యాలు విపులంగానే తెలిశాయి. కొన్ని మట్టి ఫలకాలను ఈ వ్యాసం చివర చూడవచ్చు. ఈజిప్ట్-మిటన్నీ రాజుల మధ్య జరిగిన ఉత్తర-ప్రత్యుత్తరాలలో కొన్ని ఆసక్తికర లేఖల తెలుగు అనువాదాలు కూడా ఈ వ్యాసాంతంలో చూడవచ్చు.

ఈజిప్ట్ 18వ రాజవంశానికి స్థాపకుడు, మొదటి ఫారొ 'అహ్మోస్-1' (Ahmose-1; పాలన: క్రీ.పూ. 1550-1525). ఈయన 17వ వంశపు చివరి పాలకుడైన 'కమోస్' (Kamose; పాలన: క్రీ.పూ. 1555-1550) తమ్ముడు. తన అన్న చనిపోయిన తరువాత బాలకుడైన 'అహ్మోస్' చాలా ఒడుదుడుకులను తట్టుకుని ఒక క్రొత్త రాజవంశానికి తెరలేవదీశాడు. ఈయన మనుమడు, 3వ ఫారొ **'తుట్మోస్-1'** (Aakheperkare Thutmose I పాలన: క్రీ.పూ. 1520-1492) **మిటన్ని** రాజ్యస్థాపకుడు **'కీర్త'** (పాలన: క్రీ.పూ. 1500-1490)కు సమకాలికుడు. ఈ మూడవ ఫారొ తన సవతి సోదరి (లేక మేనత్త: అంటే రెండవ ఫారొ 'అమెన్‌హొటెప్-1'సోదరి) 'అహ్మోసె' (Ahmosé) ను వివాహమాడగా వీరికి కలిగిన పుత్రుడు **'తుట్మోస్-2'** (Aakheperenre Thutmose II పాలన: క్రీ.పూ. 1492-1479) 4వ ఫారోగా సింహాసనమెక్కాడు. ఈయన తన సవతి చెల్లెలు**'హత్షెపుట్'** (Maatkare Hatshepsut)ను వివాహమాడి, ఈమెను తన పట్టమహిషిగా చేసుకున్నాడు. **(ఆరోజులలో ఈజిప్ట్ ఫారో వంశాలలో వావి వరుసలు లేని వివాహాలు జరిగేవి!!).**

**తుట్మోస్-2** మరణం తదుపరి 'హత్షెపుట్' సింహాసనాన్ని చేజిక్కించుకుంటే, తన సవతి పుత్రుడు **'తుట్మోస్-3'** (Menkheperre Thutmose) తిరుగుబాటువల్ల ఆతనితో సంధి కుదుర్చుకుని ఇద్దరూ సహపాలకులుగా గద్దెనెక్కారు. చరిత్రకారులు ఈమెను 5వ ఫారోగా పేర్కొన్నారు. ఈమె పాలనలో (క్రీ.పూ. 1479-1458) ఈజిప్ట్-భారతదేశాల మధ్య వాణిజ్య సంబంధాలు చాలా బలపడ్డాయి. అలాగే ఈమె కాలంలోనే ఈజిప్ట్-మిటన్ని-రాజు **శుతర్ణ-1** (పాలన: క్రీ.పూ 1470-1450)ల మధ్య సత్సంబధాలేర్పడ్డాయి.

ఈమెతో సహ పాలకుడుగా ఉన్న 6వ ఫారొ ' **తుట్మోస్-3**' (Menkheperre Thutmose పాలన: క్రీ.పూ.1458-1425) హత్షెపుట్ తరువాత 23 ఏళ్ళు ఈజిప్ట్‌కు ఏకఛత్రాధిపత్యం వహించాడు. ఈయన అనేకసార్లు మిటన్నీ రాజ్యం మీద దండయాత్రలు జరిపి, రెండుసార్లు మిటన్నీ రాజు **పరతర్ణ** (పాలన క్రీ.పూ. 1470-1455) ను, మిత్ర రాజులను ఓడించాడు. ఈయన మధ్యధరా సముద్ర తీరపు ఓడరేవులలో కొన్నిటిని స్వంతంచేసుకున్నా, మిటన్నీ రాజ్యంలోని అధికభాగాన్ని తన ఆధీనలోకి తెచ్చుకోలేక పోయాడు. క్రీ.పూ. 1447లో 'యుఫ్రేట్స్'నది దగ్గర జరిపిన యుద్ధంలో మొదట్లో **తుట్మోస్-3** విజయం సాధించినా మిటన్నీ రాజు చేతిలో చివరకు ఓటమి పాలయ్యాడు.

## ఈజిప్షియన్ పాలకులు ఫారోలలో మిటన్నీ-భారతరక్తం ప్రవహించిందా?

ఈ మిటన్నీలద్వారా ఈజిప్ట్'ఫారో (Pharaoh)లలో కొన్ని తరాలపాటే భారతరక్తం ప్రవహించిందని నిర్ద్వందంగా చరిత్ర చెపుతోంది. 8వ ఫారొ ' **తుట్మోస్** -4' (Menkheperure Thutmose IV; పాలన: 1401-1391) మిటన్నీ రాజు 'ఆర్తతామ' (Ārtatāma: పాలన: క్రీ.పూ. 1410-1400) పుత్రిక 'మితెమ్వియ'(Mutemwiya)ను ఒక భార్యగా చేసుకున్నాడు. ఆ తరువాత వీరిద్దరి పుత్రుడు, 9వ ఫారొ 'అమెన్‌హొటెప్-3' (Nebmaatre Amenhotep III; పాలన: 1391-1352), మిటన్నీ రాజు'సుత్తర్ణ-2'( పాలన: క్రీ.పూ. 1400-1380)కుమార్తె **'గిలుఖిప'** (Gilukhipa)ను రెండవభార్యగా చేసుకున్నాడు. ఈ మిటన్నీ రాజకుమారి ఈజిప్ట్‌రాజుతో వివాహానికి

తన తండ్రి రాజ్యం మిసొపొటేమియా నుంచి 317-మంది పరిచారికల పరివారంతో కలిసి వెళ్ళింది. 39 ఏళ్ళు ఈజిప్ట్‌ను పాలించి అనేక దేవాలయాలు, సుందర భవనాల నిర్మాతగా పేరొందిన అమెన్‌హొటెప్-3 వృద్ధాప్యంలో కీళ్ళవ్యాధి, ఊబకాయంతో బాధ పడ్డాడు. ఈయన చిన్న భార్యఅయిన మిటన్నీ ఆడపడచు 'గిలుఖిప' ఈజిప్ట్‌లో భారతావని సంబంధిత '**ఏకేశ్వర**' (monotheism) సాంప్రదాయానికి బీజం వేసింది.

చరమాంకదశలో ఉన్న అమెన్‌హొటెప్-3 అప్పటి మిటన్నీ రాజు 'తుష్రత్త' (Tushratta పాలన: క్రీ.పూ 1375-1345) పుత్రిక, గిలుఖిప మేనకోడలు '**తడుఖెప**' (Tadukhepa; మరో నామం 'Kiya'; లేక'Khipa')ను కూడా వివాహమాడదలచాడు. బంధువర్గం, అనేకమంది పరిచారికలతో ఈజిప్ట్ చేరిన ఈ 18 ఏళ్ళ మిటన్నీ రాజకుమారిని పరిణయమాడాడు. కాని కొద్ది కాలానికే ఈ ముసలి మహారాజు మరణించాడు. అప్పుడు 'తడుఖెప', 9వ ఫారొ పట్టమహిషి 'టియె' (Tiye) కొడుకు '**అఖినాటెన్**' ను వివాహమాడింది.

ఈ వివాహమైన కొన్నినెలలకే 'తుష్రత్త'తన ముసలి అల్లుడు, తనకంటే బలవంతుడైన అమెన్‌హొటెప్-3 కు ఒక లేఖ వ్రాస్తూ ఆ కాలపు దేవత ' Shauskha' (ఇష్తార్: ఇష్టదేవత) ప్రతిమను పంపించాడు. ఈ '**అమార్న**' లేఖ (23వ ఫలకం)లో ఉన్న విషయాల తెలుగు అనువాదం ఈ వ్యాసం చివరన పొందుపరడమైనది.

**అఖినాటెన్:** ఈ 10వ ఫారొ '**అఖినాటెన్**' (Akhenaten: పాలన: క్రీ.పూ. 1352-1334) తన పాలనలో సనాతన ధర్మాన్ని చాలా వరకు పాటించాడు. ఈతని తల్లి 'టియె' (**Tiye:** క్రీ.పూ. 1398-1338; 'అమెన్‌హొటెప్-3 మొదటిభార్య, పట్టమహిషి)తో పాటు, అమ్మమ్మ (థుయ: Thuya)) కూడా మిటన్నీ జాతి స్త్రీయే! థుయ భర్త ఈజిప్ట్ రాజ వంశానికి చెందిన వ్యక్తి 'యుయ' (Yuya).

10వ ఫారొ 'అఖినాటెన్'భార్య, పట్టపురాణి 'తడుఖెప'ను కొంతమంది చరిత్రకారులు అప్పటివరకు ఈజిప్ట్ చరిత్రలో అసమాన సౌందర్యవతిగా పేరుగాంచిన '**నెఫర్టిటి**' (Nefertiti: క్రీ.పూ. 1370-1330) అని నమ్ముతారు. మరికొందరు ' నెఫర్టిటి'ను 'యువ' మనుమరాలుగా, అంటే థుయ: పుత్రుడైన '**ఆయ్**' (Āy) పుత్రికగా, పరిగణిస్తారు. ఈజిప్ట్‌ను 4 సంవత్సరాలు పరిపాలించిన ఈ'ఆయ్' (Kheperkheperure Ay; పాలన: క్రీ.పూ. 1327-1323) 13వ, మరియు 18వ వంశపు ఉపాంత్య-ఫారొగా పేరొందాడు.

ఏది ఏమైనా ఈమిటన్నీ సుందరి '**తడుఖెప/నెఫర్టిటి**'భారత రక్తం అధికంగానే పొందింది. అలాగే ఆమె భర్త 'అఖినాటెన్', అంతకు ముందు ఇద్దరు ఫారోలు మిటన్నీ రాజపుత్రికలను వివాహమాడినందువల్ల ఈజిప్షియన్ ఫారోల పిల్లలలో భారతరక్తం నిస్సందేహంగా సంక్రమించింది!! అఖినాటెన్ రెండవ భార్య '**కియ**'(**Kiya**)కూడా మిటన్నీ రాజవంశపు ఆడపడుచే.

క్రీ.పూ. 1352 నుంచి 18 ఏళ్ళు ఫారొగా ఉన్న 'అఖినాటెన్' ఈజిప్ట్ మత సంబంధిత విషయాలలో విప్లవాత్మక పరిపాలకుడుగా పరిగణించబడ్డాడు. ఈయన పాశ్చాత్య-ఏకేశ్వర (Western-Monotheistic) సాంప్రదాయానికి శ్రీకారం చుట్టాడు. భారతీయ మత సంబంధిత నమ్మకాలతో పెనవేసుకున్న మిటన్నీల మధ్య పెరిగిన ఈ 10వ ఫారొ వారి ఏకేశ్వర ఒరవడిని నమ్మి, ఒక్క దైవం మినహా, మిగతా దేముళ్ళు, దేవతల ప్రతిరూపాలు, ప్రతిమలను ఈజిప్ట్‌నుంచి బహిష్కరించాడు. ఈ నమ్మకం, సంస్కరణలే తరువాత కాలపు యూదు, క్రైస్తవ నమ్మకాలకు పునాదులని చాలమంది క్రైస్తవ పండితులు నమ్ముతారు. ఈ నమ్మకాలతో పాటు, మిటన్నీల వేదశాస్త్ర పరిజ్ఞానాన్నికూడా 'అఖినాటెన్' విడనాడలేదు. బైబిల్‌లో Psalm 104 కు పూర్వగామి (precursor) 'Aten'ను కీర్తించే

భక్తిగీతం (సూక్తం) 'Glory of Aten' వేదగీతాలనాధారితమే! 'Aten'కు ప్రతినామం 'Aton'. దీని అర్థం ఏకైక దైవం: 'సూర్యుడు' (Ra, Re). అందువల్ల వారికి సూర్యబింబమే ఈదేవుని ప్రతీక.

అఖినాటెన్ (మారుపేర్లు: Napkhuria, Neferkheperura) తన రాజధానిని Thebes నుంచి మరొక చోటికి మార్చి ఆ పట్ట ణానికి '**అఖిటాటెన్**' (Akhitaten: దైవ దిఙ్మండం/దిక్చక్రం) అనే పేరు పెట్టాడు. ఇదే గాక, ఈయన 'అఖిటాటెన్' పట్టణంలో పేరు గాంచిన '**ఆమున్**' దేవాలయం' (Temple of Amun)చుట్టూ కొన్ని చిన్న దేవాలయాలను నిర్మించి వాటిని ఆకాలపు మూలదైవం '**ఆమున్**' (Āmun)ను కాదని '**ఆటెన్**' (Āten) దేముడికి అంకితమిచ్చాడు. ఇదేగాక 'ఆమున్' దైవ ప్రతిమను సమూలంగా పెకలించి వేయడంతోపాటు తన తండ్రి పేరునుకూడా తుడిచివేశాడు. ఈవిప్లవాత్మక మార్పులను ఈజిప్ట్ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించినా, వ్యతిరేక ఉద్యమాన్ని అఖిటాటెన్ నిర్దాక్షిణ్యంగా అణచివేశాడు. ఈయన Abrahmanic మతాలైన యూదు, క్రైస్తవ, మహ్మదీయులకు ఆద్యుడు గానూ, 'Old Testament' ప్రవక్తలకు పూర్వీకుడుగానూ పరిగణింపబడ్డాడు. ఏకేశ్వరమతాన్ని, సాంప్రదాయాన్ని సంపూర్తిగా విశ్వసించిన Akhinaten సనాతనధర్మ వ్యవస్థ, సూత్రాలు, నమ్మకాలను ఈజిప్ట్‌లో ప్రవేశపెట్టాడు. ఎంతైనా మూడుతరాల మిటన్నీ-భారతీయ తత్వం ఈ ఫారోలో సమృద్ధిగా ఉంది కదా! తద్వారా ఈయన తదుపరి వచ్చిన ఫారోలందరికీ భారతరక్తం కొంచెమైనా ప్రవహించింది.

కాని ఈయన తరువాత వచ్చిన ఫారోలు సనాతన ధర్మాలను హింస, దౌర్జన్యతో అణచివేసి, అఖినాటెన్‌కు ముందు ఉన్న మత ఒరవడినే ప్రోత్సహించారు.

**'ఫారో' అనే పదం ఈజిప్ట్ పాలకుల బిరుదు. దీని అర్థం 'మహారాజ ప్రసాదం'** (Great Royal House). **ఈ బిరుదు 18వ రాజవంశపు 5వ ఫారో** 'హత్షెపుట్' **తదనంతరం వాడుకలోకి వచ్చినా చరిత్రకారులు అంతకు ముందు రాజులకు కూడా అన్వయించడం జరిగింది.**

## హిట్టైట్లు (Hittites)

మధ్య-ఆసియాలో పేరొందిన మరొక వలస భారత సంతతి జాతి '**హిట్టైట్లు**'. వీరు క్రీ.పూ. 2000కు పూర్వమే, అంటే మిటన్నీలకు కొన్ని శతాబ్దాలకు ముందే **అనటోలియాలో** స్థిరపడి రాజకీయ సంబంధాలను నెలకొల్పుకుని ఆర్థికంగా బలపడ్డారు. ఇప్పటి టర్కీ రిపబ్లిక్ దేశంలో అత్యధికభాగం (ఆసియా ఖండంలో ఉన్న టర్కీ ప్రదేశమంతా) ఆకాలపు 'అనటోలియా' రాజ్యం. దీనిని 'ఆసియామైనర్' (Asia Minor)అనికూడా అంటారు. చరిత్రకారుల పరిశోధనల ప్రాకారం, హిట్టైట్లు అచ్చట స్థిరపడ్డ ఇండో-పర్షియన్ (ఇరానియన్) వలస ప్రజలని, వీరిభాష ఇండో-పర్షియన్ భాషలకు చెందిందని ధృవపరచారు. వీరు ప్రాచీన భారతీయులవలే రథస్వారీలోనూ, రథ ఆధారిత యుద్ధాలలోనూ, అశ్వ పోషణలోనూ ప్రవీణులుగా ప్రసిద్ధి పొందారు. దీనినిబట్టి, వీరు జరాతుష్ట్రతో కలిసి సరస్వతీ-సింధూ ప్రాంతంనుంచి భారత్‌ను విడిచివెళ్ళిన వలసవెళ్ళిన భారతీయులుగా పరిగణించవచ్చు. పరశురాముడి ధాటికి పారిపోయిన క్షత్రియ భారతీయులుగా కూడా వీరిని పరిగణించవచ్చు!!

వీరు కాల్రక్రమేణా క్రీ.పూ. 20వ శతాబ్దంలో **ఉత్తర-మధ్య అనటోలియా** (North-Central Anatolia)లోని '**హట్టుస**' (Hattusa)ను రాజధానిగా చేసుకుని ఒక చిన్నరాజ్యం ఏర్పరచుకున్నారు. ఇప్పటి 'టర్కీలో' కోరుం' (Çorum) రాష్ట్రంలోని Boğazkale పట్టణం సమీపంలో 1,500 జనాభాతో ఉన్న ఒక గ్రామమే **హిట్టైట్ల** రాజధాని 'హట్టుస'.

అయిదు శతాబ్దాలపాటు సామంతరాజులుగా ఉన్న హిట్టైట్ రాజులు క్రమేణా బలపడి రాజు '**ముర్సిలి-1**' (Mursili-1, పాలన: క్రీ.పూ. 1556-1526) నేతృత్వంలో 'బాబిలాన్'ను కొల్లగొట్టారు. తరువాత క్రీ.పూ. 1400 ప్రాంతంలో '**తుధలియా-1**' (Tudhaliya I పాలన: క్రీ.పూ. 1400-1390) నేతృత్వంలో మధ్య-ఆసియాలో ఒక బలమైన రాజకీయశక్తిగా ఎదిగారు.

ఆతరువాత వచ్చిన హిట్టైట్ రాజులు '**తుధలియా-2**' (Tudhaliya-2 పాలన: క్రీ.పూ. 1360-1344) '**సుప్పిలులియుమ-1**' (Suppiluliuma-I, పాలన: క్రీ.పూ. 1344-1322), '**ముర్సిలి-2**' (Mursili-2, పాలన: క్రీ.పూ. 1321-1295) అనటోలియా అంతటిని, సిరియా, కనాన్ (Canaan: ఇప్పటి ఇజ్రాయిల్, పాలస్తీనా, లెబన్గాన్, పశ్చిమ జోర్డాన్)లోని కొంతభాగాన్ని తమ స్వాధీనంలోకి తెచ్చుకున్నారు. క్రీ.పూ. 1300 వచ్చేటప్పటికి వీరిప్రభావం ఈజిప్ట్ సరిహద్దువరకు విస్తరించింది.

'సుప్పిలిలియుమ-1' పరిపాలనలో హిట్టైట్ సామ్రాజ్యం మధ్య-ఆసియాలో ఒక బలీయమైన శక్తిగా ఎదిగింది. అఖినాటెన్ పాలనాకాలంలో ఈజిప్ట్‌లో ఉన్న అనిశ్చిత పరిస్థితులను **సుప్పిలులియుమ-1** తనకు అనుకూలంగా మలుచుకుని ఈజిప్ట్‌లోని భాగమైన సిరియాను ఆక్రమించాడు. ఈయన మిటన్నీ రాజ్యంమీద దండెత్తినప్పుడు మొదటిసారి 'తుష్రత్త' చేతిలో ఓడిపోయినా, ఆ తరువాత జరిపిన దండ యాత్రలో రాజధాని '**వస్సుఖని**' (Wassukhani: వాసుఖని)ని స్వాధీనం చేసుకుని అప్పటి మిటన్నీ రాజు '**శుత్తర్ణ-3**'ను రహస్యంగా హత్యగావించి, క్రమేణా మిటన్నీ రాజ్యాన్ని తన ఆధిపత్యంలోకి తెచ్చుకున్నాడు. ఈ కారణంగానే శుత్తర్ణ-3 తరువాత వచ్చిన మిటన్నీ రాజులు సామంత రాజులుగానే మిగిలిపోయారు. మిటన్నీ రాజ్యాన్ని గెలిచిన వెంటనే తుష్రత్త తమ్ముడు '**షత్తివాజ**' (మరో పేరు: 'మత్తివాజ' Mattiwaja: పాలన: 1335-1320)తో సంధి కుదుర్చుకుని, ఈతనిని '**హనిన్గల్బత్**' (Haningalbat: ఉత్తర సిరియా, ఆగ్నేయాయ అనటోలియా)కు సామంతరాజుగా నియమించాడు. ఇదేగాక, ఈ హిట్టైట్ రాజు తన పుత్రిక '**మురసిల్**'(Murasil)ను 'మత్తివాజ'తో వివాహం జరిపించి ఈతనిని తన అల్లుడుగా చేసుకున్నాడు.

సుప్పిలిలియుమ-1-షత్తివాజ మధ్య జరిగిన సంధి ఒడంబడిక (Treaty)ను సనాతన ధర్మానికి చెందిన దేముళ్ళు'ఇంద్ర, మిత్ర, వరుణ, అశ్వనీసోదరులకు ఆవాహన (invoke)చేయడం జరిగింది. ఈ ఒడంబడిక ఋగ్వేదం 7వ మండలంలోని 63వ శ్లోకం 'మిత్ర, వరుణ దేముళ్ళమీద' సూర్యదేవునిని స్తుతించిన ప్రార్థనను పోలియుంది. దీనినిబట్టి మన ఈ వేలువిడిచిన భారతీయుల నాగరికత వైభవం తేటతెల్లమవుతుంది.

## 'అమార్న' లేఖలలో కొన్ని ఫలకాలు






కొన్ని ఫలకాల సముదాయం ఫలకం EA 23 సంఖ్యలేని ఫలకం ఫలకం EA 41

**ఫలకం EA 23:** మిటన్నీ రాజు 'తుష్రత్త' తన కుమార్తె 'తడుఖెప'ను వివాహమాడిన ముసలి అల్లుడు, తనకంటే బలవంతుడైన ఈజిప్ట్ 9వ ఫారొ అమెన్‌హొటెప్-3 కు ఆకాలపు దేవత ' Shauskha ' (ఇష్టార్: ఇష్టదేవత) ప్రతిమను పంపిస్తూ వ్రాసినలేఖ:

"ఈజిప్ట్ రాజు, నేను ప్రేమించే, నన్ను ప్రేమించే సోదరులు 'నిమ్మూరియా' (Nimmuaria: Neb-maat-re Amenhotep III) కు వ్రాయునది:"

""నీ మామను, నిన్ను ఎల్లప్పుడు ప్రేమించే మిటన్నీ రాజు 'తుష్రత్త', మీకు ఈవిధంగా మనవి చేసుకుంటున్నాడు:

"నాకు అంతా బాగానే ఉంది. నాకు నాపుత్రిక, మీభార్య అయిన 'తడు-హెబ' (తడుఖెప: Tadukhepa), మీగృహం, ఇతరత్రా అంతా బాగానే ఉండియుండవచ్చు. అలాగే మీభార్యలందరు, మీకుమారులు, మీకుటుంబంలోని రాజ ప్రముఖులు, మీరధాలు, అశ్వాలు, సైనికులు, మీదేశం, మీ ఆధీనంలో ఉన్నదంతా క్షేమంగానే ఉన్నారు (ఉన్నవి) కదా? ........

ఇచ్చట దేవత **Shauskha** (ఇష్టార్: ఇష్టదేవత), సమస్త దేశాల దేవత, ఇలా అంటోంది:

'నాకు నేను ప్రేమించే ఈజిప్ట్ వెళ్ళాలనే కోరికగా ఉంది. ఆతరువాత అచ్చటనుండి తిరిగివచ్చేయాలని ఉంది'.

"అందువల్ల నేను ఈలేఖను, ఆమెను పంపించుచున్నాను. .........నాతండ్రి కాలంలోనూ, ఇంకా అనేక సందర్భాలలో ఆమె అక్కడ ఉంది, గౌరవించబడింది. మీరు ఇప్పుడు ఆమెను ఇదివరకటికంటే పదిరెట్లు ఎక్కువగా గౌరవించుదురు గాక! .... ఆమెకు ఇష్టమైనప్పుడు ఇక్కడకు తిరిగిరావటానికి సహకరించండి."

".......స్వర్గలోక వాసి అయిన ఈమె మనలను, అంటే మిమ్ములను, నన్ను వందవేల సంవత్సరాలు రక్షించుగాక! ఈ మన 'మహారాణి' మనకు అమిత సంతోషాన్ని ఇచ్చి, మనలను స్నేహితులుగా ఉంచుగాక. ఈమె నాకు ఉన్న ఒకే ఒక యజమానురాలు (Mistress). ఈమె నాసోదరుడైన మీకు కూడా యజమానురాలు అవుగాక!""

**సంఖ్యలేని ఫలకం:** మిటన్నీ రాజు 'తుష్రత్త' తన కుమార్తె 'తడుఖెప'ను పరిణయమాడిన ఈజిప్ట్ 10వ ఫారొ 'అఖినాటెన్'కు వ్రాసిన లేఖ: (ఈ పడుచు భార్యను మొదట అఖినాటెన్ తండ్రి భార్య; ఆయన మరణిస్తే, 'నెఫెర్టిటి'గా పేరుగాంచిన ఈ అత్యంత సౌదర్యవతి, తన సవతి పుత్రుడైన అఖినాటెన్‌కు కూడా భార్య అయింది).

"ఈజిప్ట్ రాజు,నా సోదరుడు, నా అల్లుడు, నన్ను ప్రేమించే, నేన్నుప్రేమించే 'నప్-ఖురియా' (**Napkhuria: Amenhotep IV Nefer-khepru-re Akhenaten** )కు, మిటన్నీ రాజు తుష్రత్త ఇలా మనవి చేసుకుంటున్నాడు":

"నేను క్షేమమే. మీరు కూడా క్షేమంగా ఉండుగాక. మీగృహాలు, మీతల్లి 'టియె' (Tiye); ఈజిప్ట్ రాణి, నాపుత్రిక,

అయిన మీభార్య, ‘తడు-హెబ‘ (తడుఖెప: **Tadukhepa**), మీఇతర భార్యలు, మీపుత్రులు, మీరాజప్రముఖులు, మీరధాలు, మీఅశ్వాలు, మీసైనికులు, మీదేశం, మరియు మీకు చెందినదంతా మంచి ఆరోగ్యాన్ని అనుభవించుగాక!”

<u>**ఫలకం EA 41**</u>**:** హిట్టైట్ రాజు ‘సుప్పిలిలియుమ-1‘ ఈజిప్ట్ 10వ ఫారొ ‘అఖినాటెన్‘కు వ్రాసిన లేఖ:

”మీతండ్రి (9వ ఫారొ అమెన్‌హొటెప్-3)కి నేను పంపిన సందేశాలు, ఆయన నాకు పంపించిన శుభాకాంక్షలు తప్పనిసరిగా మన ఇద్దరిమధ్య కూడా పునరుద్ధరింప బడుతాయి. ఓమహారాజా, మీతండ్రి అడిగినదేదీ నేను కాదనలేదు. మరియు నేన వ్యక్త పరచిన శుభాకాంంక్షలు ఆయన తిరస్కరించకపోగా, ఎదురు నాకు అన్నీ ఇచ్చారు. మరియుఒ జీవితంలో నాకు పంపించినవి మీరు ఎందుకు పంపించరు?......

సోదరా, నీతండ్రి సింహాసనం ఇప్పుడు మీరు అధిష్ఠించారు. మీతండ్రి, నేను ఒకరికొకరు స్నేహపూర్వక బహుమానాలు పంపించుకున్నట్లే, మన ఇరువురి మధ్యకూడా మంచి స్నేహం ఉండాలని ఆశిసిస్తున్నాను. ఇది మనం నిజం చేద్దాం.........

సోదరా, ఏదైతే, నీతండ్రినుంచి పొందాలని ఆశించానో, దానిని నీవు నాకు ఇవ్వటానికి తిరస్కరించకు. ప్రస్తుత విషయం: ఒకటి నిలబడి ఉన్న, మరొకటి ఆసీనమైఉన్న రెండు బంగారు ప్రతిమలు, రెండు వెండి స్త్రీ ప్రతిమలు, కొన్ని మణులు, ఇంకా ఇతర వస్తువుల గురించి. యదార్ధానికి ఇవి బహుమతులు కావు. ఇవి వాణిజ్య సంబంధిత వస్తువులు. నాసోదరుడు వీటిని పంపించాలనుకుంటే, పంపించ వచ్చు...... నాసోదరుడైన నీవు ఏదైనా కావాలనుకుంటే, నాకువ్రాయి, నేను నీకు పంపించే వస్త్రసముదాయంతో వాటిని కూడా రధాలమీద పంపించెదను.”

౭

------------




క్రీ.పూ.1400లో మిటన్నీ-హిట్టైట్ రాజ్యాలు, వీటికి సమీపంలో ఉన్న కనాన్, ఈజిప్ట్.



5వ ఫారో, మహారాణి 'హట్షెపుట్'



9వ ఫారో అమెన్‌హొటెప్-3



10వ ఫారో 'అఖినాటెన్'



అత్యంత సౌదర్యవతి 'నెఫెర్టిటి'; అఖినాటెన్ (అమెన్‌హొటెప్-3 కూడా) భార్య

# వ్యాస కౌముది



## మనభారతం డా.వల్లూరుపల్లి శివాజీరావు

**45**

ఈ భూమండలంలో అద్వితీయమైన,అసమానమైన సంపద, నాగరికత, సంస్కృతి, జ్ఞాన, విజ్ఞాన ప్రతిభలతో వేలాది సంవత్సరాలు(బ్రిటన్ మనదేశాన్ని కబళించడం మొదలు పెట్టిన 1757 వరకూ) తులతూగిన మన భారతదేశపు ఔన్నత్య చరిత్రగురించి నేను వ్రాసిన "ది గ్లోబల్ ఇండియా" అనే పేరుతో ఉన్న పుస్తకం జూలై 2009లో ఇండియాలో ప్రచురించబడింది. ఈ పుస్తకం అందరికీ అందుబాటులో ఉండదని భావించి అందులో పొందుపరిచిన కొన్ని ముఖ్యాంశాలని తెనుగులోకి అనువాదం చేసి 'కౌముది' మాసపత్రిక ద్వారా మీకు అందిస్తున్నాను.

ధారావాహికంగా వచ్చే ఈ ఉపాఖ్యానాలని మీరు చదివి, మీ పిల్లలకుకూడా తెలియచెప్పమని నా విన్నపం. ఈ విధంగా ఘనమైన మన భారతదేశ చరిత్ర భావితరాలకు కూడా చేరుతుందని నా చిన్న ఆశ..!!



డా.శివాజీరావు

## ప్రాపంచీకరణమైన భారత నాగరికత, సంస్కృతి, భాష, మతం, ఆధ్యాత్మికత, తత్త్వజ్ఞానం

## మిసొపొటేమియా, అస్సీరియా, అనటోలియా - 3

### ఈజిప్ట్ పారోలతో వలస భారత- హిట్టైట్ రాజుల సంబంధాలు.

### హిట్టైట్ రాజులు (Hittite)-ఈజిప్ట్ ఫారోల శతృత్వం

ఈజిప్ట్‌లో క్రీ.పూ. 12వ శతాబ్దం ప్రారంభంలో 18వ రాజ వంశంలో పెనుమార్పులు చోటుచేసుకున్నాయి. ఈరాజ వంశపు 14వ, మరియు చివరి, ఫారొ '**హొరెంహెబ్**' (Horemheb: పాలన: క్రీ.పూ. 1306-1292) శకం 1292తో ముగిసింది. ఈజిప్ట్‌లోని సామాన్య కుటుంబానికి చెందిన ఈయన ఉపాంత్య, మరియు 13వ ఫారొ 'ఆయ్' (Āy: Kheperkheperure Āy: పాలన: క్రీ.పూ.

1323-1306) కు సలహాదారు, మంత్రిగా పనిచేశాడు. 14 ఏళ్ళు ఫారొగా ఉన్న హొరెంహెబ్ ' తన పాలనలో 10వ ఫారొ '**అఖినాటెన్**', సమాధులతోపాటు 13వ ఫారొ 'ఆయ్' సమాధులనుకూడా కూల్చి వాటి రాళ్ళను అనేకనూతన భవనాలను నిర్మించటానికి వినియోగించాడు. ఈయన భార్య, పట్టమహిషి 'Mutnedjmet' అసమాన సౌందర్యవతి 'నెఫెర్టిటి' (అఖినాటెన్ పట్టమహిషి) చెల్లెలుగా చరిత్రకారులు పరిగణిస్తారు.

సంతతిలేని హొరెంహెబ్, తనకు నమ్మకమైన మంత్రి '**రమెస్సెస్-1**'(Ramesses-1: పాలన: క్రీ.పూ. 1292-1290)ను తన ఉత్తరాధికారిగా నియమించాడు. ఈయనే ఈజిప్ట్‌లో 19వ రాజవంశానికి ఆద్యుడు, ఈవంశానికి తొలి ఫారొ. నైలు నదీతీరాన నివసించే ఒక సంపన్న సైనిక కుటుంబం నుంచి వచ్చిన ఈయన అసలుపేరు'**ప-ర-మెస్-శు**' (Pa-ra-mes-su). **ఈపేరుకు పరమేశ్వర నామం మూలం అన్నట్లుగా గోచరించక మానదు.** ఈయన కుటుంబం వలస భారత సంతతికి చెందినదయి ఉండవచ్చు, లేదా భారతీయ కుటుంబాలతో సంబంధ బాంధవ్యాలుండియుండవచ్చు. ఈవిషయాన్ని ఇంకా శోధించవలసిన అవసరం ఉంది! వృద్ధాప్యంలో సింహాసనం ఎక్కిన 'రమెస్సెస్-1' కేవలం 17మాసాలు మాత్రమే ఫారొగా ఉన్నాడు.

19వ రాజ వంశపు 3వ ఫారొ అయిన '**రమెస్సెస్-2**' (Ramesses-2: పాలన: క్రీ.పూ. 1279-1213) రమెస్సెస్-1 మనుమడు, రెండవ ఫారొ '**సెతి-1**' (Menmaatre Seti I: పాలన: క్రీ.పూ. 1290-1279) పుత్రుడు. ఈజిప్ట్ చరిత్రలోనే అతి గొప్ప ఫారొగానూ, అత్యంత శక్తివంతుడైన పరిపాలకుడుగానూ పేరొందిన **రమెస్సెస్-2** 66 ఏళ్ళు తన సామ్రాజ్యానికి తిరుగులేని చక్రవర్తిగా వెలుగొందాడు. ఈయన యూదు ప్రవక్త 'మోజెస్' (Moses)కు సమకాలికుడని 'టెన్ కమాండ్ మెంట్స్' (Ten Commandments) హాలీవుడ్ చలనచిత్రం చూస్తే విశదమవుతుంది. {రమెస్సెస్-2 పాత్రలో 'యూల్ బ్రైనర్' (Yul B**ryner)** నటించాడు}. **కాని ఇది సత్యదూరమైన విషయం కావచ్చు!** యూదు చరిత్రకారుల ప్రకారం 120 ఏళ్ళు జీవించిన మోజెస్ క్రీ.పూ. 1520-1410 కాలానికి చెందిననవాడని, ఆయన ఆధ్వర్యంలో ఈజిప్ట్‌నుండి ఇజ్రాయిల్ (Israel) కు యూదుల నిర్గమన ప్రవాహం (exodus) క్రీ.పూ. 1440 లో జరిగిందని ధృవీకరించారు. ఇదే నిజమయితే అప్పుడు ఈజిప్ట్‌కు 18వ రాజవంశీకుడైన '**తుత్మోస్-3**' (పాలన క్రీ.పూ. 1458-1425) 6వ ఫారొగా ఉన్నాడు. **అంటే 'టెన్ కమాండ్ మెంట్స్' లో చూపించినట్లు రమెస్సెస్-2 కాలంలో నిర్గమనం జరుగలేదు.**

**హిట్టైట్-ఈజిప్ట్ కాదేష్ యుద్ధం:** మూడు తరాల హిట్టైట్ రాజులకు-ఈజిప్ట్ ఫారొ రమెసెస్-2 మధ్యజరిగిన యుద్ధాన్ని చరిత్ర కారులు పశ్చిమ-ఆసియాలో జరిగిన మహా యుద్ధంగా పరిగణిస్తారు.

భారతరక్తం సమృద్ధిగా పొందిన ఈ 3వ ఫారొ తన పాలనలో పొరుగు రాజ్యాలమీద దండెత్తి వాటిని కబళించి, తన రాజ్యాన్ని పశ్చిమ-ఆసియాలో అత్యంత బలీయమైన శక్తిగా చేయసంకల్పించాడు. అంతకు ముందు ఒక వంద ఏళ్ళు పశ్చిమ-ఆసియాలో మొదట మిటన్నీలు, తరువాత వారిని జయించిన హిట్టైట్లు బలవంతులై ఈజిప్ట్‌లోని కొన్ని ప్రాంతాలను తమ ఆధీనంలోకి తెచ్చుకున్నారు. రమెస్సెస్-2 తండ్రి '**సెతి-1**' తన పాలనలో 20,000 మంది సైనికులతో హిట్టైట్ల ఆధీనంలో ఉన్న ఈజిప్ట్‌కు చెందిన ప్రదేశంతో పాటు వారి రాజ్యంలో భాగమైన '**కాదేష్**' (Kadesh; Qadesh) ను స్వాధీనపరచుకున్నాడు. ఈ కాదేష్ ఇప్పటి సిరియాలోని 'ఒరాంటెస్' (Orontes: లెబనాన్ నుంచి సిరియా మీదుగా టర్కీ వరకు ప్రవహించే)నదీ తీరాన ఉంది. రమెస్సెస్-2 తాను నిర్మించిన రాజధాని

'పై రమెస్సెస్' (Pi-Ramesses; రమెస్సెస్ గృహం) కి వెయ్యి మైళ్ళ దూరంలో ఉన్న కాదేష్‌తో పాటు హిట్టైట్ రాజ్యంలోని మిగతా భాగాన్నికూడా జయించే ఉద్దేశంతో క్రీ.పూ. 1274 మే నెలలో దండయాత్రను ప్రారంభించాడు.

ఈయన ప్రత్యర్థి హిట్టైట్ రాజు '**మువటల్లిష్-2**' (Muwatallish-II పాలన: క్రీ.పూ. 1295-1272). ఈయనకు 19 మంది మిత్ర, సామత రాజులు సహాయం వెళ్ళారు. ఈయుద్ధంలో 5000-6000 అశ్వాలతో కూడిన రథాలనుపయోగించారు. రథాశ్వయుద్ధంలో హిటైట్లు ఈజిప్షియనులకంటే ఆరితేరినవారు. వీరు ముగ్గురు ప్రయాణించే రథాలనుపయోగిస్తే ఈజిప్ట్ సైన్యం ఇద్దరు మాత్రం పట్టే రథాలను వినియోగించారు. కాని యుద్ధం ప్రారంభమైన కొద్ది రోజులకే ఈజిప్ట్ సైన్యం హిట్టైట్ల ధాటికి తటుకోలేకపోయింది. రథ యుద్ధంలో ప్రవీణులైన ఈహిట్టైట్-భారతీయుల ధాటికి తట్టుకోలేక ఈజిప్ట్ సైన్యం అధికంగానే నష్టపోయింది. ఒక దశలో **రమెస్సెస్**-కూడా చావును తృటిలో తప్పించుకుని పారిపోయాడు. తమ పట్టణం 'కాదేష్'ను స్వాదీనపరచుకుని **రమెస్సెస్**ను జయించామనే సంతోషంతో సంబరాలలో మునిగి, అజాగ్రత్తగా ఉన్న సమయంలో ఈజిప్షియనులు దొంగాచాటు దెబ్బ తీయగా హిట్టైట్ సైనికులు చెల్లా చెదురయ్యి రథాలను వదలి చావుని తప్పించుకుని 'ఒరాంటెస్ ' నదిని ఈదుకుంటూ ఈజిప్ట్ ప్రాంతంనుంచి పారిపోయారు. వెంటనే ఇరువురు రాజులు సంధి ప్రకటించారు.

ఈయుద్ధంలో ఇరుపక్షాలు అధికంగానే నష్టం చవిచూశారు. కాని రమెస్సెస్ కాదేష్‌ను తన ఆధీనంలోకి తెచ్చుకోలేక పోయాడు, అలాగే 'మువటల్లిష్' ఈజిప్ట్ భూప్రదేశాన్ని జయించలేకపోయాడు. ఎవరికి వారు తామే విజేతలమని ప్రకటించుకున్నా తరువాత కాలంలో ఈజిప్ట్ గెలిచిందని ఈజిప్షియన్ చరిత్రకారులు భావిస్తే, హిట్టైట్లే జయించారని మహమ్మదీయ చరిత్రకారులు తీర్మానించారు. నిజానికి ఎవరూ ఓడిపోలేదు, అలా అని జయాన్ని కూడా పొందలేదు!

కొంతకాలం తరువాత ' మువటల్లిష్-2' ఈజిప్ట్ మీద దండెత్తి దక్షిణాన ఉన్న '**ఉపు**' (Upi/UbiAbu)రాష్ట్రాన్ని (ఇప్పుడు సిరియా రాజధాని 'డమాస్కస్' చుట్టూ ఉన్న ప్రదేశం) జయించి దానికి తన తమ్ముడు '**హట్టుసిలి-3**'ని ప్రధానాధికారిగా నియమించాడు. ఈదశలో రమెస్సెస్ సైన్యంలో కొంతకాలం అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నాయి. తరువాత అయిదు సంవత్సరాలకు (క్రీ.పూ. 1269 లో) హిట్టైట్ రాజ్యమీద దండెత్తి కాదేష్‌కు ఉత్తరాన ఉన్న '**దపుర్**' (Dapur), '**టునిప్**' (Tunip) పట్టణాలను స్వాధీన పరచుకున్నా, వీటిని కొన్నాళ్ళకు హిట్టైట్లకు పోగొట్టుకున్నాడు. ఈసమయంలో 'మువటల్లిష్' కాలం చేయగా ఆయన పుత్రుడు '**ముర్సిలి-3**' (Musili-III; పాలన: క్రీ.పూ. 1272-1267) హిట్టైట్ రాజుగా ఉన్నాడు. ఇలా అనేక సార్లు ఒకరి మీద మరొకరు దండెత్తినా, ఫలిత ఇరుపక్షాలకు గెలుపు, ఓటములు నామ మాత్రములే!

చివరకు మొదటి యుద్ధం ప్రారంభమైన తరువాత 16 సంవత్సరాలకు (క్రీ.పూ. 1258లో) అప్పటి హిటైట్ రాజు (మువటల్లిష్-2 తమ్ముడు) '**హట్టుసిలి-3**' (Hattusili పాలన: క్రీ.పూ. 1267-1237), ఈజిప్ట్ రాజు రమెస్సెస్-2 శాశ్వత సంధి కుదుర్చుకుని ఒక ఒడంబడికను వ్రాసుకున్నారు. ఈ సంధి ఒడంబడికకు ముందు యుద్ధాలతో విసిగిపోయిన ఈ ఇద్దరు రాజులు మిత్రుత్వం వైపుకు దృష్టి మరల్చి రాయభారాలు నడుపుకున్నారు. ఫలితంగా 'హట్టుసిలి-3' తన పుత్రికకు 45 ఏళ్ళ రమెస్సెస్‌తో వివాహం జరిపించాడు.

ఈ ఒడంబడిక మొదట ఒక వెండిఫలకం మీద వ్రాయబడింది. దీని మట్టి ఫలకం నమూనా హిట్టైట్ రాజధాని '**హత్తుస**' (Hattusa) లో ఉంచబడింది. ఇప్పటి టర్కీలో ఉన్న 'హత్తుస'లో బయల్పడిన ఈ మట్టిఫలకం '**ఇస్తాంబుల్**' లోని పురావస్తు

పరిశోధనశాలలో (Istanbul Archeology Museum) భద్రపరచబడింది.

తామ్రరేకు మీద ముద్రించబడి 2 మీటర్ల (6.6 అడుగులు) నిడివి పరిమాణంలో ఉన్న ఈ ఒడంబడిక నమూనా ఈరోజున న్యూయార్క్ నగరం లోని '**ఐక్యరాజ్య సమితి భవనం**'లో '**భద్రతా సమితి**' (Security Council) కార్యాలయం ప్రవేశద్వారం ప్రక్కన ఉన్న గోడను అలంకరించుచున్నది! ఈఫలకాన్ని 1970 సెప్టెంబర్ లో టర్కీ ప్రభుత్వం విదేశాంగమంత్రి అప్పటి ఐక్యరాజ్య సమితి సెక్రటరీ-జెనరల్ '**యుథాంట్**' (U Thant)కు బహూకరించారు. చరిత్రకారులు ఈఒడంబడికను ప్రపంచచరిత్రలో లిఖితరూపంలో ఉన్న మొట్టమొదటి అంతర్జాతీయ శాంతి ఒడంబడికగా పరిగణిస్తారు. క్రీ.పూ. 1258కు ముందు కూడా ఇరు రాజ్యాల మధ్య శాంతి సంధి ఒడంబడికలు చాలా ఉండి యుండవచ్చు. కాని ఇది ఒక్కటే బయటపడింది ఈరోజువరకు.

యుద్ధానంతరం జరిగిన ఈశాంతి సంధి ఒడంబడికను ఇరువురు రాజులు 'సూర్యదేవు'ని అంగీకారం పొందినట్లుగా వ్రాసు కున్నారు. ఈఒడంబడికలో మొదటి నాలుగు పంక్తులు ఒక ఋగ్వేద శ్లోకాన్ని పోలిఉన్నాయి. ఆంగ్లంలో ఉన్న పంక్తులు, వాటికి తెలుగు అనువాదం ఇవే......

**The Common to all mankind, auspicious Surya,**
**He who beholdeth all, is mounting upward;**
**The God, the eye of Varuna and Mitra,**
**Who rolled up darkness like a piece of leather.**

**సమస్త మానవాళికి చెందిన, శుభప్రదమైన, అందరిని**
**వీక్షించే సూర్యుడు పైపైకి అధిరోహించుచున్నాడు;**
**వరుణిడికి,మిత్రకు కంటి వెలుగుఅయిన భగవానుడు**
**చీకటిని ఒకచాప (తోలుముక్క?)ను చుట్టేసినట్లుగా చుట్టేశాడు.**

**హిట్టైట్ల అశ్వ శిక్షణ, ప్రావీణ్యం:** పశ్చిమ-ఆసియాలో భారతీయ-అశ్వశిక్షణ క్రీ.పూ. 1345లో హిట్టైట్-రాజు 'సుప్పిలులియుమస్-1 '(Suppiluliumas-I: పాలన: క్రీ.పూ. 1344-1322) మిటన్నీ రాజ్యానికి చెందిన అశ్వ-యుద్ధ ప్రవీణుడు '**కిక్కులి**' (Kikkuli) ని తన రాజ్యానికి అశ్వ శిక్షకుడుగా నియమించాడు. ఈయనను హిట్టైట్ ప్రజలు'అస్సు-సని' (Assu-sanni) అని పిలిచేవారు. ఈపేరుకు మూలం సంస్కృత పదం 'అశ్వసేన' (అశ్వసేనుడు). కిక్కులి వ్రాసిన '**అశ్వ శిక్షాస్మృతి**' గ్రంధంలో సంస్కృత పదాలతో కూడిన కొన్ని హిట్టైట్ భాష (**Akkadian**: అక్కడియన్) పదాలు వాడాడు. ఇవి: 'ఐగ' (*aiga*; ఏక), 'తేర' (*tera*: మూడు), 'పంజ' (*panza:* పంచ), సత్త' (*satta:* సప్త), 'నావ' (*nāwa*: తొమ్మిది), 'వర్తన్న' (wartanna: వర్తులం) మొదలగునవి. ఆధునిక కాలంలో అశ్వ శిక్షకులు ఉపయోగించే principle of progression, peak loading systems, electrolyte replacement theory, fartlek training, మొదలగు పద్ధతులకు మూలం 'కిక్కులి' గ్రంధమే అని అశ్వశిక్షణ శాస్త్రజ్ఞులు నమ్ముతారు!

హిట్టైట్ ప్రజల అతిముఖ్యమైన పండుగ 'ఏప్రిల్ 14న వచ్చే '**విశువ**'(solstice). ఇది 'వసంత' ఋతువు ప్రవేశించే రోజు. ఆకాలంలో ఈరోజును పవిత్రదినంగా భావించేవారు. ఈరోజున రాత్రి-పగలు సమానంగా ఉంటాయని అప్పటి ప్రజలు నమ్మేవారు.

**మధ్య-ఆసియాలో చల్దియన్ భారతీయులు**: క్రీ.పూ. 2371 నుండి 612 ఏళ్ళు, అంటే 1759 ఏళ్ళు పరిపాలించిన వలస భారతీయులైన అస్సిరియనుల 'అస్సిరియన్' సామ్రాజ్యం క్రీ.పూ. 612లో అంతరించింది (జూలై 2013 సంచికలోని వ్యాసం చదవండి). క్రీ.పూ. 627లో ఉపాంత్యరాజు '**అస్సుర్‌బనిపాల్**' (Assurbanipāl) మరణానంతరం వీరి ప్రభావం మరింతగా క్షీణించింది. అస్సిరియనుల స్థానంలో తరువాత '**చల్దియనులు**' (Chaldeans) అనబడే మరొక వలస భారతీయులు మధ్య-ఆసియాలో ఒక బలమైన శక్తిగా ఎదిగి బాబిలోనియాకు 11వ రాజవంశ పాలకులయ్యారు. ఈజాతికి సంబంధించిన రెండవ రాజు 'Nebuchadnezzar' (పాలన క్రీ.పూ. 605-562) 'Fertile Crescent' ను పాలిస్తూ అత్యంత బలవంతుడు, సాహసవంతుడైన మహారాజుగా కీర్తినార్జించాడు. చివరి రాజు '**నబోనిడస్**' (Nabonidus; పాలన: క్రీ.పూ. 556-539) క్రీ.పూ. 539లో పర్షియా రాజు '**సైరస్**' (పాలన: క్రీ.పూ. 559-530) దండెత్తి, చల్దియనుల శకాన్ని పరిసమాప్తి చేశాడు.

**నా మాట**: జూలై, ఆగస్టు నెలల వ్యాసాలతోపాటు, ఈ వ్యాసంలో పొందుపరచిన విషయాల ద్వారా పశ్చిమ-ఆసియాలో అనేక చిన్న, పెద్ద రాజ్యాలతోపాటు,ఈజిప్ట్ అంతటా వలస భారతీయులు వర్ధిల్లినట్లు, వీరిలో కొంతమంది సంపన్నులు, బలవంతులు రాజ్యాలను స్థాపించి, కొన్ని వేల సంవత్సరాలే అచటి స్థానికులతో మమేకమై, భారత నాగరికతను, సంస్కృతిని, భాషలను, సనాతన ధర్మాన్ని ప్రవేశపెట్టి, పోషించి, వాటి వ్యాప్తికి కృషిచేశారని మనకు తేటతెల్లమైంది. దీనిలో ఈషణ్మాత్రం సందేహం లేదు. ఈరోజు అన్యమతస్థులైన ఈ మన వేలువిడిచిన పశ్చిమ-ఆసియా, ఈజిప్ట్ సోదర సోదరీమణులలో భారతీయుల రక్తం, భారతీయత అంతర్లీనంగా ప్రవహిస్తునే ఉన్నాయి. ఇది ప్రపంచ చరిత్రలో మరుగున పడిపోయిన చారిత్రిక సత్యం. **అచ్చటి ప్రజలను చూసినప్పుడు, వీరు మనవారే కదూ అని అనిపించక మానదు. ఇది ప్రతి భారతీయుడు గర్వించదగ్గ విషయమే!**

**అలాగే ఈ కాలపు కోట్లాది వలస భారతీయులుకూడా భవిష్యత్తులో తమ భాష, సంస్కృతి, మత, భారతీయతతో స్థానిక దేశస్థులను అనేక తరాలపాటు ప్రభావితం చేయగలరని ఆశిద్దాం!!**




ఊశ్చస్థితిలో ఉన్నప్పుడు (క్రీ.పూ. 1300 ప్రాంతంలో) హిట్టైట్-రాజ్యం (ఎరుపు రంగు),
దానికి సరిహద్దున ఉన్న ఈజిప్ట్ (ఆకుపచ్చ రంగు) పఠం.



1



2

**1.** టర్కీ లోని ఇస్తాంబుల్ లోని పురావస్తు పరిశోధనశాలలో ఉంచబడిన హిట్టైట్-రాజు 'హట్టుసిలి-3,' ఈజిప్ట్ ఫారో 'రమెస్సెస్-2' క్రీ.పూ. 1258లో యుద్ధవిరమణ చేసిన తరువాత వ్రాసుకున్న శాంతి ఒడంబడిక మట్టిఫలకం (రంగు వర్ణం). **2.** రాగిరేకు మీద ముద్రించబడిన ఈఫలకం నమూనా 1970 నుంచి న్యూయార్క్‌లోఉన్న ఐక్యరాజ్య సమితి భవనంలో 'భద్రతా సమితి' కార్యాలయం ప్రవేశద్వారం పక్కన ఉన్న గోడను అలంకరించుచూ ఉంది (నలుపు-తెలుగు వర్ణం).




**మనభారతం** **డా.వల్లూరుపల్లి శివాజీరావు**

**46**

ఈ భూమండలంలో అద్వితీయమైన,అసమానమైన సంపద, నాగరికత, సంస్కృతి, జ్ఞాన, విజ్ఞాన ప్రతిభలతో వేలాది సంవత్సరాలు(బ్రిటన్ మనదేశాన్ని కబళించడం మొదలు పెట్టిన 1757 వరకూ) తులతూగిన మన భారతదేశపు ఔన్నత్య చరిత్రగురించి నేను వ్రాసిన "ది గ్లోబల్ ఇండియా" అనే పేరుతో ఉన్న పుస్తకం జూలై 2009లో ఇండియాలో ప్రచురించబడింది. ఈ పుస్తకం అందరికీ అందుబాటులో ఉండదని భావించి అందులో పొందుపరిచిన కొన్ని ముఖ్యాంశాలని తెనుగులోకి అనువాదం చేసి 'కౌముది' మాసపత్రిక ద్వారా మీకు అందిస్తున్నాను.

ధారావాహికంగా వచ్చే ఈ ఉపాఖ్యానాలని మీరు చదివి, మీ పిల్లలకుకూడా తెలియచెప్పమని నా విన్నపం. ఈ విధంగా ఘనమైన మన భారతదేశ చరిత్ర భావితరాలకు కూడా చేరుతుందని నా చిన్న ఆశ..!!

## ప్రాపంచీకరణమైన భారత నాగరికత, సంస్కృతి, భాష, మతం, ఆధ్యాత్మికత, తత్త్వజ్ఞానం

# పర్షియా (ఇరాన్)


డా.శివాజీరావు

ఈనాడు ఇరానియనులనబడే పర్షియనులు భారతీయులకు వేలువిడిచిన సోదరులనే విషయం, వైదిక, చారిత్రిక సత్యం, నిర్వివాదాంశం. ఈరోజున వారి మతం వేరైనా, ఒకపుడు వారి పూర్వీకులు వేద సంస్కృతి నీడలో సేద తీర్చుకున్నవారే! అందువల్ల పర్షియా చరిత్ర భారతచరిత్రతో వీడదీయలేనంత దగ్గరగా పెనవేసుకు పోయింది.

### పర్షియనుల మూలం

ఋగ్వేదకాలంలో 'ఆర్య'అనే పదం, నామధేయం కేవలం భరతవంశంలోని పురు వంశీకులకు మాత్రమే అన్వయిస్తుంది (ఏప్రిల్, మే 2010 సంచికలలోని నా వ్యాసాలు చూడండి). వేదాలలో వీరే వేదార్యులుగా పరిగణించబడ్డారు. పురు రాజవంశీకులేతరులందరు దాస్యు (దాస)లే. ఈ ఆర్యేతరులు పురురాజులకు శత్రువులు. వీరిలో ముఖ్యులు భరతవంశంనుండి ఒకప్పుడు వేరుపడిన 'అను','ధృహ్యు'

తెగల రాజులు. ఋగ్వేదం తొలి దశ (ఏడవ మండల కాలం)లో ఈ అను తెగకు చెందిన 'కవి చాయమాన'(Kavi Cāyamāna) ఇంకో తొమ్మిది తెగల రాజులతో కలిసి భరతరాజు 'సుదాస'తో 'పరుష్ని' (ఇప్పటి రావి)నది దగ్గర 'దశరాజ్ఞ'యుద్ధం చేసి ఓడిపోయాడు. ఫలితంగా కాశ్మీర్-పంజాబు ప్రాంతంలో నివసించే వీరు దక్షిణ గాంధార ప్రదేశాని (ఆఫ్ఘనిస్తాన్) కి తరమబడ్డారు. 'కవి'అనే పదం 'అను' తెగ లోని 'Kavyan or Kavyanian' శాఖ రాజుల బిరుదును సూచిస్తుంది.

ఋగ్వేదం రెండవ దశ (నాల్గవ మండలకాలం) లో కూడా ఈ పురు-అను తెగల మధ్య శత్రుత్వం కొనసాగుతూనే ఉంది. ఈకాలంలో 'వాహిక ప్రదేశ్' (బ్యాక్ట్రియా) రాజ్యాన్ని 'కవి విష్టప' (Vishtapa) పాలించేవాడు. ఈయనతో కలిసి జరాతుష్ట్ర వేదార్య పురురాజైన 'ర్జిస్వ', ఆతనికి సహాయంగా వెళ్ళిన మరో ముగ్గురురాజుల (అంబ రీష, భయమాన, సూరదాస, సహదేవ)తో దక్షిణ గాంధార లో యుద్ధంచేసి ఓడిపోయారు (ఋగ్వేద మండలం I.30.18). వీరు ఆ తరువాత ఉత్తర, పశ్చిమ దిశలలో వెళ్ళి స్థిరపడ్డారు. వీరినే ఇప్పటి ఇరానియన్లుగా పరిగణిస్తారు.

మహాభారతం కంటే పురాతనమైన 'మనుస్మృతి' గ్రంథం 'పహ్లవ' (Pahlava), 'కాంబోజ' (Kamboja), 'శక' (Saka),'పరద' (Parada) 'చీన' (China), 'యవన' (Yavana), 'దరద' (Darada), 'ఖాస' (Khasa) జాతుల వారు ఆదిలో క్షత్రియులని, కాలక్రమేణా వీరు క్షాత్రియ ధర్మాన్ని పాటించనందువల్ల 'శూద్రులు' (Mlechchas)గా పరిగణించబడినారని పేర్కొంది. ఈ పహ్లవులే 'పారశీయులు'. సంస్కృత భాషలో పర్షియా' పారస్య' (Paarasya)గా నామాతరం చెందింది. ఈపదమే కాలక్రమేణా 'పర్షియా'గా మారింది.

పారశీకుల ముఖ్య మతగ్రంథం 'అవేష్ట' లో ప్రాచీన పర్షియా పేరు 'Aryānā' (అరియానా) అని వ్రాయబడిఉంది. దీనికి మూల పదం 'ఆర్యావర్త' (ఆర్యుల భూమి). అంటే ఋగ్వేద కాలంలో గంగానదినుండి తూర్పు-పర్షియావరకు ఆర్యావర్తంలోని భాగమే. ఈ 'అరియానా' పదం రూపాతరంచెంది 'ఇరాన్'గా మారింది. ఈగ్రంథమే సనాతన ధర్మస్థులు ఉత్తర, వాయువ్య (north-west) భారతావని నుండి పర్షియా పీఠభూమికి వలస వెళ్ళినవారేనని పేర్కొంది. వీరు కాలక్రమేణా ప్రపంచమంతటా వ్యాపించారు.

వీరి వారసులలో కొందరు తమ వేదఆధారిత (వైదిక) మతాన్ని, భాషను విస్మరించి తరువాతి కాలంలో తమ పూర్వీకుల దేశానికే తిరిగివచ్చి రాజ్యాలను స్థాపించి కొన్ని శతాబ్దాలపాటు భారతదేశంలో కొన్ని పాంతాలను పరిపాలించారు. వీరిలో ముఖ్యులు పల్లవులు (పహ్లవ పదం 'పల్లవ'అయింది), కుషాణులు (Kushānās), 'శకా' (Sakās)లు ముఖ్యులు. ఈపల్లవులే హిందూ మతాన్ని స్వీక రించి, సనాతన సంస్కృతిని పుణికి పుచ్చుకుని దక్షిణాపథాన్ని నిరాటంకంగా అనేక శతాబ్దాలపాటు ఏలారు. ఈపల్లవులు పాలించిన ముఖ్య ప్రాంతాన్ని 'పల్లవనాడు'గా ప్రాచుర్యం పొందిదింది. అదే మన 'పల్నాడు'. అలాగే పర్షియాలో మహమ్మదీయులు జరిపే ఊచ కోతలను తట్టుకోలేక అనేక మంది పారశీకులు మతసామరస్యానికి ఆలవాలమైన తమపూర్వీకుల మాతృభూమి, భారతావనికే శరణా ర్థులుగా వచ్చారు. వీరి సంతతిలో అతి ముఖ్యులు'నౌరోజీలు', 'టాటాలు'

### జరాతుష్ట్ర

'మనుస్మృతి' లో భారతావని నుండి వాయువ్య దిక్కున ఉన్న 'గాంధార' (ఆఫ్ఘనిస్తాన్) రాజ్యానికి వలసవెళ్ళిన దంపతులు (తండ్రి

'పౌరుషస్ప: Pourushaspa తల్లి 'దుగ్దోవ': Dughdova) జరాతుష్ట్రకు జన్మనిచ్చారని ఉంది. జరాతుష్ట్ర ముగ్గురి భార్యలలో ఒకామె (Hvovi) వాహికప్రదేశ్ రాజ్యపు ప్రధానమంత్రి పుత్రిక; ఆయన కూతురు ఒక మంత్రి (Jamasp) భార్య. ఈ రాజ్యం మధ్య ఆసియా లోని 'పారియాత్ర పర్వతం' (ఈనాటి 'హిందు ఖుష్') పర్వతశ్రేణులు-'వక్ష' (నామాంతరం Oxus ; ఇప్పటి 'ఆము దార్య'/Āmu Darya)నదికి మధ్య ఉన్న ప్రదేశం. (ఇప్పుడు అది ఆఫ్ఘనిస్తాన్, తజికిస్తాన్, ఉజ్బెకిస్తాన్, టర్క్‌మెనిస్తాన్ దేశాలలోని అంతర్భాగం).

ఈక్షత్రియుడు చిన్ననాటినుంచి సనాతనధర్మ సిద్ధాంతాలను వ్యతిరేకించాడు. 30 సంవత్సరాల వయస్సులో ఒకసారి పర్షియాలోని 'దైతి' (Daiti) నదికి వెళ్ళి హోమం జరపటానికి ముందు నీళ్ళు తేవటానికి వెళ్ళి నదిలో మునిగాడు. తేలి బయటకు వచ్చినప్పుడు ఆయనకు వచ్చిన స్వప్నంలో పారిశీకుల భగవంతుడు 'అహుర మాజ్దా' (Ahura Mazda) సాక్షాత్కారం జరిగింది. అప్పుడు ఆత్మ, బుద్ధి, మనస్సు, శరీరం, జీవితం, ప్రాణం, జన్మ అనే ఏడు విషయాల గురించి దైవబోధన లభించింది. తద్వారా ఆయనకు ప్రాపంచిక, ఆధ్యాత్మిక విషయాలలో ఒక వింత అనుభూతి కలిగింది.

పారిశీకులకు పవిత్రమైన గ్రంథమైన 'వెండిడాడ్' (Vendidad)లోని మొదటి అధ్యాయం 'Fargrad'లో 'అహుర మాజ్దా' జరాతుష్ట్రకు కలలో కనబడి ఈవిధంగా సందేశమిచ్చినట్లుగా ఉంది: "నేను మానవునికి దివ్యమైన, సారవంతమైన భూమిని ఇచ్చాను. ఎవరూ ఇటువంటి భూమిని ఇవ్వలేదు. తూర్పున (పర్షియాకు) ఉన్న ఎత్తయిన భూమిమీద నక్షత్రాలు ప్రతి రాత్రి ఉదయించి, ప్రకాశిస్తాయి. .....ఈ ఉన్నత భూమినుంచి 'జిమ్షెడ్' (Jimshed: ఈ ప్రవాసీల నాయకుడు) వచ్చినప్పుడు ఏ పెంపుడు, లేక అడవి జంతువు వెంట రాలేదు." [ఈయన వర్ణించిన దివ్యమైన భూమి, పైన పేర్కొన్నట్లు పర్షియాకంటే ఎత్తున ఉన్న ప్రాచీన భారతావనిలో ఉత్తర, వాయువ్య దిక్కున ఉన్న పంజాబ్-కాశ్మీర్-గాంధార పర్వత ప్రాంతమే!]

భగవంతుడు ఇంకా ఇలా అన్నాడు:" నాగరికత, పురాతనత్వం, ఆధ్యాత్మికత్వం, ప్రాచీనత్వాలలో సనాతన ధర్మస్థులకు ఈ భూమి మీద ఉన్న ఏదేశపు ప్రజలూ సరిరారు. మృత్యువులేని ఆత్మ అనుమానాస్పదమని భావించే గ్రీకు, రోమన్ తత్వవేత్తలకంటే వీరు చాలా ఉన్నతమైనవారు. సమస్త శాఖలలో మానవాళి పొందిన జ్ఞానం ప్రాచీన కాలానికి చెందిన వీరి మహద్గ్రంథాలద్వారానే లభించింది..... ఈగ్రంథాలలో నిక్షిప్తమైన విద్వత్తు, విజ్ఞానం, మానవుల నాగరికత ప్రపంచ చరిత్రలో కలకాలం ఒక ప్రముఖమైన స్థానాన్ని ఆక్రమిస్తూనే ఉంటాయి."

ఈ జ్ఞానోదయం తరువాత సనాతనధర్మంమీద ఆయన దృక్పథం మారి ఒక సరిక్రొత్తమతానికి నాంది పలికాడు. కాని జరాతుష్ట్ర సనాతనధర్మంలో ఉన్న దివ్యత్వాన్ని (divinity) వ్యతిరేకించలేదు కాని ఏకేశ్వరత్వాన్ని ప్రవేశపెట్టాడు. తను స్థాపించిన మతాన్ని, అందులోని సిద్ధాంతాలను తన బంధువులకు, అనుయాయులకు బోధిస్తూ సనాతధర్మంలోలాగా మతసంబధిత కర్మకాడలు చేయటం అనవసరం అన్నాడు. ఈకాలంలోనే జరాతుష్ట్ర వేదవ్యాసుడు (కృష్ణ ద్వైపాయనుడు)తో వాహిక ప్రదేశ్‌లో ఉన్న Balkh నగరంలో మత, తత్వ, ఆధ్యాత్మిక చర్చలు జరిపాడు.

అలా తనమతాన్ని వ్యాప్తిచేస్తూ 12 ఏళ్ళతరువాత జరాతుష్ట్ర వాహిక ప్రదేశ్ వెళ్ళి రాజు విస్తపను కలిసి ఆయనతోను, ఇతరమత పెద్దలతో తాను సిద్ధాంతీకరించినవాటిగురించి చర్చించాడు. చివరకు విస్తప ఈక్రొత్తమతాన్ని అంగీకరించి తనరాజ్యంలో ప్రవేశపెట్టి దానివ్యాప్తికి దోహదం చేశాడు. ఈకాలంలో ఈనూతనమతాన్ని భారతావనిలోకూడా వ్యాప్తిచేయాలనే ఉద్దేశంతోనే జరాతుష్ట్ర, విస్తపలు

కలిసి పైనచెప్పినట్లుగా పురు రాజు 'ర్జిస్వ'తో యుద్ధంచేసి ఓడిపోయారు. అప్పటినుండి 'జరాతుష్ట మతం' (Zoroastrianism) పశ్చిమ, మధ్య ఆసియా ప్రాంతానికి, గ్రీస్‌కు పరిమితమయింది. జరాతుష్ట (Zoroaster) దాదాపు 80ఏళ్ళు జీవించాడు. ఆయన కాలంనుండి కొన్ని వేల సంవత్సరాలు ఎంతగానో వర్ధిల్లిన ఈపారిశీకమతం 7వశతాబ్ధంలో మహమ్మదీయుల తాకిడికి తట్టుకోలేక, చివరకు చరిత్ర మరుగునపడి దాదాపు కాలగర్భాన కలిసిపోయింది.

### క్రీ.పూ. 6వ శతాబ్ధంనుండి భారత-పర్షియాల మధ్య సంబంధాలు

6వ శతాబ్ధంలో పర్షియన్ రాజు 'సైరస్-2' (అసలుపేరు: 'కురుష్-2': పర్షియన్ భాషలో అర్థం సూర్యుడి లాంటివాడు; Cyrus-2) క్రీ.పూ. 559లో 'అఖిమెనీడ్' (Achaemenid: క్రీ.పూ. 559-330)రాజ్యాన్ని స్థాపించాడు. అన్‌షాన్ (Anshan)అనే ఒక చిన్న రాజ్యానికి రాజైన 'చాంబిసెస్-1' (Cambyses) పుత్రుడైన 'సైరస్-2' పాలనలో (పాలన: క్రీ.పూ. 559-530) పర్షియన్ సామ్రాజ్యాన్ని చాలా విస్తరించాడు. ఈవిస్తరణలో వాహిక ప్రదేశ్, గాంధారలతో పాటు, సిందూనది పశ్చిమ వైపువరకు (అంటే ఇప్పటి పాకిస్తాన్‌లో అత్యధిక భాగం) భారత రాజులను జయించి తన ఆధీనంలోకి తెచ్చుకున్నాడు. చరిత్రలో మొట్టమొదటి సారిగా భారతావనిలోని ఉత్తర ఆర్యావర్తంలోని అధికభాగం భారతేతర రాజ్యాల ఆధీనంలోకి వెళ్ళిపోయింది. ఆతరువాత మౌర్యుల కాలంలో గాంధార వరకు భారతావని ఆధీనంలోకి వచ్చినా దాని ఎగువన ఉన్న వాహిక ప్రదేశ్‌ను మాత్రం భారత్ తిరిగి పొందలేకపోయింది. కాలక్రమేణా దీని పేరు 'బాక్ట్రియా' గా మారి, ఈరోజున ఉత్తర ఆఫ్ఘనిస్తాన్ అంతర్భాగంగా ఉంది.

సైరస్-2 తరువాత కొన్ని ఏళ్ళకు వచ్చిన మూడవ అఖినమెడీస్ రాజు 'డారీయస్-1' (Darius-1: Dārayava(h)uš: పాలన: క్రీ.పూ. 522-486) పర్షియా సామ్రాజ్యాన్ని మరింత బలపరచాడు. సైరస్-2 అల్లుడయిన డారీయస్-1 గాంధార, పశ్చిమ సింధూ ప్రదేశాన్ని తన రాజ్యంలో 24వ రాష్ట్రంగా చేసుకున్నాడు. ఇది మిగతా రాష్ట్రాలకంటే అత్యంత జనాభా కలిగి సంపన్న ప్రదేశంగా పేరుగాంచింది. ఈ రాష్ట్రం ప్రతి ఏటా పర్షియన్ రాజుకు 360'టాలెంట్లు' (Talents; ఒక టాలెంట్ 40-50 కిలోల బరువు) బంగారం కప్పంగా చెల్లించేవారు. అంటే ఈ బంగారం బరువు 14.4-18.0 టన్నులు! ప్రస్తుతం బంగారానికి ఉన్న విలువను బట్టి భారతీయులు పర్షియనులకు ఎంత మూల్యం చెల్లించారో అవగతమవుతుంది. డారీయస్-1 ఒకరాతి ఫలకం మీద ఇలా వ్రాయించాడు: ".......మాకు తెలిసిన ప్రజలకంటే భారతీయులు ఉత్కృష్టమైనవారు .....ఈ దామాషా ప్రకారం మిగతావారికంటే ఎక్కువ కప్పం చెల్లించే ధనవంతులు ....వీరు ప్రతిసంవత్సరం 360 'టాలెంట్లు' బంగారం చెల్లిస్తున్నారు...."

డారీయెస్-1 పుత్రుడు 'జీరెసెస్' (Xerexes: క్షయ-ర్ష;-1; పాలన: క్రీ.పూ. 486-465) పాలనాకాలంలో గాంధార-సింధూ భారతీయులు పర్షియనుల పక్షాన క్రీ.పూ. 479లో జరిగిన'ప్లాటియా' (గ్రీకు నగరం Platea: క్రీ.పూ. 479 లో) జరిగిన యుద్ధంలో గ్రీకులమీద వీరోచితంగా పోరాడి పర్షియనులకు విజయం సాధించిపెట్టారు.

మౌర్య రాజులు : మోర్యవంశ స్థాపనకు ముందు మాసిడోనియా రాజు 'అలెగ్జాండర్' (క్రీ.పూ. 356-323) రాజుగా ఉన్నప్పుడు క్రీ.పూ. 333 లో పర్షియాను, ఆతరువాత క్రీ.పూ. 327 లో వాహికప్రదేశ్, గాంధార రాజ్యాలను మొట్టమొదటి సారి తన గ్రీకు సామ్రాజ్యాధిపత్యంలోకి తీసుకువచ్చి మధ్య ఆసియాలో ఒకబలమైన శక్తిగా ఎదిగాడు. కాని క్రీ.పూ. 323 జూన్ లో ఆతని మరణానంతరం ఈప్రాంతం మరికొద్ది కాలం గ్రీకుల క్రిందే ఉండిపోయింది. క్రీ.పూ. 305లో అలెగ్జాండర్ సేనాని 'సెల్యూకస్ నికేటర్' (పాలన: క్రీ.పూ.

305-281) గ్రీకు రాజయి చంద్రగుప్త మౌర్యుడి మీద దండెత్తాడు. ఈయుద్ధంలో సెల్యూకస్ ఘోరంగా ఓడిపోయి మౌర్య చక్రవర్తితో సంధి కుదుర్చుకున్నాడు. ఈసంధి ప్రకారం గాంధార, బలూచిస్థాన్‌లతోపాటు, 'పారియాత్ర పర్వతశ్రేణి' (హిందూ ఖుష్: Hindu Kush)కి దక్షిణాన ఉన్న ప్రదేశమంతా ప్రాంతమంతా వదలుకున్నాడు. అంతేగాక 500 ఏనుగులనుకూడా సమర్పించుకుని చంద్రగుప్తుడిని తన అల్లుడుగా చేసుకున్నాడు. ఈప్రాంతం 254 ఏళ్ళ తరువాత తిరిగి భారత భూభాగంలోకి వచ్చింది. అశోకమౌర్య చక్రవర్తి పాలనలో బౌద్ధమతం మధ్య-ఆసియాలో తూర్పు పర్షియా వరకు వ్యాప్తి చెందింది.

## ప్రస్తుత శకంలో భారత-పర్షియాల మధ్య సంబంధాలు

ప్రస్తుత శకంలో 226-651 మధ్య పర్షియాను పరిపాలించిన 'శాశనీడ్' (Sasanid)రాజులు భారత గుప్తరాజుల మధ్య (308-651) అనేక రంగాలలో సత్సంబధాలు నెలకొన్నాయి. వీటిల్లో చదరంగ, శాస్త్ర, వైద్య విజ్ఞాన, సంగీత, కళా రంగాలు అతి ముఖ్యమైనవి.

చదరంగం: వేలాది ఏళ్ళు భారతావనిలో వర్ధిల్లిన చతురంగ క్రీడ పర్షియాలో పారిశీక 'శాశనీడ్' వంశంలోని 20వ రాజు Khosrau I. Anushirvan పాలనాకాలం (ఖస్రో: క్రీ.శ. 531-570)లో పర్షియాలో కాలు మోపింది. అప్పటి భారతావనిలోని ఒకరాజు తన దూత ద్వారా ఈరాజును చంతురంగ ఆటలోని రహస్యాలను ఛేదించమని, సాధ్యంకాని పక్షంలో ప్రతి సంవత్సరం కప్పం కట్టమని సవాలు విసిరితే, ("Oh great king, fetch your wise men and let them solve the mysteries of this game...... but if they fail it will be proof that the Persians are of lower intellect and we shall demand tribute from you") ఆరాజ్యపు మంత్రి Bozorgmehr -e Boxtagan 7 రోజుల వ్యవధిలో పగలు, రాత్రుళ్ళు శ్రమించి ఛేదించాడట. ఈమంత్రి గెలవటానికి భారత దూతకు లంచం ఇచ్చి రహస్యాలను తెలుసుకొన్నాడని కొందరు చరిత్రకారులంటారు!

ఈ విద్యను 651లో పర్షియాను జయించిన అరేబియన్ల చేతుల్లోకి వెళ్ళింది. పర్షియన్ల నుండి 8వ శతాబ్దంలో స్పెయిన్ (Spain)కు తీసుకువెళ్ళగా, అక్కడనుండి యూరోప్‌లోకి ప్రవేశిస్తే, దానిని గ్రీకు-రోమన్లు పట్టుకుని అభ్యసించారు. అరేబియన్లు, రోమన్ల ఒడిలోకి వెళ్ళిన తదాది ఈ భారతీయ క్రీడ క్రొత్త నామావళిని రూపొందించుకుంది. చతురంగ పేరు పర్షియన్‌లో 'చత్రంగ్' (Chatrang) అయింది. కాలక్రమేణా ఈపేరు ఆరబిక్‌లో 'శత్రంజ్' (Shatranj) గా మారింది. 'రాజు మరణించాడు' అనే పరిభాష ఆరబిక్‌లో 'షామత్' (Shāh māt; రాజు నిస్సహాయుడయ్యాడు) గా మారితే, అది చివరకు ఇంగ్లీషులో 'చెక్ మేట్' (check mate) గా నామాంతరం చెందింది. అలాగే సంస్కృత 'రక్షక' (భటుడు; soldier) మొదట 'రూఖ్' (Rukh) గానూ, తరువాత ఇంగ్లీషులో 'రూక్' '(rook) గా మారింది.

ఖస్రో పాలనలో చదరంగంతో పాటు 'పంచతంత్ర' గ్రంధాలను తెప్పించుకుని వాటిని తమ 'పహల్వి' భాషలోకి అనువదింపచేశాడు. ఈగ్రంథ సంపుటిని వీరు 'Kalīlah wa Dimnah' అంటారు. అలాగే భారత వైద్య గ్రంధ శాస్త్రం 'చరకసంహిత' ను కూడా పహల్వి భాషలోకి అనువదిస్తే, దానిని తరువాత వచ్చిన మహమ్మదీయులు ఆరబిక్ భాషలోకి అనుదించుకున్నారు. ఇదే క్రమేణా 'యునానీ' వైద్యంగా వ్యాప్తి చెందింది. భారతీయుల అసమాన ఖగోళ, గణిత, రసాయాన విజ్ఞానం కూడా పర్షియనుల ద్వారానే ప్రపంచమంతటా వ్యాప్తిచెందితే, దానిని యూరోపియనులు స్వంతంచేకున్నారు. ఈశాస్త్ర రంగాలలో భారతీయులు కనుగొన్న విజ్ఞానం గురించి కౌముదిలో వచ్చిన నావ్యాసాలు (2011 మే, జూన్, జూలై, సెప్టెంబర్, అక్టోబర్) చదవండి.

వాణిజజ్య, కళా, నాట్య రంగాలలో ప్రవీణులైన మన వేలువిడిచిన సోదర సోదరీమణులైన 'జిప్సీలు' (Gypsies) 11వ శతాబ్ధంలో పర్షియాకు వలస వెళ్ళి తమ సంగీత, నాట్య పద్ధతులను అచ్చట ప్రవేశపెట్టి వ్యాప్తిచేశారు. ఈజిప్సీలే కాలక్రమేణా యూరోప్ దేశాలకు వలస వెళ్ళి చెల్లా చెదురై బీదరికంలో మగ్గుతున్న ఈఅస్థిర 'రోమా' (Roma, Romani) అనే పేరుతో చెలామణి అవుతున్న ప్రజలు. (వివరాలకు కౌముది 2010 మార్చి సంచికలోని నా వ్యాసాన్ని చదవండి).




**మనభారతం** **డా.వల్లూరుపల్లి శివాజీరావు**

## 47

ఈ భూమండలంలో అద్వితీయమైన,అసమానమైన సంపద, నాగరికత, సంస్కృతి, జ్ఞాన, విజ్ఞాన ప్రతిభలతో వేలాది సంవత్సరాలు(బ్రిటన్ మనదేశాన్ని కబళించడం మొదలు పెట్టిన 1757 వరకూ) తులతూగిన మన భారతదేశపు ఔన్నత్య చరిత్రగురించి నేను వ్రాసిన "ది గ్లోబల్ ఇండియా" అనే పేరుతో ఉన్న పుస్తకం జూలై 2009లో ఇండియాలో ప్రచురించబడింది. ఈ పుస్తకం అందరికీ అందుబాటులో ఉండదని భావించి అందులో పొందుపరిచిన కొన్ని ముఖ్యాంశాలని తెనుగులోకి అనువాదం చేసి `కౌముది` మాసపత్రిక ద్వారా మీకు అందిస్తున్నాను.

ధారావాహికంగా వచ్చే ఈ ఉపాఖ్యానాలని మీరు చదివి, మీ పిల్లలకుకూడా తెలియచెప్పమని నా విన్నపం. ఈ విధంగా ఘనమైన మన భారతదేశ చరిత్ర భావితరాలకు కూడా చేరుతుందని నా చిన్న ఆశ..!!




## ప్రాపంచీకరణమైన భారత నాగరికత, సంస్కృతి, భాష, మతం, ఆధ్యాత్మికత, తత్త్వజ్ఞానం

## అరేబియా

ఈరోజున సౌదీఅరేబియా అనబడే అరేబిస్థాన్ మహ్మదీయమత స్థాపకుడు `మహమ్మద్`కు వేలాది ఏళ్ళు సనాతనధర్మానికి, వేద నాగరికతకు పేరు ప్రఖ్యాతి చెందిన నిలయంగా విలసిల్లింది. అసలు అరేబిస్థాన్ పేరుకు సంస్కృత పదం `అరవస్థాన్` (Aravasthān) మూలం. `అరవ` పదానికి అర్థం: `అశ్వం`; `స్థాన్` అంటే `ప్రదేశం`. వేదకాలంలో పశ్చిమ సముద్రం (Arabian Sea) ఆవల వైపున ఉన్న ఈనాటి అరేబియా ప్రాంతం మేలైన అశ్వజాతి సంతతిని వృద్ధి చేసి, శిక్షణ ఇచ్చే ప్రాంతంగా పేరొందింది. ఈ ప్రదేశంలో క్రీ.పూ. 18వ శతాబ్దం నుంచి 5 శతాబ్దాలపాటు సరస్వతీ-సింధూ ప్రాంతం క్షీణదశలో ఉన్నప్పుడు భారతీయులు వలసవెళ్తూ తమ వెంట గుర్రాలను అరేబియాతోపాటు ఇతర పశ్చిమ ఆసియా దేశాలకు తీసుకువెళ్ళారు. అరేబియా దేశస్తులు అశ్వాలను పెంచటంలో మిగతా వారికంటే

అధిక నైపుణ్యం కలిగియున్నందువల్ల ఆదేశానికి 'అశ్వస్థాన్' అనేపేరు ఉండేది. ఆతరువాత అది నామాంతరం చెంది అరవస్థాన్ అయి, చివరకు అరేబియాగా మారింది. ఈ అరవస్థాన్ ప్రజలు వేదాలు, మనుస్మృతి ఇతర గ్రంథాలను భక్తితో పూజించి, వాటిల్లో వివరించిన సూత్రాలవిధంగా తమ జీవితాలను మలచుకున్నారు.

భారతావనితో సంబంధ బాంధవ్యాలు, వర్తక, వాణిజ్యాలను నెజుపి ఆర్థికంగా బలపడిన ఆరబ్ ప్రజలకు, ఇరాక్‌లోని 'బాస్రా' (Basra) నగరం ఒక సింహద్వారంగా ఉండేది. వేలాది ఏళ్ళు అరేబియనుల మాతృభాష సంస్కృతమే. ఈభాష కాలక్రమేణా క్షీణించి చివరికి 'ఆరబిక్'గా మారింది. ఆరబిక్ లిపిలోని 22 మౌలిక (basic) అక్షరాలు (characters) అశోకుని కాలంలో వాడుకలో ఉన్న బ్రహ్మి లిపి నుండి గ్రహించినవే! వందలాది సంస్కృత పదాలు రూపాంరం చెంది అపశబ్దాలు సంతరించుకుని వేరే లిపితో ఉన్న ఈభాషలో మమేక మైపోయింది. కొన్ని పదాలను ఈక్రింది పట్టికలోఇచ్చిన పరిశీలించవచ్చు.

| **సంస్కృతం** | **ఆరబిక్** | **ఇంగ్లీష్** | **సంస్కృతం** | **ఆరబిక్** | **ఇంగ్లీష్** |
|---|---|---|---|---|---|
| విష్ | బెష్ | Poison | శని | Al-Dsaizan | Saturn |
| అనుసరి | అన్సారి | Follower | శుక్ర | ఎల్-షరక్ | Venus |
| శిష్య | షే/షిక్ | Disciple | యక్ష | యౌక్ | Divine Being |
| మృత్యు | మౌత్ | Mortal | కుబేర | కుబర్ | God of Wealth |
| మలిన్ | మలౌన్ | Dirty | బుధ | వద్ | Mercury |
| కర్పూర్ | కఫూర్ | Camphor | ఈశ్వర్ | సవర | God Siva |
| ప్రముఖ్ | బర్మక్ | Prominent, Chief | శ్రీ | సైర్ | Goddess of Wealth |
| నారంజ | ఆరంజ | Orange | సోమమనాథ్ | మనత్ | God Siva |
| భగవాన్ | బగ్ | God | బహుబలి | హబల్ | Lord of Strength |

## అరేబియాలో భారత పాదఛాయలు

మహమ్మదీయ మత పండితుడు W.C. సిద్దిక్కీ 'ఇలా అన్నాడు: "భారతీయ వర్తక, వాణిజ్య రంగాలలో సాధించిన పురోగతి తోనే ఆరబ్ నాగరికతకూడా ముడివడి అభివృద్ధి చెంంది. అస్థిరవాసులైన ఆరబ్-ఆదిమవాసి ప్రజలు వేద నాగరికత, సంస్కృతితో ప్రభావితమై, కాలక్రమేణా స్థిర నివాసాలనేర్పరచుకుని సమాజాభివృద్ధికి కృషిచేశారు..... వీరిలో చాలా మంది వాణిజ్య, వ్యవసాయ రంగాలలో స్థిరపడి, తమ భావాలను, ఆలోచనలను రాతి, కొయ్యచెక్కలమీద వ్రాసే నైపుణ్యాన్ని సాధించారు. ఖగోళ, గణిత, భౌతిక, రసాయన, వైద్య మొదలగు శాస్త్రాలలో భారతీయులు నిర్దేశించిన మార్గాలను అనుసరించి తమ విజ్ఞానాన్ని పెంపొందిచుకున్నారు. అలాగే దేవుళ్ళను పూజించే విధి విధానాలను, రాజులను గౌరవించే సాంప్రదాయాలను, అలవాట్లను నేర్చుకున్నారు. ఇది అంతా భారతీయుల ద్వారానే మావారికి సాధ్యమయింది."

7వ శతాబ్దంలో మహమ్మద్ తనమతాన్ని స్థాపించినప్పటినుంచి అరేబియన్ ప్రజలు ఒక్కసారిగా అంతవరకు వారు ఆచరించిన వేద సంస్కృతి, సనాతనధర్మ గుర్తులను, విగ్రహాలను, చిత్తరువులను, మొదలగు వాటిని సమూలంగా నాశనం చేశారు......గ్రంథాలను

సమూలంగా పెకలించారు; విద్య, పాఠ్యాంశాలను నామరూపాలు లేకుండా చేశారు. తరువాత కొన్ని వందల ఏళ్ళపాటు పశ్చిమ ఆసియా ప్రజలు తమ పూర్వ చరిత్ర తెలియని అజ్ఞానులుగా మిగిలిపోయారు. ఇది ఈరోజుకూడా ఈపద్ధతి కొనసాగుతూనేఉంది. ఈ విషయం Encyclopaedia Britannica and Encyclopaedia Islamia గ్రంధాలుకూడా ధృవీకరించాయి. మహమ్మద్‌కు పూర్వం ఉన్న ఆరబ్ దేశాల 2,500 ఏళ్ళ చరిత్ర సమూలంగా నాశనం, విస్మరించిన మరచిపోయిన విషయం ప్రపంచంలో ఒక అరుదైన, అసంబద్ధమైన విషయం.

కాని అదృష్టవశాత్తు ఆరబ్ దేశీయుల పూర్వ చరిత్ర ఆనవాళ్ళు సమూలంగా నశించలేదు. అసలు చరిత్రకు సంబంధించిన సాక్ష్యాలను పూర్తిగా నిర్మూలించటం అసాధ్యమైనవిషయం. తీగను పట్టుకుని డొంకనంతా కదిలించి మొక్క వ్రేళ్ళను పట్టుకొనవచ్చు నట్లుగా కొన్ని ఆధారాలనుబట్టి చరిత్రకారులు ఆరబ్ ప్రజల పూర్వచరిత్ర తెలుసుకొనటం జరిగింది. ఈ ఆధారాలు రెండు మహమ్మదీయ గ్రంధాలలో ఇప్పటికీ నిక్షిప్తమై ఉన్నాయి. అవి: '***Sair-ul-Okul***' **మరియు 'Encyclopedia Islamia'. వీటి ద్వారా ప్రపంచానికి తెలిసిన విషయాలు ఇవే!!!**

ప్రస్తుత శకం 786 నుండి 809 వరకు 'హరూన్-రషీద్' బాగ్దాద్‌లో ఖలీఫాగా ఉన్నప్పుడు ఆయన ఆదేశానుసారం 'అబుర్ అమీర్-స్మె' అనే కవి చేత వ్రాయబడి, క్రోడీకరించబడిన గ్రంధం. 'హరీర్' అనబడే ఒకరకమైన సిల్కు కాగితాల మీద వ్రాయబడిన ఈగ్రంధంలో మూడు భాగాలున్నాయి. మొదటి భాగంలో ఇస్లాం పుట్టక ముందునాటి కవితలు, పద్యాలున్నాయి. రెండవ భాగంలో మహమ్మద్ కాలంవరకు, మూడవ భాగంలో ఖలీఫా హరూన్-రషీద్ కాలం వరకు సంబంధించినవి ఉన్నాయి. 1730-54 మధ్య టర్కీని పాలించిన ఒట్టమాన్ (Ottoman) Sultan Mahmud-I (సలీం) ఆదేశాను సారం 1742లో ఈ మూల గ్రంధంలోఉన్న కృతులు, రచన లను ఆధారంగా చేసుకొని ఒకక్రొత్త గ్రంధాన్ని వ్రాయటం జరిగింది. దీని పేరు '*Sair-ul-Okul*' (Memorable Words; చిరస్మరణీయమైన పదాలు). ఈగ్రంధం టర్కీ దేశంలోని ఇస్తాన్‌బుల్‌లో ఉన్న Makhtab-e-Sultania అనే లైబ్రరీలో ఇప్పటికీ ఉంది. దీని మొదటి ఆధునిక ప్రచురణ 1864లో బెర్లిన్ లోనూ, అనంతరం మరొకప్రచురణ 1932లో బేరుట్ (లెబనాన్)లోనూ జరిగింది.

## అరేబియా భారతదేశంలోని భాగమా? ఆరబ్ ప్రజలు సనాతన ధర్మాన్ని అనుసరించారా?

ఇందులో కించిత్ అనుమానంకూడా లేదు. మహమ్మద్ మేనమామ 'ఉమర్ బిన్ హషం' (Umar bin-E-Hassham) హిందూ నిష్ఠా తుడు, శైవభక్తుడు. ఆయన శివాలయానికి (మెక్కా నగరంలో ఉన్న ఇప్పటి 'కాబా') ఆస్థాన పూజారి. ఈ 'ఉమర్-హషం' శివునిని స్తోత్రిస్తూ పద్యాలు వ్రాశాడు. ఒక పద్యంతో అంతర్లిఖితమైన బంగారు పళ్ళెం మక్కామసీదులోని 'కాబాలయం'లో ఇప్పటికీ వేలాడి ఉంది. ఈపద్యం *Sair-ul-Okul* గ్రంధంలోని 315వ పేజీలో పొందుపరచబడింది. ఈ ఆరబిక్ పద్యం, దాని తెలుగు అనువాదం చదవండి.

Kafavomal fikra min ulumin Tab asayru Kaluwan amataul Hawa was Tajakhru
We Tajakhayroba udan Kalalwade-E Liboawa Walukayanay jatally, hay Yauma Tab asayru
Wa Abalolha ajabu armeeman **MAHADEVA** Manojail ilamuddin minhum wa sayattaru;
Wa Sahabi Kay-yam feema-Kamil MINDAY Yauman Wa Yakulum no latabahan foeennak Tawjjaru; Massayaray akhalakan hasanan Kullahum Najumum aja- at Summa gabul **HINDU**.

"తన జీవితాన్ని పాప పంకిలం చేసుకునేవాడు, మతం ఎడల అవిశ్వాసంతో ఉండేవాడు, కాముకత, అమిత్రాగ్రహంతో ఉండేవాడు, కొంచెం అయినా దారి మార్చుకుని, వెనుదిరిగి న్యాయమార్గంలోకి మళ్ళితే కాపాడబడగలడా? ఒక్కసారైనా పవిత్రమైన మనస్సుతో

మహాదేవుని పూజిస్తే ఆధ్యాత్మికంగా అతను విముక్తి పొందుతాడు. ఓ **మహాదేవా** (శివా)! నాపూర్తి జీవితం బదులుగా విముక్తి లభించే **హిందు** కి ఒక్కరోజు అయినా యాత్రచేసే భాగ్యాన్ని కలుగజేయి. ఒక్క తీర్థయాత్ర యోగ్యులు, అతి గొప్పవారి సరసన ఉండేటట్లు చేస్తుంది."

క్రీ.పూ. ఒకటవ శతాబ్దంలో ఈ ఆరబ్‌స్థాన్ భారతదేశంలోని ఉజ్జయినీ రాజు విక్రమాదిత్య పాలనలో ఉంది. ఈవిషయం గురించి కూడా 'కాబా'లోని బంగారు పళ్ళెంలో వ్రాయబడిఉంది. ఈ లేఖనం *Sair-ul-Okul* గ్రంధం లో లిఖించబడిన ఆరబిక్ పద్యానికి ఇంగ్లీషు, తెలుగు అనువాదాలు ఈపట్టిలో పొందుపరచడమైనది.

| | |
|---|---|
| "Itrasshaphai Santul<br>**Bikramatul** phehalameen Karimun<br>Bihillahaya Samiminela<br>Motakabbenaran Bihillaha<br>Yubee qaid min howa<br>Yaphakharu phajgal asari<br>nahans Osirim Bayjayholeen<br>Yaha sabdunya Kanateph natephi<br>bijihalin Atadari Bilala masaurateen<br>phakef Tasabahu. Kaunni eja majakaralhada<br>walhada Achimiman, burukan, Kad, Toluho<br>watastaru Bihillaha yakajibainana<br>baleykulle amarena<br>Phaheya jaunabil amaray **Bikramatoon**" | "రాజు 'విక్రం' పాలనలో పుట్టిన ప్రజలు అదృష్టవంతులు. ఎందుకంటే, ఆయన గొప్ప వాడు, దయాళువు, కర్తవ్యపరాయణుడు, ప్రజల శ్రేయస్సుకు పాటుపడేవాడు. కాని ఆరబు లమయిన మేము ఇంద్రియ సుఖాలలో మునిగి దైవసంబంధిత విషయాలు మరిచిపోయి ఉన్నాం. దురాలోచన, హింస ప్రబలింది. అజ్ఞానమనే చీకటితో మాదేశం కప్పబడింది. ఇంతవరకు ఒకగొఱ్ఱెపిల్ల తోడేలు కోరలో చిక్కుకుని విలవిలలాడుతున్నట్లు, మేము అజ్ఞానం పిడికిలిలో ఉండిపోయాం. రాత్రిని అమావాస్యచీకటి కప్పబడినట్లు, మాదేశం నిశిధితో కప్పబడి ఉంది. కాని ఇప్పుడు మేముచూస్తున్న ఉషోదయం, సూర్యకాంతిలాంటి విద్య ప్రభువు విక్రంరాజు ఇచ్చినదే విధేయులమైన మమ్ములను ఆయన దయ, ధర్మనిరతి విషయాలలో మరచిపోలేదు. ఆయన ఒక పవిత్రమైన నాగరికతను మాకు పంచటమేగాక, సూర్యుడు అద్భుతంగా ప్రకాశించే తనదేశపు పండితులను కూడా ఇక్కడికి పంపించాడు. భగవదానుగ్రహం పొందిన ఈపండితులు మాకు దేవుని ఉనికిని తెలియ జేశారు. దానితో పాటు, దైవజ్ఞానంతో, సత్యాన్వేషణలో ఉన్నవీరు మాదేశంవచ్చి నాగరికతను, విద్యనుకూడా బోధించారు." |

ఈవిషయం 'Encyclopedia Islamia' లోకూడా ఉంది. దీనిని బట్టి అరేబియా ద్వీపకల్పం క్రీ.పూ. ఒకటవ శతాబ్దంలో భారత దేశపు ఒకరాజ్యం పాలనలో ఉందని ధృవపడుతోంది. ఈయనే మహేశ్వరాలయాన్ని నిర్మింపజేశాడని కొంతమంది చరిత్రకారుల అభిప్రాయం. ఈ విక్రమాదిత్యుడు క్రీ.పూ. 56లో ఇండో-సైథియన్ (శక, శాక్య) రాజుని ఓడించి భారతావనిలో ఉత్తరాపధాన్నంతటినీ జయించాడు. ఈవిజయానికి చిహ్నంగా ఆయన పేరుమీద ఆసంవత్సరమే ఒకశకం ప్రారంభమైంది. అదే 'విక్రమనామ శకం'. ఈశకాన్ని ఉత్తర భారతదేశంలోని కొన్నిప్రాంతాలు, నేపాల్ లలో ఇప్పటికీ అనుసరిస్తున్నారు. ఇది ఇంగ్లీషు (గ్రెగోరియన్) కాలెండర్ కంటే 56.7 సంవత్సరాలు ముందు మొదలైంది.

మహమ్మదీయ మతాన్ని స్థాపించకముందు మహమ్మద్‌కు 'హింద్' (Hind; India) చాలా ప్రియమైన దేశం. అందుకే ఆయన తన 13 మంది భార్యలలో ఒకరి పేరు 'హింద్' (Hind bint Abi Umayya; ఈమె ఇంకొక పేరు Umm Salama Hind)గా మార్చాడని ప్రతీతి! మహమ్మద్‌కు ముందు భారతీయులకు ఆరబ్‌లకు వ్యాపార సంబంధాలు విస్తృతంగా ఉండేవి. ఆరబ్‌లు 'యాడం, ఈవ్' లు భారతదేశంలో జీవించారని, ఈభారతదేశం స్వర్గం అని నమ్మే వారు...... మహమ్మద్ అనుచరుల దృష్టిలో భారతదేశంలో "....ముత్యాలు నదులలాగా ప్రవహిస్తాయి; కెంపుల పర్వతాలున్నాయి; చెట్లన్నీ పరిమళాలను వెదజల్లేవే."

*Sair-ul-Okul* లో వ్రాయబడిన కొన్ని ఆరబిక్ పద్యాలు, వాటి తెలుగు అనువాదం చదవండి.

| | |
|---|---|
| . Aya muwarekal araj yushaiya noha<br>Minar **Hind**—e<br>Wa aradakallaha<br>manyonaifail jikaratun. | ఓ దివ్యమైన '**హింద్**' భూమీ !<br>నీవు ఎంత దైవకృప కలిగి ఉన్నావో!<br>ఎందుకంటే విజ్ఞాన్ని అనుగ్రహించటానికి<br>దేముడే నిన్ను ఎన్నుకున్నాడు. |
| Wahalatijali Yatun ainana sahabi<br>akha—atun jikra Wahajayhi yonajjalur<br>—rasu minal **HINDATUN**. | ఈ దివ్యమైన విజ్ఞానం, **హిందూస్తాన్**<br>ఋషుల భాషణాలు నాలుగు<br>దీప స్థంభాల లాగా ఎంతో<br>కాంతితో ప్రకాశించాయి. |
| Yakuloonallaha ya ahal araf alamee<br>kullahum<br>Fattabe—u jikaratul **VEDA** bukkun<br>Malam yonajjaylatun. | దేముడు మానవులందరిని తన<br>ఉపదేశాలతో నిండిఉన్న **వేదా**ల మార్గాన్ని<br>అనుసరించమని ఆదేశించాడు. |
| Wahowa alamus **SAMA** wal **YAJUR**<br>minallahay Tanajeelan<br>Fa—e—noma ya akhigo mutiabay—an<br>Yobassheriyona jatun." | దైవ విజ్ఞానంతో నిండి ఉన్న<br>**సామ, యజుర్ల**ను సృష్టికి ప్రసాదించ<br>బడింది. అందువల్ల సోదరులకు వేదాలను<br>అనుసరించటం విముక్తికి మార్గదర్శకం. |
| Wa—isa nain huma **RIG ATHAR**<br>nasayhin<br>Ka—a—Khuwatun<br>Wa asant Ala—udan wabowa masha—<br>e—ratun. | మరొక రెండు **ఋగ్, అథర్** మనకు<br>సౌభ్రాత్ర సమాజంలో ఉన్న చీకటిని<br>శాశ్వతంగా తొలగించి వాటి<br>జ్యోతి క్రింద మనకు ఆశ్రయమిస్తాయి. |

## మహేశ్వరాలయం, శివాలయం

పశ్చిమ సౌదీ అరేబియాలోని 'హిజాజ్' (Hejaz)లో ఉన్న మక్కా (Makkah, Makka, Mecca) మసీదు మహ్మదీయులకు అతి పవిత్రమైనది. ఇది హిందూ పురాణాలలో 'మహేశ్వరాలయం'గా పేర్కొనబడింది. ఈగుడిని సౌదీఅరేబియాలో భారతదేశం నుండి వలస వెళ్ళిన వేదబ్రాహ్మణులు స్థాపించారు. మహమ్మద్ ప్రవక్తకు ముందు కొన్నివేల ఏళ్ళక్రితమే హిందువులకు అతిపవిత్రమైన ప్రదేశాలలో ఇది ఒకటి. ఆకాలంలో బయటి దేశాల శివభక్తులు ఈగుడిలోని పరమేశ్వరుని దర్శనానికి ఈరోజుల్లో మక్కా వెళ్ళినట్లు అరేబియాకు తీర్థ యాత్రలు చేసేవారు. జీవితంలో ఒక్కసారైనా ఈదేముడి దర్శనం పొందాలనే కాంక్ష ప్రజలలో బలీయంగా ఉండేది.

మహేశ్వరాలయం అనే పేరుతోఉన్న ఈ గుడి 'మకేశ్వరాలయం'గా మారి, చివరకు నామాంతరం చెంది 'మక్కా' అయిందని చరిత్రకారుల అభిప్రాయం. ఈ గుడిలో శివలింగం రూపంలో కొన్నివేల ఏళ్ళనాటి ఒక 'నల్లరాయి' (Black Stone) ఉంది. 13 మీటర్లు ఎత్తు, 11-12 మీటర్లు వెడల్పుగా ఉన్న ఈ ఘనాకారపు రాతికట్టడం మహేశ్వరాలయం మక్కాగా మారక ముందునుంచీ ఉంది. మహమ్మదుకు పూర్వం ఆరబ్‌ల మతం 'సాబాఇజం' (Tsabaism, Sabeanism). 'సభ' అనేపదానికి ఒక అర్థం 'సమావేశ స్థలం, లేక

ప్రదేశం'; దేముళ్ళు ఉండే ప్రదేశం. ఆరోజుల్లో ఈ మహేశ్వరాలయంలో శివునితో పాటు రోజుకొకరిని చొప్పున పూజచేయటానికి వీలుగా 360 దేముళ్ళ మూర్తులు ఉన్నందువల్ల ఈస్థలానికి 'సభ' అనే పేరు వచ్చింది. అక్కడ నుండే వచ్చింది 'సాబాఇజం'.

ఈ మహేశ్వరాలయాన్ని 'మోక్షాలయం' అనికూడా అనేవారు. అది నామాంతరం చెంది 'మోషె-ఆలయం' అయింది. 'మోషె' అనే పదం 'మహా' (గొప్ప), 'ఒషే' (విముక్తి) అనే రెండు పదాల కలయిక నుండి వచ్చింది. గొప్ప విముక్తి (మోషె) ఇచ్చే నిలయమే ఈ శివాలయం. మహమ్మద్ కాలంలో 'ఈశాలయం' 'ఇస్లాం' గానూ, 'మోషె-ఆలయం' 'మోస్లిం', చివరకు 'ముస్లిం' గానూ పరివర్తన చెందాయని భాషాప్రవీణుల నమ్మకం. మహమ్మద్ పేరు 'మహాదేవ' నుండే వచ్చిందనే అభిప్రాయంకూడా ఉంది. ఆయన తన క్రొత్త మతాన్ని స్థాపించక ముందు శివుడిని స్తోత్రించాడు కూడా. ఈవిషయం *Sair-ul-Okul* లోని 235వ పేజీలో నిక్షిప్తమై ఉంది.

కొన్ని వందల ఏళ్ళు టర్కీతో పాటు ఇతర మహమ్మదీయ ప్రాంతాలను పరిపాలించిన 'ఒట్టమన్' (Ottaman) రాజ్యం మొదటి ప్రపంచ యుద్ధానంతరం బలహీనమైన స్థితిలో ఉన్నప్పుడు అరేబియా సుల్తాన్ Abdul-Aziz bin Saud తన రాజ్యానికి 1932లో విముక్తి కలిపించి 'సౌదీ' సామ్రాజ్యాన్ని స్థాపించాడు. అప్పటినుండి అరేబియా 'సౌదీఅరేబియా' అయింది.




ప్రాచీన అరేబియా దేశ పటం.




భారతావని-అరేబియా మధ్య జరిగిన వాణిజ్య మార్గం.

# వ్యాస కౌముది



## మనభారతం

డా.వల్లూరుపల్లి శివాజీరావు

**48**

ఈ భూమండలంలో అద్వితీయమైన,అసమానమైన సంపద, నాగరికత, సంస్కృతి, జ్ఞాన, విజ్ఞాన ప్రతిభలతో వేలాది సంవత్సరాలు(బ్రిటన్ మనదేశాన్ని కబళించడం మొదలు పెట్టిన 1757 వరకూ) తులతూగిన మన భారతదేశపు ఔన్నత్య చరిత్రగురించి నేను వ్రాసిన "ది గ్లోబల్ ఇండియా" అనే పేరుతో ఉన్న పుస్తకం జూలై 2009లో ఇండియాలో ప్రచురించబడింది. ఈ పుస్తకం అందరికీ అందుబాటులో ఉండదని భావించి అందులో పొందుపరిచిన కొన్ని ముఖ్యాంశాలని తెనుగులోకి అనువాదం చేసి 'కౌముది' మాసపత్రిక ద్వారా మీకు అందిస్తున్నాను.

ధారావాహికంగా వచ్చే ఈ ఉపాఖ్యానాలని మీరు చదివి, మీ పిల్లలకుకూడా తెలియచెప్పమని నా విన్నపం. ఈ విధంగా ఘనమైన మన భారతదేశ చరిత్ర భావితరాలకు కూడా చేరుతుందని నా చిన్న ఆశ..!!




## ప్రాపంచీకరణమైన భారత నాగరికత, సంస్కృతి, భాష, మతం, ఆధ్యాత్మికత, తత్త్వజ్ఞానం

### గ్రీస్

పశ్చిమ ప్రపంచంతో భారత సంబంధాలు ప్రాగైతి-హాసిక (pre-historic) యుగం నుంచే నెలకొని ఉన్నాయి. వేద గ్రంధాలు, బౌద్ధ జాతక సాహిత్యం, పారిశీకుల కథలు, గ్రీకు చరిత్ర కారుల వృత్తాంతాలు కూడా భారత్-పశ్చిమ దేశాలమధ్య సంబంధాలు పురాతనకాలంలోనే నెలకొల్పబడినాయని ధృవపరచాయి. కాని ఆధునిక యూరోపియన్ విద్వాంసులలో చాలామంది ఈమధ్యకాలంవరకు ఈప్రపంచంలో కనిపెట్టబడిన ఏగొప్ప విషయమైనా దాని పుట్టుక 'గ్రీస్', 'రోం' లోనే జరిగిందని భావించారు, నమ్మారు. దీనిని గురించి ఆంగ్లేయ చరిత్రకారుడు 'Charles Eliot'(1801-1875) ఇలా వ్యాఖ్యానించాడు: "పశ్చిమ దేశాల గ్రంధకర్తలు, రచయితలలో చాలామంది గ్రీకులను, వారి నాగరికతను ఆదర్శంగా -తీసుకోటానికే అత్యధికంగా మొగ్గు చూపుతారు; ఆధునిక కాలంలో సమకాలీన మానవ మేధస్సు, మత, ఆధ్యాత్మిక విషయాలలో ఏదైనాసరే గ్రీకుల నుంచే వచ్చిందని నమ్మారు. స్పష్టంగా గోచరించే గ్రీకుల దోషాలు, వారి అపరాధాలు, వారి నాగరికతలోని లోపాలు,

అనాగరిక విషయాలను సమయానుకూలంగా క్రమబద్ధీకరించి, కాల్పనిక జగత్తులో విహరించారు........సమస్త మానవాళి నాగరికతలకు యూరప్ మొత్తం ఒక యోగ్యతగల బోధకుడుగా, అధ్యాపకుడుగా ప్రవర్తించటం సత్యదూరమైన, అసంగతమైన, అసంబద్ధమైన, విడ్డూరమైన సంగతి."

ఈమధ్య కాలంలో భారత, పశ్చిమ దేశ చరిత్రకారులు జరిపిన పరిశోధనలు గ్రీకు సంస్కృతిని అసలైన చారిత్రిక దృష్టికోణంలో నిలిపారు. ప్రపంచంలోని అన్ని సంస్కృతిలతో పాటు గ్రీకు సంస్కృతి కూడా వారి పొరుగు దేశాలైన భారత్, పర్షియాలలో జరిగిన పురోగతినుంచే లాభపడింది. ఈప్రగతిని, భారతీయులు, పర్షియనులు, తరువాతి తరాలవారికి వారసత్వంగా సంక్రమింపజేశారు. భౌతిక సంస్కృతి, ఆధ్యాత్మికభావం లాంటి విషయాలలో సాధించిన నైపుణ్యం, ఏర్పరచుకున్న భావాలు సరస్వతీ-సింధూ పరివాహిక ప్రాంతం నుంచి Nineveh (ప్రాచీన వలస భారతీయులు నివసించి ఏర్పరచుకున్న 'అస్సిరియా' రాజ్యపు రాజధాని; ఇప్పటి ఇరాక్‌లోని నగరం), Babylon మధ్య-ఆసియానుంచి నైలు భూమికి, అచ్చటనుంచి గ్రీస్, రోం లకు వ్యాపించింది. గ్రీకులు, రోమనులు, తమ అలవాటు ప్రకారం భారతీయ మతాలను సాధ్యమైనంతవరకు తమ గ్రీకు-రోమన్-వర్గీకరణల చట్రంలో బిగించిన తరువాతనే అర్థంచేసుకోటానికి ప్రయత్నించారు. అంటే హ్రస్వదృష్టితో తమ కోణంలోనే చూశారు. ఈకారణంగానే భారతీయులు ఆరాధించే దైవాల పేర్లను గ్రీకు భాషలోకి మార్చి, గ్రీకు పేర్లతోనే సంభోదించటం మొదలెట్టారు.

ఈకారణంగా శివుడు' (పరమశివుడు) వారికి 'డైయోనిసస్'(Dionysus, Dionysos) అయితే, వారికి ' శ్రీ కృష్ణుడు' 'హెర్క్యులస్' (Hercules)గా మారాడు. అందువల్లనే గ్రీకులు భారత్‌ను ఎప్పుడూ 'డైయోనిసస్' పవిత్ర భూమి అని పిలిచేవారు. అలాగే 'వరుణుడు' గ్రీకులకు 'ఔరానోస్' (Ouranos),'ఉషస్' 'అరోరా' (Aurora)గా మారారు. ఇరు దేశీయులు తాము కొలిచే దైవాలను, ప్రకృతిని ఒక పద్ధతిలో క్రమబద్ధీకరించటంలోనూ, చెడును బహిష్కరించటంలోనూ అద్వితీయ శక్తులున్నాయని ఒకే విధంగా నమ్మతారు. వేద ఆధారిత-ఆధ్యాత్మికతో ప్రభావితులైన భారతీయులకు 'ఒలింపియన్' మతాన్ని ఆచరించే గ్రీకులకు ఉన్న నేపథ్యం ఒక్కటే. ఉదాహరణకు సంస్కృత పదం'వాక్' (Vāc: వాక్కు)నుంచి వచ్చిందే లాటిన్ పదం'Vox'. ఈసంస్కృతపదమే గ్రీకు పదం 'logos' కు కూడా మూలం.

భారత-గ్రీకు సంబంధాలు 'పాణిని' క్రీ.పూ. 6వ-5వ శతాబ్దాలకాలపు) రచించిన వ్యాకరణగ్రంథంలోని సంస్కృత పదాలను గ్రీకులు తమ భాషలోకి జొప్పించ టాన్నిబట్టికూడా విశదమవుతుంది. ఉదాహరణకు 'యవన' పదాన్ని మూడు రకాలుగా ఉపయోగించారు: గ్రీకు స్త్రీని 'యవని' (yavani); 'తెర'(curtain)ను'యవనిక'( yavanika), గ్రీకు లిపిని 'యవననాని'( yavanāni). అలాగే భారతీయ గ్రంథాలలో గ్రీకులను 'యవనులు' అని సంబోధించారు.

కొట్టొచ్చినట్లు కనపడే మరొక సారూప్యత వేదగ్రంథాలలో నిబిడీకృతమైన వర్ణనల విషయంలో. గ్రీకు కవి 'హోమర్' (Homer క్రీ.పూ. 9-8 శతాబ్దాలకు చెందిన వాడు) రచించిన 'ఇలియాడ్' (Iliad) 'ఒడిస్సీ'(Odyssey) గ్రంథాలలోని వర్ణనల వివరాలకు, మన వేదాలు, పురాణాలలోని సాంఘిక జీవన విధానం, దేవుళ్ళు, రాజులు అశ్వారూఢులైన దేవుళ్ళు, రాజుల గురించిన వర్ణనల వివరాలకు చాలా దగ్గర పోలికలున్నాయి. సరిగ్గా వేదాలలో దేవుళ్ళ గురించి ఉన్న వర్ణనలనే 'హోమర్' గ్రీకు దేవుళ్ళకు అన్వయించటం జరిగింది. హోమర్ గ్రంథాలలో దేవుళ్ళు వాడినట్లుగా వర్ణించిన దైవభాష 'సంస్కృతం' గ్రీకు, హిట్టైట్' గ్రంథాలలోకూడా ఉంది. ఋగ్వేదం'లో పొందు

పరచిన దేవతలు-అసురుల మధ్య జరిగిన యుద్ధంలో పొందుపరచిన పాత్రలు,లక్షణాల వర్ణనలు కొన్నివేల సంవత్సరాల తరువాత జరిగిన (క్రీ.పూ. 1194-1184) 'ట్రోజన్'(Trojan)యుద్ధంలో ప్రతిబింబించాయి.

గ్రీకులు భారత నాగరికతద్వారా ప్రభావితమైనంతగా భారతీయులలో గ్రీకుల ప్రాబల్యం ఏమాత్రం గోచరించదు. పురాతన కాలంలో గ్రీకులమీద పడిన ప్రభావంతోపాటు అలెగ్జాండర్ కాలంనుంచికూడా భారత నాగరికత వారిమీద మరింత విరివిగా పడింది. అలెగ్జాండర్ గురించి తెలుసుకున్న గ్రంధాలద్వారానే పశ్చిమ దేశీయులు భారదేశం గురించి అధికంగా తెలుసుకోవటం ప్రారంభించారు. క్రైస్తవ మతగ్రంధాలలో పొందుపరచిన జ్ఞాన-ఆధ్యాత్మిక సంబంధిత (Gnostic) సిద్ధాంతాలు, సూత్రాలమూలాలు, సనాతనధర్మ, బౌద్ధ గ్రంధాల ద్వారా రోమన్ సామ్రాజ్యానికి ప్రవహించాయి. అలాగే భారత మతాలు, ఆధ్యాత్మిక-విజ్ఞాన సంపద యదార్ధానికి 'అలెగ్జాండర్' తెరచిన మార్గాలద్వారానే లభించిందని రోమన్ చరిత్రకారులే అంగీకరించారు.

క్రీ.పూ. 6వ శతాబ్ధంలో జీవించిన 'పైథాగొరస్' (Pythagoras క్రీ.పూ.582-507) ఈజిప్ట్‌కంటే భారతావని ద్వారానే ప్రభావితమై ఒక పేరొందిన మత, తత్వ-ఆధ్యాత్మికవేత్త, గణిత శాస్త్రవేత్తగా పేరొందాడు. ఆయన నేర్చుకున్న మతతత్వ గణితశాస్త్ర విజ్ఞానం భారతావనిలో క్రీ.పూ. 6వ శతాబ్దానికి చాలాముందే వర్ధిల్లింది. ఈ రోజున ప్రపంచానికి తెలిసిన 'పైథోగరస్' సిద్ధాంతం (Pythagoras Theorm $a^2 + b^2 = c^2$) వేదకాలంనుంచే భారతీయులకు తెలుసు. యదార్ధానికి ఈ సిద్ధాంతం యాజ్ఞవల్క్య మహర్షి విరచిత '*శతపథ బ్రాహ్మణ*' (శ్లోకాలు 3.5.1 to 3.5.6) లతోపాటు, *తైత్తిరీయ సంహిత*, '***శులవ సూత్రాల***'లో నిబిడీకృతమై ఉంది. (దీనిని గురించి జూన్ 2011 సంచికలోని నా 18వ వ్యాసం చదవండి). ఈ పైథాగొరస్ కాలానికి ముందు రెండు వేల ఏళ్ళకు ముందే ఉత్తర భారతీయులు భూమ్యాకర్షణశక్తి సౌర్యవ్యవస్థ (Solar system)ను బంధించి ఉంచిందని, ఈ కారణంగానే బ్రహ్మాండమైన పరిమాణంలో ఉన్న సూర్యుడు మధ్యలోనే ఉందని ధృవీకరించారు.

ఈరోజున తమ గణిత వారసత్వ సంపదను చూసి ఎంతో మురిసిపోతూ, గర్వపడే పశ్చిమ దేశీయులు నిజానికి భారతీయులనుంచి గ్రీకులద్వారానే పొందామనే సంగతి నమ్మరు, నమ్మటానికి ప్రయత్నించరు. తాము పొందిన ఈ విజ్ఞానాన్ని గర్వంతో, ఎంత గొప్పగా ప్రకటిం చుకుంటారంటే గ్రీకులు, భారతీయులు, ఇతరుల ద్వారాఎంతెంత లభించిందీ చెప్పటం అసాధ్యం. గ్రీకులు 'Orphic' (గూఢవాదం) మతం, పైథోగరస్ తత్వశాస్త్రం, ఏకేశ్వర సిద్ధాంతాన్ని బలపరచే నవ్య-ప్లేటోనిజం (Neo-Platonism), వైరాగ్య సిద్ధాంతం (Stoicism), ఇంకా అనేక గ్రీకు సిద్ధాంతాలు, ఒరవడులు, భారతీయ '**సాంఖ్య వేదాంతం**'చేత ప్రభావితమై, దిగుమతిచేసుకున్నవే!

క్రైస్తవ మతారంభానికి వందలాది ఏళ్ళకు ముందే భారత-గ్రీస్ దేశాలకు పర్షియా ఒకవారధి అయింది. క్రీ.పూ. 4వ శతాబ్ధంలో పర్షియా చివరి రాజు 'డేరియస్-3 (క్రీ.పూ. 336-330)గ్రీకులతో క్రీ.పూ. 334 లోజరిపిన'గ్రేనికస్ యుద్ధం'(Battle of the Granicus) లో భారత విలుకాండ్రు (archers) పొడుగాటి ధనస్సు ఒక మొనను నేలమీద ఉంచి వదలిన బాణాలతో గ్రీకు శత్రు సైన్యాన్ని భీభత్సం సృష్టించి వీరోచితంగా పోరాడిన అత్యంత అమోఘంగా ఉన్నాయని, అప్పటి చరిత్రకారులు శ్లాఘించారు. ఈవిలువిద్య కాలక్రమేణా గ్రీకు, రోమన్ సైన్యాలలో ప్రవేశపెట్టారు. (భారత సైనికులు ఇంతగా పోరాడినా పర్షియా రాజు అనాలోచిత చర్యలవల్లనూ, పట్టుబడిన అలెగ్జాండర్‌ను విడిచిపెట్టుట వల్లనూ చివరికి ఓడిపోయి మాసిడోనియా రాజుతో హత్యగావించబడ్డాడు).

సోక్రటీస్ (క్రీ.పూ. 469-399) కాలానికి ముందే హిందువులు, బౌద్ధులు గ్రీస్ వెళ్ళి తమ సిద్ధాంతాలను వ్యాప్తిజేశారు. తరువాత భారతీయులచేత ప్రభావితమైన ఈజిప్ట్ నగరం అలెగ్జాండ్రియా వర్తక వాణిజ్యాలకు, పాండిత్యానికి ముఖ్య కేంద్రమయింది. ఈనగరంలో సనాతనధర్మ, బౌద్ధపండితులు జరిపిన ఆధ్యాత్మిక, తత్త్వ విషయాలలో జరిపిన గోష్ఠిలే ' Neo-Platonism'కు బీజం వేశాయి. ఈజిప్ట్‌లో అలెగ్జాండర్ క్రీ.పూ. 331లో స్థాపించిన అలెగ్జాండ్రియాను ఈకాలంలోనే భారతావనిలోని 'ఉజ్జయిని' నగరంలో ఉన్న ప్రపంచంలోనే అతిముఖ్యమైన, ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన నక్షత్ర గణితశాల (astrological observatory)తో అనుసంధానం చేయటం జరిగింది. అలాగే ఈ ఇరుదేశాల ఆధ్యాత్మిక, తత్త్వ, శాస్త్ర, సాంకేతిక, సాహిత్య పండితుల రాకపోకలు నిత్యం జరుగుతూఉండేవి. గ్రీకు పండితులు, చరిత్రకారులు భారత్‌కు జరిపిన ప్రయాణాలు, భారత ఋషులు, పండితులు 'ఏథెన్స్' (Athens)కు జరిపిన సందర్శనాలు, గ్రీకు తత్త్వవేత్తలతో జరిపిన సమావేశాలు, గోష్ఠిల వివరాలు వ్రాసి ఉంచేవారు.

మానవునిలోని జ్ఞానం, విజ్ఞానం, నడత, ప్రవర్తన, వివేకం, అవగాహన మొదలగునవి ధర్మమార్గాన ప్రయాణించటానికి సోపాన పథమవుతుందనే సనాతనధర్మ సారాంశాన్ని ఔపోసన పట్టిన సోక్రటీస్ తన శిష్యులకు బోధించాడు. ఆయన బోధించిన 'నిన్ను నీవు తెలుసుకో (Know Thyself)కి మూలం ఉపనిషత్తులోని 'ఆత్మానాం బుద్ధి' (Ātmānām Buddhi). సోక్రటీస్ వెల్లడిచిన తత్త్వ ప్రవచనలు, బోధనలను పశ్చిమదేశాల సమకాలీన ప్రజలు, పాలకులు, విద్వాంసులు అర్థం చేసుకోలేక వీటిని పిచ్చి ప్రేలాపనలు, విప్లవ భావాలనే అపోహలతో వారిని చాలా కష్ట నష్టాల పాలు జేశారు. ఈఅపోహలకు ముఖ్య కారణం ఇంటువంటి విషయాలమీద భారతీయుల కున్నంత పరిజ్ఞానం, మేధస్సు, ప్రావీణ్యత ఈసమకాలీనక పశ్చిమదేశీయులకు లేకపోవటమే సనాతనధర్మ బోధనలచే ప్రభావితుడై విషయ పరిజ్ఞానం కలిగియున్న సోక్రటీస్ చేత విషం తాగించి మృత్యువుకు బలిచేయటం కేవలం ఒక మచ్చుతునక.

'ఫీడో' (Phaedo) నగరంలో 'ప్లేటో'(క్రీ.పూ. 428-348) బాహ్యాశక్తులు, విషయాలను నియంత్రించగలిగే ఇంద్రియ నిగ్రహమే నిశ్శబ్ధ ధ్యానమనే సత్యాన్ని చాటిచెప్పగా అది గ్రీకుల మేధస్సు జీర్ణించుకోలేకపోయింది. గురు-శిష్యుల మధ్య ఉన్న సంసర్గమే తత్త్వ విజ్ఞాన బోధన లకు సులభమైన మార్గమని, సరిఅయినదని ప్లేటో గ్రీకులకు బోధించాడు. ఈబోధనలకు మూలం ఆయన ఉపనిషత్తులను అధ్యయనం చేసి నేర్చుకున్న 'గురు-శిష్య' సాంప్రదాయమే! అలాగే 'అరిస్టాటిల్' (క్రీ.పూ. 384-322) గ్రీకులకు బోధించిన అనేక ప్రవచనాలకు కూడా మూలం ఉపనిషత్తులే. అలాగే సోక్రటీస్ గ్రహించి బోధించిన విమోచన, ధర్మ, నీతి మొదలగు విషయాలకు కూడా ఆధారం ఉపనిష త్తు లలో ఇమిడిఉన్న మూలకాలే.

ఉపనిషత్తులలో నిబిడియున్న 'దర్శన' (Darśana) నుంచి ఉద్భవించిందే 'పైథోగరస్' నిఘంటువులోని పదం 'Theoria'. ఈ పదమే ఆంగ్ల పదం 'థియేటర్' (Theater) కు మూలం. గ్రీకులు భారత తత్త్వశాస్త్రాన్ని ఎంతగా ప్రేమించారంటే ఈ గ్రీకు తత్త్వవేత్త 'భగవద్గీత'ను తమ భాషలో అనువదించాడు. అందువల్ల గ్రీకులు భారతీయులనుండి పొందనిదేదీ లేదు, వారి చేత ప్రభావితమవని శాస్త్రమేదీ లేదంటే అది అతిశయోక్తి కాదు.

పైథోగరస్ భారత్ వెళ్ళి విజ్ఞానం, ఆత్మజ్ఞానం మొదలగునవి అధ్యయనం చేయకముందే అనేకమంది గ్రీకులు భారతాపథం వెళ్ళారు. అందువల్లనే మత, ఆధ్యాత్మిక, తత్త్వ సంబంధిత విషయాలగురించి ఆయన బోధించిన 'ఆత్మ పరకాయ ప్రవేశం' (transmigration of Soul), పంచభూతాలు, ధ్యానం, మార్మికతత్త్వం (mysticism) సూత్రాలు మొదలగునవి ఆయన వేద, ఉపనిషతులద్వారా

పొందిన విజ్ఞానమే. పైథోగరస్‌గాక, ఇంకా అనేకమంది గ్రీకు విద్వాంసులు భారత విజ్ఞానాన్ని అధ్యయనంచేసి ప్రభావితులైనారు. వీరిలో ముఖ్యులు పైథోగరస్ గురువుగా భావించిన వేదాంతి, గణిత-ఖగోణ శాస్త్రజ్ఞుడు 'Thales' (క్రీ.పూ. 624-546); పైథోగరస్‌చే ప్రభావితుడై పునర్జన్మను నమ్మిన ఖగోళ శాస్త్రవేత్త 'Empedocles'(క్రీ.పూ. 490-430); భారత ఖగోళ శాస్త్రాన్ని అధ్యయనం చేసిన మరో గ్రీకు ఖగోళ శాస్త్రజ్ఞుడు. 'Anaxagoras'(క్రీ.పూ. 510-428); తత్త్వవేత్త, అణుసూత్రాన్ని ప్రవేశపెట్టిన మరో గ్రీకు ఖగోళ శాస్త్రవేత్త 'Democritus' (క్రీ.పూ. 460-370). వీరిలో Democritus తప్ప,ఇతరులు సోక్రటీస్ కాలానికి ముందువారే.

వీరి కాలంలోనూ అంతకుముందు భారత-గ్రీకు ప్రజలమధ్య దగరి సంబంధాలుండేవి కావు. ఇవి అలెగ్జాండర్ నుంచే విరివిగా కాలంనుంచే నెలకొల్పబడ్డాయి.



అలెగ్జాండర్ కాలానికి ముందు గ్రీస్ దేశపటం. (క్రీ.పూ. 4వ శతాబ్దం ప్రారంభంలో)

# వ్యాస కౌముది



## మనభారతం

డా.వల్లూరుపల్లి శివాజీరావు

## 49

ఈ భూమండలంలో అద్వితీయమైన,అసమానమైన సంపద, నాగరికత, సంస్కృతి, జ్ఞాన, విజ్ఞాన ప్రతిభలతో వేలాది సంవత్సరాలు(బ్రిటన్ మనదేశాన్ని కబళించడం మొదలు పెట్టిన 1757 వరకూ) తులతూగిన మన భారతదేశపు ఔన్నత్య చరిత్రగురించి నేను వ్రాసిన "ది గ్లోబల్ ఇండియా" అనే పేరుతో ఉన్న పుస్తకం జూలై 2009లో ఇండియాలో ప్రచురించబడింది. ఈ పుస్తకం అందరికీ అందుబాటులో ఉండదని భావించి అందులో పొందుపరిచిన కొన్ని ముఖ్యాంశాలని తెనుగులోకి అనువాదం చేసి 'కౌముది' మాసపత్రిక ద్వారా మీకు అందిస్తున్నాను.

ధారావాహికంగా వచ్చే ఈ ఉపాఖ్యానాలని మీరు చదివి, మీ పిల్లలకుకూడా తెలియచెప్పమని నా విన్నపం. ఈ విధంగా ఘనమైన మన భారతదేశ చరిత భావితరాలకు కూడా చేరుతుందని నా చిన్న ఆశ..!!




### ప్రాపంచీకరణమైన భారత నాగరికత, సంస్కృతి, భాష, మతం, ఆధ్యాత్మికత, తత్త్వజ్ఞానం

### గ్రీస్-2

### అలెగ్జాండర్ భారత దండయాత్ర

అలెగ్జాండర్ భారతావనిమీద జరిపిన దండయాత్రల గురించి యూరోపియన్ చరిత్రకారులు వందలాది ఏళ్ళపాటు ఆసక్తి, ఉత్సుకతలను రేకెత్తించినా మనదేశ చరిత్రమీద కించిత్ ప్రభావంకూడా పడలేదు. అతడు జరిపిన అనేక దండయాత్రల చుట్టూ పురాణ, ఇతిహాస కథల వలయాన్ని అల్లి అతిగొప్పగా శ్లాఘిస్తూ వారు ప్రచారంచేశారు. గ్రీకు చరిత్రకారులు అలెగ్జాండర్ యుద్ధాలను గొప్పగా వర్ణిస్తే, వాటిని తరువాత యూరోపియన్ చరిత్రకారులు అతను ప్రపంచాన్నే జయించి పాలించిన చక్రవర్తిగా ఆకాశానికి ఎత్తివేసి ఈగ్రీకు వీరుడి పేరుకు 'The Great' అనే బిరుదుతో ప్రపంచమంతటా వ్యాప్తి చేశారు, ఇప్పటికీ చేస్తూనే ఉన్నారు. క్రీపూ. 4వ శతాబ్దంలో అలెగ్జాం

డర్ వాయువ్య భారతావనిమీద జరిపిన దాడి కేవలం విద్రోహంతో జరిపిన, నరమేధం, క్రూరత్వంతో నిండిన పైశాచికత్వమేనని భారత చరిత్రకారులు భావించారు. ఎంతో లోతైన భారతీయ చరిత్రలో అలెగ్జాండర్ దండయాత్ర కేవలం సరిహద్దులను ఉల్లంఘించి జరిపిన దోపిడీగానే అప్పటి చరిత్రకారులు వర్ణించారు. ఈ దండయాత్ర తరువాత భారత చరిత్రలో ఏమార్పూ రాలేదు, గ్రీకు తత్త్వంతో తడిసి పోనూలేదు.

ఈతడి దండయాత్రకు మూలకారణం ఒకటి ఉంది. క్రీ.పూ. 5వ శతాబ్దంలో 'డారియస్-1' (Darius-1: Dārayava(h)uš: పాలన: క్రీ.పూ. 522-486) పర్షియాను పరిపాలించినప్పుడు భారతదేశానికి చెందిన గాంధార, పశ్చిమ సింధూ ప్రదేశాన్ని తన రాజ్యంలో 24వ రాష్ట్రంగా చేసుకుని సామంతరాజు నుండి ఏటా 360 'టాలెంట్లు' (Talents; ఒక టాలెంట్ 40-50 కిలోల బరువు; అంటే ఈ 14.4-18.0 టన్నులు!) బంగారం కప్పంగా పొందాడు. ఇంత చిన్నరాజ్యం ఇంత సంపద కప్పంగా చెల్లించిందంటే, భారతదేశం మొత్తాన్ని జయిస్తే అనంతమైన సంపద తన స్వంతం చేసుకోవచ్చనే వ్యామోహం, ఆశ అలెగ్జాండర్ మనస్సులో పూర్తిగా నాటుకుపోయింది.

## అలెగ్జాండర్-ఎవరు?

క్రీ.పూ. 356 జూలై 20వ తేదీన జన్మించిన అలెగ్జాండర్ ఉత్తర గ్రీస్‌లోని 'మాసిడోన్' (Macedon)అనే చిన్న రాజ్యపు రాజు 'ఫిలిప్-2' ఆయన నాలుగవ భార్య 'ఒలింపియస్' పుత్రుడు. ఒలింపియస్ తండ్రి గ్రీస్ లోని మరో చిన్న రాజ్యం 'ఎపిరస్' (Epirus) పరిపాలకుడు. అలెగ్జాండర్ జన్మించిన తరువాత 'ఫిలిప్-2' కున్న ఏడుగురు భార్యలలో 'ఒలింపియస్' ఆయనకు అతి ప్రియమైన భార్యగా చెలామణి అయ్యింది. అలెగ్జాండర్ 13వ ఏట గ్రీకు వేదాంతి, త్త్వవేత్త, భారతీయ సిద్ధాంతాలతో ప్రభావితుడైన అరిస్టాటిల్ (Aristotle క్రీ.పూ. 384-322) శిష్యుడైనాడు. మూడు సంవత్సరాల తరువాత తండ్రితో పొరుగు రాజ్యాల మీద జరిపిన యుద్ధాలలో పాలుపంచుకుని ఒక గొప్ప యుద్ధవీరడుగా పేరు పొందాడు. ఒకదశలో గ్రీకునగరం 'పెరింథస్' (Perinthus) మీద జరిగిన దాడిలో తండ్రిని మృత్యువాత నుంచి రక్షించాడు అలెగ్జాండర్.

కొన్నాళ్ళకు ఫిలిప్-2 శుద్ధ గ్రీకు వంశానికి చెందిన, తన సైన్యాధికారి Attalus పుత్రిక 'క్లియోపాత్రా ఇరుడైస్' (Cleopatra Eurydice) ను పరిణయమాడాడు. దీనితో కినుక వహించిన 'ఒలింపియస్' పుత్రుడిని తీసుకుని పుట్టిల్లు 'మాసిడోన్'కు వెళ్ళిపోయింది. ఆమె భయం తనపుత్రుడు 'అలెగ్జాండర్' జన్మరీత్యా పూర్తి గ్రీకు పుత్రుడు కానందువల్ల గ్రీసు రాజ్యానికి భర్త తరువాత రాజు కాలేడని. ఇది తెలుసుకున్న ఫిలిప్ అలెగ్జాండర్‌ను యువరాజుగా ప్రకటించి ఇరువురిని గ్రీస్‌కు రప్పించాడు. కొన్నాళ్ళకు పర్షియన్ రాజ్యంలో 'కరియా' (Caria) నగర గవర్నర్ పుత్రికను తన సవతి తమ్ముడు 'ఫిలిప్ అర్రిడెయస్' (Philip Arrhidaeus) కు ఇచ్చి వివాహం జరిపించినప్పుడు, తమ్ముడిని గ్రీస్‌కు తన ఉత్తరాధికారిగా చేస్తాడనే వదంతి రావటంతో అలెగ్జాండర్ తన తల్లితో కలిసి తండ్రి హత్యకు కారణమయ్యాడు. ఈహత్యకు ఫిలిప్ అంగరక్షకులనే నియమించాడు. వెంటనే అలెగ్జాండర్ తల్లి 'ఒలింపియస్' తన సవతి, ఫిలిప్ 8వ భార్య 'క్లియోపాత్రా ఇరుడైస్' ను హత్యచేయించింది.

క్రీ.పూ. 336లో 20వ ఏట రాజైన అలెగ్జాండర్ వెంటనే తనమీద జరిగిన తిరుగుబాట్లను, శత్రువుల దాడులను పూర్తిగా అణచివేసి, చిన్న చిన్న పొరుగు రాజ్యాలను తన అధీనంలోకి తెచ్చుకుని శత్రుశేషం లేకుండా చేసుకుని, తన స్థానాన్ని పదిలపరచుకున్నాడు.

## అనటోలియా, సిరియా, ఈజిప్ట్, అస్సిరియా, బాబిలోనియా, పర్షియాల మీద దండయాత్ర

అలెగ్జాండర్ పర్షియా దండయాత్ర క్రీ.పూ. 334 వసంత ఋతువులో ప్రారంభమైంది. 48,000 మంది మాసిడోనియా, గ్రీస్ సైనికులను, 6,100 మందితో కూడిన అశ్వదళాన్ని, 120 నౌకలను సమీకరించి ఆసియాలో ఉన్న 'అనటోలియా' (Anatolia: ఇప్పటి దక్షిణ టర్కీ), సిరియా, 'లెవంట్' (Levant; ఇప్పటి లెబనాన్, జోర్డాన్, ఇజ్రాయిల్ మొదలగు దేశాలు), ఈజిప్ట్, అస్సిరియా, బాబిలోనియా (ఇప్పటి ఇరాక్), పర్షియా, భారత దేశాలను జయించి ఆసియాకు రారాజు కావాలనే తపనతో బయలుదేరాడు. ఆకాలంలో ఈజిప్ట్ మినహా ఇతర ప్రదేశాలన్నీ పర్షియన్ రాజు 'డారియస్-3' (క్రీ.పూ. 380-జూలై 330; పాలన 336-330) స్వాధీనంలోఉన్నాయి. మూడేళ్ళ వ్యవధిలో అలెగ్జాండర్-డారియస్ మధ్య మూడు యుద్ధాలు జరిగాయి.

క్రీ.పూ. 334 మే నెలలో 'ట్రాయ్' (Troy; వాయువ్య అనటోలియాలో ఉంది) సమీపంలో 'గ్రానికస్' నదీ (Granicus River) తీరాన జరిగిన 'గ్రానికస్ యుద్ధం' (The Battle of Granicus) లో అలెగ్జాండర్ డారియస్‌ను ఓడించి 'అనటోలియా'ను స్వాధీనంలోకి తెచ్చుక్కున్నాడు. ఈయుద్ధంలో అలెగ్జాండర్ మొదట అధిక సైన్యాన్ని నష్టపోయి ఓడిపోయేదశలో ఉన్నా చివరకు పైచేయి సాధించి డారియస్‌ను యుద్ధభూమినుంచి పారిపోయేటట్లు చేశాడు.

తరువాత ముందుకుసాగి పర్షియన్-సామ్రాజ్యం నుంచి చిన్న చిన్న సామంత రాజ్యాలను, పట్టణాలను లోబరచుకుకుని క్రీ.పూ. 333 నవంబర్‌లో దక్షిణ 'అనటోలియాలోని' ఇస్సస్' పట్టణం (Issus; ఇప్పటి టర్కీలోని İskenderun నగరానికి సమీపంలోఉంది) లో మరొక్కసారి డారియస్‌తో తలపడ్డాడు. ఈ 'ఇస్సస్ యుద్ధం' లో అధికసైన్యంతో తలపడిన డారియస్ మొదట్లో ఆధిక్యతలో ఉన్నా, క్రమేణా అలెగ్జాండర్ పుంజుకుని చావునుంచి తృటిలో తప్పించుకుని విజృంభించగా పర్షియన్ రాజు మరోసారి యుద్ధభూమి నుంచి పారిపోయాడు. ఈయుద్ధంలో డారియస్ చాలా బలహీనపడి ఒక్క పర్షియా తప్ప మిగతా రాజ్యాలన్నీ అలెగ్జాండర్‌కు పోగొట్టుకున్నాడు.

తదుపరి ఈ మాసిడోనియా రాజు అప్రతిహతంగా ముందుకుసాగి మధ్యధరా సముద్రం (Mediterranian Sea) తీరాన్ని మొత్తం లోబరచుకుని ఈజిప్ట్ సిరియాలను జయించి 'యుఫ్రేట్స్', 'టైగ్రిస్' (Euphrates, Tigris) నదులను దాటి క్రీ.పూ. 331లో పర్షియాచేరి డారియస్‌తో చివరిసారి యుద్ధానికి తలపడ్డాడు. ఈజిప్ట్‌ను జయించిన తరువాత 'పారో' బిరుదును స్వీకరించాడు.

ఈ రెండేళ్ళ వ్యవధిలో డారియస్ 210,000 మంది సైనికులను, 40,0000 మందితో కూడిన అశ్వదళాన్ని సమీకరించి కేవలం 40,000 మంది సైనికులు, 8000 మందితో కూడిన అశ్వదళంగల అలెగ్జాండర్‌తో మరోయుద్ధం చేయటానికి పర్షియాలోని Gaugamel పట్టణం సమీపంలో సమాయత్తమయ్యాడు. క్రీ.పూ. 331 అక్టోబర్ 1న ప్రాంభమైన ఈ 'గౌగమెల్-యుద్ధం' (Gaugamel Battle) యుద్ధంలో భారత విలుకాండ్రు, అశ్వారూఢులైన సైనికులు, ఏనుగులు డారియస్ తరపున ఈయుద్ధంలో పాల్గొని వీరోచితంగా పోరాడారు. వీరి బాణాల తాకిడికి ఒక దశలో గ్రీకుసైన్యం కకావికలమైపోయింది. చివరవరకు వెనుకంజలోఉన్న అలెగ్జాండర్ సైన్యం విజృంభించి పర్షియన్ సైన్యాన్ని చుట్టుముట్టి దునుమాడింది. చివరిసారిగా ఓడిపోయిన కొద్దిపాటి సైన్యంతో డారియస్ తూర్పుదిశలోని ఆఫ్ఘనిస్థాన్ వైపుకు పారిపోతూఉంటే ఆతని సైన్యాధికారులే దారిలో బంధించి హత్యచేశారు. డారియస్-3 మరణంతో 'సైరస్-2' (పాలన క్రీ.పూ. 559-530) క్రీ.పూ. 559లో స్థాపిం చిన 'Achaemenid' రాజవంశం అంతమైంది. ఈమాసిడోనియా రాజు వెంటనే 'పర్షియన్ రాజు' బిరుదును స్వంతం చేసుకున్నాడు.

ఆ తరువాత క్రీ.పూ. 330 ప్రారంభంలో పర్షియా రాజధాని 'ప్రెసోపోలిస్' (Persepolis) ను ముట్టడించి దాయబడిన సంపద నంతటిని దోచుకున్నాడు. అచ్చట 5 నెలలుండి తన సైనికులకు నగరాన్ని దోచుకునే స్వేచ్ఛ ఇచ్చి రాజధానిలో ప్రతిచోటా నిప్పు అంటించాడు. అదే సమయంలో వేలాది ఏళ్ళుగా వర్థిల్లుచున్న పుస్తక బాంఢాగారాన్ని ముట్టడించి, అందులోని గ్రంథాలన్నిటినీ ఒక పర్వతమంత ఎత్తు గుట్టగా పోసి నిప్పంటించి వాటిని పారశీకులకు ఆరాధ్యదైవమైన అగ్నిదేవుడికి ఆహుతిచేశాడు. 150 ఏళ్ళ క్రితం పర్షియారాజు Xerxes I (పాలన క్రీ.పూ. 486-465) గ్రీకు నగరం 'ఏథెన్స్'(Athens) ను అగ్నికి ఆహుతి చేసినందుకు ప్రతీకారంగా అలెగ్జాండర్ ప్రెసోపొలిస్ ను నేల మట్టంచేశాడు.

అదేసమయంలో దొరికనంత పర్షియా సంపదను గ్రీస్, మాసిడోనియాలకు తరలించి, సుశిక్షుతులైన సైనికులను, అశ్వదళాలను రప్పించుకుని, డేరియస్ కుమార్తె Stateira II ను పరిణయమాడి, అలెగ్జాండర్ 'రాజాధిరాజు' (King of Kings) బిరుదు పెట్టుకుని, భారతావనిని కూడా జయించి ఆసియా ఖండ మంతటికి సాటిలేని రాజుగా వెలుగొందాలనే కాంక్షతో ఉత్తర భారతానికి బయలుదేరాడు. మార్గంలో క్రీ.పూ. 329-327లో మధ్య-ఆసియాలో జరిపిన వరుస యుద్ధాలలో ఈతను బాక్ట్రియా (భారతావనిలోనికి చెందిన ఒకప్పటి 'వాహిక ప్రదేశ్')ను జయించి, కొంచెం ఉత్తర దిక్కున ఉన్న పర్షియాకు తూర్పు సరిహద్దులోఉన్న చిన్న రాజ్యం 'సోగ్డియానా' (ఇప్పటి ఉజ్బెకిస్తాన్‌లోని భాగం; సనాతనధర్మం నుంచి వేరుపడి వలసవెళ్ళిన జరాతృష్ట స్థాపించిన పారశీక మతారంభానికి మొదటి మెట్టు) ను స్వాధీనంచేసుకున్నాడు. బాక్ట్రియాను జయించిన వెంటనే (క్రీ.పూ. 327లో) బాక్ట్రియా రాజకుమారి 'రొక్సానా' (Roxana: క్రీ.పూ. 344-316)ను వివాహమాడాడు. ఆతరువాత దక్షిణ ఆఫ్ఘనిస్థాన్‌లోని కాంధహార్‌ను తన ఆధిపత్యంలోకి తెచ్చుకున్నాడు.

{అలెగ్జాండర్-రొక్సానాలకు కలిగిన పుత్రుడు Alexander IV (క్రీ.పూ. ఆగస్ట్ 323-309). ఆతను తండ్రి మరణించిన తరువాత రెండు నెలలకు Alexander IV జన్మించినా నాయనమ్మ 'ఒలింపియస్'(తల్లి) ఈబాలుడిని మాసిడోనియా-గ్రీస్ రాజ్యానికి రాజుగా చేసి ఆమె రాజప్రతినిధిగా కార్యకలాపాలు నిర్వహించింది. ఇది నచ్చని ఒక అలెగ్జాండర్ సైన్యాధికారి కుమారుడు Cassander ఈఇరువురిని క్రీ.పూ. 316లో హత్య జేసి, Alexander IV న్ని కీ.పూ. 309లో చంపించి రాజ్యాధికారాన్ని పొందాడు.}

## భారతావనిలో అలెగ్జాండర్ ప్రవేశం

కాంధహార్ ను జయించి దక్షిణ ముఖంగా పయనించి క్రీ.పూ. 327 ప్రారంభంలో వాయువ్య భారతావనిని లో ప్రవేశించి 'తక్షశిల' (ఇప్పటి పాకిస్తాన్‌లోని Attock సమీపంలో ఉన్న Taxila) రాజ్యంమీద కన్నువేసి రాజు'అంభి'ని తనకు లొంగిపొమ్మని సందేశం పంపిం చాడు. ఈరాజ్యం సింధూనది నుండి '**వితాస్త**' (ఇప్పటి Jhelum; గ్రీకులకు Hydaspes) నది వరకు విస్తరించి ఉంది. ఆకాలంలో తక్షశిల రాజు'అంభి'కి పంజాబు రాజ్యపు పరిపాలకుడు 'పురుషోత్తముడి' తో శతృత్వం ఉండేది. అలెగ్జాండర్‌ను ఉపయోగించుకుని పురుషోత్తముడిని దెబ్బతీయాలనే ఉద్దేశ్యంతో **(ఇటువంటి దురాలోచనల వల్లనే తరువాత కాలంలో మహమ్మదీయులు, బ్రిటిష్ వారు భారతదేశం వచ్చి వందలాది ఏళ్ళు మనవారిని పాలించగలిగారు)** తనకు మాసిడోనియా రాజుకంటే పెద్దసైన్యం ఉన్నా అంభి అలెగ్జాండర్ మార్గాన్ని సుగమం చేయ సంకల్పించాడు. ఇదే గాక, అంభి మనస్సులో మరో బలవత్తరమైన కారణముంది.

ఈ తక్షశిలా నగరాన్ని రామాయణకాలం (క్రీ.పూ. 4000-3500) లో శ్రీరాముడి సోదరుడు భరతుడి భార్య 'మాండవి'

(జనకుడి తమ్ముడు 'కుశధ్వజుడు' కుమార్తె)కి జన్మించిన పుత్రుడు '**తక్ష**' పేరుతో ఈ నగరాన్ని స్థాపించడం జరిగిందని భారత చారిత్రకుల పరిశోధనలు ధృవీకరించాయి. ఈ తక్షుడి పేరుమీద జగత్ ప్రసిద్ధి గాంచిన అతి పురాతన తక్షశిలా విశ్వవిద్యాలయాన్ని కూడా స్థాపించటం జరిగింది. (కౌముదిలో ఫిబ్రవరి 2012 సంచికలో వచ్చిన నా వ్యాసాన్ని చదవండి).

క్రీ.పూ. 3100 ప్రాంతంలో అర్జునుడి మనుమడు, అభిమన్యుడి పుత్రుడు '**పరీక్షత్తు**' తక్షశిలలో సింహాసనాన్ని అధిష్టించాడని మహాభారతం ఉటంకించింది. పరీక్షత్తుని పుత్రుడు '**జనమేజయుడు**' కొన్నాళ్ళు ఇచ్చట రాజసభను నడిపాడు. ఆసమయంలోనే '**వైశంపాయన**' మహర్షి ఆయనకు మహాభారతయుద్ధాన్ని వర్ణించాడు కూడా. ఆధునిక కాలంలో 'తక్షిల' (Takshasila: Taxila) అనబడే ఈతక్షశిల ప్రస్తుతం పాకిస్తాన్ లోని 'ఇస్లామాబాద్' కు 30 కి.మీ. (19 మైళ్ళు) దూరంలో ఉన్న ఒక చిన్న పట్టణం. ఇంత ఘన చరిత్ర గల పట్టణం ఈరోజున భారతదేశం లేకపోవటం దురదృష్టకరం.

భారత నాగరికతకు వేలాది ఏళ్ళు ఆలవాలమైన తక్షశిలారాజ్యం క్రూరత్వానికి ప్రతీక అయిన అలెగ్జాండర్ చేతిలో విధ్వంసం అయి స్మశాన వాటికగా మారకుండా చేయాలనే సదుద్దేశ్యంతో 'అంభి' ఈగ్రీకు వీరుడిని స్వాగతించి, ఆదరించి, సంపదతో కూడిన కానుకలను సమర్పించుకుని, కప్పం ఏర్పాటుచేసుకుని సంధి కుదుర్చుకునాడు. ఈవిధంగా సునాయాసంగా తక్షశిలారాజ్యాన్ని జయించి, దానికి సామంత రాజుగా అంభిని నియమించాడు.

వెంటనే అలెగ్జాండర్ పొరుగు రాజులకు కబురు పంపి తనకు దాసోహం అయి, కప్పం కట్టాలని ఆదేశించటంతో కొందరు చిన్నా, చితక రాజ్యాల పాలకులు భయపడి ఆతని ఆజ్ఞను పాలించారు. ఈగ్రీకువీరుని ఆజ్ఞను పంజాబును ఏలే పురుషోత్తముడు లెక్క చేయలేదు. ఇక లాభం లేదనుకుని పురుషోత్తముడికి పాఠం చెప్పి పంజాబు రాజ్యాన్ని స్వంతం చేసుకోవాలనే కృతనిశ్చయంతో క్రీ.పూ. 326 అక్టోబర్ నెలలో ముందుకు సాగాడు. ఈదశలో పంజాబు తరువాత విశాలమైన మగధ సామ్రాజ్యన్నికూడా జయించి ఉత్తర భారతావనిని కూడా గ్రీకు-మాసిడోనియా సామ్రాజ్యంతో కలిపి తాను తిరుగులేని ప్రపంచ చక్రవర్తిగా వెలుగొందాలనే కాంక్ష బలీయంగా నాటుకుంది.



**అలెగ్జాండర్ తండ్రి ఫిలిప్-2**

**(క్రీ.పూ. 382-336)**



**అలెగ్జాండర్-తల్లి 'ఒలిం-పియస్'**

**(క్రీ.పూ. 375-316)**



**అలెగ్జాండర్ -3**

**(క్రీ.పూ. 356-323)**




క్రీ.పూ. 336లో పిలిప్-2 మరణించినప్పుడు గ్రీస్ ద్వీపకల్పం (Peninsula)కు వాయువ్య (north-west)దిక్కున ఉన్న మాసిడోన్ రాజ్య పటం (నారింజరంగు: orange)




క్రీ.పూ. 334-326 వరకు అలెగ్జాండర్ అనటోలియా, సిరియా, ఈజిప్ట్, అస్సిరియా, బాబిలోనియా, పర్షియా, బ్యాక్ట్రియా, సోగ్డియానా లను జయించి భారతావనిలోని' వితాస్త' (ఇప్పటి **Jhelum**; గ్రీకులకు **Hydaspes**) నదిని క్రీ.పూ. 326లో దాటే వరకు అనుసరించిన దండయాత్ర యుద్ధ మార్గం (క్రీ.పూ. 334 మే నెలలో 'గ్రానికస్ యుద్ధం'; 333 నవంబర్‌లో 'ఇస్సస్ యుద్ధం'; క్రీ.పూ. 331 అక్టోబర్ లో 'గౌగమెల్-యుద్ధం').

# వ్యాస కౌముది

**మనభారతం** **డా.వల్లూరుపల్లి శివాజీరావు**

**50**

ఈ భూమండలంలో అద్వితీయమైన,అసమానమైన సంపద, నాగరికత, సంస్కృతి, జ్ఞాన, విజ్ఞాన ప్రతిభలతో వేలాది సంవత్సరాలు(బ్రిటన్ మనదేశాన్ని కబళించడం మొదలు పెట్టిన 1757 వరకూ) తులతూగిన మన భారతదేశపు ఔన్నత్య చరిత్రగురించి నేను వ్రాసిన "ది గ్లోబల్ ఇండియా" అనే పేరుతో ఉన్న పుస్తకం జూలై 2009లో ఇండియాలో ప్రచురించబడింది. ఈ పుస్తకం అందరికీ అందుబాటులో ఉండదని భావించి అందులో పొందుపరిచిన కొన్ని ముఖ్యాంశాలని తెనుగులోకి అనువాదం చేసి 'కౌముది' మాసపత్రిక ద్వారా మీకు అందిస్తున్నాను.

ధారావాహికంగా వచ్చే ఈ ఉపాఖ్యానాలని మీరు చదివి, మీ పిల్లలకుకూడా తెలియచెప్పమని నా విన్నపం. ఈ విధంగా ఘనమైన మన భారతదేశ చరిత్ర భావితరాలకు కూడా చేరుతుందని నా చిన్న ఆశ..!!




## ప్రాపంచీకరణమైన భారత నాగరికత, సంస్కృతి, భాష, మతం, ఆధ్యాత్మికత, తత్త్వజ్ఞానం

## గ్రీస్-3

## అలెగ్జాండర్ భారత దండయాత్ర (2)

### పంజాబు రాజు 'పురుషోత్తముడు'

ఉమ్మడి పంజాబు లోని 'వితాస్త' (Vitāsta: ఇప్పటి Jhelum) 'అశిక్ని' (Asikni: ఇప్పటి Chenab) నదుల మధ్య ఉన్న భూభాగానికి రాజైన 'పురుషోత్తముడు' (గ్రీకులకు Porus) ప్రాచీన 'పురు' (పురూరవ) వంశస్థుడని ప్రతీతి. ఎంతో ఘన చరిత్ర కలిగి, గంభీరుడు, దీర్ఘ కాయుడు, నిర్భయుడు, నిగర్వి అయిన ఈపంజాబు (పశ్చిమ పంజాబు: ఇప్పటి పాకిస్తాన్‌లోని పంజాబు రాష్ట్రం) రాజు సుడిగాలిలా దూసుకువచ్చే అలెగ్జాండర్ కంటే పెద్దసైన్యాన్ని సమీకరించాడు. లొంగిపొమ్మని అలెగ్జాండర్ పంపిన సందేశాన్ని తృణీకరించి పురుషోత్త ముడు తన రాజ్యం సరిహద్దులో ఉన్న 'వితాస్త' నదీ తీరం వద్ద ప్రత్యర్థితో యుద్ధం చేయటానికి సంకల్పించాడు. క్రీ.పూ. 326

వర్షాకాలంలో వచ్చే వర్షాలవల్ల వితాస్త నది ఆవలి వైపున ఉన్న గ్రీకు-మాసిడోనియా సైన్యానికి నదిని దాటటం అసాధ్యమని భావించాడు ఈ పంజాబు మహారాజు. పురుషోత్తముడు-అలెగ్జాండర్ మధ్య జరిగిన యుద్ధంలో గ్రీకు చరిత్రకారులు వ్రాసుకున్న కథనాల ప్రకారం 'అలెగ్జాండర్' విజేత అని ప్రకటించుకున్నారు. ఈకథనాలనే 2,000 ఏళ్ళతరువాత ఆంగ్లేయులు ప్రపంచమతటా వ్యాప్తిచేశారు. కాని భారత చరిత్రకారులు మాత్రం దీనిని భారతదేశ చరిత్రలో ఒక సామాన్య యుద్ధయాత్రగానే వర్ణించి, ఇందులో అలెగ్జాండర్ నిస్సందేహంగా తన జీవితంలో మొట్ట మొదటిసారి ఓటమిని మూటగట్టుకుని గృహోన్ముఖుడైనాడని స్థిరీకరించారు.

## గ్రీకు కథనం

గ్రీకు కథనాల ప్రకారం తన ప్రత్యర్థి పురుషోత్తముడిని కలవరపెట్టటానికి అలెగ్జాండర్ ఒక వ్యూహం పన్నాడు. అది వితాస్త నదీ తీరంలో అక్కడక్కడా తన అశ్వదళంలో యుద్ధపు అరుపులు, ధ్వనులు, చప్పుళ్ళను సృష్టించి పంజాబుసైన్యంలోకలవరంకలిగించటం. వీటికి పురుషోత్తముడు మొదట స్పందించినా ఆతరువాత అలెగ్జాండర్ వ్యూహాన్ని తెలుసుకుని, చివరకు వాటికి స్పందించలేదు.

ఈవ్యూహం ఫలించకపోవటంతో అలెగ్జాండర్ తన సైన్యాన్ని మూడు భాగాలుగా విభజించాడు. ఒకభాగం ఉన్నచోటనే ఉండి పురుషోత్తముడి సైన్యం ఆదమరచి ఉన్నసమయంలో దెబ్బతీయాలి. మరొకభాగం వితాస్త నదిని దాటి పంజాబ్ రాజ్యంలోని ఆవలితీరం చేరాలి. ఈరెండు దళాలకు తగిన ఆదేశాలనిచ్చి 15,000 మంది సైనికులు, 5,500 అశ్వాలతోకూడిన మూడవ భాగానికి అలెగ్జాండర్ తానే నాయకత్వం వహించి నదీతీరాన్ని మరొకచోట దాటి యుద్ధం చేయటానికి బయలుదేరాడు.

దీనిని తెలుసుకున్న పంజాబు రాజు 2,000 అశ్వాలతో కూడిన అశ్వదళాన్ని తన కుమారుని నాయకత్వంలో మాసిడోనియన్ సైన్యా న్ని ఎదుర్కోటానికి పంపించాడు. వీరు నదిని దాటుతున్న అలెగ్జాండర్ సైనికులను నదిలోనే నిలువరించి వెనుకకు పారిపోయేటట్లు చేశారు. కాని కొద్దిరోజుల తరువాత గ్రీకుసైనికులు అతికష్టంమీద తన సైన్యాన్ని నదిని దాటించి అలెగ్జాండర్ పంజాబు సైనికులతో యుద్ధానికి తలపడ్డాడు. అదే సమయంలో వచ్చిన కుంభవృష్టిలో పంజాబు రధాలు బురదలో చిక్కుకుని వేగంగా కదలలేని కారణంగా అలెగ్జాండర్ ఆధ్వర్యంలో ఉన్న గ్రీకు సైన్యాన్ని పంజాబు సైనికులు నిలువరించలేకపోయారు. ఫలితంగా పంజాబు రాకుమారుడు హతుడయ్యాడు.

అనుకోని విజయాన్ని చవిచూసిన అలెగ్జాండర్ పురుషోత్తముడిని ఎదుర్కోటానికి ముందుకుసాగాడు. అప్పుడు పురుషోత్తముడు తన సైన్యంలోని అత్యధికభాగాన్ని తనవెంట తీసుకుని అలెగ్జాండర్‌పైకి యుద్ధానికి బయలుదేరాడు. మిగతా సైన్యాన్ని వేరొకచోట నదిని దాటే గ్రీకు సైనికులను ఎదురించటానికి నియమించాడు.

పంజాబు సైన్యంలో ఎదురుభాగమంతా గజదళంతో నిండి ఉంది. ఏనుగులు ముందుంటే అశ్వాలు వాటిపైకి లంఘించలేవు, వాటిధాటిని తట్టుకోలేవు. దీనిని గమనించి అలెగ్జాండర్ తనసైన్యంలో కొంత అశ్వదళాన్ని వెనుక దాచి, మిగతా బలంతో ప్రత్యర్థిపై తలపడ్డాడు. కొంతసేపు సాగిన యుద్ధంలో పురుషోత్తముడిది పైచేయిగా ఉన్నసమయంలో, దాగియున్న అలెగ్జాండర్ అశ్వదళం అకస్మాత్తుగా పంజాబు సైన్యం వెనుకవైపునుంచి దెబ్బకొట్టటాటనికి ప్రయత్నించింది. ఈహఠాత్పరిణామంతో కలవరపడిన పంజాబు సైన్యం అలెగ్జాండర్ సైన్యాన్ని నిలువరించలేకపోయింది. ఫలితంగా గ్రీకువీరులు పంజాబు సైనికులను చుట్టుముట్టి, క్షతగాత్రుడైన పురుషోత్తముడిని బంధించి, అలెగ్జాఅండర్ ముందు నిలబెట్టారు.

యుద్ధం ఒకదశలో పురుషోత్తముడు ఒక అత్యంత భారీ ఏనుగుమీదనుంచి యుద్ధంచేస్తున్నప్పుడు పురుషోత్తముడు తన బల్లాన్ని అలెగ్జాండర్ గుర్రమీద విసరగా అదినేలకొరిగినప్పుడు నిరాయుధుడై ఎదురుగా ఉన్న అలెగ్జాండర్‌ను సంహరించే సమయంలో ఒక బాణం వచ్చి గ్రీకు వీరుని ఛాతీలో గ్రుచ్చుకుని నేలకొరిగి పురుషోత్తముడి కరవాలపు చావుదెబ్బను తప్పించుకున్నాడు. అలెగ్జాండర్ మరణించాడని భావించి పంజాబు రాజు ముందుకుసాగాడు. అప్పుడే వచ్చిన గ్రీకు సైనికులు గాయపడిన తమనాయకుడిని రక్షించి దూరంగా తీసుకు వెళ్ళారు. అలా ప్రాణం దక్కించుకున్న అలెగ్జాండర్ ముందు బందీ అయిన పురుషోత్తముడు నిలబడటం జరిగింది.

క్రూరత్వానికి మారుపేరయిన ఈ గ్రీకురాజు పంజాబు రాజుని చూసి ఇలా అడిగాడు: "నిన్ను ఎలా ఆదరించమటావు?" నిర్భయు డైన  భారతీయ రాజు "ఒక రాజుకు తగినట్లుగా" అని బదులిచాచ్చాడు. మరల వెంటనే ఇలా అన్నాడు: "నేను నీక్షమను అర్థించటం లేదు. నేను నీ సార్వభౌమాధికారంలోని భూభాగాన్ని కోరటంలేదు; నేను ధర్మాన్ని మాత్రమే అనుసరిస్తాను. దీనిని గురించి శ్రీకృష్ణ భగ వానుడు అర్జునుడికి 'ప్రతిమనిషి తన ధర్మం ప్రకారమే జీవించాలి' అని ఉపదేశించాడు. ఒక క్షత్రియుడుగా నేను యుద్ధం చేసి, దాని పర్యావ సానాలు స్వీకరించాలి." వెనువెంటనే పురుషోత్తముడు అలెగ్జాండర్‌ను ఇలా ప్రశ్నించాడు: "వివేకవంతులు తనకు లేని, అవసరమైన ఆహారం, నీరును దోచుకోడానికి మాత్రమే మరొకరిమీద దండెత్తుతారు....ఇవి కారణం కాకపోతే నీవు ఇంతదూరం ప్రయాణించి ఈ భారత భూభాగానికి ఎందుకువచ్చి యుద్ధం చేస్తున్నావు?.......సంపద, భుక్తాల విషయాలలో నీకంటే నాకు ఎక్కువ ఉంటే, నీకు కొంత ఇవ్వటానికి సిద్ధంగాఉన్నాను. అలాగే నాకంటే అదృష్టం నీకు ఎక్కువ వరిస్తే నీకు ఒదిగి ఉండటంలో నాకు లేశమాత్రమైనా సందేహం ఉండదు."

నిరుత్తరుడై వెంటనే బదులీయని అలెగ్జాండర్ కొంత సేపటికి తేరుకుని తన సహజ పొగరుబోతుతనంతో ఇలా జవాబిచ్చాడు: " నీతో యుద్ధం చేసి, నిన్ను ఓడించి నాకు బలవంతంగా ఒదిగి ఉండేటట్లుగా చేసినప్పుడే నాకు సంతృప్తి కలుగుతుంది. గెలుపే నాలక్ష్యం, ఇంకేమీకాదు."

కాని యదార్థానికి కొన్ని గ్రీకు కథనాల ప్రకారం ఈపోరాటంలో పురుషోత్తముడిదే గెలుపు అని వ్యాఖ్యానించాయి కూడా. గ్రీకు చరిత్రకారుడు ‘ Lucius Mastrius Plutarch‘ (క్రీ.శ. 46-120) ఇలా వ్రాశాడు: "అలెగ్జాండర్ జరిపిన ఈ ఆఖరి పోరాటంలో ‘పోరస్‘ గ్రీకు-మాసిడోనియా సైనికులలో అధైర్యాన్ని కలిగించి, వారి పురోగతిని నిలువరించాడు. .....ఇకముందుకు సాగలేని అలెగ్జాండర్ ‘పోరస్‘ను తన సామ్రాజ్యానికి సామంతరాజుగా తన రాజ్యాన్ని పాలిచుకోమని కోరుతూ తాను అంతవరకు జయించిన చిన్న చిన్న స్వతంత్ర గిరిజన ప్రాంతాలను ప్రాతాలను ఆయనకు స్వాధీనం చేశాడు.......చివరకు అలెగ్జాండర్‌తో జరిగిన ఈయుద్ధంలో పురుషోత్త ముడి రాజ్యం వైశాల్యం రెట్టింపయింది, బంగారం నిలువ చాలా పెరిగింది."

## భారతీయ కథనం

భారత చరిత్రకారుల కథనాల ప్రకారం ఈయుద్ధంలో బాగా గాయపడిన అలెగ్జాండర్ పురుషోత్తముడి చేతిలో ఓడిపోయి, సంధిచేసుకుని, తన ప్రాణంతో తనసైనికుల ప్రాణాలను కాపాడుకున్నాడు. భారతావనిమీద దండెత్తి, ఓడిపోయిన అలెగ్జాండర్ తిరుగు ప్రయాణంలో తన స్నేహితులతో అన్నాడు: "వాళ్ళు నన్ను అన్ని వైపులా చుట్టుముట్టి నామీద పడ్డారు. నా భుజాన్ని గాయపరచారు....నాకాలిమీద దెబ్బకొట్టారు, నా ఛాతీమీద బాణంవేసి నాటారు. నామెడమీద దబ్బుమని పెద్ద దెబ్బవేశారు.".

అలెగ్జాండర్ జీవితం, సాహసాల గురించి వ్రాసిన గ్రంథం'The Life and Exploits of Alexander' లో భారత చరిత్ర కారుడు 'E.A.S. Badge' (బడ్జె) పురుషోత్తముడు-అలెగ్జాండర్ మధ్య జరిగిన యుద్ధాన్ని ఇలా వర్ణించాడు: "వితాస్త నదీ తీరాన జరిగిన యుద్ధంలో అలెగ్జాండర్ సైన్యంలో అత్యధిక భాగమే నశించింది. ఇంకా ముదుకు వెళ్తే తనకు సర్వనాశనం తప్పదనే భయం తన జీవితంలో మొట్టమొదటిసారి కలిగింది. వెంటనే 'పోరస్'ను యుద్ధాన్ని నిలిపుచేయుమని అర్థించాడు. ఊన్నతమైన భారత సాంప్ర దాయాలను అనుసరించే పురుషోత్తముడు యుద్ధాన్ని నిలిపివేసి తనకు దాసోహమైన సైనికులను చంపక విడిచిపెట్టాడు. వెనువెంటనే ఈ భారతీయ-గ్రీకు రాజులు సంధి ఒడంబడిక చేసుకుని, దాని ప్రకారం అలెగ్జాండర్ తాను అంతకు ముందు జయిచిన ప్రదేశాలు, చిన్న చిన్న రాజ్యాలను పురుషోత్తముడి స్వాధీనం చేశాడు."

Badge ఇంకా ఇలా వ్రాశాడు: "విచారగ్రస్థుడైన అలెగ్జాండర్ సైనికులు తమ స్నేహితులు, తమ దేశీయుల మరణాల గురించి అమితంగా దుఖిస్తూ, తమ ఆయుధాలను క్రింద పడవేసి పురుషోత్తముడికి లొంగిపోవాలనే ఆకాంక్షను వెలిబుచ్చారు. అప్పుడు అలెగ్జాండర్ పంజాబు రాజును ఇలా వేడుకున్నాడు: 'పురుషోత్తమా! నన్ను క్షమించు....నీశౌర్యం, బలం తెలుసుకున్నాను... ఇక ఈ అవమానాన్ని, బాధలను భరించలేను. అతిబరువైన హృదయంతో నాజీవితాన్ని అంతమొందించదలచుకున్నాను......నా శేష సైనికులు నాలాగా సర్వనాశనం కాకూడదు. వారిని మృత్యు కోరలలోకి పంపిన దుర్మారుడను నేను......ఒక రాజుకు తనసైనికులను మృత్యు గుహలోకి పంపించటం తగిన పని కాదు. నీవు సంధికి అంగీకరించి మాకు ప్రాణ భిక్ష ప్రసాదించు.'"

ఇలా అంతవరకు అనేక సంవత్సరాలు ఎంతో వీరత్వం ప్రదర్శించిన ఈగ్రీకు-మాసిడోనియా రాజు భారతీయరాజు నుంచి ప్రాణాలు దక్కిచుకున్నాడు. ఈ రెండు విభిన్న కథనాలలోనూ పురుషోత్తముడే అని ధృవపడింది. బలహీనుడయి, తప్పు తెలుసుకున్న అలెగ్జాండర్ మొదట అనుకున్నట్లుగా ముందుకుసాగి పురుషోత్తముడికంటే అతి శక్తువంతులైన, విశాలమయిన మగధ సామ్రాజ్యాన్ని ఏలే నంద రాజులమీద దండెత్త సాహసించలేకపోయాడు. కాని కొంచెం ముందుకు వెళ్ళి 'అశిక్ని'( చీనాబ్: Chenab), 'పరుష్ని'(రావి: Rāvi) నదులను దాటి ఇప్పటి పాకిస్థాన్-భారత సరిహద్దు దాటి ఇప్పటి 'అమృతసర్'వరకు వెళ్ళి చిన్న చిన్న రాజ్యాలను జయించాడు. అప్పటికే 2,700 కి.మీ. (1,700 మైళ్ళు) ప్రయాణించి వరుసగా 8 సంవత్సరాలు వరుస యుద్ధాలతో విసిగి అలసి పోయిన మరణించగా మిగిలిన సైనికులు ఇంకా ముందుకువెళ్ళి వీరత్వంలో ఎదురులేని మగధసైన్యంతో తలపడి ప్రాణాలు పోగొట్టుకోవటానికి ఇష్టపడక తిరుగు బావుటా ఎగురవేశారు. మూడు రోజులపాటు అలెగ్జాండర్ అనేక విధాలుగా బ్రతిమాలినా, బహుమతులు, ప్రేరకాల ఆశపెట్టినా సైనికులు లొంగలేదు. ఒకదశలో వారు తమనాయకుడినే హత్యచేయ సంకల్పించారు. ఇది తెలుసుకున్న అలెగ్జాండర్ తిరోగమనం చేపట్టాడు. ఒక వేళ ముందుకు వెళ్తే, తన సైనికులచేతిలోగాని, మగధరాజుల చేతిలోగాని హతుడయ్యేవాడు. ఇదే జరిగిఉంటే ఈనాడు పశ్చిమ దేశీయులు అలెగ్జాండర్ ఘనకీర్తిని ఇంతఘనంగా, గొప్పగా ప్రకటించుకునేవారు కాదేమో!!

## అలెగ్జాండర్ తిరోగమనం

ఈ గ్రీకు వీరుని తిరుగు ప్రయాణం క్రీ.పూ. 325 డిశంబర్‌లో మొదలయింది. కొద్ది వారాల తరువాత వాయువ్య భారతావనిలో 'మల్లి-జాట్ (Malli Jats; ఇప్పటి పాకిస్తాన్ లోని'ముల్టాన్': Multan ప్రాంతీయులు) వీరులతో జరిగిన చిన్నపాటి యుద్ధంలో ఒక మల్లి వీరుడు వదలిన బాణం అలెగ్జాండర్ ఛాతీలో ఎంత బలంగా గ్రుచ్చుకుందంటే ఆతని ఊపిరితిత్తులకు రంధ్రం చేసింది. తమ రాజు

నేలకొరగటం చూసిన సైనికులు అచ్చటి పట్టణ ప్రజలను ఊచకోతకోశారు. ఎలాగో బ్రతికి బయటపడ్డ అలెగ్జాండర్ ఈ అనుభవాన్ని చవిసూసిన తరువాత భయంకరమైన, మహాబలవంతులైన మగధసైన్యంతో పోరుపెట్టుకోకపోవటమే ఎంతో సముచితమైన నిర్ణయమని భావించి సంతృప్తి చెందాడు.

తరువాత సింధూ నదిని దాటి ఉధృత ప్రవాహాన్ని అతికష్టంమీద దాటి, కుంభవృష్టిలను తట్టుకుని అష్టకష్టాలు పడుతూ నది ఆవలి వైపున స్థావర మేర్పరచుకున్నారు. అచ్చట అలెగ్జాండర్ తన సైన్యాన్ని రెండుగా విభజించాడు. ఒక భాగపు సైనికులు భాగానికి తన సేనానాయకుడు 'Neacharus' (క్రీ.పూ. 300-360) నాయకత్వంలో పశ్చిమ సముద్ర (అరేబియన్ సముద్రం) మార్గాన ప్రయాణించి పర్షియన్ గల్ఫ్ (Persian Gulf) చేరారు. మిగతా సైనికులు అలెగ్జాండర్ వెంట భూమార్గాన మొదట దక్షిణ, తరువాత పడమర దిక్కుగా ప్రయాణించి 'గెడ్రోసియన్ ఎడారిని ' (Gedrosian Desert; ఇప్పటి దక్షిణ పర్షియాకు సమీపంలోఉన్న పాకిస్తాన్‌లోని అతి నిర్మానుష్య మైన, ఉప్పు కయ్యలతో నిండిన Makran Desrt) దాటి ప్రాణాలు బిగబెట్టుకుని అతికష్టంమీద పర్షియాలో ప్రవేశించారు. 40,000 మంది పైచిలుకు సుశిక్షితులైన సైనికులతో బయలుదేరిన ఈగ్రీకు వీరుడు చావును అనేకసార్లు తృటిలో తప్పించుకుని చివరకు కేవలం 15,000 మందితో మాత్రమే తిరిగి చేరాడు పర్షియాకు అచ్చటనుండి బయలుదేరిన 9 ఏళ్ళ తరువాత.

సముద్రమార్గాన ప్రయాణించినవారిలో బ్రతికి బట్టకట్టినవారు క్రీ.పూ. 325 సెప్టెంబర్‌లో పశ్చిమ సముద్రం దాటారు. బ్రతికి బయటపడ్డ ఈసైనికులు ఓటమి అవమానభారాన్ని, తీవ్రతరమైన గాయాలను, అంగవైకల్యాలను తట్టుకోలేక కొందరు ఆత్మహత్య చేసుకున్నారు. మిగిలినవారు అల్పాయుష్కులయ్యారు.

ఇంత శ్రమపడి భారతావనిమీద దండెత్తి వేలాది గ్రీకు-మాసిడోనియా వీరుల చావుకు కారణమైన అలెగ్జాండర్ చివరకు ఏమి సాధించాడు? **జవాబు: శూన్యం.** ఈ జ్ఞానం భారత తత్వంతో ప్రభావితుడైన తన గురువు 'అరిస్టాటిల్ 'ఉపదేశాలు, బోధనలు ఈతని చెవికెక్కలేదా? క్రౌర్యం, పొగరు బోతుతనంతో నిండిన ఈ గ్రీకువీరుడి అత్యాశ, దురాశ, అహంకారంతో గుడ్డివాడయ్యాడా అనేది చరిత్రకారులలో ఈనాటికీ తొలగని సందేహం!!!

## అలెగ్జాండర్ మరణం

తన సైనికులచేత అమితంగా ద్వేషించబడిన, ఆకాలపు చరిత్రకారులచేత భయంకరమైన రాక్షసుడుగా చిత్రించబడిన, తెలివికంటె అదృష్టం అధికంగా వరించబడిన ఈమాసిడోనియన్ రాజు అలెగ్జాండర్ క్రీ.పూ. 323 జూన్ 10వ తేదీన మధ్యాహ్నం మృత్యువాత పడ్డాడు. మల్లి వీరుడు బాణంతో చేసిన గాయంతో శారీరకంగా బలహీనుడయిన క్రీ.పూ. 356 సెప్టెంబర్ 20న జన్మించిన ఈతను తన 32 సంవత్స రాల 8 నెలల వయస్సులో మరణించాడు. మరణం ఇప్పటి ఇరాక్‌లోని 'బాబిలాన్' (Babylon)నగరంలోని రాజగృహంలో జూన్ 9 రాత్రి జరిగిన బ్రహ్మాండమైన విందులో అమితంగా తిని, త్రాగి మరుసటి రోజు విపరీతమైన కడుపు నెప్పితో తనువు చాలించాడు.

## పురుషోత్తముడి హత్య

పంజాబు తిరిగి వెళ్ళేటప్పుడు అలెగ్జాండర్ తన నమ్మకమైన మిత్రుడు 'యుడెమోస్' (Eudemos)ను పురుషోత్తముడి రాజ్యానికి రాయ భారిగా నియమించాడు. ఈతను 6 సంవత్సరాల తరువాత క్రీ.పూ. 317లో నయవంచనతో పురుషోత్తముడిని

రహస్యంగా హత్యచేసి తన స్నేహితుడి పరాజయానికి ప్రతీకారం తీర్చుకున్నాడు. ఈ యుడెమస్ మరొక మాసిడొనియన్ సైన్యాధికారి 'యుమెన్స్' (Eumenas)తో కలిసి మాసిడోనియా పారిపోయాడు. అలెగ్జాండర్ ను అమితంగా ద్వేషించిన 'యుమెన్స్' చివరకు అలెగ్జాండర్ సవతి మేనల్లుడు

'అలెగ్జాండర్-5' (Alexander V: అలెగ్జాండర్-3 సవతి చెల్లెలు Thessalonica కుమారుడు)కు సైన్యాధ్యక్షుడయ్యాడు.

పురుషోత్తముడి తరువాత పంజాబురాజ్యం వెనువెంటనే చాణక్యుని శిష్యుడు, తక్షశిలా విశ్వవిద్యాలయపు విద్యార్థి, మౌర్య రాజ వంశ స్థాపకుడు, 'చంద్రగుప్త మౌర్య' (క్రీ.పూ. 340-298) ఆక్రమించి తన ఆధీనలోకితెచ్చుకున్నాడు.




**తక్షశిల నుంచి పురుషోత్తముడి పంజాబు రాజ్యం మీద దండయాత్రకు అలెగ్జాండర్ అనుసరించిన భూమార్గం.**

**నదులు : పురాతన; ప్రస్తుత, గ్రీకు పేర్లు**

(**'వితాస్త': ఇప్పటి Jhelum, *Greek*: *Hydaspes*; 'అశిక్ని': ఇప్పటి Chenab, *Greek*: *Acesines*;**

**'విపాస': ఇప్పటి Beas, *Greek*: *Hyphasis*; 'రావి': ఇప్పటి Beas, *Greek*: *Hydroatis***

**'సుతుద్రి':ఇప్పటి Sutlej, *Greek*: *Hesudrus*; సింధు: ఇప్పటి Indus**)

# వ్యాస కౌముది



## మనభారతం

డా.వల్లూరుపల్లి శివాజీరావు

## 51

ఈ భూమండలంలో అద్వితీయమైన,అసమానమైన సంపద, నాగరికత, సంస్కృతి, జ్ఞాన, విజ్ఞాన ప్రతిభలతో వేలాది సంవత్సరాలు(బ్రిటన్ మనదేశాన్ని కబళించడం మొదలు పెట్టిన 1757 వరకూ) తులతూగిన మన భారతదేశపు ఔన్నత్య చరిత్రగురించి నేను వ్రాసిన "ది గ్లోబల్ ఇండియా" అనే పేరుతో ఉన్న పుస్తకం జూలై 2009లో ఇండియాలో ప్రచురించబడింది. ఈ పుస్తకం అందరికీ అందుబాటులో ఉండదని భావించి అందులో పొందుపరిచిన కొన్ని ముఖ్యాంశాలని తెనుగులోకి అనువాదం చేసి 'కౌముది' మాసపత్రిక ద్వారా మీకు అందిస్తున్నాను.

ధారావాహికంగా వచ్చే ఈ ఉపాఖ్యానాలని మీరు చదివి, మీ పిల్లలకుకూడా తెలియచెప్పమని నా విన్నపం. ఈ విధంగా ఘనమైన మన భారతదేశ చరిత్ర భావితరాలకు కూడా చేరుతుందని నా చిన్న ఆశ..!!




## ప్రాపంచీకరణమైన భారత నాగరికత, సంస్కృతి, భాష, మతం, ఆధ్యాత్మికత, తత్త్వజ్ఞానం

## అమెరికా ఖండం-1

మానవ చరిత్రలో అనేక విషయాలు అపోహలు, దురభిప్రాయాలు, తప్పులతడకల సముదాయమే. కాని ఇది వ్రాసిన (పశ్చిమ)చరిత్రకారులు, జరిపిన పరిశోధనలనుబట్టి ఉంటుంది. అమెరికా ఖండపు చరిత్రను పరిశీలిస్తే ఈవిమర్శ నూటికి నూరుపాళ్ళూ నిజమనిపిస్తుంది. ఇది ముఖ్యంగా రెండు పదాలలో ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. వీటిల్లో మొదటి పదం పశ్చిమ దేశీయులు తరచుగావాడే పదం'క్రొత్త ప్రపంచం' (New World); రెండవది ఈఖండంలో నివసించే ప్రజల పేరు 'ఇండియన్స్' (Indians).

జన్మరీత్యా ఇటలీ దేశస్థుడైన పోర్చుగీస్-స్పానిష్ సాగరాన్వేషకుడు, నావికుడు అయిన 'క్రిస్టోఫర్ కొలంబస్'(Christopher Columbus: 1451-1506) క్రీ.శ. 1492, అక్టోబర్ 12వ తేదీన తెల్లవారు ఝాము 2గంటలకు దక్షిణ అమెరికాలో పసిఫిక్ మహా

సముద్రతీరాన ఉన్న 'Guanatani'గ్రామ రేవులో కాలుమోపినవేళ అమెరికా ఖండ చరిత్ర, దానితోపాటు ప్రపంచ చరిత్ర శాశ్వతంగా మారిపోయింది. ఈగ్రామం 'బహామాస్' (Bahamas) ద్వీపంలో నైఋతీ (South-Western) దిశలో ఉంది. రేవులో కాలుమోపిన వెంటనే పచ్చని చెట్ల సముదాయంతో విలసిల్లుచున్న ఈ గ్రామానికి కొలంబస్ 'శాన్ శాల్వడోర్' (San Salvador) అని నామకరణం చేశాడు. ఈ స్పానిష్ పదానికి అర్థం "రక్షించినది"' (శాన్: Holy; శాల్వడోర్: Saviuor).

నిజానికి కొలంబస్ ఆసంవత్సరం ఆగస్ట్ 3వ తేదీన మూడు నౌకలతో స్పెయిన్ దేశంలోని 'Palos de la Frontera' పట్టణం నుంచి బయలుదేరి దారితప్పి సహనావికుల అనుమానాలను, అవమానాలను, వారు బయలుదేర తీసిన తిరుగుబాట్లను తట్టుకుని 61 రోజుల తరువాత భూమిని చూసేటప్పటికి ప్రాణంలేచొచ్చినందువల్ల ఈ'శాన్ శాల్వడోర్' పదాన్నివాడి స్వాంతన పొందాడు. కొలంబస్ ఆ తరువాత మధ్య-అమెరికా (Central America) దక్షిణ-అమెరికా (South America)కు జరిపిన మూడు ప్రయాణాల తరువాత ఈ అమెరికా ఖండానికి 'క్రొత్త ప్రపంచం '(New World) అని పేరుపెట్టటం జరిగింది. యదార్థానికి ఈ నావికుడు ఒక క్రొత్త ప్రపంచాన్ని కనిపెట్టలేదు, సృష్టించనూ లేదు. అలాగే భారతదేశానికి ప్రయాణమయి, చివరికి అచ్చటికే చేరుకున్నాననే భ్రమలోఉన్న కొలంబస్ ఈద్వీప ప్రజలు భారతీయులే అని భావించి వారిని 'ఇండియన్స్' అన్నాడు.

నౌక దిగిన తరువాత శాన్ శల్వడార్‌లో కొలంబస్ చూసిన స్థానికులు 'లుచయన్' (Lucayan),'టైనో', (Taino), 'ర్వాక్' (Arawak) తెగలకు చెందినవారు. ప్రశాంతతతో నిండి, స్నేహపూర్వకంగా ఈ ప్రజలు ధరించిన బంగారు ఆభరణాలను చూసి, కొంత మందిని బంధించి, వారిని బంగారం దొరికేచోట్లకు తీసుకువెళ్ళమని బలవంతం చేశాడు. కొలంబస్‌తో పాటు స్పెయిన్, పోర్చుగీస్ దేశీయులకు భారతదేశం అతిసంపన్నమైనది, అచ్చట బంగారం విరివిగా, సులభంగా లభిస్తుందనే భావన ఉంది. ఈ సంపదను తమ బీద దేశాలకు తరలించుకుపోవచ్చుననే కోరిక ఆకాలపు యూరోప్ దేశస్థులలో బలీయంగా ఉండేది. ఇదే భారతావనికి తదుపరి కాలంలో శాపంగా మారింది. **కాని అది అమెరికా ఖండానికి పెనుశాపమయింది, దాని చరిత్ర పూర్తిగా మారిపోవటనికీ కారణమయింది.**

## స్పానిష్ ఆక్రమదారుల చేతిలో అమెరికా ఖండ చరిత్ర విధ్వంసం

కొలంబస్ కారణంగా స్పెయిన్ ఆక్రమణకు ముందు అమెరికాఖండ చరిత్ర సంపూర్తిగా మరుగున పడిపోయింది. అది మిగతా ప్రపంచానికి తెలియకుండా కొలంబస్ అనుయాయులు, ఆతని తరువాత స్పానిష్ ఆక్రమణదారులు అత్యుత్సాహం ప్రదర్శించారు. బంగారు నిధులను, సంపదను బలవంతంగా స్వతంచేసుకున్నారు; స్థానిక ప్రజలను ఊచతోత కోశారు; వారికి ఎన్నడూలేని జబ్బులను అంటించారు. వారిని హతమార్చటంతో పాటు వారి చారిత్రక గ్రంధాలు, ప్రతులు, గ్రధాలయాలు, వస్తు ప్రదర్శనశాలలు, దేవాలయాలు, మొదలగువాటిని నిరాటంకంగా నాశనంచేశారు.

'మెక్సికో'లో నియమించబడిన తొలి స్పానిష్ క్రైస్తవ బిషప్ 'Juan de Zumárraga (1468–1548) ఆ దేశంలోని 'Tlateloco '(అర్థం: 'In the little hill of land': ఇప్పటి మెక్సికో రాజధాని 'Mexico City' లోని ఒక ప్రాంతం) లో ఉన్న 'Texcoco' గ్రంధాలయ సంపదను 'దెయ్యాల పుస్తకాలు' అని వక్రీకరించి వాటిల్లో ఒక్క గ్రంధాన్నికూడా వదలకుండా సమూలంగా అగ్నికి ఆహుతి చేశాడు, చేయించాడు. అంతటితో ఆగక ఈతని లాంటి స్పానిష్ మూర్ఖశిఖామణులు వేలాది దేవాలయాలు, విగ్రహాలు, పుస్తక భాండాగారాలను పడగొట్టటం, నాశనం చేయటంలో పోటీపడ్డారు. తన 'విజయా'న్ని ఈ బిషప్ 1531లో స్పెయిన్‌లోని తన అధికారులకు

"నేను ఒక్కడినే 500 దేవాలయాలను నేలమట్టం చేశాను, 20,000 దేవుళ్ళ విగ్రహాలను నాశనం చేశాను" అని సగర్వంగా ఒక ఉత్తరంలో వ్రాశాడు.

ఈయనలాగే మెక్సికోలోని 'Yucatan'లో ఉన్న బిషప్ 'Fray Diego de Landa' (1524-1579) 1562 జూలై 12వ తేదీన కొన్ని వందల ఏళ్ళనుంచి సేకరించబడిన 20,000 పుస్తకాల ' Maya' గ్రంధాలయాన్ని బూడిదగా మార్చాడు. ఈవిధంగా కొలంబస్ కాలంనుండి 300 ఏళ్ళు అమెరికాఖండ వాసుల అమోఘమైన వేలాది ఏళ్ళ చరిత్రను అనేకమంది స్పానిష్ అధికారులు, క్రైస్తవమత పెద్దలు నిరాటంగా, నిర్ధాక్షిణ్యంగా నేలమట్టం చేశారు, వ్రేళ్ళతో పెకలించివేశారు, రూపుమాపారు. కోట్లాది అమెరికా ఖండ స్థానిక ప్రజల మాన, ప్రాణాలను తీయటమేగాక వారి సంపదను సంపూర్తిగా కొల్లగొట్టటమే స్పానిష్ దేశీయుల నిత్యకార్యక్రమం.

Fray Diego de Landa లాంటి స్పానిష్ మూఢాభిమానులు వెలగట్టలేని, లక్షలాది గ్రంధాలు, పుస్తకాలు, పత్రాలను వంద అడుగుల ఎత్తున గుట్టగాపోసి నిప్పంటించగా, కేవలం 'Chilam Balam'(of Chumayel) గ్రంధానికి సంబంధించిన మూడు ప్రతులు మాత్రమే బ్రతికి బట్టగట్టాయి. ఈ బిషప్ ఇలా అన్నాడు: "మేము వీరికి చెందిన అనేక పుస్తకాలు, పత్రాలను కనుగొన్నాం. వీటిల్లో దెయ్యాలు, భూతాలు, మూఢ నమ్మకాలు, అభూత కల్పనలు, అసత్యాల సముదాయం లేని గ్రంధం, పత్రం, ఒక్కటి కూడా లేదు కాబట్టి, అన్నిటిని మేము తగులబెట్టాం.....పాపం, ఈ అనాగరిక ప్రజలు తీవ్రదుఖాన్ని, అంతులేని బాధను అనుభవించారు" అని తన పైశాచికానందాన్ని అధికారులకు తెలియజేశాడు.

ప్రస్తుత శకం 391వ సంవత్సరంలో గ్రీకుల, తూర్పు దేశవాసుల (అంటే భారతీయుల) విగ్రహారాధన, ప్రాచీన మతారాధకుల ప్రాబల్యంనుంచి విజ్ఞాన సంపద నుంచి శైశవ దశలోఉన్న క్రైస్తవమతాన్ని రక్షించే ప్రయత్నంలో రోమన్ రాజు 'థియోడోసియస్-1' (Theodosius I క్రీ.శ. 347-395) పరిపాలనాకాలంలో క్రైస్తవ మతాధికారి పోప్ 'థియోఫిలస్' (Theophilus క్రీ.శ. 347-395) ఆజ్ఞ ప్రకారం ఈజిప్ట్‌లోని అలెగ్జాండ్రియాలో ఉన్న 6 శతాబ్దాలుగా విలసిల్లుచున్న పుస్తక భాండాగారాన్ని తగులబెట్టినట్లుగా ఈ స్పానిష్ క్రైస్తవ మతాధికారులు కూడా అదే కారణంతో మధ్య అమెరికా ఖండమంతా అంతకంటే అనేక రెట్లు విధ్వంసం సృష్టించారు. ఈ విధంగా అమెరికా ఖండ పూర్వచరిత్ర సమూలంగా రూపు మాపటానికి, వారిమతాల స్థానంలో క్రైస్తవమతాన్ని ప్రవేశపెట్టి వ్యాప్తిచేయటానికి కంకణం కట్టుకున్నారు. ఇటువంటి దేవాలయాలు, విగ్రహాల విధ్వంసం, గ్రంధాలను తగులబెట్టటం విధ్వసం కొన్ని శతాబ్దాలపాటు సాగింది.

దీనినిబట్టి కొలంబస్ భారతావనిలో అడుగుపెట్టకపోవటం మన కర్మభూమి చేసుకున్న పుణ్యఫలితమేననే భావన మనలో కలుగక మానదుకదూ! కొలంబస్ మొదటి ప్రయాణంలో అత్యధిక గాలులు, కుంభవృష్టితో కూడిన పెను తుఫాన్ సృష్టించి, తన ప్రయాణ దిశను భారతావని వైపుకుగాక మధ్య-అమెరికావైపుకు తిరిగేటట్లుగా చేయటం ఈశ్వరుని కృపయేమో!!!

అమెరికాఖండ చరిత్రను రూపుమాపటమే గాక, యూరోపియనులు స్థానిక ప్రజల నమ్మకాలను, అలవాట్లు, ఆచారాలను తమ కోణంలోనే పరిశీలించి, గోరంతలను కొండంతలుగా అవహేళన, అపహాస్యంచేసి, వాటిని వారి దేశాలలో, దేశీయులలో విస్తృతప్రచారం కూడాచేశారు. ఉదాహరణకు 'అజ్టెక్' జాతి ప్రజలు చేసే 'నరబలి'ని విమర్శించి తాము నిర్వర్తించే యూరోపేతర ప్రజల మారణ కాండలను మాత్రం నిర్హేతుకంగా, నిస్సిగ్గుగా సమర్ధించుకున్నారు. అలాగేవారు ఆచరించే దమననీతిని, దుర్మార్గాలను, చపలచిత్వాన్ని,

నేరప్రవృత్తిని సమర్థించుకుని తమ అనాగరికతతో కూడిన మానవ ప్రవర్తనను అత్యుత్సాహంతో ఉద్ఘాటించారు. అమెరికా ఖండ ఘన, సాహిత్య, ఆధ్యాత్మిక, తత్వ సంపదను అకారణంగా స్పానిషీయుల చేతిలో ఇంత దారుణంగా విధ్వంసం కావటం, రూపురేఖలు లేకుండా నాశనం అవటం ప్రపంచ చరిత్రలో ఎన్నడూ జరుగలేదు.

ఇంత దారుణం జరిగినా అతి తక్కువ సంఖ్యలో అగ్నికి ఆహుతికాని గ్రంధాలలో నిక్షిప్తమైన విషయాల ద్వారా అచ్చటి స్థానిక ప్రజల అమోఘమైన చరిత్ర కొంచెమైనా బయటి ప్రపంచానికి తెలిసింది. వీటితోపాటు, ఇంకా మిగిలిన శిల్పసంపద, అవశేషాలను పరిశీలిస్తే అమెరికా చరిత్ర చాలావరకు అవగతమవుతుంది. వీటితోపాటు ఇతర దేశాలలో ఈ ఖండానికి సంబంధించిన ప్రాచీన గ్రంధాలు, విగ్రహాలు కూడా అమెరికా ఖండ ఘనచరిత్రను ధృవపరచాయి.

అన్నిటికంటే అతి దారుణమైన విషయ మరొకటి ఉంది. మొదట స్పానిష్ దేశీయులు, వారి తరువాత అమెరికాఖండం వచ్చిన వివిధ యూరోపియన్ దేశాల ప్రజలు వస్తూ అనేక అంటు జబ్బులను తమ వెంట తీసుకువచ్చారు. వీటిలో ముఖ్యమైనవి, మశూచి, ప్లేగ్, డిఫ్తీరియా, మీజిల్స్, కోరింతదగ్గు. ఈ ఖండ ప్రజలు వీటి బారిన ఏనాడూ పడలేదు. కాని ఈ యూరోపియనుల ద్వారా సంక్రమించిన జబ్బులను తట్టుకోలేని లక్షలాదిమంది అమెరికా ప్రజలు మరణించటం జరిగింది. ఈ విధంగా స్థానిక ప్రజల జనాభాలో 90 శాతం నశించిపోయింది.

## అమెరికా ఖండం పూర్వ చరిత్ర

హిమయుగ కాలం ( Glacial Period)లో, అంటే ఇప్పటి కాలానికి 23,000-16,500 సంవత్సరాల మధ్య, తూర్పు రష్యాలోని సైబీరియాకు చెందిన 'చుకోట్కా ద్వీపకల్పం' (Chukotka Peninsula) ఇప్పటి ఉత్తర అమెరికాలోని 'అలాస్కా' (Alaska) రాష్ట్రానికి చెందిన 'సివార్డ్' ద్వీపకల్పం' (Seward Peninsula) మధ్య ఆర్కటిక్ సముద్ర గర్భం (**పఠం-1**) నుంచి ఎత్తుగా, ఇరుకగాఉన్న ఒక చిన్నభూభాగం బయటకు వచ్చింది. దీనిని 'బెరింగ్ భూవారధి' (Bering Land Bridge) అంటారు (**పఠం 2**). ఈవారధికి రెండో వైపున ఉన్న సముద్రం అప్పటినుంచి 'బెరింగ్ సముద్రం'గా పేరొందింది. బెరింగ్ భూవారధి క్రమేణా పచ్చగడ్డితో నిండిన పచ్చిక బయళ్ళు (Steppes)గా మారగా గుఱ్ఱాలు, పలవల దుప్పులు (Raindeer), భారీకాయపు జంతువులు (Mammoths) అచ్చట మేయటం ప్రారంభించాయి. క్రమేణా సైబీరియానుంచి ఈశాన్య (North-eastern) ఆసియా ఖండంనుంచి వేటగాళ్ళు బెరింగ్ జలసంధి (Strait) ని దాటి ఉత్తర అమెరికాలోకి ప్రవేశించారు.

ఆ తరువాత కాలంలో (ఇప్పటి కాలానికి 13,500-12,000 సంవత్సరాల మధ్య) వాతావరణంలో జరిగిన మార్పులవల్ల సముద్రపు జలాలు 120 మీటర్లు పెరిగినందువల్ల ఈబెరింగ్ వారధి నీటిలో మునిగిపోయి క్రమేణా మంచుతో కప్పబడిపోయింది. ఆ తరువాత 500-1000 ఏళ్ళ మధ్య మంచు కరిగి భూప్రదేశం బయల్పడింది. క్రమ క్రమంగా చెట్లు, చేమలతో నిండియున్నందువల్ల జంతువులు, పశువులు జీవించటానికి అనువయినందువల్ల వాటివెంట వేటగాళ్ళు, పశువుల కాపరులు రావటానికి, ఆసియా వాసులు వలసలు రావటానికి వీలు కలిగింది.

ఈ అమెరికా ఖండానికి వలసల పర్వాలు తూర్పు వైపు నుంచి 25,000-20,000 ఏళ్ళక్రితం కూడా జరిగాయి. ఈ వలస ప్రజల మూలాలో ముఖ్యమైనవి తూర్పురష్యా, 'కురిల్ ద్వీపాలు' (Kuril Islands). 56 చిన్న ద్వీపాల సముదాయంతో ఉన్న 'కురిల్' రష్యా-

జపాన్ దేశాల మధ్యలో ఉంది. ఈవైపునుంచి వెళ్ళిన వలస ప్రజలు నావలలో మొదట ‘కంచుట్కా ద్వీపకల్పా‘(Kamchutka Peninsula) నికి చేరుకుని అచ్చటినుంచి పసిఫిక్ మహాసముద్రందాటి అలాస్కా చేరారు (**పటం-3**). ఆతరువాత కెనడాలోని బ్రిటిష్ కొలంబియా తీరం చేరి, కాలక్రమేణా దక్షిణ దిక్కున ఉన్న పెరూ (Peru), చిలీ (Chile) దేశాలలో స్థిరపడ్డారు.

ఆసియావాసులు అమెరికా ఖండం చేరటానికి మరొక రహదారిమార్గం రష్యా వైపునుంచి అలాస్కా చేరే ‘అలూషియన్‘ ద్వీపాల (Aleutian Islands) సముదాయం (**పటం-4**). అంతేగాక ఆసియా నుంచి ఇంకో రెండు మార్గాలు కూడా ఉన్నాయి. అవి ఇప్పటి ‘పాపువా న్యూగినీ‘ (Papua New Guinea) సమీపంలో ఉన్న దీవులనుంచి ఒక మార్గంద్వారా ఉత్తర అమెరికా చేరటం; మరో మార్గం ‘సాలొమన్‘ దీవులు (Solomon Islands), ‘ఫిజి‘ దీవులు (Fiji Islands), ‘సమోవా‘ (Samova) ‘మార్షల్‘ ద్వీపాలు (Martial Islands), ‘ఫ్రెంచి పోలినీషియన్‘ ద్వీపాలు (Polynesian Islands), ‘ఈస్టర్ ‘ద్వీపాల (Easter Islands)) మీదుగా దక్షిణ అమెరికా చేరటం (**పటం-5**). ఇలా అనేక కాలాలలో వివిధ మార్గాలద్వారా, అమెరికా ఖండంతీరం చేరిన ఆసియా వలస ప్రజలు కెనడా, ఉత్తర-అమెరికా, మధ్య-అమెరికా, దక్షిణ-అమెరికా ఉప ఖండాల అంతటా విస్తరించారు.

ఇంకా కాలం జరిగేకొద్దీ తూర్పు-ఆసియా, ఆగ్నేయ-ఆసియా దేశాల ప్రజలుకూడా అమెరికా (ఉత్తర, దక్షిణ) తీరంలో అనేక చోట్లకు వెళ్ళి స్థిరపడ్డారు. వీరేగాక తూర్పు, దక్షిణ తీరాలలో నివసించే ప్రాచీన భారతీయులు కూడా మొదట ఆగ్నేయ-ఆసియా చేరి అచ్చట నుంచి పశ్చిమ అమెరికాతీరం చేరారు.

ఈ వలస ప్రజల వంశజులే అమెరికాకా ఖండంలో నివసించిన ఆదిమజాతి ప్రజలు (Aborigines). వీరే పూర్వ-కొలంబస్ (pre-Columbus) కాలపు ప్రజలుగా పరిగణించబడ్డారు. వీరు కాలక్రమేణా వేటగాళ్ళు, వ్యవసాయ దారులు, మత్స్యకారులుగా స్థిరపడ్డారు. వీరిలో సంపన్నులు, బలవంతులు, సాహసవంతులు పట్టణాలు, రాష్ట్రాలు, రాజ్యాలనేర్పరచుకోవటం జరిగింది. అలాగే మత, ఆధ్యాత్మిక, ఆచార వ్యవహార విషయాలలో వారి పూర్వీకుల ఒరవడులను అనుసరించారు. వారి నమ్మకాల ప్రకారం దేవాలయాలను నిర్మించి శిల్పకళ, సంగీత రంగాలలో తమదైన శైలిని ఏర్పరచుకున్నారు.

పోలిష్-బ్రిటిష్ జీవ శాస్త్రజ్ఞుడు Jacob Bronowski (1908-1974) 1973లో 13భాగాల సంపుటిని BBC ప్రసారం చేసిన దూరదర్శని ‘The Ascent of Man‘ కార్యక్రమంలో అమెరికా ఖండంలోకి కనీసం రెండు వేర్వేరు వలసల పర్వాలు జరిగాయని ఉద్ఘాటిస్తూ ఇంకా ఇలా అన్నాడు:" .......మొదటిది చిన్నపాటి బంధువుల సముదాయం. వీరి రక్తం‘O‘గ్రూపు కు సంబంధించినది. వీరు ఉత్తర అమెరికా(ఖండం)లో ప్రవేశించి దక్షిణదిక్కులో ప్రయాణించి అనేక చోట్లకు విస్తరించారు. తదుపరి రెండవ వలసల పర్వం జరిగింది. ఇది చిన్న, చిన్న సముదాయాల కలయిక. వీరి రక్తంలో ప్రత్యేకంగా ‘O‘గ్రూపుతో పాటు ‘A‘మరియు‘O‘గ్రూపుల కలయిక కూడా ఉంది. వీరు ఉత్తర అమెరికా అంతటా విస్తరించారు.

అమెరికా ఖండంలో నివసించే ప్రజలు అనేక తెగలకు చెందినవారు. ఈతెగలలో కొన్ని ప్రముఖమైన పేర్లు: ‘ఒల్మెక్ ‘ (Olmec), 'మాయ‘ (Māya), ‘అజ్టెక్‘, (Aztec), ‘టోల్టెక్‘ (Toltec),‘ఇంక‘ (Inca) జెపోటెక్ (Zapotec), మిక్స్‌టెక్ (Mixtec), ‘చిప్పెవ‘ (Chippewa), మొదలగునవి.

**అమెరికా ఖండం మీద భారతావని ప్రభావం గురించిన వివరాలగురించిన వివరాలు వచ్చే సంచికలలో తెలుసుకుందాం.**




పఠం-1. పూర్వకాలంలో తూర్పు రష్యాలోని సైబీరియాకు చెందిన 'చుకోట్క ద్వీపకల్పం'
ఉత్తర అమెరికాలోని 'అలాస్కా' రాష్ట్రానికి చెందిన 'సివార్డ్' ద్వీపకల్పం' మధ్య ఉన్న సామీప్యత




పఠం-2. పఠం-1లో పేర్కొన్న రెండు ద్వీప కల్పాల మధ్య ఏర్పడిన 'బెరింగ్ భూవారధి';
దీని ద్వారా జరిగిన ఆసియా ఖండంనుంచి అమెరికా ఖండానికి సాగిన వలసలమార్గం.




పఠం-3. రష్యా-జపాన్ మధ్య ఉన్న 'కురిల్ ద్వీపాల' ద్వారా 'కంచుట్క ద్వీపకల్పం' చేరి అచటనుంచి అలాస్కా చేరిన ఆసియా ప్రజల వలసలమార్గం.




పఠం-4. రష్యా వైపునుంచి 'అలూషియన్ ద్వీపాల' సముదాయాల ద్వారా అలాస్కాకు ఏర్పడిన ఆసియావాసుల వలసల మార్గం.




పఠం-5. రష్యావైపు నుంచి మాత్రమే గాక ఆగ్నేయ-ఆసియా దీవుల నుండి ఉత్తర అమెరికా, దక్షిణ అమెరికాలకు సాగిన రెండు వేర్వేరు వలసల మార్గాలు (వ్యాసంలో పొందు పరచిన వివరాలను చదవండి).

# వ్యాస కౌముది



## మనభారతం

డా.వల్లూరుపల్లి శివాజీరావు

**52**

ఈ భూమండలంలో అద్వితీయమైన,అసమానమైన సంపద, నాగరికత, సంస్కృతి, జ్ఞాన, విజ్ఞాన ప్రతిభలతో వేలాది సంవత్సరాలు(బ్రిటన్ మనదేశాన్ని కబళించడం మొదలు పెట్టిన 1757 వరకూ) తులతూగిన మన భారతదేశపు ఔన్నత్య చరిత్రగురించి నేను వ్రాసిన "ది గ్లోబల్ ఇండియా" అనే పేరుతో ఉన్న పుస్తకం జూలై 2009లో ఇండియాలో ప్రచురించబడింది. ఈ పుస్తకం అందరికీ అందుబాటులో ఉండదని భావించి అందులో పొందుపరిచిన కొన్ని ముఖ్యాంశాలని తెనుగులోకి అనువాదం చేసి 'కౌముది' మాసపత్రిక ద్వారా మీకు అందిస్తున్నాను.

ధారావాహికంగా వచ్చే ఈ ఉపాఖ్యానాలని మీరు చదివి, మీ పిల్లలకుకూడా తెలియచెప్పమని నా విన్నపం. ఈ విధంగా ఘనమైన మన భారతదేశ చరిత్ర భావితరాలకు కూడా చేరుతుందని నా చిన్న ఆశ..!!




## ప్రాపంచీకరణమైన భారత నాగరికత, సంస్కృతి, భాష, మతం, ఆధ్యాత్మికత, తత్త్వజ్ఞానం

## అమెరికా ఖండం-2

### అమెరికా ఖండం మీద భారతావని ప్రభావం

భారతీయులు కొన్ని వేల ఏళ్ళ క్రితమే వలసవెళ్ళిన ప్రదేశాలలో హిందూ మహాసముద్రాన్ని (దక్షిణ సముద్రాన్ని) దాటి ఆగ్నేయ (South-East) దిశలో ప్రయాణించి అమెరికా ఖండం కూడా చేరారు. అది కూడా పశ్చిమతీరమే. ప్రాచీన భారతీయులు సముద్రప్రయాణం చేయటంలో నేర్పరులుకాదు, అసమర్థులని చాలామంది పరదేశీయులు, ముఖ్యంగా పశ్చిమదేశీయులు గట్టిగా నమ్ముతారు. కాని భారత గ్రంథాలు, సాహిత్యంలో నావలు, సముద్రయానాలు, సముద్రమార్గ నిర్దేశిన వివరాలు నిబిడీకృతమైన సంగతి వీరికి తెలియదు, తెలుసు కోటానికి ప్రయత్నించరు. తెలిసినా నమ్మజాలరు. సనాతనధర్మ, బౌద్ధ ధర్మాలనాచరించే ఆగ్నేయ-ఆసియాలో స్థిరపడిన కాలక్రమేణా తూర్పుదిశలో ప్రయాణించి అమెరికా ఖండం పడమర తీరప్రాంతం చేరి, అచట తమ మతాన్ని, ఆధ్యాత్మికను, నాగరికతను, ఆచార వ్యవహారాలను ప్రవేశపెట్టి అచ్చటి ప్రజలను క్రమక్రమంగా ప్రభావితం చేశారు. మెక్సికోలో వందలాది ఏళ్ళు వర్ధిల్లిన

'మాయ' (Māya) నాగరికత మీద భారత ముద్ర గట్టిగానే పడింది. కాని ఈవిషయం ఇప్పటి అమెరికాఖండ ప్రజలకు రుచించదు. చాలామందికి తెలిసినా, నమ్మరు. అలా అని కాదనిలేరు కూడా!

ప్రస్తుత శకారంభానికి ముందే సముద్ర తుఫానులను, అల్లకల్లోలాలను నావలలో ఆగ్నేయ-ఆసియా, చైనా, జపాన్‌లో స్థిరపడిన వలస భారతీయులకు ఇంకా ముందుకు వెళ్ళి అమెరికా తీర దేశాలకు చేరటం సునాయాసమే. కొలంబస్-కాలానికి వెయ్యేళ్ళకు ముందే భారతీయుల నావలు పెద్ద పరిమాణంలో ఉండి కొన్ని వందల ప్రయాణీకులను తీసుకువెళ్ళగలిగే పరిమాణంలో ఉన్నాయి. ఈ నావలతో పోల్చితే కొలంబస్ నావలు మరుగుజ్జు పరిమాణంలో ఉన్నాయని పశ్చిమ దేశ చరిత్రకారులే ధృవీకరించారు.

యదార్థానికి అమెరికా ఖండ ప్రజల నాగరికత భారతీయులనుంచే వచ్చిందని జర్మన్ చరిత్రకారుడు (Alexander von Humboldt: 1769 –1859) 150 ఏళ్ళ క్రితం ధృవీకరిస్తూ, ఇంకా ఇలా పేర్కొన్నాడు: "19వ శతాబ్దంలో సిద్ధాంతీకరించిన 'జీవ పరిణామ' (evolutionary) వాదాన్ని ఏనాడో పరిత్యజించిన పశ్చిమ దేశస్తులు అమెరికన్-ఇండియన్ నాగరికత స్వతంత్రంగానే ఉద్భవించిందనే నమ్మకాన్నిమాత్రం విడనాడలేదు. .....కంచుపోత విద్య, ఇనుప వస్తువుల తయారీలో నిబిడీకృతమైన నైపుణ్యం, చక్రాల నిర్మాణం, మృణ్మయకళ, నేత, అద్దకం, లేఖనం, ఇంకా నాగరికతను ప్రతిబింబించే ఇతర రంగాలలో ప్రదర్శించిన ప్రావీణ్యాన్ని పరిశీలిస్తే దీని మూలాలను ఈకాలపు ఏపురాతత్వ శాస్త్రజ్ఞుడూ ఐతి-హాసిక (pre-historic) యుగపు యూరప్‌కు ఆపాదించలేడు. ఇది ఖచ్చితంగా తూర్పు-ఆసియానుంచి వచ్చిన, దిగుమతి కాబడిన విద్యయే!"

Humboldt ఇంకా ఇలా వివరించాడు: "రాగి-తగరం మిశ్రమలోహ తయారీ నైపుణ్యం, 'casserite'అనే ముడి ఖనిజం నుంచి తగరం వెలికితీయడం, ఇనుము పోతపోసే విధానం, రసాయన ప్రక్రియతో బంగారానికి వేరే రంగులు తెప్పించటం, చేనేత, అద్దకం, బాటిక్ కళ, మొదలగువాటిని పరిశీలిస్తే ఎంతో కష్టతరమైన, క్లిష్టమైన ఈసాంకేతికవిద్య ఒకసారి పాతప్రపంచం (Old Word)లో, మరోసారి అమెరికా ఖండంలో కనుగొనబడినాయనే యూరోపియనుల వాదన నమ్మశక్యంగాని విషయం! ఏవిద్య అయినా, కళ అయినా ఒకచోట పుట్టి వేరొక చోటకు బదిలీ కాబడుతుంది, వ్యాపిస్తుంది. అంతేకాని సరిగ్గా ఒకేసాంకేతిక విద్య రేండుచోట్లా ఒకేసారి ఉద్భవించదు, ఒకవేళ అలాజరిగినా, ఒకే విధంగా ఉండదు. అందులోనూ 15వ శతాబ్దాంతంనుంచే మనం భావించే ఈ'క్రొత్త ప్రపంచం'లో, ఈ సాంకేతక, కళారంగాలలో ద్యోతకమైన నైపుణ్యం యూరోపియనులద్వారా రాలేదు. ఎందుకంటే ఈవిద్యలో వారు నేర్పరులుకాదు".

50 ఏళ్ళు ప్రాచీన అమెరికా చరిత్రను పరిశోధించిన ఈ జర్మన్ చరిత్రకారుడు ఇంకా ఇలా వ్యాఖ్యానించాడు: "15వ శతాబ్దం చివరనుండి 'క్రొత్త ప్రపంచం' అనబడే ఈఖండంలో ఉన్న ప్రాచీన సంస్థలు, ఆధ్యాత్మిక భావజాలాలు, సిద్ధాంతాలు, కట్టడాల నిర్మాణం, శిల్పసంపద నిర్ద్వందంగా ప్రస్తుత నాగరికతారంభంనుంచే ఆసియా ఖండం, ముఖ్యంగా ఇండియా వైపునుంచే వచ్చింది.

అనేక వేలసంవత్సరాల క్రితమే అభివృద్ధిచెందిన భారత నాగరికత భూమి నలుమూలలా వ్యాపించి, ప్రపంచాన్ని ఉత్తమ నాగరికత దిశగా ముందుకు తీసుకువెళ్ళింది" అని 19వ శతాబ్దాంతంలో ఫ్రెంచ్ చరిత్రకారుడు 'Mons Leon Delbos' ధృవీకరించాడు. గంగా నదీ తీరాన ఉద్భవించిన ఈనాగరికత యూరోప్‌లో గోచరమైనట్లే అమెరికా ఖండంలోనూ కనిపిస్తుంది. పురాణ కథలు, కర్మకాండలు, విగ్రహ నిర్మాణం, శిల్పకళ, మత విశ్వాసాలు, రాజ కిరీటాలు, సింహాసనాలు, వృక్షజాలంతో పాటు వలసల నిదర్శనాలను నిశితంగా పరిశీలిస్తే ఇవన్ని భారత నాగరికతకు అతిసమీపంగాఉన్నాయని తేటతెల్లమవుతుంది.

## పాతాళ దేశం, ఇండో-అమెరికా

సనాతనధర్మ గంధాలు, ఖగోళ శాస్త్ర గ్రంధాల ద్వారా భారతీయులకు లాటిన్ అమెరికా 'పాతాళ దేశం'గా పరిచితమే. భారతీయులలో కొందరికి తమపూర్వీకులు ఒకప్పుడు అమెరికా ఖండానికి నావికా ప్రయాణంచేసి అచ్చట స్థిర్పడినట్లు తెలుసు. ఈఖండాన్ని వారు 'పాతాళం' అని పిలిచేవారు. అసలు పాతాళం అంటే భూమిలోపల ఉండటం కాదు; కేవలం భూగోళం (Globe) క్రింద నైఋతీ (South-West) దిక్కులో భారతావనికి ఆవలి వైపునఉంది. భారత సనాతన ధర్మస్థులవలే అనేక దేవుళ్ళు, దేవతలను కొలిచే, సూర్య దేవుడిని 'తండ్రి', చంద్రుడిని 'తల్లి'గా ఆరాధించే 'పెరు' దేశపు 'Ayar-Inca' ప్రజలు తమ నాగరికత నిస్సందేహంగా హిందూ నాగరికతే అని అంటారు.

12 ఏళ్ళు (1911-1923) అమెరికన్ సెనేటర్‌గా ఉండి, ఆతరువాత పెరు లో 5 ఏళ్ళు రాయభారి (1923-1828)గా ఉన్న 'Miles Poindexter' (1868-1946) రచించిన 'The Ayar-Incas' పుస్తకంలో అమెరికా ఖండ ప్రజలు వాడే కొన్ని ప్రాధమిక భాషా పదాలు, ఆదిమజాతి ప్రజలు 'Polynesia' దీవుల సముదాయం నుంచి వచ్చాయని నిర్ధారించారు. ఉదాహరణకు ఒకదాని ప్రక్కన మరొక్కటి పేర్చి కట్టిన దుంగల సముదాయాన్ని తమిళభాషలో 'కట్టుమారన్' (Kattumāran) అంటారు. దీనిని మెక్సికన్ స్థానిక భాషలో 'Catamaran'గా మారింది. ఈయన సంస్కృతం, ద్రవిడ భాషల నుంచి 'Inca'జాతి ప్రజలకు ముందు ఉన్న 'Andes' ప్రజల భాష అయిన 'Quichua' భాషలోకి దిగుమతి అయి రూపాంతరం చెందిన ఎన్నో పదాల పట్టికను ఇచ్చాడు. మెక్సికోలో ఉన్న జాతీయ వస్తు ప్రదర్శనశాల (National Museum)ముఖ్య అధిపతి, ప్రముఖ మెక్సికన్ చరిత్రకారుడు అయిన 'Ramon Mena' 'మాయ' ప్రజల లిపికి మూలం భారతీయభాషలే అని చెప్పటంలో ఎటువంటి సందేహంలేదని ఘంటాపధంగా చెప్పాడు. ఈవిషయాన్ని మరో మెక్సికన్ చరిత్రకారుడు 'Manuel Orozco y Berra ' (1816-1881) ధృవీకరించాడు.

ఉత్తర-అమెరికా పశ్చిమ తీరానఉన్న కాలిఫోర్నియా, ఆరెగాన్ (Oregon), వాషింగ్టన్ రాష్ట్రాలలో నివసించే దేశీయ అమెరికన్ ప్రజల (Native American) వాడుకభాష 'పెనుషియన్' (Penutian) భాషలే. ఈభాషా సముదాయంలో 16 లిపి లేని భాషలుండేవి. కాలక్రమేణా వీటిల్లో చాలా మరుగున పడిపోయాయి, నశించిపోయాయి. ఈపెనూషియన్ భాష పదనిర్మాణం, పదాలు, సంస్కృతం, ద్రావిడ భాషల పోలికలున్నాయని, ఇవి కొట్టొచ్చినట్లు కనపడతాయని భాషాశాస్త్రజ్ఞులు నిర్ధారించారు. అలాగే వేద శ్లోకాలకు పెరులోని 'Inca' పాలకులను స్తుతించే ప్రార్ధనలకు చాలా పోలికలున్నాయి. అంతేగాక, భారతీయ భాషలలో ఉన్న పద నిర్మాణం, హవాయి (Hawaii) ద్వీపాలలో కనుపించే నగిషీతో ఉన్న, చెక్కబడిన రాతి చెక్కడాలు (petrogyphs), చిత్రలేఖనాలలో కనిపించే బొమ్మలు, గుర్తులు 'హరప్పన్' ముద్ర (seals)లలో కనిపించే బొమ్మలు, గుర్తుల మధ్యకూడా చాలా దగ్గరి పోలికలు ఉన్నాయి.

భారతవర్తకులు సముద్ర ప్రయాణంలో ఆగ్నేయ దిక్కులో ప్రయాణించి మొదట ఇండోనేసియా దీవులను, తరువాత ఇండో-చైనా (Indo-China) ఆగ్నేయ-సియా లోని దేశాలను/దీవులను చేరేవారు. అచ్చటి నుండి 'పోలినేసియా' (Polynesia) దీవులకు వెళ్ళి మరికొంతకాలానికి దక్షిణ, మధ్య-అమెరికాల పశ్చిమ తీరం చేరేవారు. వీరు మధ్యలో ఉన్న దీవులలో కొన్ని ముఖ్య రేవు పట్టణాలలో ఆగి, తిరిగి ముందుకు ప్రయాణం కొనసాగించేవారు.

భారత ఖగోళ శాస్త్రజ్ఞుడు 'భాస్కరాచార్య' (భాస్కర-2: 1114-1185) తాను రచించిన 'సిద్ధాంత శిరోమణి'గ్రంథంలో తూర్పు-పడమర దిక్కులో ఉన్న కొన్ని రేవు పట్టణాలలో ఒకే సమయంలో ఉన్న కాలమానాలను ఈ విధంగా పేర్కొన్నాడు: "లంక ద్వీపం లో సూర్యుడు ఉదయించినప్పుడు దానికి తూర్పున ఉన్న 'యకకోటిపుర'/'యమకోటిపుర (Yamakotipura)లో మిట్ట మధ్యాహ్నం (12 noon)అవుతుంది. ఇదే సమయం దీనికి క్రింద తూర్పు దిక్కులో ఉన్న 'సిద్ధపుర' (పసిఫిక్ మహాసముద్రంలో ఉన్న ఇప్పటి 'Easter Island'; ఇది 1888నుండి 'చిలీ' దేశం ఆధీనంలోఉంది)లో 'సంధ్యవేళ' (Twilight) అవుతుంది. ఈ సమయంలో 'సిద్ధ పుర'కు తూర్పున ఉన్న 'రోమక దేశం' (Romakadesa: Rome)లో అర్ధరాత్రి అవుతుంది. ఉదాహరణకు ఒక ఆదివారం రోజున లంకలో ప్రాతఃకాలంలో 6 గంటలయినప్పుడు 'యామకోటిపుర' లో అదే రోజున మిట్ట మధ్యాహ్నం 12గంటలు అవుతుంది. ఈ సమయం తూర్పుదిశలో ఉన్న 'సిద్ధపుర' ప్రజలకు ముందు రోజు శనివారం (క్రితంరోజు) సంధ్యా సమయం. (6 pm). ఇది దీనికి తూర్పున ఉన్న రోమక దేశస్తులకు శని-ఆదివారం అర్ధరాత్రి. 850 ఏళ్ళక్రితం భాస్కరాచార్య లెక్కగట్టిన ఈకాల పరిమాణాలకు ప్రస్తుత కాల పరిమాణాలకు అతి దగ్గరలోనే ఉన్నాయి.

భాస్కరాచార్య 'సిద్ధాంత శిరోమణి' గ్రందానికి మూలం 'సూర్య సిద్ధాంతం' గ్రంథం. ఇది అతి పురాతనమైన ఖగోళ, భూగోళ సంబంధిత నిఘంటువు. సూర్యదేవుడు నుంచి మానవాళికి సంక్రమించిన గ్రంథంలో భారతావనికి ఒకదానికి మరొకటి సమదూరంలో నాలుగు పట్టణాల పేర్లు పేర్కొనబడినాయి. ఇవి: 1. తూర్పున ఉన్న 'భద్రవర్ష' గా భారతీయులకు పరిచయమైన ఈనాటి ఇండోనేషి యాలోని 'యమకోటిపుర'; 2. దక్షిణాన ఉన్న 'లంక ద్వీపం; 3. 'కేతుమలవర్ష'గా పిలువబడిన ఈనాటి యూరోప్‌లో ఉన్న'రోం' నగరం; 4. ఉత్తరదిక్కు 'కురువర్ష'గా పేరుగాంచిన అమెరికా ఖండంలోఉన్న 'సిద్ధపుర', ఈనాటి (Easter Island).

ప్రాచీన కాలంలో భారత సంచారకులు క్రీ.పూ. 4వ శతాబ్దంలో తమ ప్రాణాలకు తెగించి అమిత సాహసంతో నావికా ప్రయా ణాలు చేసి 'పోలినీషియన్' ద్వీపాలు, తదితర పరదేశాలలో స్థిరనివాసమేర్పరచుకున్నారు. వీరిలో అధికులు బంగారం, ఇతర విలువైన లోహాలు, వజ్రాలు, ముత్యాల అన్వేషణచేసి వాటిని తమ స్వదేశానికి చేరవేసేవారు. కారణమేదైనా, భారతావని నుంచి క్రీ.పూ. 8వ శతాబ్దం నుంచి క్రీ.శ. 12వ శతాబ్దం వరకు (అంటే 2,000 ఏళ్ళు) పసిఫిక్ మాహాసముద్రం ముఖంగా సముద్రయానాలు, వర్తకవాణిజ్యాలు నిర్విరామంగా, నిరాటంకంగా, నిర్భయంగా జరిగాయనేది నిర్వివాదమైన సంగతి.

ఈనాటి కెనడా, అమెరికా సంయుక్తరాష్ట్రాలు, మెక్సికో, మధ్య-అమెరికాలోని దేశాలు, దక్షిణ-అమెరికాలోని పెరు, చిలీ, బ్రెజిల్, అర్జెంటీనా మొదలగు దేశాలలో 15వ శతాబ్దానికి ముందు వర్ధిల్లిన ప్రాచీన-అమెరికా ఖండ ఘన చరిత్ర, సంస్కృతి, అధ్యాత్మికత్వం, మొదలగునవి ఆసియా ఖండంతోనే ముడిపడిఉంది. ఈ ఆసియా-అమెరికా నాగరికతతో ప్రభావితులైన, అతి ముఖ్యమైన తెగలు 'మాయ', టోల్టెక్' (Toltec), అజ్టెక్' (Aztec), ఆండెస్' (Andes),'ఇంకా' మొదలగునవి. వీరిలో ముఖ్యంగా చెప్పుకో వల సినవారు. 'మాయ'ప్రజలు. మొదట మెక్సికో పీఠభూమి (Plateau) లో స్థిరపడి కాలక్రమేణా 'గువాటిమాలా' (Guatemala) లో వలసవెళ్ళి అచట స్థిరపడ్డారు. వీరిని తరువాత వచ్చిన 'టోల్టెక్' జాతి అణగ ద్రొక్కితే, వీరిని 'అజ్టెక్' జాతికి చెందినవారు వెళ్ళ గొట్టారు. కాని వీరందరిమీదా, మాయ నాగరికత, సంస్కృతి ప్రధానంగా కనిపిస్తుంది.

ప్రస్తుత శకారంభంలో గువాటిమాలా లో స్థిరపడిన 'మాయ' జాతి ప్రజలు 'మాయ' సామ్రాజ్యాన్ని స్థాపించారు. యూరోపియనులు అనాగరిక అంధకారంలో మగ్గుతున్న కాలంలో దక్షిణ అమెరికాలో మాయ నాగరికత ఉఛ్ఛస్థితిలో ఉంది. సరిగ్గా అదే కాలంలో భారతా వనిలో గుప్తుల సామ్రాజ్యం'తో పాటు అనేక భారత సామ్రాజ్యాలుకూడా ఉఛ్ఛస్థితిలో ఉన్నాయి. ఈభారత నాగరికతే ఆగ్నేయ-ఆసియా దేశాలకు వ్యాపిస్తే, అది మెక్సికన్ పీఠభూమి, గువాటిమాలా, ఇతర దేశాలకుకూడా చేరింది. ఈకాలంలో 'మాయ'-అమెరికా ప్రజలు భారత నాగరికతతో తడిసిన ఆగ్నేయ-ఆసియా వాసుల మధ్య సాంస్కృతిక సంబంధాలు బలంగా ఉండేవి. అంటే భారత్‌లో ఉద్భవించిన నీటిబుగ్గ క్రమక్రమంగా పెద్దదయ్యి, ఆగ్నేయ-ఆసియాకు ప్రవహించి, ఉత్తర-అమెరికా దక్షిణ-అమెరికా దేశాలకు చేరింది.




భారతదేశం, లంక, మలేసియా ఇండొనీషియా-ద్వీపసందాయం (భద్రవర్ష)తో ఉన్న పఠం.




ఇండోనీషియా, ఫిలిప్పీన్స్ ద్వీపసముదాయంనుంచి పోలినీసియా, 'కురువర్ష'
లోని (సిద్ధపుర) గా పేరు గాంచిన **Easter Island** సముద్రమార్గం.




**Easter Island** నుంచి దక్షిణ-అమెరికాలోని 'చిలీ 'దేశానికి సముద్రమార్గం.




**మనభారతం** **డా.వల్లూరుపల్లి శివాజీరావు**

**53**

ఈ భూమండలంలో అద్వితీయమైన,అసమానమైన సంపద, నాగరికత, సంస్కృతి, జ్ఞాన, విజ్ఞాన ప్రతిభలతో వేలాది సంవత్సరాలు(బ్రిటన్ మనదేశాన్ని కబళించడం మొదలు పెట్టిన 1757 వరకూ) తులతూగిన మన భారతదేశపు ఔన్నత్య చరిత్రగురించి నేను వ్రాసిన "ది గ్లోబల్ ఇండియా" అనే పేరుతో ఉన్న పుస్తకం జూలై 2009లో ఇండియాలో ప్రచురించబడింది. ఈ పుస్తకం అందరికీ అందుబాటులో ఉండదని భావించి అందులో పొందుపరిచిన కొన్ని ముఖ్యాంశాలని తెనుగులోకి అనువాదం చేసి 'కౌముది' మాసపత్రిక ద్వారా మీకు అందిస్తున్నాను.

ధారావాహికంగా వచ్చే ఈ ఉపాఖ్యానాలని మీరు చదివి, మీ పిల్లలకుకూడా తెలియచెప్పమని నా విన్నపం. ఈ విధంగా ఘనమైన మన భారతదేశ చరిత్ర భావితరాలకు కూడా చేరుతుందని నా చిన్న ఆశ..!!




## ప్రాపంచీకరణమైన భారత నాగరికత, సంస్కృతి, భాష, మతం, ఆధ్యాత్మికత, తత్త్వజ్ఞానం

# అమెరికా ఖండం-3

## అమెరికా ఖండం మీద భారతావని ప్రభావం

'పెరు' దేశపు పద్య కావ్యాలు, కవితలలోని ప్రతి పుటలోనూ రామాయణ, మహాభారతాల ముద్రలు గోచరిస్తూ ఉంటాయని పెరు చరిత్రకారుడు 'Lopez' తాను రచించిన 'Le Races Aryans de Perue' పుస్తకంలో ధృవీకరించాడు. అలాగే భారతావనిలో ఉన్నట్లు ప్రాచీన-అమెరికా ఖండంలో కూడా దేవుళ్ళు, దేవాలయాలు అడుగడుగునా కనిపిస్తూనే ఊంటాయి. దేవుడిని సంభోదించే పదం 'Teo'(తియో)కు సంస్కృత పదం'దేవా'కు సారూప్యత ఉందని 'లోపెజ్' వ్యక్తపరిచాడు.

అమెరికన్ పురావస్తు శాస్త్రజ్ఞుడు, చరిత్రకారుడు Sylvanus Griswold Morley (1883- 1948) తాను జరిపిన పరిశోధ నల ద్వారా ప్రాచీన భారత నాగరికత, 'మాయ' నాగరికతల మధ్యఉన్న రెండు సారూప్యతలు పేర్కొన్నాడు. మొదటిది: 'గువాటి

మాలా' దేశంలోని 'Peidras Negras' దేవాలయం గోడమీద ఉన్న చిత్తరువులు ఉచ్ఛస్థితిలో ఉన్న మయ శిల్ప సంపద, నైపుణ్యం, భవన నిర్మాణానికి ప్రతిరూపం. ఈదృశ్యం రామాయణానికి అతిదగ్గర పోలిక ఉన్నట్లుగా గోచరిస్తుంది. ఒక చిత్తరువులో సింహాసనం మీద ఆసీనుడైన రాజుకు కుడివైపున ఒక దాసి, ఇద్దరు పిల్లలు నిలబడియున్నారు. సింహాసనానికి వెనుక వైపున ఒక రక్షకభటుడు నిల బడి ఉన్నాడు. రాజుకు కుడి వైపున ముగ్గురు ముఖ్యమైన పెద్ద మనుష్యులు నిలబడియుండగా, ఆయన కాళ్ళ ముందు ముగ్గురు ప్రముఖ సామంతులు కూర్చుని ఉన్నారు. వీరిలో సింహాసీనుడైన రాజు 'శ్రీరాముడు'గానూ, ఆయన కుడివైపున నిలబడియున్న వ్యక్తులు లక్ష్మణ, భరత, శత్రుఘ్నులు గానూ, ఎడమ వైపున నిలబడియున్న పిల్లలు 'కుశ', 'లవు'లు గానూ, వారితో ఉన్న దాసి వీరి సంరక్షకురాలి గానూ, వెనుక వైపున వారి రక్షకభటుడు, కూర్చునియున్న ముగ్గురు వ్యక్తులు శ్రీరాముడి సామంత రాజులుగానూ నిర్ధారించబడింది. మధ్య-, దక్షిణ-అమెరికా వాసులకు 'సీతా-రాములు' 'Situa-Raimi'గా పరిచితమే

ఈచిత్తరువులోని కళా నైపుణ్యం, అతి క్లిష్టమైన సృజనాత్మక శక్తి, వీటిని మించిన పురావస్తు శిల్పకళను పరిశీలిస్తే ఇవి 8వ శతాబ్దానికి చెందినదని, ఆకాలంలో భారతావని-మెక్సికోల మధ్య అతి సన్నిహిత సంబంధం ఉన్నట్లుగా తేట తెల్లమవుతుంది. ఇందులో గోచరించే కళారూప రచన, భంగిమలు, వాటిని మలిచిన విధానంలో 3వ శతాబ్దం-7వ శతాబ్దం కాలపు అజంతా, ఎల్లోరా గుహల లోని ప్రతిమలు, చిత్తరువుల కళా నైపుణ్యం, శైలి ప్రస్ఫుటంగా గోచరిస్తుంది.

ఇదే ప్రదేశంలో జరిపిన పురావస్తు పరిశోధనలలో ఒక అతిసుందరమైన 'అష్ట భుజములు'న్న ఒక దేవుని ప్రతిమ బయట పడింది. ఈ ప్రతిమలోని కళా శైలిని నిశితంగా పరిశీలిస్తే ఇందులో నూటికి నూరుపాళ్ళూ భారతీయత గోచరిస్తుంది. సనాతన ధర్మం మినహా మరే మతంలోనూ, ఇటువంటి 'దైవ విగ్రహారాధన' లేదు. 'అజ్టెక్' (Aztec) పదానికి మూలం సంస్కృత 'అష్టక' (Ashtaka) పదమే! ఇటువంటి ప్రతిమలు ఇంకా ఎన్నో బయట పడినాయి. వీటి అన్నిటిలోనూ ప్రాచీన మెక్సికన్-నాగరికత, సంస్కృతి, భారతావని నాగరికత, సంస్కృతితో ముడిపడిఉందని ధృవపడింది.

పైన పేర్కొన్న కళాఖండాలు కనుగొన్న ప్రదేశం 'Piedras Nagraj'. గువాటిమాలా లోని ఈనగరం క్రీ.పూ. 7వ శతబ్దం నుంచీ జనావాసంతో నిండిఉంది. ఈపదానికి సంస్కృత పదం 'ప్రియదర్శ్ నాగరాజ్' (Priyadarsh Nagaraj)కు చాలా సారూప్యత ఉన్న వికృత పదమే! ఇరు భాషలలో ఉన్న సారూప్యతలున్న ఇటువంటి వికృత పదాలు చాలాఉన్నాయి. కాని యూరోపియనుల పుణ్యమా అని అనేక సంస్కృత పదాలు వక్రీకరించబడ్డాయి.

మన వలస భారతీయులు తమ వెంట దేవుళ్ళ విగ్రహాలను, పూజా విధానాలను, శిల్పకళా నైపుణ్యం, ఆచారాలు, కొలమానాలు, మొదలగు వాటిని తీసుకువెళ్ళి, అమెరికా ఖండంలో తాము స్థిరపడిన ప్రదేశాలలో ప్రవేశపెట్టారు. పురావస్తు శాస్త్రజ్ఞులు భారత నాగరికత ప్రస్ఫుటించే కళాసంపదను అమెరికా ఖండంలో అనేక చోట్ల కనుగొన్నారు. వీటిల్లో ముఖ్యమైనవి: ముడులు అల్లబడిన తామర తూడు లతో ఉన్న 'పద్మములు'; సగం-సర్పం సగం-మత్స్యం ఆకృతులలో చెక్కబడిన విగ్రహాలు, ప్రతిమలు, చిత్రాలు; అనేక శిల్పాలు; ఖగోళ శాస్త్ర విజ్ఞానం; సనాతన ధర్మ సూచికలు, చిహ్నాలు, పంచాంగాలు; చదరంగం, మొదలగునవి.

సింధూ పరివాహిక భూమి (Indus Valley) ప్రజలు అనుసరించే పంచాంగం 'గురు' (బృహస్పతి) గ్రహ గమనాధారిత మైతే,

మధ్య-అమెరికా (Central America) ఉపఖండం లోని 'మాయ' ప్రజలు శుక్ర (Sukra) గమనాధారిత పంచాంగాన్ని అనుసరిస్తారు. మన పురాణాల ప్రకారం దేవతల ప్రధాన గురువు 'బృహస్పతి' అయితే రాక్షసుల గురువు 'శుక్రాచార్యుడు'. దేవతలు, రాక్షసులు భూమధ్య రేఖకు చెరొకవైపున నివసించేవారు. భారతావని, మెక్సికో కూడా భుమధ్యరేఖకు చెరొక వైపున ఉత్తర దక్షిణ దిశలలో ఉన్నాయి. పురాణగాథలలో క్షీరసముద్రాన్ని చిలికే ఘట్టం చూపించే శిలాఖండాలు మెక్సికోలో బయట పడ్డాయి. ఈ విగ్రహాలు 12 స్థంభాల సముదాయంతో మహావిష్ణువును మోసిన రీతిలోఉన్నాయి. వీటిని పరిశీలిస్తే ఇవి భారతీయ గాథలోని దృష్టాంతరాలేనని ధృవపడుతుంది.

ఇలా కొట్టొచ్చినట్లు కనపడే పోలికలు మరి కొన్నిటిలో కూడా ఉన్నాయి. ఇవి: బ్రహ్మ, విష్ణు, మహేశ్వర త్రిమూర్తులే మెక్సికన్లకు 'Ho-Huizilopochtli-Tlaloc' త్రిమూర్తులైన దేముళ్ళు; హిందూ దేవాలయాల పోలికలున్న Maya 'పిరమిడ్స్'; హిందూదేవుళ్ళు, మాయ ప్రజలారాధించే దేవతాగణం, మొదలగునవి. వీటిని బట్టి అమెరికా ఖండం మీద వేదాల ప్రభావం ప్రస్ఫుటంగా ఉన్నట్లు అర్థమవుతుంది.

అమెరికన్ అన్వేషకుడు, గ్రంథకర్త, మధ్య-అమెరికా (Central-America)లో అమెరికా రాయభారి John Lloyd Stephens (1805-1852) పశ్చిమ 'Honduras' దేశంలోని 'Copán' పట్టణంలో చెక్కబడిన ఒక రాతి స్థంభం మీద ఒక ఏనుగు నిలబడిన భంగిమ లోఉంది. దీని ఆకృతి, తొండం, క్రింది పెదవి, పొడుగాటి చెవులు, దీనిని నడిపించే తలపాగా ధరించిన మావటి, ఆతని చేతిలో 'అంకుశం' స్పష్టంగా మలచబడిఉన్నాయి. సరిగ్గా ఇటువంటి పోలికలతో ఉన్న ఏనుగు విగ్రహాలు భారతావని, సిలోన్ (శ్రీలంక), బోర్నియో, సుమాత్రాలో మాత్రమే విరివిగా కనబడతాయని నిర్ధారించాడు.

అలాగే 50 అడుగుల నిడివి, 12 అడుగుల వైశాల్యంతో ఉన్న 'హనుమాన్' విగ్రహం 'గువాటిమాలా లో కనిపించింది. ఈ దేశస్థులు ఈయనను ' Wilka Huemana' అనిపిలుస్తారు. అలాగే 'గణేశ' విగ్రహాలు అనేకం మెక్సికో రాజధాని 'మెక్సికో సిటీ' నగరంలోని లోని 'అజ్టెక్' దేవాలయాల శిధిలాలోకూడా కనిపించాయి.

ముల్లోకాలనేలే 'త్రిలోకనాథ' (Trilokkanādha) మెక్సికన్లకు స్పానిష్ భాషలో అజ్టెక్ ప్రజలకు 'Tloque Nahuque' గా తెలుసు. వారి పురాణ గాథల ప్రకారం ఈపదం విశ్వాన్ని సృష్టించిన దేముడు, అజ్టెక్ ప్రజల సృష్టికర్త పేరు. అథర్వవేదంలో 27సార్లు పేరొనబడిన, స్త్రీ శక్తి, బుద్ధికి ప్రతీక అయి, అసురులకు మాతృమూర్తిగా వర్ణించబడిన 'మాయ' మెక్సికోలోని 'యుకటన్' (Yucatan) ప్రజలు ఒక ప్రముఖ దేవత గానూ 'తల్లి' గానూ పరిగణిస్తారు.

ఇంకా 'గువాటిమాలా' దేశంలోని అనేక దేవాలయాలలో మహావిష్ణువు యొక్క 'కూర్మావతారం', దాని సంబంధించిన సునిశిత చెక్కడాలను పరిశీలిస్తే, వీటిమీద హిందూ శిల్పుల పనితనం స్పష్టంగా కనపడుతుంది. అలాగే హిందువుల మృత్యుదేవుడు 'యముడు' మెక్సికో, పెరూ దేశాలలో అనేక చోట్ల విగ్రహాల రూపంలో దర్శనమిస్తాడు.

కేవలం భారతావనికే పరిమితమైన 'కమలం', విష్ణుచక్రం' (సుదర్శన చక్రం) ప్రతిమలు మెక్సికో దేవాలయాలను అలంకరిస్తున్నాయి. ఈదేశంలోనే ఆగ్నేయ దిశలోఉన్న 'చియపాస్' (Chiapas) రాష్ట్రంలోఉన్న Tumbalá పర్వత శ్రేణులను 'సూర్యదేవుడి' భారీ విగ్రహం అలంకరిస్తూ ఉంటుంది. నిలువెత్తున్న ఈ విగ్రహం భారతావనిలో కనిపించే సూర్యుడి విగ్రహాలకు నమూనాయేనని అనిపిస్తుంది. 'మాయ', 'అజ్టెక్' భవన నిర్మాణ శైలి, వాస్తు పద్ధతులు భారత, ఆగ్నేయ-ఆసియా దేశాలలో అనుసరించిన వాటికి చాలా దగ్గరి పోలికలున్నాయి. ఈభవన సముదాయంలో అతి ముఖ్యమైనవి 'పిరమిడ్' ఆకారంలోఉన్న కట్టడాలు, వీటిమీద సర్పా

కారంతో ఉన్న రాతి పిట్టగోడలు, స్థభాలు. ఈవిశ్వం నాలుగు కాలాల చక్రక్రమంలో తిరుగుతుందనే మెక్సికన్ సిద్ధాంతం సనాతన ధర్మం నమ్మే 'నాలుగు యుగాల' సూత్రాన్ని పోలియుంటుంది. అలాగే శ్వేత, పసుపు, ఎరుపు, నలుపు వర్ణాలు సత్య, కృత, ద్వాపర, కలియుగాలకు ప్రతీకలనే విషయంలో కూడా.

అంతేకాదు. జ్యోతిషశాస్త్ర విషయంలోకూడా భారతీయులు, మెక్సికన్లు ఒకే ఒరవడిని పాటిస్తారు. ఇలాంటి సమాంతరాలు, పోలికలున్న దృష్టాంతరాలు అనేకం క్షుణ్ణంగా పరిశీలించి, అధ్యయనం చేసిన జర్మన్ పురావస్తు అన్వేషకుడు అలెగ్జాండర్ హంబోల్డ్ (Alexander van Humboldt: 1769-1859) అమెరికన్-ఇండియన్ ఉత్కృష్టమైన నాగరికతకు మూలం భారతావనే అని స్థిరీకరించాడు. ఈజర్మన్-చరిత్రకారుడు ఇంకా ఇలా అన్నాడు: "ప్రాచీన కాలంలో ఈ రెండు ప్రపంచాలమధ్య సంబంధాలకు భాషతో పాటు స్మారక నిర్మాణాలు, కట్టడాలు, చిత్రలిపితో ఉన్న పాత్రలు, లక్షణాలు, మొదలగునవి కూడా నిరూపించటం జరిగింది".

భారతదేశం, మెక్సికో, గువాటిమాలా, జావా, ఇండో-చైనా ద్వీపాలలోని భవనిర్మాణ శైలి, మూలపదార్థాలు ఒకే విధంగాఉన్నా, ప్రస్ఫుటంగా కనిపించేవి పిరమిడ్స్, వాటికున్న అవరోహణ మెట్లు, వేదికలు, నగిషీ చేయబడిన రాళ్ళు, మెట్ల పడికట్లు, మొదలగునవి ముఖ్యమైనవి. ఇవేగాక, సర్పాలు చెక్కబడిన రాతిస్థంభాలు, విలువంపుగా కట్టిన సరంబిలు (corbelled arches), నేలమాళిగలు, సభా స్థలాలు, శ్రేణికలు వగైరా విషయాలలో చాలా దగ్గరి పోలికలున్నాయి. మానవ రూపాలమధ్య, పద్మాలతో నిండి 'మాయ' సంస్కృతి ని ప్రతిబింబించే 'Chichen Itza' పిరమిడ్స్ కట్టడాలు, ఆంధ్రప్రదేశ్ లోని 'అమరావతి' లోఉన్న బౌద్ధ కట్టడాలకు చాలా దగ్గర పోలికలు న్నాయి.

మెక్సికోలోని 'Lion-throne', 'Lotus-throne' 'భారతావనిలోని 'సింహ-ఆసనం' (సింహాసనం), 'పద్మ-ఆసనం' (పద్మాసనం) ను గుర్తుకు తెస్తాయి. 'మాయ', 'అజ్టెక్', 'ఇంకా' రాజ కుటుంబీకులకు మాత్రమే పరిమితమైన 'Parasols' (గొడుగులు) అనాదికాలం నుంచీ భారత రాజ కుటుంబీకులుపయోగించే 'ఛత్రముల' అనుసరణలే!

అనేక ఏళ్ళు మెక్సికోలోని 'National Museum of Mexico' ముఖ్యాధికారి అయిన 'Ramon Mena' తమ దేశీయులలో వాడుకలో ఉన్న 'Nahuatl', 'Zapoteca', 'Mayan' భాషల మూలం 'హిందు' (భారత్) అని ఘంటాపథంగా తాను రచించిన 'Mexican Aracheology: Who Discovered America?' పుస్తకంలో పేర్కొన్నాడు. ఆయన ఇంకా ఇలా వ్రాశాడు: "మాయ ప్రజలలో ఉన్న జాతులు ఇండియా' ప్రజలలో ఉన్న విధంగా ఉన్నాయి. అనింద్యమైన ప్రక్రియలో ఉన్న వీరినమ్మకాలు, అద్భుతంగా, ఆడంబరంతో ఉన్న వీరి తలపాగాలు; ఎత్తైన, నగిషీలతో నిండి డాబుసరిని ప్రదర్శించే కట్టడాలలో భారతీయ ప్రాపంచీకరణ అడుగడుగునా స్పష్టంగా గోచరిస్తుంది.

మెక్సికో తూర్పు వైపున -కరిబ్బియన్ (Caribbean) సముద్ర తీరాన 'కొజుమెల్'(Cozumel) ఒక ప్రసిద్ధి చెందిన పర్యాటక కేంద్రం మెక్సికన్-మాయ సంస్కృతికి అద్దంపడుతుంది. నా శ్రీమతి, నేను 2001లో ఇచ్చట పర్యటించినప్పుడు కొంతమంది స్థానిక ప్రజలు వారి సంస్కృతి, ఆచార పద్ధతులు, శాస్త్ర విజ్ఞానం, ప్రముఖంగా గణిత, ఖగోళ, జ్యోతిష పరిజ్ఞానం 'ఇండియా' నుంచే వచ్చిందని ఘంటాపథంగా చెప్పారు.

కొలంబస్ పూర్వపు అమెరికా చరిత్రలో ఈఖండం మీద బౌద్ధ ధర్మం' ప్రముఖంగా కనిపిస్తుంది. మధ్య-అమెరికాలో 'హండూరాస్' (Honduras) దేశంలో కనిపించిన ఒకవిగ్రహం 'గౌతమ బుద్ధుడి'ని పోలి ఉంది. ఈయన ముద్రలుకుడా ప్రస్ఫుటంగా కనిపిస్తాయి. 'Harper'పత్రిక జాలై 1901 సంచికలో అయిదుగురు బౌద్ధ సన్యాసులు క్రీస్తు కాలానికిముందే అలాస్కా మీదుగా మెక్సికో చేరారని పేర్కొంది.

మరొక నిర్వివాదాశమైన విషమేమిటంటే కొలంబస్ కాలానికి ముందు అమెరికా ఖండంలో సాగుచేసిన 'ప్రత్తి' రకాలు, 'సరస్వతీ-సింధూ పరివాహిక' ప్రాంతంలో పండిచబడిన ప్రత్తి వంగడాల మధ్య జన్యు సంబంధమున్నట్లుగా ధృవపడింది. అమెరికన్ ప్రత్తి వంగడాలలో ఉన్న నాలుగు జతల క్రోమోజోములలో (tetraploid chromosomes)ఒక జత (complement) భారత ప్రత్తి వంగడాలలో ఉన్న రెండు జతలున్న క్రోమోజోముల (diploid chromosomes)ను పోలియున్నాయి. దీనినిబట్టి ఒక జన్యు వంశపు జత భారత వంగడాల నుంచే వచ్చిందని ధృవపడింది. వలస భారతీయులు తమవెంట స్వదేశీ ప్రత్తివంగడాలను అమెరికా ఖండం తీసుకువెళ్ళి సాగుచేయబట్టే, అచ్చటి వంగడాలతో సంగమం జరిగి ఈవర్ణ సంకరం సాధ్యమయిందని తేటతెల్లమవుతుంది.

గణపతి స్థపతి (1927-2011) భారతావని గరించదగ్గ దేవాలయ నిర్మాణకర్త, వాస్తుశాస్త్ర విజ్ఞానఖని. తంజావూరులో క్రీ.శ. 1000 ప్రాంతంలో నిర్మించబడిన, జగత్ప్రసిద్ధి గాంచిన 'బృహదీశ్వరాలయం'తన నిర్మించిన శిల్పులలో ఒకరి వంశీకుడైన ఈయన భారతదేశం, అమెరికాలో అనేక దేవాలయాల నిర్మాణంలో ప్రముఖపాత్ర వహించాడు. ఈమహాశిల్పి 1990 వ దశకంలో అనేక ఏళ్ళు అమెరికా ఖండంలో నీ అనేక దేశాలలో విస్తృతంగా పర్యటించి అచ్చటి దేవాలయాలమీద క్షుణ్ణంగా పరిశోధన చేశారు. భారత శిల్ప శాస్త్రానికి, ఆది గురువైన వేదకాలపు శిల్పి బ్రహ్మర్షి 'మయ దానవ' మనదేశంలో దేవాలయ నిర్మాణం, నగర రూపకల్పన, మొదలగు విషయాలలో అత్యంత ప్రముఖ పాత్ర వహించాడని గణపతి స్థపతి అభిప్రాయం.

ఈ మయశిల్పి నగర, భవన పాత్ర రామాయణ, మహాభారత గ్రంధాలలోనే గాక, ద్రావిడ గ్రంథం 'శిలప్పాధికారం'లో ప్రముఖంగా వివరించబడింది. 'మయ సభ'ను నిర్మించిన ఈ మయఋషి సప్త ఋషులలోఒకరైన 'కశ్యపుడి' భార్య 'దితి' పుత్రుడు. 3,300 శ్లోకాలు, 36 అధ్యాయాలున్న వాస్తుశాస్త్ర గ్రంథం 'మయ మతం'ను 'ఈ మయ శిల్పిచేత రచించబడిందని ప్రతీతి. ఈ విషయాన్ని గణపతి స్థపతి కూడా ధృవపరచారు. ఈ శిల్పశాస్త్ర గ్రంధం ప్రకారం నగర రూపకల్పనలో ముఖ్యమైనది 'పర్వికం' (module). దీనితోనే నేల రూపకల్పన (floor plan), ద్వారాల స్థానం, వాటి పరిమాణం, గోడల ఎత్తు, పైకప్పు, మొదల గునవి నిర్ణయించబడతాయి. మయశిల్పి పద్ధతి ప్రకారం భవన నిర్మాణంలో 'అష్టభుజ చతురస్రం' (eight by eight square) అతి ముఖ్యమైనది. దీనిని 'వాస్తు పురుష మండలం'అంటారు. వాస్తు భౌతిక పరిసరాలకు, 'పురుష' (Cosmic Being) జగత్ అస్తిత్వానికి, 'మండలం' భారీ కేంద్రం నిర్మాణానికి ప్రతీకలు. Vasatipurusha Mandala

1995లో స్థపతి 'మాయ', 'ఇంకా'జాతులకు సంబంధించిన భవన, దేవాలయ నిర్మాణం, 'మయ దానవ శిల్పి' సూచించిన 'అష్టభుజ చతురస్ర' పద్ధతిని అనుసరించే జరిగిందని నిర్ధారించాడు. వీటిల్లో 'మయ శిల్పి' నిర్దేశించినట్లు నిడివి, వెడల్పు ఎప్పుడూ రెట్టింపు దాటలేదు. గణపతి స్థపతి, మరో ఇద్దరు భారత శిల్పులు 'ఆగ్నేయ పెరు'లో 'Cusco'నగర సమీపంలో ఉన్న

'Saqsayhuman' శిధిలాలలోని ఒక 'ఇంకా' పురాతన ప్రదేశంలో సుమారు క్రీ.శ. 400-700 కాలపు కట్టడాలను పరిశీలించారు. వీటిల్లో కొండ శిలలను జత చేసే పనితనం, దీనికి సున్నం-బంకమట్టి ఒక నిర్దిష్టమైన పరిమాణంలో వాడకం, వడంబదారం (plumb line)తో నేలను సమం చేయటం, నిలువుని నిర్దేశిం చటం, సరంబి (inside roof) నగిషి, పైకప్పు విధానం, మొదలగునవి కాలంలో భారత్‌లో వాడుకలో ఉన్న పద్ధతులే అని వీరు తీర్మానించారు.

శ్రీగణపతి స్థపతి మెక్సికో లోని 'Yucatan' ద్వీపకల్పం (Peninsula)లోని కొన్ని పురాతన కట్టడాలను పరిశీలించారు. వీటి నిర్మాణ ప్రణాళిక, ద్వారాలు, కిటికీల స్థానం, నిడివి వెడల్పు నిష్పత్తులు, పైకప్పు శైలి, ఏటవాలు కోణం (slope), స్థంభాల పరిమాణం, గోడల మందం, మొదలగునవి భారత వాస్తు శాస్త్రం నిర్దేశించినట్లుగానే ఉన్నాయని, ఈయన నిర్ధారించారు. నివాస భవనాల నిర్మాణ పద్ధతులు మొహంజొదారొ లో నిర్మించబడిన ఇళ్ల నమూనాలలో ఉన్నాయి.

ఇవేగాక, మాయ ప్రజల శిల్ప కళా పద్ధతి భారత సాంప్రదాయాల ననుసరించే ఉందని, దక్షిణ అమెరికా దేశాలలో జరిపిన పరిశోధనలు జరిపిన ఈయన పేర్కొన్నాడు. శిలా ఖండాలలో చెక్కబడిన సామాన్య ప్రజలు ధరించిన కర్ణాభరాణాలు (పోగులు, జూకాలు, తాటంకాలు); నడుముకు ధరించిన వడ్డాణాలు; పట్టీలు; తలపాగాలు మొదలగునవి భారతీయులు ధరించిన వాటి పోలికలు ప్రస్పుటంగా కనిపిస్తాయి.

ఇలా ఎన్నో, మరెన్నో నిర్మాణాలు, శిధిలాలు, శిల్పాలలో గోచరమైన సూచికలను బట్టి వేద కాలపు మహాశిల్పి, అసురుడైన 'మయ దానవ' నివాసం పాతాళంలోకం కాబట్టి, ఈయన భారతావనికి దిగువున, వేరొకవైపున ఉన్న దక్షిణ అమెరికా ఖండ నివాసా అనే సందేహం కలుగక మానదు. ఇదే సత్యమైతే ఈ 'మయ-జాతి' ప్రజలు ఈ మహాశిల్పి వంశాకురాలా? అంటే ఈ దక్షిణ-అమెరికా మన పూర్వీకులకు 'పాతాళ లోకమా'? దీనికి జవాబు లేదు.



యుకటన్' (Yucatan) దేవతావళిలో 'May'గానూ 'మాయ' జాతి మెక్సికన్ల 'తల్లి'గా పరిగణించే స్త్రీమూర్తి విగ్రహం.

ఈమెలో అసురులకు మాతృమూర్తి 'మాయ' పోలికలున్నాయి.




మధ్య-అమెరికాలో 'హండూరాస్' (Honduras) దేశంలో కనిపించిన ఒక విగ్రహం
'గౌతమ బుద్ధుడి'ని పోలి ఉంది. ప్రస్ఫుటంగా కనిపించే బుద్ధుడి ముద్రలను చూడవచ్చు.




**మనభారతం** **డా.వల్లూరుపల్లి శివాజీరావు**

# 54

ఈ భూమండలంలో అద్వితీయమైన,అసమానమైన సంపద, నాగరికత, సంస్కృతి, జ్ఞాన, విజ్ఞాన ప్రతిభలతో వేలాది సంవత్సరాలు(బ్రిటన్ మనదేశాన్ని కబళించడం మొదలు పెట్టిన 1757 వరకూ) తులతూగిన మన భారతదేశపు ఔన్నత్య చరిత్రగురించి నేను వ్రాసిన "ది గ్లోబల్ ఇండియా" అనే పేరుతో ఉన్న పుస్తకం జూలై 2009లో ఇండియాలో ప్రచురించబడింది. ఈ పుస్తకం అందరికీ అందుబాటులో ఉండదని భావించి అందులో పొందుపరిచిన కొన్ని ముఖ్యాంశాలని తెనుగులోకి అనువాదం చేసి 'కౌముది' మాసపత్రిక ద్వారా మీకు అందిస్తున్నాను.

ధారావాహికంగా వచ్చే ఈ ఉపాఖ్యానాలని మీరు చదివి, మీ పిల్లలకుకూడా తెలియచెప్పమని నా విన్నపం. ఈ విధంగా ఘనమైన మన భారతదేశ చరిత్ర భావితరాలకు కూడా చేరుతుందని నా చిన్న ఆశ..!!

## ప్రాపంచీకరణమైన భారత నాగరికత, సంస్కృతి, భాష, మతం, ఆధ్యాత్మికత, తత్త్వజ్ఞానం




గత 25 సంచికల (మే 2012 నుంచి మే 2014వరకు) ద్వారా వివిధ దేశాలలో ప్రాపంచీకరణమైన భారత నాగరికత, సంస్కృతి, భాష, మతం, ఆధ్యాత్మికత, తత్త్వ జ్ఞానం, శాస్త్ర విజ్ఞానం గురించి తెలుసు కున్నాం. ఈ సంచికలో వీటిల్లో పొందు పరచిన విషయాలను ఒక్కసారి సంక్షిప్తంగా పునశ్చరణ చేస్తాను.

ముందు మహనీయుడు రాయప్రోలు సుబ్బారావు గారి దేశ భక్తి గీతాన్ని ఒక్కసారి మననం చేసుకుందాం..

**"ఏ దేశమేగినా, ఎందు కాలిడినా ఏ పీఠమెక్కినా ఎవ్వరేమనిన**
**పొగడరా నీ తల్లి భూమి భారతిని, నిలుపరా నీజాతి నిండు గౌరవము**
**ఏ పూర్వ పుణ్యమో, ఏ యోగబలమో, జనియించినాడ వీ స్వర్గ ఖండమున**
**ఏ మంచి పూవులన్ ప్రేమించినావో, నిను మోచె ఈ తల్లి కనక గర్భమున."**

సహస్రాబ్దాలు, శతాబ్దాల పాటు జగత్తులో అనేక దేశాలు వెళ్ళి, వలసలేర్పరచుకుని సంపన్నులయి, రాజ్యాలను స్థాపించి తమ భారతీయ వేద విజ్ఞానాన్ని, సంస్కృతిని, నాగరికతను, భాషలను, కళా వైభవాన్ని, శాస్త్ర వైజ్ఞానిక నైపుణ్యాన్ని అచ్చట ప్రవేశపెట్టి స్థానికులను కాల క్రమేణా ప్రభావితం చేసిన వీరి ఘనకార్యానికి రాయప్రోలువారి ఈ అద్భుత గీతం అద్దం పడుతుంది. ప్రపంచంలో ఏదేశమైనా వెళ్ళండి, అచ్చటి ప్రజానీకంలో అంతర్లీనంగా దాగియున్నది భారతీయతే అంటే అది అతిశయోక్తి కాదు! అచ్చట బయల్పడిన పురావస్తు అవశేషాలు, కళా వైభవం, గ్రంధాలు దీనిని ధృవపరుస్తాయి.

తమ పూర్వ పుణ్యం వల్ల ఈ స్వర్గ ఖండమున జన్మించిన మన పూర్వీకులు తమ తల్లి భూమి భారతిని పొగిడారు, తమ జాతి నిండు గౌరవాన్ని నిలిపారు. తాము స్వీకరించిన దానికంటే బయటి ప్రపంచానికి ఇచ్చిందే చాలా ఎక్కువ. అంతే కాదు. రాజకీయాభిలాష లేకుండా కేవలం తమ భారతీయత సంస్కృతితోనే పురోగతి సాధించవచ్చు, సామ్రాజ్యవాద పధకానికి అతీతంగా వాణిజ్యం కొనసాగించవచ్చు, వలసాధిపత్య కాంక్ష లేకుండా విదేశాలలో స్థిరనివాస మేర్పరచుకోవచ్చు, నిర్హేతిక స్వదేశాధిపత్యాభిమానం (jingoism), జాత్యహంకారం (racism), విదేశీయతా భయం (xenophobia) లేకుండా మతం, భాష, సాహిత్యాలను రవాణా చేయవచ్చని భారతీయులు వారి సమకాలీన ప్రపంచానికి అనుభవపూర్వకంగా చూపించారు. అలాగే భారతీయతతో స్థానికులను ప్రభావితం చేయటమేగాక, ఈ ప్రభావం చిరకాలం మనగలిగేటట్లు చేశారు.

ప్రస్తుత కాలంలో వలే ఇతర దేశాలకు త్వరగా వెళ్ళటానికి విమానాలు లేవు. వేగంతో పయనించే భారీ ఓడలు లేవు. నిముషాలలో వార్తలను చేరవేసే, ప్రసారం చేసే, చేయగలిగే సాధనాలు మాధ్యమాలు లేవు. శ్రవణ యంత్రాలు (ఫోనులు), దూరదర్శినిలు, అంతర్జాలం, భౌగోళిక స్థాన వ్యవస్థ (GPS) లేవు. కేవలం గాలిని తోడుగా తీసుకుని చిన్నపాటి నౌకలతో ఆత్మ స్థైర్యం, ఆత్మ విశ్వాసం, మనో నిబ్బరం, మొక్కవోని ధైర్యంతోనే వందలాది, వేలాది మైళ్ళు ప్రయాణించారు. అసలు గమ్య స్థానం చేరగలమో లేదో కూడా తెలియదు. తిరిగి వచ్చి భార్యా పిల్లలను, తల్లి దండ్రులను, బంధువులను, స్నేహితులను చూడగలమో లేదో తెలియదు. అసలు ఇంటికి తిరిగి ఎప్పుడు రాగలమో అని విషయ జ్ఞానం లేదు. తిరిగి వచ్చిన తరువాత తమను పోషించిన రాజు పాలన ఉంటుందో లేదో తెలియదు. కేవలం భగవంతుడి మీద భారం వేసి సాహసమనే ఆయుధాన్ని ఆభరణంగా ధరించి సముద్రాలను దాటేవారు, వలసలేర్పరచుకున్న దేశ, రాజ్య ప్రజలతో అతి చాకచక్యంతో మమేకమై, కాలక్రమేణా వారిని భారతీయ జడివానతో తడిపారు.

వేదాలు, రామాయణ, మహాభారత గ్రంధాలు, పురాణాల ప్రకారం భరత 'స్వర్గ' ఖండం మధ్య-ఆసియా లోని ఉత్తరాన బాక్ట్రియా (ప్రస్తుత ఉత్తర ఆఫ్ఘనిస్థాన్ లోని భాగం) నుంచి దక్షిణాన కన్యాకుమారి వరకు, పశ్చిమ సముద్ర (అరేబియన్ సముద్రం) తీరం నుంచి తూర్పున బర్మా ఆవలి అంచు వరకు విస్తరించి ఉంది. క్రీ.శ. 1000 నుండి ఈ విశాలమైన భూమి క్రమ క్రమంగా కుచించుకుపోయి 1947 నుంచి మరింతగా తగ్గి ఈరోజున మన పూర్వీకుల విశాల స్వర్గ ఖండంలో సగమే మిగిలి ఉంది!!

## ఏదేశమేగినా, ఎందుకాలిడినా........

మనవారు ఈశాన్య దిక్కులో చైనాకు వందలాది ఏళ్ళు వెళ్ళారు, వెంట వేలాది సనాతన ధర్మ, బౌద్ధ ధర్మ గ్రంధాలను తీసుకు వెళ్ళారు, భారతావనిలో ఉన్నత విద్య నేర్చుకున్న చైనీయులకు వేలాది గ్రంధాలను ఇచ్చి పంపించారు. ఈరోజున 'జెన్ బుద్ధిజం'గా ప్రపంచ ప్రసిద్ధి గాంచిన బుద్ధ ధర్మ శాఖ మన పల్లవ రాకుమారుడు, బౌద్ధ మత చివరి పీఠాధిపతి అయిన 'బోధిధర్మ' ప్రసాదితమే!!

ఈయనే కేరళలో ప్రాచుర్యంలో ఉన్న 'కలారి పయట్టు' విద్యను చైనాలో తన శిష్యుల స్వీయ రక్షణార్థం నేర్పితే అది పేరు మారి ఈరోజున మన పిల్లలు పోటీపడి నేర్చుకునే 'కరాటే', 'కుంగ్-ఫూ' లుగా చెలామణి అవుతున్నాయి ఈ విశాల జగత్తులో.

ఆగ్నేయ దిక్కులో ఉన్న థాయ్‌లాండ్, ఇండోనేసియా ద్వీప సముదాయం, కొరియా, ఫిలిప్పీన్స్, కాంబోడియా, మలయా, మొదలగు దేశాలలో స్థిరపడి రాజ్యాలను స్థాపించి వందలాది సంవత్సరాలు ఏలారు, అచ్చట లెక్కలేనన్ని దేవాలయాలను నిర్మించారు. థాయ్‌లాండ్‌లో ఇంకా భారతీయతతో కూడిన సాంప్రదాయమే కొనసాగుతుంటే, ఇండోనేసియా, మలేసియా అన్య మత ముసుగులో ఉన్నా అడుగడుగునా భారత తత్వం ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. ఇది చెప్పింది ఆదేశస్తులే. ఉదాహరణకు ఇండోనేసియా తొలి ప్రధాన మంత్రి 'సుకర్నో' **"…. నాప్రజలు ప్రతి ఒక్కరి రక్తనాళాలలో వారి భారత పూర్వీకుల రక్తమే ప్రవహిస్తూ ఉంది….మమ్మలను తడిపిన సంస్కృతి భారతీయుల ప్రభావం ద్వారానే జరిగింది…..** " అని ఘంటాపథంగా చెప్పాడు.

ప్రస్తుత శకం 48వ సంవత్సరంలో కొరియా రాజుకు మిశ్రా వంశపు అయోధ్య రాజు కుమార్తెతో వివాహం జరిగితే ఆమె భారత రక్తం 73 తరాల తరువాత ఈరోజుకు 60 లక్షల కొరియన్ ప్రజలలో (వీరిలో దేశాధ్యక్షులు, ప్రముఖ రాజకీనాయకులు, శాస్త్రవేత్తలున్నారు) ప్రవహిస్తూ ఉంది. ఈవిషయాన్ని మనవాళ్ళు కనిపెట్టలేదు, కొరియనులే చెప్పారు, ధృవీకరించారు, ఈనాటి భారతీయుల పట్ల కృతజ్ఞతా భావం చూపించారు ఈ మన వేలు విడిచిన సోదరసోదరీమణులు!

సింగపుర (ఈనాటి సింగపూర్) రాజ్యాన్ని స్థాపించింది మలయాలో నుంచి పారిపోయి వచ్చిన హిందూ రాకుమారుడే! ఈచిన్న ద్వీప-దేశమే ఈరోజున మనం అసూయ పడేటట్లుగా అభివృద్ధి చెందింది

అలాగే ఉత్తరాన సైబీరియాలో వేద గోష్ఠిలను నిర్వహించారు. గ్రీస్‌లోని పముఖులకు వేద విద్వత్తును, ఆధ్యాత్మికతను నేర్పారు, శాస్త్రవేత్తలకు తమ విజ్ఞానాన్ని అందించారు. సాహసించిన, అంతవరకు ఓటమి ఎరుగని, అప్రతిహతంగా ముందుకు సాగి భారతావనిని కూడా ఏలుదామనుకున్న అలెగ్జాండర్‌ను ఆదిలోనే ఓడించి, తీవ్రంగా గాయపరచి, తలవంచుకుని, జీవితంలో మొట్ట మొదటి సారి అంతులేని అవమానాన్ని మూట గట్టుకుని తిరిగి వెళ్ళేటట్లుగా చేసి, అనతి కాలం లోనే ఆతని మరణానికి కారణమయ్యారు మన పురుషోత్తముడు, మల్లి జాతి భరత వీరులు. ఈ మాసిడోనియన్ రాజు  దండయాత్రను కేవలం 'కంట్లో నలుసుగా'నే భావించారు అప్పటి మన రాజులు, ఇప్పటి చరిత్రకారులు.

పశ్చిమ దిక్కున ఉన్న పర్షియా, మిసోపొటేమియాతో పాటు, పశ్చిమ-ఆసియా ఉప ఖండమంతటా వ్యాపించి, దాదాపు 800 ఏళ్ళు సార్వభౌమాధికారం, ఆధిపత్యం చెలాయించారు మన భారతీయులు. ఒకప్పటి సనాతన ధర్మస్థుడు, ఆ తరువాత విభేదించి భరత రాజులతో యుద్ధం చేసి, ఓడి పర్షియా వెళ్ళి 'పారశీక' మతాన్ని స్థాపించిన 'జరాతుష్ట్ర' మన అందరివాడే! ఈజిప్ట్ ప్రజలు, పాలకుల ('ఫారో')లో భారతరక్తం ప్రహింప జేశారు.

ఆనాటి అరేబియన్ దేశాలను భారత్ నుంచే పాలించారు మన భారతీయ రాజు'విక్రం', తదితరులు. అరేబియన్ ప్రజలతో పాటు మహమ్మద్ పూర్వీకులతో పాటు తన తొలి సగ జీవితం, శైవారాధనలోనే నిమగ్న మయ్యేటట్లు చేశారు, ఈ అరేబియను లందరికి భారతాశ్వములను తెప్పించి, వాటి పోషణా నైపుణ్యాన్ని నేర్పారు భారతపాలకులు, ప్రజలు.

అంతేకాదు. యూదు మత స్థాపకుడు 'అబ్రహం' ఆదిలో 'శైవ' సిద్ధాంతాలను వ్యాప్తి చేస్తే, ఇవే తన మత ఒరవడికి శ్రీకారం చుట్టటానికి ఉపయోగపడ్డాయి. 'జీసస్' అయితే 15, 16 సంవత్సరాలు భారతావని వచ్చి, 'ఋషికేశ్' 'హరిద్వార్'లలో నివసించి, సనాతన ధర్మ ఋషుల వద్ద శిష్యరికం మత పెద్దల సాంగత్యం చేసి, 'వారణాశి'లో ఆధ్యాత్మిక జీవితాన్ని అభ్యసించి శివ భక్తుడయ్యి, 'పూరి' లో సన్యాసి జీవితాన్ని గడిపి, బౌద్ధ నిలయాలకు వెళ్ళి సన్యాసులనుంచి బౌద్ధమత సూత్రాలను కూడా అధ్యయనం చేస్తే, తాను సంపాదించిన ఈ భారతీయ విజ్ఞానం తన పేరున ఈరోజున చెలామణి అయ్యే 'క్రైస్తవ మతం'లో జొప్పించటానికి ఉపయోగ పడింది.

ఆగ్నేయ దిశలో వేలాది మైళ్ళు ఒక మోస్తరు నౌకలలో అంచలంచలుగా ప్రయాణించి అమెరికా ఖండపు పడమటి తీరం దాటి అనేక దిశలలో ప్రయాణించి, అచ్చట వలస లేర్పరచుకుని స్థానికులతో మమేకమై భారతీయ నాగరిక, సంస్కృతిని వారిలో జీర్ణమయ్యే టట్లు చేశారు, రామాయణ కావ్యాన్ని అందించారు.

వీటినన్నిటినీ పరిశీలిస్తే ప్రపంచంలో నలుమూలలా కాలుపెట్టారు మన పూర్వీకులు. ఏ దేశమేగినా, ఎందు కాలిడినా, ఏ పీఠ మెక్కినా తమ తల్లి భూమి భారతిని పొగిడారు, తమ జాతి నిండు గౌరవాన్ని నిలిపారు ధీరులు, వినయశీలురు, నిగర్వులయిన వీరు.

ఫ్రెంచ్ చరిత్రకారుడు Pierre Sonnerat (1748-1814) "ప్రాచీన భారతదేశం ప్రపంచానికి మతాలు, తత్త్వశాస్త్రం, ఆధ్యాత్మికత ను బహూకరించింది...... ఎంతో ఉజ్జ్వల స్థితిలో ఉన్నప్పుడు భారతదేశం తన మతాలు, న్యాయ సూత్రాలను ఇతర ప్రజలకు ఇచ్చింది. ఈజిప్షియన్ల, గ్రీకుల అద్భుత కథలకు, తాము సంపాదించుకున్న జ్ఞానానికి, వైదుష్యానికి వీరు భారతావనికి ఋణపడి న్నారు.....పైథాగొరస్ (Pythagoras) ఇండియా వెళ్ళి అచ్చటి అత్యంత జ్ఞానమూర్తులైన బ్రాహ్మణుల వద్ద విద్య నేర్చుకున్న సంగతి జగద్విదితమే" అని అన్నాడు.

మరొక్క విషయం. యూరోప్ ఖండంలో అనేక దేశాలలో ఈ రోజున దారిద్ర్యంతో మ్రగ్గుతున్న 'రోమా' (Romani) లనబడే ప్రజలు మన వేలు విడిచిన సోదర, సోదరీమణులే. లంబాడీ, బంజారా లనబడే ఈ సంగీత, నాట్య ప్రియులయిన 'జిప్సీ' ప్రజలు 1000 ఏళ్ళ క్రితం నుంచి 'గజినీ' మహమ్మద్' తదాది అనేక మహమ్మదీయ దండయాత్రలలో బందీలయి, బానిసలుగా ఆఫ్ఘనిస్థాన్ తీసుకు వెళ్ళబడిన మన 'పంజాబీ' వారసులే! వీరు కూడా హిట్లర్ 'గాస్-చాంబర్స్' బారిన పడినవారే.

**ఇటువంటి ఘనాపాఠీలయిన భారతీయులకు ఏ పుణ్య ఫలము వల్లనో, ఏ యోగబలం వల్లనో, ఏమంచి పూలను ప్రేమించామో, వీరి వారసులవటం మన అదృష్టం గాక మరి ఏమిటి?**

మనవారి ఘన చరిత్రను, వారి విజ్ఞాన్ని, వైదుష్యాన్ని, ఆనాటి ప్రాపంచీ కరణలో వేలాది ఏళ్ళు ఏక ఛత్రాధిపత్యం, మొదలగు విషయాలను గత 25 సంచికల ద్వారా తెలుసుకున్నాం. కాని తెలుసుకున్నది చాలా తక్కువ. నాకు తెలిసిందీ, నేను అన్వేషించ గలిగిందీ, నేను మీకు పంచగలిగింది ఈ కొంచమే. కాని అన్నం ఉడికిందో లేదో తెలియటానికి కేవలం ఒక్క మెతుకు చాలు. అమరత్వం పొందటానికి ఒక చుక్క అమృతం చాలు. కడుపు నిండటానికి గంగి గోవు పాలు ఒక్క గరిటెడు చాలు. భక్తి కలగటానికి పట్టెడు కూడు చాలు.

అలాగే, వేలాది ఏళ్ళ మన అసమాన ఘన చరిత్రను తెలుసుకోటానికి సంక్షిప్తగా పొందు పరచిన 'మన భారతం' వ్యాసాలు కూడా సరిపోవచ్చని వినమ్రంతో కూడిన నా అభిప్రాయం.

**వచ్చే సంచిక నుంచి ‘మన భారతం‘ లోని మరో ఘనాపాఠి, అసమాన్య వ్యక్తి ‘మహాత్మా గాంధీ‘గురించి తెలుసుకుందాం.**




ఇ-మెయిల్: dr_vs_rao@yahoo.com

ఈ భూమండలంలో అద్వితీయమైన,అసమానమైన సంపద, నాగరికత, సంస్కృతి, జ్ఞాన, విజ్ఞాన ప్రతిభలతో వేలాది సంవత్సరాలు(బ్రిటన్ మనదేశాన్ని కబళించడం మొదలు పెట్టిన 1757 వరకూ) తులతూగిన మన భారతదేశపు ఔన్నత్య చరిత్రగురించి నేను వ్రాసిన "ది గ్లోబల్ ఇండియా" అనే పేరుతో ఉన్న పుస్తకం జూలై 2009లో ఇండియాలో ప్రచురించబడింది. ఈ పుస్తకం అందరికీ అందుబాటులో ఉండదని భావించి అందులో పొందుపరిచిన కొన్ని ముఖ్యాంశాలని తెనుగులోకి అనువాదం చేసి `కౌముది` మాసపత్రిక ద్వారా మీకు అందిస్తున్నాను.

ధారావాహికంగా వచ్చే ఈ ఉపాఖ్యానాలని మీరు చదివి, మీ పిల్లలకుకూడా తెలియచెప్పమని నా విన్నపం. ఈ విధంగా ఘనమైన మన భారతదేశ చరిత భావితరాలకు కూడా చేరుతుందని నా చిన్న ఆశ..!!

